Pubilshed from Tirupathi
PRGI NO : APTEL/25/A2316

# ప్రజాభూమి


ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com




తిరుపతి | సంపుటి : 01 | సంచిక : 77 | బుధవారం | నవంబర్ 26, 2025 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు : 12 | వెల : 3 రూ
TIRUPATHI | Vol.No : 01 | Issue No :77 | Wednesday | 26 November 2025 | Editor : Ankireddypalle Ramamohan Reddy | Pages 12 | Rs 3/-
Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana

## సీమలో సిరుల పంటలను కాపాడుకోవాలి


**ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి :** ప్రపంచంలో డిమాండ్ ఉన్న ఉద్యాన పంటల్లో 18 రకాల పంటలు రాయలసీమ, ప్రకాశం జిల్లాల్లోనే పండుతాయని...దీన్ని అందిపుచ్చుకునేలా ఉద్యాన పంటలు సాగుచేసే రైతులకు మరిన్ని సౌకర్యాలు కల్పించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ఈ మేరకు పూర్వోదయ నిధులను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



### అభివృద్ధికి తగిన ప్రణాళికలు తయారు చేయాలి

- ఉద్యాన పంటల సాగు, మార్కెటింగ్ కోసం మౌలిక సదుపాయాల కల్పన
- రూ.40 వేల కోట్ల వ్యయంతో రాయలసీమ రైతుల అభివృద్ధికి కార్యాచరణ
- 50 లక్షల ఎకరాల్లో ఉద్యాన సాగు లక్ష్యం
- పూర్వోదయ పథకంతో

రాయలసీమలో ఉద్యాన పంటల అభివృద్ధిపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు



పూర్వోదయ స్కీంలో భాగంగా రాయలసీమ ఉద్యాన పంటల అభివృద్ధిపై మంగళవారం రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి సమీక్షించారు. రాయలసీమ, ప్రకాశం జిల్లాలో 92 క్లస్టర్ల ద్వారా రైతులకు జీవనోపాధి పెంచేలా కార్యాచరణ రూపొందించారు. పూర్వోదయ స్కీమ్‌లో భాగంగా రహదారులు, జలవనరుల ప్రాజెక్టులు, పంచాయతీ రోడ్లు లాంటి పనలు చేపట్టాలని నిర్ణయించారు. ఈ మేరకు రూ.40 వేల కోట్లతో ప్రణాళిక అమలు చేయనున్నారు. మొత్తం 5.98 లక్షల ఉద్యాన రైతులకు మరింత లబ్ది కలిగేలా ప్రణాళికపై సమీక్షించారు.

2 పేజీలో..

## శతాబ్దాల గాయాలు మానిపోయాయి

- ధర్మ ధ్వజం భారతీయ సంస్కృతి పునర్వికాసానికి చిహ్నం
- అయోధ్య రామాలయ ధ్వజారోహణ కార్యక్రమంలో ప్రధాని మోడీ

2 పేజీలో..




అయోధ్య : అయోధ్యలో నిర్వహించిన ధ్వజారోహణ కార్యక్రమంతో శతాబ్దాల నాటి గాయాలు మానిపోయాయని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్నారు. బాలరాముడి ఆలయ శిఖరంపై కాషాయ జెండాను ఎగురవేసిన అనంతరం ప్రధాని ప్రసంగించారు. ముందుగా జైశ్రీరామ్ అని నినదించారు. అనంతరం మాట్లాడుతూ భారతీయ సాంస్కృతిక చైతన్యానికి అయోధ్య సాక్షిగా నిలిచిందన్నారు.

కోట్లాది మంది కల సాకారమైందన్నారు. శతాబ్దాల నాటి గాయాలు, బాధల నుంచి నేడు ఉపశమనం లభించిందన్నారు. 500 ఏళ్లుగా ఉన్న సమస్య పరిష్కారమైందన్నారు.

2 లో

## ఎపిలో కొత్తగా మరో మూడు జిల్లాలు

- మార్కాపురం, మదనపల్లె, పోలవరం ఏర్పాటు
- కేబినేట్ సబ్ కమిటీ ప్రతిపాదనలకు సిఎం అంగీకారం




2 లో

**ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి :** ఎపిలో కొత్తగా మూడు జిల్లాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. మార్కాపురం, మదనపల్లె, రంపచోడవరం కేంద్రంగా ఈ జిల్లాలు ఏర్పాటు కానున్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జిల్లాల పునర్విభజన, డివిజన్లు, మండలాల మార్పు చేర్పులపై సచివాలయంలో కీలక సమీక్ష జరిగింది.

ఈ సందర్భంగా నూతనంగా మూడు జిల్లాల ఏర్పాటుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ముందు నుంచి చెబుతున్నట్టుగా మార్కాపురం, మదనపల్లి జిల్లాల ఏర్పాటుకు మంత్రివర్గం ఓకే చెప్పింది. అలాగే రంపచోడవరం కేంద్రంగా పోలవరం జిల్లా ఏర్పాటుకు అంగీకరించారు. మంత్రుల కమిటీ ఇచ్చిన నివేదికపై సమీక్ష నిర్వహించిన అనంతరం మార్పులు చేర్పులకు

## అన్ని హాస్టళ్లలో ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు

**ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి :** ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టళ్లలో తనిఖీలను మంత్రులు, ఆయా శాఖల ఉన్నతాధికారులు మొదలుకుని క్షేత్రస్థాయి సిబ్బంది వరకు తమ విధి నిర్వహణలో భాగంగా చేసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ హాస్టళ్లు... రెసిడెన్షియల్ స్కూళ్లలోని నీటి సరఫరా, పారిశుద్ధ్యం, ఇతర సదుపాయాలపై మంగళవారం సచివాలయంలో ముఖ్యమంత్రి సమీక్షించారు.

### ప్రతి విద్యార్థి బ్లడ్ శాంపిల్స్..ప్రతి హాస్టల్లో వాటర్ శాంపిల్స్ తీసుకోండి

- విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం పెరిగేలా కౌన్సిలింగ్ ఇప్పించాలి
- సంక్షేమ శాఖలకు ప్రత్యేకంగా కమాండ్ కంట్రోల్ రూం
- సంక్షేమ హాస్టళ్లు, రెసిడెన్షియల్ స్కూళ్లల్లో

పారిశుద్ధ్యం, తాగునీటి వసతిపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు



ఈసందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."సంక్షేమ శాఖ హాస్టళ్లు, రెసిడెన్షియల్ స్కూళ్లల్లో పారిశుద్ధ్యం నూటికి నూరు శాతం నిర్వహించాలి. ఎక్కడా ఏ చిన్న పొరపాటు జరిగినా సహించేది లేదు. ఇటీవల కాలం లో హాస్టళ్లల్లో జరిగిన తప్పిదాలు మళ్లీ రిపీట్ కాకూడదు. అలాంటివి పునరావృతమైతే... ఏం జరిగిందని తెలుసుకునేది ఉండదు... నేరుగా బాధ్యులపై చర్యలు తీసుకుంటాం. 20 శాతం హాస్టళ్లల్లో టాయిలెట్ల నిర్మాణం ఇంకా జరపాల్సి ఉంది. ఈ టాయిలెట్ల నిర్మాణం కోసం అవసరమైన రూ. 40 కోట్లు విడుదల చేస్తాం. టాయిలెట్ల నిర్మాణం యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలి. ఆర్వో ప్లాంట్లు, టాయిలెట్లు లేకుండా హాస్టళ్లు ఉండడం సరి కాదు. గత ప్రభుత్వం చేసిన నిర్లక్ష్యం వల్ల ఇవన్నీ జరిగాయి. ఆర్వో ప్లాంట్లు లేని ప్రతి హాస్టల్లోనూ... ప్రతి

- మిగతా 2లో..

## హక్కుల గురించి మాట్లాడతారు కానీ... బాధ్యతల గురించి ఆలోచించరు

### మంత్రి నారా లోకేశ్

- మాక్ అసెంబ్లీకి ఎంపికైన మంగళగిరి విద్యార్థినిని అభినందించిన మంత్రి లోకేశ్
- హక్కులతో పాటు బాధ్యతలను కూడా గుర్తుంచుకోవాలని విద్యార్థులకు సూచన
- ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, మెరుగైన భోజనం అందించేందుకు కృషి
- విద్యార్థిని కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా

మంగళగిరి తన కుటుంబంలా మారిపోయిందని లోకేశ్ వ్యాఖ్య

**ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి :** రాజ్యాంగం కల్పించిన హక్కుల గురించి అందరూ మాట్లాడతారని, కానీ బాధ్యతల గురించి ఆలోచించరని, హక్కులతో పాటు బాధ్యతలు కూడా అంతే ముఖ్యమని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ అన్నారు. మంగళగిరిలోని మున్సిపల్ హైస్కూల్‌కు చెందిన విద్యార్థిని కూర్మాల శ్రీ కనకపుట్లమ్మ, రేపు జరగనున్న 'స్టూడెంట్ మాక్ అసెంబ్లీ'కి ఎంపికైన సందర్భంగా ఆమెను ప్రత్యేకంగా అభినందించారు. ఈ మేరకు విద్యార్థినిని, ఆమె కుటుంబ సభ్యులను ఉండవల్లిలోని తన నివాసానికి పిలిపించి మాట్లాడారు.



మంగళగిరి బీఆర్ నగర్‌లోని మున్సిపల్ హైస్కూల్‌లో 8వ తరగతి చదువుతున్న శ్రీ కనకపుట్లమ్మ, పాఠశాలలో నిర్వహించిన వ్యాసరచన,

2 పేజీలో..

## కొనసాగుతున్న మావోయిస్టు లొంగుబాట్లు

### తాజాగా 28 మంది సరెండర్

- ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టు ఉద్యమానికి గట్టి ఎదురుదెబ్బ
- లొంగిపోయిన వారిలో 19 మంది మహిళలు
- వీరిపై రూ. 89 లక్షల రివార్డు ఉన్నట్లు వెల్లడి
- 'పున మర్గం' కార్యక్రమం సత్ఫలితాలనిస్తున్నాయన్న అధికారులు
- ఆయుధాలతో సహా పోలీసుల ఎదుట లొంగిపోయిన మావోలు



**ఛత్తీస్‌గఢ్ :** ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ రేంజ్‌లో మావోయిస్టు ఉద్యమానికి మరో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ప్రభుత్వం నిర్వహిస్తున్న 'పున మర్గం'(పునరావాసం నుంచి పునరుజ్జీవనం) కార్యక్రమంలో భాగంగా, మంగళవారం నారాయణ్‌పూర్ జిల్లాలో 28 మంది మావోయిస్టులు లొంగిపోయారు. వీరిలో 19 మంది మహిళలు ఉండగా, అందరిపైనా కలిపి మొత్తం రూ. 89 లక్షల రివార్డు ఉందని అధికారులు వెల్లడించారు. హింసను వీడి జనజీవన స్రవంతిలో కలిసేందుకు వీరు ఈ నిర్ణయం తీసుకున్నారు.కేంద్రం, ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర ప్రభుత్వం, బస్తర్ పోలీసులు, స్థానిక యంత్రాంగం, భద్రతా దళాలు సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నాయి. ఈ ప్రాంతంలో శాంతి స్థాపన, అభివృద్ధి లక్ష్యంగా ఈ చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. లొంగిపోయిన వారిలో మాద్ డివిజన్ డీవీసీఎం, పీఎల్‌జీఏ కంపెనీ నెం. 06 మిలిటరీ సభ్యుడు, ఏరియా కమిటీ సభ్యుడు, టెక్నికల్ టీమ్ సభ్యుడు, మిలిటరీ ప్లాటూన్ సభ్యులు,

2 పేజీలో..

## భక్తులందరికీ ఉచితంగా అంతరాలయ దర్శనం

- మంగళవారం మధ్యాహ్నం 3 నుంచి 4 గంటల సమయంలో
- తొలిసారి పెద్ద ఎత్తున ఉచితంగా అంతరాలయ దర్శనం ఏర్పాటుచేసిన ఈవో
- దుర్గగుడి ఈవో శీనా నాయక్ ఆధ్యాత్మిక సంస్కరణలు అభినందిస్తున్న భక్తజనం

**ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ :** అమ్మవారి ఆలయంలో రాహుకాలం సమయం మంగళ వారం మధ్యాహ్నం మూడు గంటల నుంచి నాలుగు గంటల సమయంలో ఉచిత దర్శనంలో వచ్చే భక్తులందరికీ అంతరాలయ దర్శనం ఉచితంగానే కల్పించిన ఈవో విజయవాడ దుర్గ గుడిలో సామాన్య భక్తులకు అనేక సదుపాయాలు కల్పించిన ఈవో శీనా నాయక్, భక్తులకు మరిన్ని ఉచిత సేవలు అందించేందుకు చేపట్టిన చర్యలను భక్తులు అభినందిస్తున్నారు.

2 పేజీలో..



ప్రజాభూమి



# సంపాదకీయం

## తెలంగాణలో మొదలవుతున్న పంచాయితీ !





పంచాయితీ ఎన్నికలే లక్ష్యంగా అధికార పార్టీల పావులు కదుపుతోంది. రెండు మూడు రోజుల్లో నోటిఫికేషన్ వస్తుందని తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి కొడంగల్ సభలో స్వయంగా ప్రకటించారు. ఇప్పటికే ఇందిరమ్మ చీరల పంపిణీ మొదలయ్యింది. ఊరూవాడా ఈ జాతర సాగుతోంది. మంగళవారం నుంచి మహిళలకు వడ్డీరహిత రుణాల జాతర మొదలయ్యింది. నియోజకవర్గాల వారీగా మంత్రులు, ఎమ్మెల్యేలు ఈ పనిలో పడ్డారు. ఇందిరమ్మ ఇళ్ల వ్యవహారం మరోవైపు సాగుతోంది. ఇదంతా కేవలం పంచాయితీ ఎన్నికల కోసమే అని వేరుగా చెప్పనక్కరలేదు. ఈ క్రమంలో బిసి రిజర్వేషన్లు వెనక్కి పోయాయి. పార్టీపరంగా 42శాతం రిజర్వేషన్లు ఇస్తామని ప్రకటించారు. ఉరిమురిమి మంగళం మీద పడ్డట్లు రిజర్వేషన్లు అమలు కాకపోవ డానికి బిజెపి కారణమని తప్పించుకోజూస్తున్నారు. 42శాతం రిజర్వేషన్ల హామీ కాంగ్రెస్ పార్టీ ఇచ్చింది. దానిని ఎలా అమలు చేస్తారో కూడా తెలియకుండా నానా రకాల ఫీట్లు చేసి, చివరకు కోర్టుల్లో భంగపాటుకు గురయ్యారు. కేంద్రం ఆమోదించకపోవడం వల్లనే ఇలా జరిగిందని సాకులు చూపారు. నిజంగానే రిజర్వేషన్ల వ్యవహారం ఎలా ఉంటుందో తెలియంది కాదు. 50 శాతనకు మించి రిజర్వేషన్లు అమలు చేయడం కుదరదు. దీనికి నిబంధనలు ఉన్నాయి. అవన్నీ పక్కన పెట్టి లాయర్లకు, కోర్టులకు డబ్బులు తగలేసి, చివరకు ఎన్నికలు ఆసల్యంగా జరపడానికి సిద్ధం అయ్యారు. అదికూడా నిధులు రాకపోతే ఎలా అన్న మీమాంసలో ముందుకు వెళ్లడం తప్ప చిత్తశుద్ధితో కాదు. పంచాయితీల పాలన ముగిసి దాదాపు రెండేళ్లు కావస్తోంది. ఈ క్రమంలో బిసి రిజర్వేషన్ల పేరిట నానా హంగామా చేసి, ఇప్పుడు మళ్లీ పాతపద్ధతి లోనే పంచాయితీ ఎన్నికలకు సిద్ధం అయ్యారు. మొత్తంగా ఇదంతా ఊహించినట్టే జరిగింది. 42 శాతం కోటా పేరిట ఊదరగొట్టి.. చివరికి పాత పద్ధతిలో 25 శాతానికి బీసీ కోటాను పరిమితం చేసి ఎన్నికలకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమైంది. ఇకపోతే బిసి కులగణన పేరుతోనూ నానా విధాలుగా వక్రీకరణలు జరిగాయి. అసలు సర్వే సంపూర్ణంగా సాగలేదు. 1948 చట్టం ప్రకారం జనాభా గణన చేపట్టే అధికారం కేంద్రానికి మాత్రమే ఉన్నది. ఎలాంటి జనగణన నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారాలు లేవు. ఒకవేళ చేసినా ఆ గణాంకాలకు చట్టబద్ధత ఉండకపోవడమేగాక, అమలు చేసే అవకాశం కూడా లేదు. మరోవైపు, కేంద్ర ప్రభుత్వమే గణాంకాల సేకరణ చట్టం-2008 ద్వారా రాష్ట్ర ప్రభుత్వాలకు డాటా సేకరణకు కొన్ని పరిమిత అధికారాలను బదలాయించింది. ఒకవేళ రాష్ట్రం నిర్వహించాలని భావించినా అందుకు కేంద్ర ప్రభుత్వ అనుమతి తప్పనిసరి. అంతేకాదు, సేకరించిన డాటా వెల్లడిపై కూడా అనేక ఆంక్షలను విధించింది. రాష్ట్ర ప్రభుత్వం పేరుకు ఇంటింటి సర్వే అని చెప్పి రాష్ట్రవ్యాప్తంగా జనాభాగణననే నిర్వహించి అందరినీ మభ్యపెట్టిందని విపక్షాలు ఇప్పటికే ఆరోపించాయి. కేంద్రం సర్వేకు అంగీకరించడంతో అదీ తమ ఘనతే అని చెప్ప కున్నారు. కేంద్రం మెడలు వంచామని బుకాయించారు. రాహుల్ నామ జపంతో సమస్యలు పక్కదారి పట్టిస్తున్నారు. మొత్తంగా ఇప్పుడు గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి సర్పంచ్, వార్డు మెంబర్ స్థానాల రిజర్వేషన్ల ఖరారులో పూర్తి గందరగోళం నెలకొన్నది. సర్కారు జారీచేసిన మార్గదర్శ కాలకు విరుద్ధంగా జిల్లాల్లో ఎక్కడికక్కడ అధికారులు ఇష్టారీతిన రిజర్వేషన్లను ఖరారు చేసినట్లు ఆరోపణలు వస్తున్నాయి. తొలిదశలో నోటిఫికేషన్ జారీ చేసినప్పుడు ఎస్సీ, ఎస్టీలు ఒక్కరూ లేనిచోట కూడా ఆ వర్గాలకు స్థానాలను రిజర్వ్ చేయడం, పూర్తిగా ఎస్టీలే ఉన్నచోట ఇతర వర్గాలకు రిజర్వ్ చేయడం చూశాం. ఇప్పుడు కూడా అలాంటి విమర్శలే వస్తున్నాయి. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి 50 శాతానికి మించకుండా ఎస్టీ, ఎస్సీ, బీసీలకు రిజర్వేషన్లు ఖరారు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల జీవో-46ను విడుదల చేసింది. సర్పంచ్ స్థానాలకు ఆర్డీవోలు, వార్డు మెంబర్ల స్థానాలకు ఎంపీడీవోలు రిజర్వేషన్లను ఖరారు చేయాల్సి ఉన్నది. రిజర్వేషన్లను ఏప్రాతిపదికగా నిర్ణయించాలో సర్కారు మార్గదర్శ కాల్లో పేర్కొన్నది. జనాభా దామాషా ప్రకారం తొలుత ఎస్టీ, ఎస్సీ, బీసీ, తదుపరి మహిళా స్థానాలను ఖరారు చేయాల్సి ఉన్నది. ఆయా స్థానాలకు అనుగుణంగా గ్రామం, మండలం, జిల్లా, ఆపై రాష్ట్రం యూనిట్‌గా నిర్దేశిత కోటా ప్రకారం స్థానాలను రిజర్వ్ చేయాల్సి ఉంటుంది. సగం కంటే ఎక్కువ ఏ జనాభా ఉంటే ఆ వర్గానికి మొదటి ప్రాధాన్యంగా స్థానాలను రిజర్వ్ చేస్తూ వెళ్తుంటారు. ఇదీ ఆయా స్థానాల రిజర్వేషన్లకు అనుసరించే పక్రియ. ఎప్పడూ ఇదే పద్ధతిని అవలంబిస్తున్నారు. షెడ్యూల్డ్ ఏరియాలోనూ ఎస్టీలకు మొత్తం స్థానాల్లో సగానికి తగ్గకుండా ఉండాలి. వందశాతం ఎస్టీ జనాభా ఉన్నచోట మొత్తంగా వారికే కేటాయించాల్సి ఉంటుంది.ఇదిలా ఉంటే వార్డు మెంబర్ స్థానాలకు ఇంటింటి సర్వే-2024 లెక్కలను, సర్పంచ్ స్థానాలకు 2011 జనాభా లెక్కలను పరిగణనలోకి తీసుకొని ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు ఖరారు చేయాలని, ఇంటింటి సర్వే-2024 లెక్కలను పరిగణనలోకి తీసుకుని బీసీలకు రిజర్వేషన్లు ఖరారు చేయాలని ఆదేశించడం చర్చనీయాంశంగా మారింది. దీంతో రిజర్వేషన్ల కేటాయింపు మొత్తంగా గందరగోళంగా మారిందని తెలుస్తున్నది. రాష్ట్రవ్యాప్తంగా నిబంధనలకు విరుద్ధంగా సీట్లను అలాట్ చేశారనే విమర్శలొస్తున్నాయి. అనేకచోట్ల గందరగోళంగా జరిగిందంటూ ఆశావహులు ఇప్పటికే అభ్యంతరాలను వ్యక్తం చేస్తున్నారు. జర్వేషన్లలో బీసీలకు తీరని అన్యాయం జరుగుతున్నదని బీసీ సంఘాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేస్తున్నాయి. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇప్పటికే పలు జిల్లాల్లో సర్పంచ్, వార్డుమెంబర్ స్థానాలకు రిజర్వేషన్లను ఖరారు చేశారు. అన్ని జిల్లాల్లో బీసీ కోటాను తగ్గించి జనరల్ కోటను పెంచారని బీసీ సంఘాలు చెప్తున్నాయి. రొటేషన్ ముసుగులో బీసీలకు రావాల్సిన సర్పంచ్ స్థానాలను అగ్రకులాలకు కట్టబెడుతున్నారని మండిపడుతున్నాయి. మొత్తంగా ఇప్పుడు వస్తున్న విమర్శలు, ఆందోళనలకు ప్రభుత్వం సమాధానం ఇచ్చుకోవాలి. అలాగే పారదర్శకంగా రిజర్వేషన్ల అమలు, ఎన్నికల నిర్వహణ జరగాలి. అప్పడే ప్రభుత్వ నిజాయితీ కనిపిస్తుంది.

## భక్తులందరికీ ఉచితంగా అంతరాలయ దర్శనం

శ్రీ కనకదుర్గమ్మ వారి దర్శనం నిమిత్తం సర్వ దర్శనం(ఉచిత దర్శనం) క్యూలైన్ లో వచ్చే భక్తులకు ఉచితంగా అంతరాలయ దర్శనం కల్పించే దిశగా ట్రయల్ రన్ మంగళవారం మధ్యాహ్నం రాహుకాల సమయం ప్రారంభం అయిన 3 నుండి ఒక గంట సేపు జరిగింది. ఉచిత దర్శనం క్యూలైను ను ధర్మకర్తలమండలి చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, కార్యనిర్వహణాధికారి వీకే శీనానాయక్ స్వయంగా అంతరాలయ దర్శనం లైన్ లో మెర్జ్ చేశారు. ఉచిత దర్శనంలో వెళుతున్న భక్తులకు ఒక్కసారిగా అంతరాలయ దర్శనం కల్పించడంతో ఆనందం వ్యక్తం చేశారు. 3 నుండి 4 వరకు సుమారు 1500 మందికి పైగా భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఉచిత దర్శనం భక్తులను కొద్దిసేపు అంతరాలయం దర్శనం ఏర్పాటు చేసే విషయంలో ప్రయోగాత్మకంగా మంగళవారం చూసినట్లు, తదుపరి ధర్మకర్తల మండలిలో చర్చించి దేవదాయ శాఖ మంత్రి, దేవదాయ కమిషనర్ వార్ల ఆమోదంతో ఎలా ముందుకు సాగాలి అనేది నిర్ణయిస్తామని చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఈవో శీనానాయక్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ధర్మకర్తలమండలి సభ్యులు శ్రీ ఏలేశ్వరపు సుబ్రహ్మణ్యకుమార్ తదితరులు పాల్గొన్నారు. సామాన్య భక్తులకు ఇలా ఆకస్మికంగా అంతరాలయ దర్శనం కల్పించడం పట్ల భక్తులు ఆనందం వ్యక్తం చేశారు.



## సీమలో సిరుల పంటలను కాపాడుకోవాలి



అలాగే ప్రపంచ బ్యాంకు నిధులతో రాయలసీమ అభివృద్ధికి ఏయే అంశాల్లో దృష్టి సారించాలనే అంశంపై సీఎం చంద్రబాబు చర్చించారు.
నీతి ఆయోగ్ సిఫార్సులతో ఉమ్మడి రాయలసీమ, ప్రకాశం జిల్లాల పరిధిలోని 9 జిల్లాల్లోని హార్టికల్చర్, రహదారులు, ఇరిగేషన్ ప్రాజెక్టులు, ఆర్ అండ్ బి రోడ్లు, పంచాయతీ రాజ్ రోడ్లు వంటి అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ...'రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దటం లక్ష్యంగా పెట్టుకోవాలి. సర్టిఫికేషన్, ట్రేసబిలిటీ వంటి అంశాలపై దృష్టి పెట్టాలి. రాయలసీమలో మొత్తంగా 65 రకాల ఉద్యాన పంటలు పండుతుంటే... డిమాండ్ డ్రివెన్ హార్టికల్చర్ 18 రకాల పంటలకు మంచి డిమాండ్ ఉంది. ఈ రకాల పంటలను పండించేలా ఉద్యాన రైతులను ప్రోత్సహించాలి. అప్పుడు సీమలో ఉద్యాన పంటల ద్వారా ఆదాయాన్ని పెంచుకోవడం సులువుగా ఉంటుంది. దీనికోసం రైతులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలి. రెగ్యులర్ క్రాప్స్ కంటే... భవిష్యత్తులో ప్రజల అలవాట్లకు అనుగుణంగా పంటలు పండించాల్సి ఉంటుంది. అంతర్జాతీయస్థాయి ప్రమాణాలతో ఉత్పత్తి, టేబుల్ వెరైటీలను పండించి ఆ పంటలకు విలువ జోడించాలి. అప్పుడే రైతులకు ఆర్థిక ప్రయోజనాలు అందుతాయి. మైక్రో ఇరిగేషన్ ద్వారా ఈ ఉద్యాన పంటలకు నీటిని అందించాలి. హార్టికల్చర్ జోన్లుగా తీర్చిదిద్ది ప్రోత్సాహకాలు కల్పించాలి. ఆర్గానిక్ సేద్యం ద్వారా ఉద్యాన పంటలు పండించాలి. ప్రపంచస్థాయి ప్రమాణాలతో ఉద్యాన పంటలు పండిస్తే అది రైతులకు మేలు కలుగుతుంది. ఆక్వా రంగం తరహాలోనే ఉద్యాన రంగం కూడా భవిష్యత్తులో అగ్రస్థానానికి చేరుతుంది. ఈ 9 జిల్లాల పరిధిలో ప్రస్తుతమున్న 10 రకాల ఉద్యాన పంటలతో పాటు...డిమాండ్ ఉన్న మరో 8 పంటలను కూడా పండించేలా చర్యలు తీసుకోండి" అని ముఖ్యమంత్రి ఆదేశించారు.

**అంతర్జాతీయ మార్కెట్‌కు సీమ ఉత్పత్తులు**

'50 లక్షల ఎకరాల్లో ఉద్యాన పంటల ద్వారా పెద్ద ఎత్తున రైతులకు ప్రయోజనం కలుగుతుంది. 18 ముఖ్యమైన పంటలను లక్ష్యంగా చేసుకుని వాటికి మంచి సాగు సదుపాయాలు కల్పించటం, రవాణా, లాజిస్టిక్స్, మార్కెటింగ్, కోల్డ్ చైన్‌లాంటి మౌలిక సదుపాయాలు కల్పించాలి. దుబాయ్ లాంటి ప్రాంతాలకు ఎయిర్ కార్గో ద్వారా రవాణా చేయగలగాలి. దుబాయ్ నుంచి ప్రపంచంలోని ఇతర ప్రాంతాలకు పండ్లను రవాణా చేసే అవకాశం ఉంటుంది. స్పెషల్ కార్గోగా ఈ పండ్లను అంతర్జాతీయ మార్కెట్లకు తరలిస్తే రైతులు, ఈ ప్రాంత భవిష్యత్ మారిపోతుంది. రాయలసీమ ప్రాంతంలో ఇంకా కవర్ కానీ గ్యాప్స్‌ను గుర్తించి అక్కడకూ నీటి సరఫరా కోసం ఎంత వ్యయం అవుతుందో అంచనా వేయండి. రాయలసీమకు మంచి రహదారులు వచ్చాయి. మారుమూల ప్రాంతాలను కలుపుతూ మరికొన్ని రహదారులు రావాల్సి ఉంది. తద్వారా మార్కెటింగ్ మెరుగుపడుతుంది. ఉద్యాన పంటల సాగు మొదలుకుని మార్కెటింగ్ వరకు వివిధ ప్రాజెక్టులను చేపడుతున్నాం. ఈ మేరకు మొత్తంగా రూ.14,800 కోట్ల విలువైన ప్రాజెక్టులకు ఖర్చు పెట్టబోతున్నాం. ఇందులో సబ్సిడీ రూపంలో రూ.9,000 కోట్లు ఇచ్చేలా ప్రణాళిక సిద్ధం చేస్తున్నాం. ఈ విషయం రైతులకు అర్థమయ్యేలా చెప్పాలి. అరటి, చినీ, బొప్పాయి, దానిమ్మ, మామిడి, ఉల్లి, టమోటా, మిరప, నిమ్మ లాంటి వివిధ ఉద్యాన పంటలపై ఫోకస్ పెట్టాలి"అని సీఎం వివరించారు. ఈ సమీక్షలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల వల్ల భూగర్భ జలాలు రాయలసీమలో మెరుగ్గా ఉన్నాయనే ప్రస్తావన వచ్చింది. హంద్రీ-నీవా సహా వివిధ ప్రాజెక్టుల ద్వారా నీటిని సరఫరా చేస్తుండడం వల్ల సీమలో ఉద్యాన సాగు గతంతో పోల్చుకుంటే సులభతరం అయిందని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ అభిప్రాయపడ్డారు. పంటలు చక్కగా పండడం వల్ల ఓవైపు రైతులకు ఆదాయం రావడంతోపాటు... భూముల రేట్లు పెరిగాయని దానికి తమ ప్రాంతమైన ఉమ్మడి అనంతపుర జిల్లానే ప్రత్యక్ష ఉదాహరణ అని మంత్రి చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక, వ్యవసాయ, హార్టికల్చర్, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి, ఇరిగేషన్ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## అన్ని హాస్టళ్లల్లో ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు

రెసిడెన్షియల్ పాఠశాలల్లోనూ ఆర్వో ప్లాంట్లను ఏర్పాటు చేయాలి. డాక్టర్లతో విద్యార్థులకు రెగ్యులర్ హెల్త్ చెకప్స్ చేయించాలి. హాస్టళ్లలోని 4.17 లక్షల మంది విద్యార్థుల రక్త నమూనాలు సేకరించి సమస్యలు ఉన్నవారిని ముందుగానే గుర్తించి చికిత్సలు అందించాలి. బడుగు విద్యార్థులకు చేసే సాయాన్ని బాధ్యతగా తీసుకోవాలి. సమాజంలో ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో హాస్టళ్లు పెట్టారు. దీనికి విఘాతం కల్గించేలా అలక్ష్యం చేస్తే ఊరుకునేదే లేదు. హాస్టళ్లల్లో పరిస్థితి పరిశీలించేందుకు క్షేత్రస్థాయి పర్యటనల చేపట్టడంతో పాటు...పరిస్థితులపై నిత్యం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించుకోవాలి.

**ప్రతి వారం ఆర్వో ప్లాంట్ల ఆడిటింగ్**

"సంక్షేమ రంగానికి చెందిన శాఖలన్నీ కలిపి ఉమ్మడిగా ఓ కమాండ్ కంట్రోల్ రూం ఏర్పాటు చేసుకోవాలి. అన్ని హాస్టళ్లల్లోని విద్యార్థులకు డిజిటల్ హెల్త్ రికార్డ్స్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలి. వైద్య పరీక్షలు నిర్వహించే సందర్భంగా విద్యార్థుల్లో ఏమైనా ఆరోగ్య సమస్యలు గుర్తిస్తే... ఆ అనారోగ్య సమస్యలకు గల మూలాలను విశ్లేషించాలి. దానికి అనుగుణంగా వైద్యం అందేలా చూడాలి. ఏజెన్సీ ప్రాంతాల్లోని హాస్టళ్లపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం పెరిగేలా ప్రత్యేక కౌన్సిలర్లతో కౌన్సిలింగ్ ఇప్పించండి. బాలుర హాస్టళ్లల్లోని వారికి మగ కౌన్సిలర్ల ద్వారా... బాలికల హాస్టళ్లోని వారికి మహిళా కౌన్సిలర్లతో కౌన్సిలింగ్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలి. ఎలాంటి పరిస్థితులనైనా తట్టుకునే ఆత్మస్థైర్యంతో నిలబడగలిగేలా విద్యార్థులను తీర్చి దిద్దాలి. హస్టళ్లల్లో నీటి సరఫరా విషయంలో పంచాయతీరాజ్, హెల్త్, మున్సిపల్ శాఖలు, సంక్షేమ, వైద్యారోగ్య శాఖలు కలిసి పని చేయాలి. అన్ని హాస్టళ్లల్లో వాటర్ శాంపిల్స్ కూడా తీసుకోవాలి. ఎనిమియా, సికెల్ సెల్ వ్యాధులపై అవగాహన కల్పించే బాధ్యతను అధికారులపైనే ఉంది."అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు డోలా బాల వీరాంజనేయ స్వామి, గుమ్మడి సంధ్యారాణి, ఎస్సీ, ఎస్టీ, బీసీ, పంచాయతీ రాజ్, వైద్యారోగ్య శాఖలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## హక్కుల గురించి మాట్లాడతారు కానీ... బాధ్యతల గురించి ఆలోచించరు

మొదటి పేజీ తరువాయి



డిబేట్, క్విజ్ పోటీలలో అద్భుతమైన ప్రతిభ కనబరిచి ఈ గౌరవాన్ని దక్కించుకుంది. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, "నేటి విద్యార్థులే రేపటి మా భవిష్యత్. ముఖ్యమంత్రి చంద్రబాబు, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా యువశక్తి ప్రాధాన్యత గురించి తరచూ చెబుతుంటారు. రాజ్యాంగ దినోత్సవం రోజున విద్యార్థులతో మాక్ అసెంబ్లీ నిర్వహించాలనే ఆలోచనను సీఎం గారితో చర్చించి నిర్ణయించాం" అని తెలిపారు.పాఠశాల స్థాయి నుంచే విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని లోకేశ్ వివరించారు. "అమ్మకు చెప్పలేని పనులు చేయకూడదని బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు గారు నిన్నటి విలువల విద్యాసదస్సులో చక్కగా చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందిస్తాం. విద్యార్థులు బాగా చదువుకుని, ఉన్నత స్థానాలకు ఎదిగి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలి" అని ఆకాంక్షించారు. ప్రతి ఏటా స్టూడెంట్ మాక్ అసెంబ్లీ నిర్వహిస్తామని, కనకపుట్లమ్మను చూసి మరో పది మంది విద్యార్థులు స్ఫూర్తి పొందుతారని అన్నారు. ఈ సందర్భంగా, "రేపటి మాక్ అసెంబ్లీలో మాకేమైనా సలహాలు, సూచనలు ఇస్తారా?" అని మంత్రి సరదాగా వ్యాఖ్యానించారు. కార్యక్రమానికి సీఎం, స్పీకర్ హాజరవుతున్నందున జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మాక్ అసెంబ్లీకి ఎంపికవడంపై విద్యార్థిని ఆనందం వ్యక్తం చేస్తూ, ఆసక్తిగా ఎదురుచూస్తున్నానని చెప్పింది.
ప్రభుత్వ పాఠశాలల్లో భోజనం గతంలో కంటే మెరుగ్గా ఉందని తెలిపింది. దీనిపై స్పందించిన లోకేశ్, రాష్ట్రవ్యాప్తంగా సెంట్రలైజ్డ్ కిచెన్‌లు ఏర్పాటు చేసి విద్యార్థులకు మరింత నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం విద్యార్థిని కుటుంబ యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. పుట్టుకతో దివ్యాంగుడైన ఆమె తండ్రి రాము, ట్రై-స్కూటర్‌పై కూరగాయలు అమ్ముతూ కుటుంబాన్ని పోషిస్తున్నారని తెలుసుకున్నారు. తమ ఇద్దరు కుమార్తెలకు 'తల్లికి వందనం' పథకం అందుతోందని, తనకు రూ.6,000 పింఛన్ వస్తోందని రాము మంత్రికి వివరించారు. దీనిపై స్పందించిన లోకేశ్, కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. "మంగళగిరి నా కుటుంబంలా మారిపోయింది. నాపై మరింత బాధ్యత పెరిగింది" అని అన్నారు. విద్యార్థిని శ్రీ కనకపుట్లమ్మ భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని



## శతాబ్దాల గాయాలు మానిపోయాయి

ఈ ఆలయ నిర్మాణానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ నమస్కరిస్తున్నానన్నారు.
రామాలయ నిర్మాణ యజ్ఞానికి నేడు పూర్ణాహుతి జరిగిందని తెలిపారు. ధర్మధ్వజం కేవలం జెండా కాదు.. భారతీయ సంస్కృతి పునర్వికాసానికి చిహ్నం అని అభివర్ణించారు. సంకల్పం, సఫలతకు ఈ ధ్వజం ప్రతీక అని అన్నారు. శ్రీరాముడి సిద్ధాంతాలను ఈ జెండా ప్రపంచానికి చాటుతుందని, స్ఫూర్తి, ప్రేరణను ఇస్తుందని, కర్మ, కర్తవ్యాల ప్రాముఖ్యాన్ని ధర్మధ్వజం చెబుతుందని మోడీ అన్నారు. పేదలు, దు:ఖితులు లేని సమాజాన్ని మనం ఆకాంక్షిస్తున్నామన్నారు. ఒక వ్యక్తి పురుషోత్తముడిగా ఎలా ఎదిగాడో అయోధ్య చెబుతుందన్నారు. రాముడు కులం చూడడు.. కేవలం భక్తి మాత్రమే చూస్తాడు అని చెప్పాడు. ధర్మధ్వజంపై కోవిదార్ వృక్షం మన ఇతిహాసాల వైభవానికి ప్రతీకగా నిలుస్తుంది అని ప్రధాని తెలిపారు. మన చుట్టూ కొందరు ఇంకా బానిస భావజాలంతో ఉన్నారని, రాముడు ఓ కాల్పనిక వ్యక్తి అని వారు అంటున్నారనీ, అలాంటి బానిస భావజాలం ఉన్న వ్యక్తులకు చోటు ఇవ్వొద్దు అని సూచించారు. భారత్‌లో ప్రతి ఇంట్లో, ప్రతి మనసులో రాముడు ఉన్నాడని అన్నారు. ప్రజాస్వామ్యానికి భారత్ పుట్టినిల్లు అని, ఇది మన డీఎన్ఏలోనే ఉంది అని మోడీ అన్నారు. శతాబ్దాల క్రితమే భారత్‌లో ప్రజాస్వామ్య విధానం ఉందని చెప్పారు. తమిళనాడులోని ఉత్తర మేరూర్ శాసనం ప్రజాస్వామ్యం గురించి చెబుతోందన్నారు. వచ్చే వెయ్యేళ్లు భారత్ తన శక్తిని ప్రపంచానికి చాటాలని, మానవ వికాసానికి అయోధ్య కొత్త నమూనా ఇస్తుంది అని మోడీ ఆకాంక్షించారు.




## ఎపిలో కొత్తగా మరో మూడు జిల్లాలు

ముఖ్యమంత్రి ఆమోదం తెలిపారు. కొత్తగా 5 రెవెన్యూ డివిజన్లను ఏర్పాటు చేసేందుకు కూడా అంగీకరించారు. అనకాపల్లి జిల్లాలో నక్కపల్లి, ప్రకాశం జిల్లాలో అద్దంకి, కొత్తగా ఏర్పాటయ్యే మదనపల్లి జిల్లాలో పీలేరు, నంద్యాల జిల్లాలో బనగానపల్లె, శ్రీసత్యసాయి జిల్లాలో మడకశిర రెవెన్యూ డివిజన్లు ఏర్పాటుకు నిర్ణయించారు. కర్నూలు జిల్లా పెద్ద హరివనాన్ని కొత్త మండలంగా ఏర్పాటుకు నిర్ణయం తీసుకోగా.. ఆదోని మండలాన్ని విభజించి కొత్త మండలం ఏర్పాటు చేసేందుకు ముఖ్యమంత్రి ఓకే చెప్పారు. ఇక కొత్త జిల్లాలు, రెవెన్యూ డివిజన్ల ఏర్పాటుకు సంబంధించి ప్రభుత్వం నోటిఫికేషన్‌ను విడుదల చేయనుంది.

## కొనసాగుతున్న మావోయిస్టు లొంగుబాట్లు...

సప్లై టీమ్ సభ్యులు వంటి పలు స్థాయిలకు చెందిన వారు ఉన్నారు.లొంగిపోయిన వారిలో ముగ్గురు ఒక ఎస్ఎల్ఆర్, ఒక ఇన్సాస్, ఒక .303 రైఫిల్‌తో సహా ఆయుధాలను భద్రతా దళాలకు అప్పగించారు. ఈ పరిణామంతో 2025లో ఇప్పటివరకు జిల్లాలో మొత్తం 287 మంది మావోయిస్టు క్యాడర్లు లొంగిపోయారని నారాయణ్‌పూర్ ఎస్పీ రాబిన్సన్ గుడియా తెలిపారు.గత 50 రోజుల్లోనే బస్తర్ వ్యాప్తంగా 512 మంది మావోయిస్టు క్యాడర్లు హింసను వీడి జనజీవన స్రవంతిలో చేరారని బస్తర్ రేంజ్ ఐజీ సుందర్‌రాజ్ పత్తిలింగం పేర్కొన్నారు. మావోయిస్టు అగ్ర నాయకులు దేవ్‌జీ, రామ్‌దర్‌లకు కూడా లొంగిపోవడం తప్ప మరో మార్గం లేదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ప్రతిష్ఠా మామ్‌గయ్, ఐటీబీపీ, బీఎస్ఎఫ్ కమాండర్లు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



# సమష్టి కృషితోనే సమగ్రాభివృద్ధి సాధ్యం..

**- జిల్లా అభివృద్ధిలో ఉద్యోగుల ప్రాత కీలకం..**
**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:
సమష్టి కృషితోనే సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందని జిల్లా అభివృద్ధిలో ఉద్యోగులు అందిస్తున్న సహకారం మరువలేనిదని ప్రజలకు పారదర్శకమైన సేవలందించి ప్రభుత్వ లక్ష్యాలను సాధించడంలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్‌గా పదవీ బాధ్యతలు చేపట్టి ఏడాది పూర్తిచేసుకున్న సందర్భంగా ఏపీ ఎన్జీవో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు డి.సత్యనారాయణ రెడ్డి, సహాధ్యక్షులు వేమూరి ప్రసాద్, కార్యదర్శి డి.రమేష్, నగర అధ్యక్షులు సీవీఆర్ ప్రసాద్ ఆధ్వర్యం లో జిల్లా, నగర కార్యవర్గ సభ్యులు మంగళవారం జిల్లా కలెక్టర్ విడిది కార్యాల యంలో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ జిల్లాలో చేపట్టిన అభివృద్ధి, సంక్షే మ కార్యక్రమాలు విజయవంతం కావడంలో ఉద్యోగులు అందిస్తున్న సహకారం మరువలేనిదన్నారు. ప్రభుత్వం ప్రజల భాగస్వామ్యంతో సుస్థిరాభివృద్ధి సాధించే దిశగా అడుగులు వేస్తుందన్నారు. జిల్లాలో వ్యవసాయ పారిశ్రా మిక పర్యాటక సేవారంగాల్లో వార్షికవృద్ధి లక్ష్య సాధనకు సమష్టి కృషి అవసరమన్నారు. స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ లక్ష్యాలను సాధించేందుకు మరింత కృషిచేయాలన్నారు. సంక్షేమానికి, అభివృద్ధికి సమ ప్రాధాన్యమిస్తూ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించాలన్న రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చడంలో ఉద్యోగుల భాగస్వామ్యం కీలకమన్నారు. జిల్లాలో ఏడాదిగా సాధించిన విజయాలు అధికారులు, ఉద్యోగుల సమన్వయంతో సాధ్యపడిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఉద్యోగులకు ఎదురయ్యే సమస్యలను తమ దృష్టికి తీసుకొస్తే వాటిని త్వరితగిన పరిష్కరించడంలో ఎప్పుడూ ముందుంటానని భరోసా కల్పించారు.
ఏపీ ఎన్జీవో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు డిఎస్ఎన్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి వైపు పరుగులు పెట్టిస్తూ ప్రజల కలెక్టర్‌గా పేరు తెచ్చుకోవడం ఉద్యోగులకు గర్వకారణం అన్నారు.
ఏ పి ఎన్జిజిఒ రాష్ట అధ్యక్షులు విద్యాసాగర్ నేతృత్వం లో ఉద్యోగులు పారదర్శకత, నిబద్ధతతో సేవలందిస్తూ జిల్లా యంత్రాంగం అప్పగించిన బాధ్యతలను పూర్తిస్థాయిలో నిర్వర్తించేందుకు ఉద్యోగులూ ఎల్లప్పుడు సిద్దంగా ఉంటారన్నారు.జిల్లా కలెక్టర్‌ను కలిసిన వారిలో ఏపీ ఎన్జీవో అసోసియేషన్ జిల్లా కార్యవర్గ సభ్యులు వి.వి. ప్రసాద్, పి.రమేష్, బి.సతీష్ కుమార్, ఎం.రాజుబాబు, డి.విశ్వనాథ్, బీవీ రమణ, రామకృష్ణ, మహిళా ప్రతినిధి కె.శివలీల, నగర కార్యవర్గ సభ్యులు సీవీఆర్ ప్రసాద్, ఎస్ కే నజీరుద్దీన్, వి.రాజశేఖర్, దిలీప్ కుమార్, కె.మధుసూదనరావు, శ్రీనివాసరావు, విజయశ్రీ, సాగర్, రవి తదితరులు పాల్గొన్నారు



## ఆలయ అభివృద్ధికి కృషి చేస్తాం

**- కడప ఎంపీ వైఎస్. అవినాష్ రెడ్డి**

ప్రజాభూమి, వేంపల్లె
మండలంలోని నందిపల్లి గ్రామంలో వెలసిన నందీశ్వర ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి అన్నారు. మంగళవారం నందిపల్లి గ్రామంలో నిర్మాణ దశలో ఉన్న ఆలయాన్ని సందర్శించారు. అనంతరం సంబంధిత ఆలయ పనులను పరిశీలించారు. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ని శాలువ కప్పి ఘనంగా సత్కరించారు. ఆలయ కమిటీ ఛైర్మన్ మారం శ్రీకాంత్ రెడ్డితో కలిసి ఆలయానికి సంబంధించి పలు సలహాలు సూచనలు చేశారు. ఎల్లవేళలా తనవంతు సహాయ సహకారాలు ఉంటాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సులోచనమ్మ, వైసీపీ మండల కన్వీనర్ కె.చంద్రఓబుల్ రెడ్డి, వేముల మండల పరిశీలకుడు రామలింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లింగ వివక్ష నిర్మూలనకు కృషి చేయాలి

**- ఏపీఎం వెంకటేశ్వర రావు**



ప్రజాభూమి, వేంపల్లె
లింగ వివక్ష నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని మండల సమాఖ్య ఏపీఎం వెంకటేశ్వర రావు పిలుపునిచ్చారు. మంగళవారం కేంద్ర మంత్రి జెండర్ కాంపెయిన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక సమాఖ్య కార్యాలయంలో ఏర్పాటు చేసిన విడియో సమీక్షా కార్యక్రమంలో సమాఖ్య సభ్యులు, సిబ్బంది, జెండర్ సబ్ కమిటీ సభ్యులు వీక్షించారు. అలాగే లింగ సమానత్వం, మహిళలకు సమాన హక్కులు, అవకాశాలు, నాయకత్వం, దేశ ఆర్థిక అభ్యున్నతికి మానవహారం ఏర్పడి జెండర్ ప్రతిజ్ఞ, ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఓబి సభ్యులు లక్ష్మీప్రసన్న, శివకుమారి, జెండర్ సబ్ కమిటీ సభ్యులు వెంకట సుబ్బమ్మ, సునంద, సీసీ లు రామలింగయ్య, అనిల్, బాబు, జయలక్ష్మీ, సదాశివుడు, రెడ్డయ్య తదితరులు పాల్గొన్నారు.





## చట్టాలపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలి

ప్రజాభూమి, హిందూపురం టౌన్
పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి తోడు విద్యార్థులు చట్టాలపై కూడా అవగాహన పెంచుకోవాలని నారాయణ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మణ్ పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని నారాయణ జూనియర్ కళాశాలలో భారత రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకుని లోక్ అదాలత్ ఆధ్వర్యంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించే నిమిత్తం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. న్యాయవాదులు సుదర్శన్, శ్రీనివాస్ రెడ్డి, రవిచంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రతి విద్యార్థికి కనీస స్థాయిలో చట్టాలపై అవగాహన ఉండాలన్నారు. మనిషి పుట్టుక నుండి మరణం వరకు ప్రతి అంశం చట్టంతో ముడిపడి ఉంటుందన్నారు. ముఖ్యంగా 18 ఏళ్లు దాటని వ్యక్తులు ఎట్టి పరిస్థితిలోనూ ద్విచక్ర వాహనాలను ఉపయోగించరాదన్నారు. అలా ఉపయోగించి ప్రమాదాలు జరిగితే వాహనం నడిపిన వారితో పాటు తల్లిదండ్రులపై కూడా చర్యలు ఉంటాయన్నారు.
అదేవిధంగా భారత రాజ్యాం గం కల్పించిన హక్కులు, బాధ్యతల గురించి కూడా విద్యార్థులు చైతన్యం కలిగి ఉండాల న్నారు. విద్యార్థి దశ ఎంతో కీలకమైందని, ఈ దశలో నిర్ణయాలు తీసుకుని బంగారు భవిష్య త్తుకు బాటలు వేసుకోవాలన్నారు.
లక్ష్యం లేని చదువు నిరర్థకమని, ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని దాన్ని చేరుకునేందుకు కృషి, పట్టుదల, అంకిత భావంతో ముందుకెళ్లాలన్నారు. ఇందులో భాగంగా బాల్యవివాహాలు, ఫోక్సా, రహదారి భద్రత, మహిళల వేధింపు తది తర చట్టాల గురించి వివరించారు. ఈ కార్యక్ర మంలో న్యాయవాది గురునాథ్, లైజనింగ్ అధికారి శ్రీనివాసులు, లోక్ అదాలత్ సిబ్బంది హేమావతి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## సువర్ణ భారతిచే రూ. లక్ష విలువ చేసే పుస్తకాల వితరణ

ప్రజాభూమి, హిందూపురం టౌన్
హిందూపురం పట్టణంలోని సువర్ణ భారతి విద్యా సంస్థల ఆధ్వర్యంలో మంగళవారం లో లక్ష రూపాయల విలువ చేసే పుస్తకాలను ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలకు వితరణగా అందజేశారు. విద్యా సంస్థల చైర్మన్ నీలకంఠరెడ్డి, పరిపాలన అధికారి అనిల్ కుమార్ లు బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అనూరాధకు అందజేశారు. విద్యార్థుల విద్యాభ్యాసానికి ఈ పుస్తకాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అధ్యాపకులు పేర్కొన్నారు. సైన్స్, గణితం, ఫిజిక్స్ తదితర ఇంటర్మీడియట్ సబ్జెక్టులకు సంబంధించిన పుస్తకాలను అందజేశారు. విద్యార్థుల విద్యాభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని అవసరమైన పుస్తకాలను వితరణగా అందజేయడం పట్ల కళాశాల అధ్యాపకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.



## ఆర్టీసీ కార్మికులపై దాడులకు నిరసనగా ఆర్ టి సి హైర్ బస్ ఉద్యోగుల నిరసన

**బస్సులు ఆగిపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడ్డ ప్రయాణికులు**
**ఎమ్మెల్యే రాజగోపాల్ హామీతో ఆందోళన విరమించిన ఆర్టీసీ కార్మికులు**
**ఆర్టీసీ డిఎం తీరుపై ఎమ్మెల్యే రాజగోపాల్ అసంతృప్తి**



జగ్గయ్యపేట, ప్రజాభూమి ప్రతినిధి
ఆర్టీసీ కార్మికులపై ఈ వారంలోనే మూడుసార్లు దాడులు జరగడాన్నీ నిరసిస్తూ మంగళవారం జగ్గయ్యపేట డిపో లోని ఆర్టీసీ హైర్ బస్సు ఉద్యోగులు బస్సులను బయటకు తీయకుండా నిరసన చేపట్టారు. ఉదయం 5 గంటల నుంచి ఆర్టీసీహైర్ బస్ ఉద్యోగులు చేపట్టిన ఆందోళనకు ఆర్టీసీ కార్మిక సంఘాలు మద్దతు పలి కాయి .ఆర్టీసీ కార్మికులు తమకు రక్షణ కల్పించాలని తమపై దాడి చేసిన వారిని తక్షణం అరెస్టు చేయాలని నినాదాలు చేస్తూ డిపో వద్ద ఆందోళనకు దిగారు. దీంతో బస్టాండ్ వద్ద వందలాది మంది ప్రయాణికులు బస్సులు రాక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. విషయం తెలిసి శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ డిపో వద్దకు వచ్చి కార్మికుల తో సమస్యలపై చర్చించారు. విషయంలోకి వెళ్తే సోమవారం వీరబాబు అనే డ్రైవర్ పై ఆర్టీసీ బస్టాండ్ లో దాడి జరిగింది. విజయవాడ నుంచి వస్తున్న ఒకప్రయాణికు దీని మహిళా సీట్లో కూర్చున్నందుకు వెనకాల వెళ్లి కూర్చోమని అన్నందుకు బస్సు జగ్గయ్యపేట వచ్చినాక అతను ఫోంచేస్తుండగా అతని మనుషులతో దాడి చేసినట్లుగా తెలుస్తోంది ఈ ఘటనలో వీరబాబు ముక్కుకు తీవ్ర గాయం అయింది. అలానే సోమవారం రాత్రి చిల్లకల్లు సెంటర్లో ఆటో కార్మికులు డ్రైవర్ భాష పై దాడి చేశారు. వారం రోజుల క్రితం షేర్ మహమ్మద్ పేట లోను ఆర్టీసీ కార్మికులపై దాడి జరిగింది. ఈ ఘటనలతో తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ ఆర్టీసీ ఉద్యోగులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేస్తూ కార్మికులు నిరసనకు దిగారు. ఆందోళన చేస్తున్న ఆర్టీసీ కార్మికులతోఎమ్మెల్యే రాజగోపాల్ చర్చించి ఆర్టీసీ ఉద్యోగులపై దాడి చేసిన వారి పై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పట్టణ ఎస్ఐ జి రాజు సైతం ఈ చర్చల్లో పాల్గొని కార్మికులపై దాడులు చేస్తే కేసులు నమోదు చేస్తామని ఇప్పటివరకు దాడులు చేసిన వారి పై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని కార్మికులకు ఎస్సై రాజు హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే రాజగోపాల్, పట్టణ ఎస్ఐ రాజులు హామీతో ఆర్టీసీ కార్మికులు ఆందోళనను విరమించారు. ఉదయం ఐదు గంటలకు ఆర్టీసీ కార్మికుల నిరసనతో బస్సులు ఆగిపోవడంతో వందలాదిమంది ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

**డి ఎం తీరిపై ఎమ్మెల్యే రాజగోపాల్ అసంతృప్తి**
జగ్గయ్యపేట ఆర్టీసీ డిఎం రఘురాం తీరుపై ఎమ్మెల్యే రాజగోపాల్ తీవ్ర అసంతృప్తిని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. కార్మికులపై దాడులు జరుగుతున్న స్పందించిన తీరు సక్రమంగా లేదని కార్మికులు నిరసన తెలుపుతున్న ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండాతగిన చర్యలు తీసుకోలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇష్టం లేకపోతే సెలవు పై వెళ్ళిపొండి అంటూ డిఎం రఘురాంపై ఎమ్మెల్యే రాజగోపాల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆర్టీసీ కార్మిక సంఘం నేతలు మాట్లాడుతూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో బస్సుల్లో రద్దీ పెరిగిందని రద్దీకి తగ్గట్టుగా విజయవాడ రూటులో బస్సు సర్వీసులను పెంచాలని అన్నారు. అలానే రిక్వెస్ట్ స్టాపులు ఎక్కువగా ఉండటంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని వీటిని తగ్గించాలని డిమాండ్ చేశారు.

## జనంతో కిక్కిరిసిపోయిన జగన్ క్యాంపు కార్యాలయం

**పులివెందులలో ప్రజాదర్బార్ నిర్వహించిన మాజీ ముఖ్యమంత్రి జగన్ ను కలిసేందుకు భారీగా తరలివచ్చిన నాయకులు ,కార్యకర్తలు అభిమానులు**
**సీఎం సీఎం అంటూ నినాదాలు చేసిన ప్రజలు**



ప్రజాభూమి,పులివెందుల
పులివెందులలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మూడు రోజుల పర్యటనలో భాగంగా మంగళవారం సాయంత్రం ఆయన క్యాంపు కార్యాలయానికి చేరుకున్నారు. అనంతరం ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు.వైయస్ జగన్మోహన్ రెడ్డిని కలిసేందుకు జిల్లా నియోజక వర్గాల నుండి నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన అక్కడికి వచ్చిన నాయకులను , కార్యకర్తలను, అభిమానులను, సమస్యలను అడిగి తెలుసుకు న్నారు. వారు ఇచ్చిన వినతులను స్వీకరించి సమస్యల పరిష్కరణకు కృషి చేస్తామన్నారు. అంతకు ముందుగా కార్యాలయం జరుగుతున్న జగన్మోహన్ రెడ్డి తో ఫోటోలు దిగేందుకు యువత ఉత్సాహం చూపించారు. వారితో మమేకమై జగన్మోహన్ రెడ్డి వారికి సెల్ఫీ ఫోటోలు ఇచ్చారు. జగన్మోహన్ రెడ్డిని కలిసేందుకు వచ్చిన నాయకు లను కార్యకర్తలను ప్రజలను అదుపు చేసేందుకు పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేసి క్యూ పద్ధతిలో లోపలికి పంపించారు.

# రైతును రాజును చేసే పంచ సూత్రాలు..



**- అయిదు విధానాలతో స్పష్టమైన కార్యాచరణ**
**- రైతన్నా.. మీకోసం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి**
**- అగ్రీ టెక్‌కు అన్నదాతలు చేరువకావాలి**
**- సాగు విధానాలకు సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించాలి- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:
వచ్చే అయిదేళ్లలో రైతును రాజును చేసేందుకు నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వం నుంచి మద్దతు అనే అయిదు విధానాలతో ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణతో ముందుకెళ్తోందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు.జిల్లా కలెక్టర్ లక్ష్మీశ.. వ్యవసాయ, అనుబంధ రంగాల అధికారులతో కలిసి పెనుగంచిప్రోలు మండలం, శనగపాడు రైతుసేవా కేంద్రంలో మంగళవారం జరిగిన రైతన్నా.. మీకోసం కార్యక్రమంలో పాల్గొన్నారు. రైతన్నా.. మీ కోసం కార్యక్రమం అమలు లక్ష్యాలను అధికారులు వివరించారు. ఆత్మీయులైన అన్నదాతలకు నా హృదయపూర్వక నమస్సులు.. మీరు పండించే ప్రతి గింజ, ప్రతి పంటా మన రాష్ట్రానికి బలం అంటూ వ్యవసాయ, అనుబంధ రంగాల వృద్ధికి ప్రభుత్వం చూపుతున్న చొరవను వివరిస్తూ గౌరవ ముఖ్యమంత్రి రాసిన లేఖను చదివి వినిపించారు. వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు, చీడపీడల నియంత్రణ, సాగునీటి సక్రమ నిర్వహణ, వాతావరణ సూచనలు.. ఇలా వివిధ అంశాలు నిక్షిప్తమైన, రైతులకు ప్రయోజనకారిగా ఉండే ఏపీ ఏఐఎంఎస్ యాప్ గురించి కూడా వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ సమాజంలో నేడు మారుతున్న ఆహార అలవాట్లకు అనుగుణంగా అన్నదాతలు సాగు పద్ధతులను మార్చుకోవాలని, చిరుధాన్యాల సాగుతో పాటు ఉద్యాన పంటలపైనా దృష్టిసారించాలన్నారు. సాగుకు సాంకేతికత తోడైతే తిరుగుండదని.. అందుకే అగ్రి టెక్ విధానాలను అనుసరించాలని సూచించారు. డ్రిప్, స్ప్రింకర్ల సేద్యాన్ని విస్తరించి, నీటి వినియోగ సామర్థ్యాన్ని 40 శాతం 50 వరకు పెంచి రైతు ఉత్పాదకతలో ప్రగతికి ప్రభుత్వం కృషిచేస్తోందన్నారు. అన్నదాతలు అగ్రిప్రెన్యూర్‌గా ఎదగాలని.. తమ ఉత్పత్తులకు విలువను జోడిస్తే మార్కెట్లో అధిక ధరలు లభిస్తాయన్నారు. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అమలుచేస్తున్న అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్, పీఎం ఫసల్ బీమా యోజన, వాతావరణ ఆధారిత పంటల బీమా తదితర పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులు పంటల సాగుతో పాటు పాడి పశువుల పెంపకంపైనా దృష్టిసారించడం ద్వారా అదనపు ఆదాయాలను పొందవచ్చన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా ఉద్యాన పంటల సాగును ఉచితంగా చేపట్టవచ్చని.. అందువల్ల రైతులు ఈ పథకాన్ని ఉపయోగించుకోవాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.కార్యక్రమంలో నందిగామ ఆర్డీవో కె.బాలకృష్ణ, జిల్లా వ్యవసాయ అధికారి డీఎంఎఫ్ విజయకుమారి, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు, ప్రకృతి సేద్యం సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సాహస యాత్రకు యన్.యస్.పి.ఆర్ విద్యార్థిని

**-అభినందించిన అధ్యాపకులు**



ప్రజాభూమి, హిందూపురం టౌన్
కేంద్ర యువజన సర్వీసులు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే జాతీయ సాహస యాత్రకు ఎన్.ఎస్.పి.ఆర్. కళాశాల విద్యార్థిని ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. ప్రగతి పేర్కొన్నారు. తమ కళాశాలలో బీకాం ప్రథమ సంవత్సరం చదువుతున్న బి. సిరి, కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అనేక సేవా కార్యక్రమంలో చురుకుగా పాల్గొంటున్నందున ఎస్కే యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ విభాగం అడ్వెంచర్ క్యాంప్ ( జాతీయ సాహస యాత్ర )కు ఎంపిక చేశారన్నారు . బుధవారం నుండి డిసెంబర్ 6వ తేదీ వరకు హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రం, కుల్లు జిల్లా, పిరిడి లోని అటల్ బిహారి వాజపేయ్ మౌంట్ నీరింగ్ అలైన్డ్ స్పోర్ట్స్ రివర్ ర్యాఫ్టింగ్ సెంటర్ లో పదిరోజులు పాటు జరిగే సాహస యాత్ర లో తమ కళాశాల విద్యార్థి పాల్గొనడం అభినందనీయమన్నారు. ఎంపికయిన విద్యార్థినిని వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశులు, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డా.శ్రీలక్ష్మి, అకాడమిక్ కోఆర్డినేటర్ డా. శ్రీధర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ రంగనాయకులు, సీనియర్ అసిస్టెంట్ బి. నరసింహులు, సిబ్బంది అభినందించారు.విద్యార్థినికి అధ్యాపకుల వితరణ సాహస యాత్రకు ఎంపికైన విద్యార్థినికి ప్రోత్సాహకంగా రెండు జతల యూనిఫాం, వెయ్యి రూపాయల నగదు, నోటు పుస్తకాలు, పెన్నులతో పాటు డిగ్రీ పూర్తయ్యే వరకు, కాలేజ్ యూనిఫామ్, పుస్తకాలు, పెన్నులు అందించడానికి కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి. వెంకటేశులు ముందుకు రాగా విద్యార్థిని హిమాచల్ ప్రదేశ్ వెళ్లడానికి అయ్యే ఖర్చులకు రూ.5 వేల మొత్తాన్ని ప్రోత్సాహకంగా అందజేసిన చరిత్ర అధ్యాపకులు, అకడమిక్ కోఆర్డినేటర్ డా. శ్రీధర్ ని ప్రిన్సిపాల్ అభినందించారు.

### లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా
## రేపు కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయండి
- బి సోమయ్య



ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు

కార్మిక వర్గం తరతరాలుగా పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను హరించే విధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా కార్మిక వర్గం సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని ఐ.ఎఫ్.టి.యు రాష్ట్ర కమిటీ సభ్యులు బి.సోమయ్య పిలుపునిచ్చారు. మంగళవారం వి.వి.నగర్ ఏరియాలో హమాలీ కార్మికులతో జరిగిన కరపత్రం ఆవిష్కరణ సందర్భంగా ఆయన ప్రసంగించారు. బ్రిటీష్ వాళ్ళ హయాంలోనే కార్మికులు పోరాడి సాధించుకున్న "ట్రేడ్ యూనియన్ యాక్ట్ ను" నేడు కేంద్రంలోని మోడీ -షాల ప్రభుత్వం, రాష్ట్రంలోని చంద్రబాబు కూటమి ప్రభుత్వం కాల రాస్తున్నారని విమర్శించారు. త్యాగాల ద్వారా కార్మిక వర్గం సాధించుకున్న చట్టాలన్నీ నేటి పాలకులు ఒక కలం పోటుతో రద్దు చేయడానికి పూనుకున్నారని ఆరోపించారు. నేడున్న చట్టాలే సక్రమంగా అమలు జరగటంలేదనీ, వాటి అమలు కోసం కార్మిక సంఘాలు పోరాడుతున్నాయని తెలియజేశారు. కానీ రేపు లేబర్ కోడ్ లు అమలు చేస్తే ఉన్న సౌకర్యాలు మొత్తం రద్దయి కార్మిక వర్గం బానిసత్వంలోకి నెట్టబడతారని విమర్శించారు. కావున తమ హక్కులను కాపాడుకునేందుకు, కార్మిక చట్టాల పరిరక్షణ కోసం, లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కార్మిక వర్గం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.

## ఘనంగా చల్ల చింతలపూడి గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వేమన రామ గౌడ్ వివాహ వార్షికోత్సవ వేడుకలు

ప్రజా భూమి ప్రతినిధి-దెందులూరు



కుటుంబ వ్యవస్థ చాలా బలమైనదని ఉమ్మడి కుటుంబం మరింత బలోపేతం చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. దెందులూరు మండలం చల్ల చింతలపూడి గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వేమన రాముగౌడ్, సుజాతల వివాహ వార్షికోత్సవ సందర్భంగా పలువురు రాజకీయ ప్రముఖులు రాము గౌడ్ కు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తెలుగుదేశం పార్టీ మండల పార్టీ కార్యదర్శి నాగన బోయిన సత్యనారాయణ, మాజీ సర్పంచ్ ముమ్మడి మోహనరావు, టిడిపి సీనియర్ నాయకుడు కమ్మ శివరామకృష్ణ, పలువురు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి సహబక్తి భోజనం చేశారు.

## రైతన్నా! మీ కోసం" కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బొమ్మిడి



ప్రజా భూమి ప్రతినిధి-నరసాపురం

మొగల్తూరు మండలంలోని రామన్నపాలెం, కేపీ పాలెం మరియు పేరుపాలెం గ్రామాల్లో నిర్వహించిన "రైతన్నా! మీ కోసం" కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ , టిడిపి పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు గ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయకర్ మాట్లాడుతూ, రాబోయే ఐదు సంవత్సరాల్లో రైతును రాజును చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం అమలు చేస్తున్న నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటల ప్రోత్సాహం, సాటిలైట్ టెక్నాలజీ ద్వారా పంటల పర్యవేక్షణ, రైతులకు అందిస్తున్న వివిధ మద్దతు పథకాల వివరాలను రైతులకు తెలియజేశారు. అదనంగా, పై గ్రామాలకు చెందిన రైతులు అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ వంటి పథకాలలో ఎదుర్కొంటున్న భూముల నమోదు సమస్యలు, ఆధార్ లింక్ ఇబ్బందులు వంటి అంశాలను సంబంధిత అధికారులతో చర్చించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన టిడిపి బిజెపి నాయకులు జనసైనికులు వీర మహిళలు మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

### విభిన్న ప్రతిభావంతులు ఆత్మస్థైర్యంతో
## అన్ని రంగాల్లో రాణించేందుకు ప్రోత్సహిస్తున్నాం

### ఎమ్మెల్యే బడేటి చంటి

ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు



విభిన్న ప్రతిభావంతులు ఆత్మస్థైర్యంతో అన్ని రంగాల్లో రాణించేందుకు అవసరమైన ప్రోత్సాహాన్ని అందిస్తున్నామని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి చెప్పారు. భవిష్యత్తులో వారికి ఏ అవసరం వచ్చిన అండగా ఉంటానని ఆయన హామీ ఇచ్చారు. అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం ఏలూరులోని అల్లూరి సీతారామరాజు స్టేడియంలో జిల్లాస్థాయి విభిన్న ప్రతిభావంతుల క్రీడాపోటీలను అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత ఆయనకి ఆత్మీయ స్వాగతం లభించింది. అనంతరం క్రీడాపతాకాన్ని ఆవిష్కరించారు. అలాగే ర్యాలీని జెండాఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో తొలుత స్విమ్మింగ్ విభాగంలో జాతీయ స్థాయి పతకాలు సాధించిన మాన్విత్ చౌదరిని ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులను ప్రోత్సహించే విషయంలో కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించిందన్నారు. దీనిలో భాగంగానే వారికి ప్రత్యేక పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామన్నారు. దాంతోపాటూ వారికంటూ ప్రత్యేకంగా నిధులను కేటాయించి, వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపేందుకు పాటుపడుతున్నామన్నారు. ఇదేక్రమంలో తన ఆధ్వర్యంలో ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గంలో ట్రైసైకిళ్ళు, వినికిడి యంత్రాలను ఉచితంగా పంపిణీ చేసే బృహత్తర కార్యక్రమానికి నాంది పలికానన్న ఆయన ఆ లక్ష్యాన్ని సమర్థవంతంగా ముందుకుతీసుకెళ్తున్నానని స్పష్టం చేశారు. అనంతరం ట్రైసైకిళ్ళ పోటీలను ఆయన దగ్గరుండి ప్రారంభించి, విభిన్న ప్రతిభావంతుల క్రీడాకారులను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, ఎఎంసి చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారథి, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ ఏడి రామ్‌కుమార్, డిఎస్‌డివో అజీజ్ పాల్గొన్నారు.

## నరేష్ కు 2025 నేషనల్ ఇన్స్పైర్ అవార్డు



ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

చవాకుల చారిటబుల్ ట్రస్ట్ అధినేత నరేష్ కు 2025 నేషనల్ ఇన్స్పైర్ అవార్డు లభించింది. విజయవాడలో పాన్ ఇండియన్ సోషియో కల్చర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇన్స్పైర్ 2025 నేషనల్ అవార్డ్స్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో చవాకుల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సమాజానికి చేస్తున్న సేవలకు ట్రస్ట్ అధినేత చావాకుల నరేష్ కు ఇన్స్పైర్ 2025 నేషనల్ అవార్డును బిజెపి ఎమ్మెల్సీ సోము వీర్రాజు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ అందజేసి ఘనంగా సత్కరించారు.

## కాంగ్రెస్ పార్టీని స్థానిక సంస్థల్లోనూ బలోపేతం చేయడమే లక్ష్యం

### ఏఐసిసి జాతీయ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి, ఏలూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు ప్రవీణ్ దాపర్

ప్రజాభూమి ప్రతినిధి-దెందులూరు



కాంగ్రెస్ పార్టీని సంస్థాగత నిర్మాణాన్ని బలోపేతం చేసి గ్రామస్థాయిలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తూ స్థానిక సంస్థల ఎన్నికల్లో మరింత పాగా వేసేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి పని చేయాలని న్యూఢిల్లీ నుంచి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఏఐసిసి కార్యదర్శి ఏలూరు జిల్లా పరిశీలకులు ప్రవీణ్ దాపర్ అన్నారు. మంగళవారం దెందులూరు నియోజకవర్గం మండూరు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దెందులూరు అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్, కన్వీనర్ ఆలపాటి నరసింహమూర్తి, ఏలూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాజనాల రామ్మోహనరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ దెందులూరు నియోజకవర్గ విస్తృస్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ పార్టీని ఏ విధంగా బలోపేతం చేయాలి అనేదానిపై దెందులూరు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆలపాటి నరసింహమూర్తితో కలిసి చర్చించారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చింతలపూడి ఎలిజా, కాంగ్రెస్ పార్టీ పిసిసి ఇంచార్జ్ పాలకశర్మ, పిసిసి ప్రతినిధులు మొవ్వ మోహనరావు కొండగుకొండ శివాజీ పెద్దిరెడ్డి సుబ్బారావు, జిల్లా నాయకులు నోబుల్, బండి విజయ్, దెందు లూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నేతల సుబ్బారావు, పెదపాడు మండల అధ్య క్షులు రంభ కిషోర్, పెదవేగి మండలం పార్టీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిలకలపూడి తాతా కృష్ణ, ఏలూరు రూరల్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యోహాను, దెందులూరు నియోజకవర్గం అధ్యక్షులు ఆలపాటి చౌదరి పార్టీ నాయకులు పాల్గొన్నారు. జంగారెడ్డి గూ డెం పిసిసి మెంబర్ గౌతు సత్యాంద్ర మాట్లా దారు వారితో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

## జనవాణిలో ప్రజా సమస్యలుపై వినతి పత్రం

ప్రజాభూమి ప్రతినిధి - పోలవరం



ప్రజా సమస్యలను పరిష్కారం చేయాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జానవాణి ప్రజా పిర్యాదుల పరిష్కార వేదికలో వినతిపత్రం అందజేశారు. మంగళవారం మండలంలో స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన జనవాణి కార్యక్రమంలో పాల్గొన్న పోలవరం శాసన సభ్యులు చిర్రి బాలరాజు కు భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సిపిఎం పోలవరం మండల కమిటీ వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కారం భాస్కర్, జిల్లా కమిటీ సభ్యులు జి వెంకట్రావు, తామ ముత్యాలమ్మ మండల కమిటీ సభ్యులు తామ బాలరాజు,మడివి చలపతిరావు,, సముద్రాల సాయి కృష్ణ, తామ బాలకృష్ణ, రాజు లు ఎమ్మెల్యే చిర్రి బాలరాజుకు సమస్యలను వివరించారు. పోలవరం మండల పరిధిలో గ్రామస్తులు ఎదుర్కొంటున్న రేపల్లేవాడ గ్రామం నుండి వింజరం మీదుగా పోలవరం వరకు రోడ్డు నిర్మాణం చేపట్టాలని తెలిపారు.

మండలంలోని కొమ్ముగూడెం, వింజరం, వెంకటరెడ్డి గూడెం,కోయ నాగం పాలెం గ్రామాలకు స్మశానవాటికకు స్థలాలు లేక చనిపోయిన వారి అంతక్రియలకు ఇబ్బంది పడుతున్నారని వాపోయారు. వెంకటరెడ్డిగూడెం గ్రామంలో ఏప్రిల్ నెలలో వచ్చిన తుఫాన్ కారణంగా అంగన్వాడీ సెంటర్ పై కప్పు రేకులు ఎగిరి పోయాయాని సెంటర్ ప్రస్తుతం అద్దె ఇంట్లో నిర్వహిస్తున్నారని తక్షణమే సెంటర్ పై కప్పు నిర్మాణం చేపట్టాలన్నారు. కొమ్ముగూడెం, వింజరం రోడ్డు ప్రక్కన ఉన్న గోదావరి మంచినీటి ట్యాంక్ పెద్దది నిర్మించి మంచి నీరు సరఫరా చేయాల న్నారు. ఇటికల కోట, వింజరం, బోడిగూడెం గ్రామాలలో కరెంట్ స్తంబాలు వీధి దీపాలు ఏర్పాటు చేయాలని ఇతర గ్రామాలలో డ్రైనేజీ, సీసీ రోడ్ల సమస్యను పరిష్కరించాలని కోరారు.

### ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో చర్చికి 30 బస్తాలు సిమెంటు సాయం



ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

పోడూరు మండలం మట్టపర్రు గ్రామ అది ఆంధ్ర పేటలో నూతనంగా నిర్మాణం చేస్తున్న చర్చికి సాయం చేయవలసిందిగా సంఘ సభ్యులు జలవనరుల శాఖ మాత్యులు డా.నిమ్మల రామానాయుడు గారి కోరగా 30 బస్తాల సిమెంట్ ను ధర్మారావు ఫౌండేషన్ ద్వార అందచేసారు, ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు, కూటమి నాయకులూ, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## జీలుగుమిల్లిలో పశువుల లారీ పట్టివేత
### -75 పశువులకు విముక్తి

ప్రజా భూమి ప్రతినిధి-జీలుగుమిల్లి



అక్రమ రవాణా చేస్తున్న పశువుల లారీని జీలుగుమిల్లి పోలీసులు అదుపులోనికి తీసుకుని కేసు నమోదు చేసినట్లు జీలుగుమిల్లి ఎస్సై విక్రాంత్ కుమార్ చెప్పారు. రోజువారి తనిఖీలు భాగంగా శ్రీకాకుళం జిల్లా పలాస నుండి హైదరాబాద్‌కు 75 ఆవులను తరలిస్తువునా లారీని పట్టుకు న్న ఎస్సై వాసం క్రాంతికుమార్ కేసు నమోదు దర్యాప్తు చేస్తున్న చేస్తున్నట్లు చెప్పారు. వేబిలు మాత్రం పలాస నుండి హైదరాబాద్ వెళుతున్నట్లు ఉందని చెప్పారు. కేసు నమోదు అనంతరం పశువుల లారీని నూజివీడు కి తరలించినట్లు చెప్పారు. పశువులకు విముక్తి కలిగించినట్లు అయ్యింది.

### తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి,
## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం
### -టిడిపి మండల అధ్యక్షులు సుంకవల్లి సాయి, మంగిన వెంకటరమణ.



ప్రజా భూమి ప్రతినిధి-బుట్టాయగూడెం

తెలుగుదేశం పార్టీ అభివృద్ధి తోపాటు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా నియమితులైన మంగిన వెంకటరమణ( పోలవరం), సుంకవల్లి సాయి(జీలుగుమిల్లి) అన్నారు. మండలంలోని బూసరాజుపల్లిలోని తెలుగుదేశం పార్టీ క్యాంప్ కార్యాలయంలో మంగళవారం ఏపీ ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాసులను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ తమపై నమ్మకంతో ఉంచిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తామని అన్నారు. పార్టీ వేదికగా ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉండి ప్రజా సమస్యల పరిష్కారానికి నిత్యం కృషి చేస్తామని చెప్పారు. పార్టీలో ప్రతి నాయకుని కార్యకర్తలను కలుపుకొని పార్టీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకు వెళతామన్నారు. పార్టీ మండల అధ్యక్షులుగా పదవిని అప్పగించినందుకు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్, నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి బొరగం శ్రీనివాసులు, ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు, ఎంపీ పొట్ట మహేష్ కుమార్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీనివాసపురం గ్రామంలో అభివృద్ధి శూన్యం అంటున్న ప్రజలు

ప్రజాభూమి ప్రతినిధి-జంగారెడ్డిగూడెం



శ్రీనివాసపురం గ్రామంలో రోడ్డు వస్తే బాగోలేదు అంటే రోడ్డుపై ఇళ్ళకి మధ్యన ఉన్న దారిని సైతం తవ్వేసి అటు ఇటు వెళ్లడానికి వీలు లేకుండా చేశారని గ్రామస్తులు వ్యాప్ అవుతున్నారు అసలు ఆ ఊరిలో సర్పంచ్ గాని సచివాలయ సెక్రెటరీ గానీ ఊరిని పట్టించుకోరని ప్రజలు చెప్తున్నారు మెయిన్ రోడ్డు కానుకొని డ్రైన్ తవ్వారు కనీసం దానిమీద అటు ఇటు వెళ్ళటానికి బైకులకు ప్రజలు గానీ వెళ్లడానికి తీవ్ర అంతరాయం కలుగుతుందని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా సచివాలయం వారు స్పందించి పరిష్కారం చూపాలని కోరుకుంటున్నాను

## గౌరీపట్నం ప్రేమ సేవ ఛారిటబుల్ ట్రస్ట్‌పై, బిషప్ జయరావుపై అవినీతి ఆరోపణలు తగవు

- దళిత న్యాయవాదులు
- తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై పరువు నష్టం దావా వేస్తామని హెచ్చరిక

ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు



తూర్పు గోదావరి జిల్లా గౌరీపట్నంలోని ప్రేమ సేవ ఛారిటబుల్ ట్రస్ట్ లో ఎలాంటి అవినీతి జరగలేదని పలువురు క్రైస్తవ సంఘం నాయకులు, దళిత న్యాయవాదులు ఖండించారు. నిధులు దుర్వినియోగం కాలేదని, ఏలూరు డయాసిస్ బిషప్ మోస్ట్ రెవరెండ్ పొలిమేర జయ రావు పై అసత్య ఆరోపణలు ఖండిస్తున్నామని, తప్పుడు కేసులను తీవ్రంగా పరిగణిస్తున్నామని నేషనల్ దళిత జేఏసీ ప్రముఖ న్యాయవాది చైర్మన్ పెరికె వరప్రసాదరావు హెచ్చరించారు. గుంటూరు జిల్లాకు చెందిన పోర్టు మెరక లక్ష్మీ దుర్గ గౌరీపట్నంలోని ప్రేమ సేవా చారిటబుల్ ట్రస్ట్ కు కేవలం 10వేల రూపాయలు విరాళమిచ్చి బిషప్ తండ్రి మీద కేసులు పెట్టడం, మా గురువర్యులు,ఫాదర్ లు రాజు,మోజెస్,ధారా రవి, ఫాదర్ జాన్ పీటర్, నాగేశ్వరరావు పై అక్రమ కేసులను పెట్టిన మెరక లక్ష్మీ దుర్గ పై పరునష్ట దావా వేస్తామని ధైర్యం ఉంటే బహిరంగంగా బయటికి రావాలని సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తే సైబర్ క్రైమ్ కేసులు పెడతామని హెచ్చరించారు. బిషప్ తండ్రి జయ రావుపై, ఫాదర్లపై కేసులు పెట్టడం హేయమైన చర్యగా భావించారు. కొంత మంది తన సొంత లాభాపేక్ష కోసమే, వ్యక్తిగత స్వార్థ ప్రయోజనాలు కోసమే బిషప్ పై, ఆర్సీఎం డయాసిస్ పై దుష్ప్రచారం చేస్తున్నారని పలు ప్రజా సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫాదర్ జాన్ పీటర్ గౌరీపట్నంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా గౌరీపట్నం మేరీమాత ఉత్సవాలు జరుపుతారని, దానికి వచ్చిన కానుకలు సేవా కార్యక్రమాలకు, సంస్థలకు ఖర్చు పెడతారని,ఆ విధంగా ఖర్చు పెట్టడం కూడా అక్రమంగా ఖర్చు పెడుతున్నారని అనటంలో అర్థం ఏమిటని? వారు ప్రశ్నించారు. క్రిస్టియన్ మైనార్టీ సంస్థలపై, ఆస్తులపై అసత్య ఆరోపణలు మానుకోవాలని ఏలూరులో న్యాయవాదులు దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టారు. విలేకరుల సమావేశంలో న్యాయవాది పెరికె వరప్రసాదరావుతో పాటు కలపాల రవి సీనియర్, న్యాయవాది మాజీ ఏజీపీ మద్దాల వాసు, న్యాయవాది మద్దాల గోపాల్, ఏలూరు బార్ కౌన్సిల్ జనరల్ సెక్రెటరీ సీనియర్ న్యాయవాది నోముల రాముడు,విజయ్ కుమార్, సాగర్ బాబు తదితర న్యాయవాదులు పాల్గొని బిషప్ కి మద్దతు తెలియజేశారు.

## విద్యుత్ సబ్ స్టేషన్ కు శంకుస్థాపన చేసిన ఎంపీ హరీష్ బాలయోగి



**ప్రజాభూమి ప్రతినిధి–అమలాపురం**

డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేటలోని నక్కా వారి పేటలో 3 కోట్ల రూపాయ లతో నూతనంగా నిర్మిస్తున్న 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ కు అమలా పురం ఎంపీ గంటి హరీష్ బాలయోగి, స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, రెడ్డి అనంతకుమారి, బండారు శ్రీనివాస్ లతో కలసి శంకుస్థాపన చేశారు. ఎటువంటి అంతరాయం లేకుండా ప్రజల అవసరా లకు విద్యుత్ ను సరఫరా చేసేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.

## త్వరలో రాష్ట్ర పండుగగా జగ్గన్నతోట ప్రభల తీర్థ మహోత్సవం

### రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్

**ప్రజాభూమి ప్రతినిధి–రాజోలు**

డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పి. గన్న వరం నియోజకవర్గం అంబాజీపేట మండలం మొసలపల్లి గ్రామంలో ప్రతి ఏటా సంక్రాంతి సందర్భంగా నిర్వహించే "జగ్గన్నతోట ప్రభల తీర్థాన్ని" రాష్ట్ర పండుగగా గుర్తించేందుకు సీ ఎం చంద్రబాబునాయుడు సమ్మతించారని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. మంగళ వారం రాజోలు పర్యటనలో ఉన్న మంత్రి కందుల దుర్గేష్ దృష్టికి కోనసీమ వాసులు ఈ అంశాన్ని తీసుకువచ్చి వినతి పత్రం అందిం చగా మంత్రి దుర్గేష్ స్పష్టతనిచ్చారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లా డుతూ తెలుగువారి పెద్ద పండుగగా జరుపు కునే సంక్రాంతిని పురస్కరించుకొని ఏటా లక్ష లాది మంది భక్తుల కోలాహలం మధ్య అంగ రంగ వైభవంగా జరిగే జగ్గన్న తోట ప్రభల తీర్థ మహోత్సవానికి ప్రత్యేకత ఉందన్నారు. ఈ నేపథ్యంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యా ణ్, పర్యాటక మంత్రిగా తాను, సృజనాత్మక, సాంస్కృతిక సమితి ఛైర్ పర్సన్ తేజస్విని పొద



పాటి వేర్వేరు సందర్భాల్లో 450 ఏళ్ల చరిత్ర కలిగిన ప్రభల ఉత్సవాన్ని రాష్ట్ర పండుగగా గుర్తించాలని సీఎం దృష్టికి తీసుకెళ్లామని గుర్తుచేశారు.

ఈ క్రమంలో ప్రభల తీర్థాన్ని త్వరలోనే పూర్తిస్థాయిలో రాష్ట్ర పండుగగా గుర్తించేందుకు సీఎం వెంటనే సమ్మతించారని స్పష్టం చేశారు. ప్రతి ఏటా కన్నుల పండువగా జరిగే ఈ ఉత్సవానికి రాష్ట్రం నలుమూలల నుండి లక్షలాది మంది భక్తులు కుటుంబ సమే తంగా విచ్చేసి భక్తి పారవశ్యంలో మునిగి తేలుతారన్నారు. ఎన్నో తరాల నుండి సంప్ర దాయంగా వస్తోన్న ఈ ప్రభల తీర్థం జరిగే సమయంలో పండుగ వాతావరణం నెలకొని అధ్యాత్మిక శోభ సంతరించుకుంటుందన్నారు. వీటన్నింటితో పాటు కోనసీమ వాసుల ఆకాంక్షను దృష్టిలో ఉంచుకొని కూటమి ప్రభుత్వం ప్రభల తీర్థాన్ని రాష్ట్ర పండుగగా ప్రకటించడం ఆనందంగా ఉందన్నారు. ఏకా దశ రుద్రులతో పాటు వివిధ రూపాలతో తీసు కువచ్చే జగ్గన్నతోట ప్రభల తీర్థ అద్భుత ఘట్టా న్ని అందరం కలిసి ఘనంగా నిర్వహించుకుం దామని, అదే విధంగా ప్రపంచానికి చాటి విజయవంతం చేద్దామని పిలుపునిచ్చారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజలకు చేస్తున్నా సేవ ప్రజాదర్బార్



**ప్రజాభూమి ప్రతినిధి–అమలాపురం**

అమలాపురం పట్టణం హౌసింగ్ బోర్డు కాలనీలో ఎమ్మెల్యే ఆనందరావు క్యాంపు కార్యాల యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజాదర్బార్‌ను ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరా వు నిర్వహించారు.నియోజకవర్గం నలుమూలల నుండి అధిక సంఖ్యలో ప్రజలు వచ్చి ఎమ్మెల్యే కి తమ విజ్ఞప్తులను అందజేశారు.ఇళ్ల స్థలాలు,ఇంటి లోన్లు, పింఛన్లు, రోడ్లు, డ్రైన్లు తదితర సమ స్యలకు సంబంధించి సుమారు 210 దరఖాస్తులను ప్రజల నుండి ఎమ్మెల్యే స్వీకరించడం జరిగింది ప్రజలు వెల్లడించిన ప్రతీ సమస్యను అత్యంత ప్రాధాన్యంతో పరిశీలించి, వాటి పరిష్కా రానికి సంబంధిత అధికారులతో వెంటనే చర్చించి తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే ఆనందరావు ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు,ఆముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ సత్తిబాబురాజు, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ కదలి వెంకటేశ్వర రావు, అమలాపురం మార్కెట్ కమిటీ చైర్మన్ అధికారి జయవెంకటలక్ష్మి బాబ్జీ, అమలాపురం పట్టణ టిడిపి అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## "రాజీ" చిత్రానికి క్లాప్ కొట్టిన మంత్రి కందుల దుర్గేష్

- సినిమా సక్సెస్ అవ్వాలని హీరో మరియు నిర్మాత రాంకీకి, చిత్ర యూనిట్ కు అభినందనలు తెలిపిన మంత్రి దుర్గేష్
- చిత్ర ప్రారంభోత్సవంలో పాల్గొన్న మంత్రులు కందుల దుర్గేష్, వాసంశెట్టి సుభాష్, రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ తదితరులు
- త్వరలోనే నూతన ఫిల్మ్ పాలసీ తెస్తున్నామని పేర్కొన్న మంత్రి కందుల దుర్గేష్



**ప్రజాభూమి ప్రతినిధి–రాజోలు**

కూటమి ప్రభుత్వం త్వరలోనే నూతన ఫిల్మ్ పాలసీ తెస్తున్నట్లు మంత్రి కందుల దుర్గేష్ తెలి పారు. మంగళవారం డా.బి.ఆర్ అంబేద్కర్ జిల్లా రాజోలు పర్యటనకు వచ్చిన మంత్రి కం దుల దుర్గేష్ .. సత్య వెంకట ప్రసాద్ గెద్దాడ దర్శకత్వంలో నిర్మాత మరియు హీరో రాంకీ సారథ్యంలో రాంకీ మీడియా ప్రైవేట్ లిమిటెట్ ప్రొడక్షన్ నంబర్ 1 బ్యానర్ పై తెరకెక్కుతున్న "రాజీ" చిత్రానికి క్లాప్ కొట్టారు. ఈ సందర్భంగా సినిమా సక్సెస్ అవ్వాలని మలికీ పురం లక్ష్మీనర్సింహ స్వామి దేవాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం చిత్ర నిర్మాత రాంకీకి, చిత్ర యూనిట్‌కు మంత్రి కందుల దుర్గేష్ అభినం దనలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ తొలి చిత్రం "గంగపుత్రులు" తో నంది అవార్డు అందు కున్న హీరో మరియు నిర్మాత రాంకీ నటిస్తున్న రాజీ – నో కాంప్రమైజ్ క్యాప్షన్ తో వస్తున్న ఈ చిత్రం ఘన విజయంతో పాటు అవార్డు లు సాధించాలని ఆకాంక్షించారు. ప్రధాన పాత్రలో రాంకీ నటిస్తున్న ఈ చిత్రం ద్వారా సందీప్ మరో హీరోగా పరిచయం అవుతు న్నారని, హీరోయిన్ గా జయశ్రీ బర్మన్ నటి స్తున్నారని వారికి ఈ చిత్రం హిట్ అయి మం చి అవకాశాలను ఇస్తుందని భావిస్తున్నట్లు తెలిపారు. ఈ చిత్ర దర్శకులు సత్య వెంకట ప్రసాద్ గతంలో మానస, రారా పెనిమిటి వంటి ప్రయోగాత్మక చిత్రాలను అద్భుతంగా తెరకెక్కించారని, ఆయన ఖాతాలో మంచి హిట్ పడాలని కోరుకుంటున్నట్లు మంత్రి దుర్గే ష్ తెలిపారు. కార్యక్రమంలో మంత్రి వాసం శెట్టి సుభాష్, రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసా ద్, సినీనటులు రాజీవ్ కనకాల, పృథ్వీరాజ్ పాల్గొన్నారు.

## ఉప్పలగుప్తంలో కోటి సంతకాల సేకరణ వైసీపీ నాయకులను అభినందించిన కో ఆర్డినేటర్ డాక్టర్ శ్రీకాంత్



**ప్రజాభూమి ప్రతినిధి–అమలాపురం**

పార్టీ అప్పగించిన కార్యక్రమాన్ని సంపూర్ణంగా నెరవేర్చడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అమలా పురం నియోజకవర్గ వైసిపి కో ఆర్డినేటర్ డా పినిపే శ్రీకాంత్ అన్నారు.ప్రభుత్వ మెడికల్ కళాశా లల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా 'కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ఉప్పలగుప్తం మండలంలో,నంగవరం ,కూనవరం ,మునిపల్లె ,పెద్దగడవిల్లి ,చిన్నగడవిల్లి ,వానపల్లి గ్రామలలో గ్రామకమిటి ఆధ్వర్యంలో 550 సంతకాల పేపర్ల పూర్తి చేసి డా పినిపే శ్రీకాంత్ కి మండల పార్టీ అధ్యక్షుడు బద్రి బాబ్జి ఆధ్వర్యంలో అప్పగించగా శ్రీకాంత్ వారిని అభినందిం చారు.ఈ కార్యక్రమంలో రైతు నాయకులు జూన్నూరి వెంకటేశ్వరరావు, మాదే శ్రీను వైస్ ఎంపీపీ, సర్పంచ్ ఎర్రం శెట్టి రామచంద్ర రావు, శీలం సూరిబాబు, ఓగూరి విజయ కుమార్ చినగాడవల్లి గ్రామం కమిటీ ప్రెసిడెంట్ రేవు శ్రీను, బడుగు జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

## రైతు భద్రత కోసం నమ్మకం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉంది

- కొనుగోలు చేసిన నాలుగు గంటల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ మంత్రి హామీ
- పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

**ప్రజాభూమి ప్రతినిధి–రాజమహేంద్రవరం**

రైతుల పట్ల ప్రభుత్వం పూర్తి నమ్మకం నింపి అండగా నిలుస్తూ, పరిపాలనలో మార్పులు నేపథ్యంలో రైతు గుండెల్లో నమ్మకం నింపే విధంగా కూటమి ప్రభుత్వం రైతు ప్రజా సంక్షే మ పరిపాలన అందిస్తోందనీ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు.మంగళవారం రాజానగరం మండ లం సంపత్ నగరం లోని రైతు సేవా కేంద్రం లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రా న్ని మంత్రి నాదెండ్ల మనోహర్, ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్ తదితరులతో కలిసి సంద ర్శించారు. అనంతరం రైతులతో, రైతు సేవా కేంద్రం సిబ్బంది తో ముఖాముఖి సంభాషించి వారి నుంచి సంతృప్తి స్థాయి లో వివరాలు తెలుసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి నాదెం డ్ల మనోహర్ మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో రైతులు ఎదుర్కొన్న ఇబ్బందులను గుర్తు చేస్తూ, గోనె సంచులు లేకపోవడం, దూరప్రాంత మిల్లులకు లింక్ చేయడం వంటి సమస్యలు రైతులను తీవ్రంగా ఇబ్బంది పెట్టాయని తెలియ చేశారు. మని మన అధికా రంలోకి వచ్చిన తర్వాత గత ప్రభుత్వం హ యాంలో రైతులకు చెల్లించ వలసిన బకా యిలు రూ.1674 కోట్లు, రైస్ మిల్లర్లకు బకా యి పెట్టిన రూ.1100 కోట్లలో. రూ.470 కోట్లు ప్రభుత్వం చెల్లించిందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఈసారి 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడానికి ప్రభుత్వం సిద్ధమై ఉందని, రాజానగరం నియోజకవర్గంలో 1.24 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి నమోదు అయినట్లు వివరిం చారు. రాజానగరం నియోజక వర్గంలో నే కా దు, రాష్ట్ర వ్యాప్తంగా "రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తాం, కొనుగోలు చేసిన నాలుగు గంటల్లోనే రైతుల ఖాతాల్లోకి డబ్బు జమ అవుతుంది" అని మంత్రి స్పష్టం చేశారు.ఎమ్మెల్యే బత్తుల బల రామకృష్ణ మాట్లాడుతూ, ప్రభుత్వం రైతులకు ప్రాధాన్యం



ఇస్తూ ఆదర్శవంతమైన పరిపాలన అందిస్తున్న దన్నారు. ఎన్నికల ముందు, 48 గంటల్లో చెల్లిస్తామని చెప్పినా, అధికారం లోకి వచ్చిన తర్వాత 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బు లు జమ చేస్తున్నా మన్నారు. పంటలకు సాగు నీటిని సమృద్ధిగా అందించడంతో రైతులు రెండు పంటలు విజయవంతంగా సాగు చేశారని తెలిపారు.జిల్లా జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్ మాట్లాడుతూ, రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసిన తదుపరి వారి నుంచి వేలి ముద్రలు తీసుకున్న రెండు గంట ల్లో నగదు జమ చేయడం జరుగు తుంద న్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలు, దిశ నిర్దేశం వల్ల రైతులకి ఎంతో ప్రయోజనం చేకూరుతోందని ఆయన తెలిపారు.అనంతరం విలేకరులతో మాట్లాడిన మంత్రి నాదెండ్ల మనోహర్, తూర్పు గోదావరి జిల్లా రైతులు, అధికారులు సమన్వయంతో ధాన్యం కొనుగో లు ప్రక్రియను ఆదర్శంగా అమలు చేస్తున్నా రని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు 89 వేల మంది రైతుల నుండి 1.80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి, రూ.430 కోట్లు రైతుల ఖాతాల్లో నగదు జమ చేసినట్లు వెల్లడించారు.తేమ శాతం, గోనె సం చులు, రవాణా వంటి అంశాల్లో ఆధునిక సాం కేతికతను వినియోగిస్తున్నామని, రైతు సేవా కేంద్రాల సిబ్బందికి మూడు నెలలుగా పర్యా య పరిశీలనతో శిక్షణ ఇస్తున్నామని, తద్వారా రైతుల్లో అవగాహన కల్పించడం జరిగిందనీ తెలిపారు. డిసెంబర్ 31 నాటికి రాష్ట్రవ్యాప్తం గా ఖరీఫ్ ధాన్యం కొనుగోలు పూర్తవుతుంది అని మంత్రి ప్రకటించారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్, రుడా చైర్పర్సన్ బొడ్డు వెంకటరమణ, ఆర్డీవో ఆర్. కృష్ణనాయక్, డి.ఎస్వో వి. పార్వతి, డి.ఎం.సి.ఎస్. బి. గణేష్‌కుమార్, డి.సి.వో ఎం. వెంకటరమణ, డి.సి.సి.బి చైర్మన్ తుమ్మల బాబీ, సివిల్ సప్లైస్ చైర్మన్ తోట సుదీర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల పక్షపాతి చంద్రబాబు ప్రభుత్వం



**ప్రజాభూమి ప్రతినిధి–తాళ్లపూడి**

రైతన్న మీ కోసం అనే కార్యక్రమంలో భాగంగా తాడిపూడి గ్రామంలో టీడీపీ నాయకులు, స్థానిక సొసైటీ అధ్యక్షులు నామా కొండబాబు రైతాంగంతో మమేకమై చంద్ర బాబు ప్రభుత్వం లో రైతు కు జరిగే మేలు గురించి వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఎమ్మెల్యే ముప్పిడి వెంక టేశ్వరరావు ఆదేశాలతో చేపట్టిన ఈ కార్యక్రమం లో ఇటీవల ప్రభుత్వం రైతులకు అందించిన అన్నదాత సుఖీభవ వివరాలను తెలియ చేశారు. తాడిపూడి రైతులకు శుఖీభవ పథకం ద్వారా 338 మంది రైతులకి 7000రూ. చొప్పున 23,66,000 మంజూరు అయిందని తెలియచేశారు. రైతన్న మీ కోసం కార్యక్రమంలో నామా కొండబాబు తో పాటు ఎన్డీయే కూటమి నాయకులు రైతులు పాల్గొన్నారు.

### పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో

## డొక్కా సీతమ్మ క్యాంటీన్‌లో అన్నదానం

**–తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో ప్రతీ మంగళవారం నిర్వహణ.**



**ప్రజాభూమి ప్రతినిధి–జగ్గంపేట**

జగ్గంపేట నియోజకవర్గం జగ్గంపేట పట్టణం స్థానిక పాత పోలీస్ స్టేషన్ ఆవరణలో జగ్గంపేట జనసేన ఇంచార్జ్ మరియు తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తుమ్మ లపల్లి రమేష్ ఆధ్వర్యంలో ప్రతి మంగళవారం డొక్కా సీతమ్మ క్యాంటీన్ నిర్వహిస్తున్నారు.ఈ రోజు అన్నదానం కార్యక్రమం ని జగ్గంపేట నియోజకవర్గం జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ క్యాంటీన్ ని ప్రారంభించి పేదలకు అన్నం వడ్డించారు.ఈ రోజు డొక్కా సీతమ్మ క్యాంటీన్ ద్వారా 500 మంది భోజనం స్వీకరించారు. ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ అన్ని దానాల కంటే అన్నదానం చాలా మంచిదని, మా నాయకుడు పవన్ కళ్యాణ్ గారు డొక్కా సీతమ్మ ను స్ఫూర్తిగా తీసుకుని వేలాది మందికి అన్నదానం చేశారని, మా నాయకుడు పవన్ కళ్యాణ్ గారిని స్ఫూర్తిగా తీసుకొని గత ఎన్నికల అనంతరం నుంచి జగ్గంపేట నియోజకవర్గం లో డొక్కా సీతమ్మ పేరుతో ప్రతి మంగళవారం క్యాంటీన్ నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్య క్రమం లో వీరవరం జనసేన నాయకులు మాదారపు వీరబాబు, జగ్గంపేట టౌన్ జనసేన నాయకులు కురుమల్ల నాగేశ్వరరావు, బద్దుకొండ వెంకటరమణ, ఉప్పలపాడు జనసేన నాయ కులు సత్తి సోమరాజు, కాండ్రేగుల జనసేన నాయకులు గంధం శ్రీనివాస్, కె .గోపాలపురం జనసేన నాయకులు సలాది కనకరాజు, కృష్ణాపురం జనసేన నాయకులు వీరబాబు, శ్రీమన్నారాయణ, అల్లామళ్ళ నాగు, డ్రిల్ మాస్టారు, గంధం వంశీ తదితరులు పాల్గొన్నారు.

## శాస్త్రీయ విధానాలు అవలంబించడం ద్వారా లాభసాటి వ్యవసాయం

**ప్రజాభూమి ప్రతినిధి–జగ్గంపేట**

కాకినాడజిల్లా జగ్గంపేట ప్రకృతి వ్యవసాయం తోనే భావితరాలకు మేలు...మల్లిశాలలో రైత న్నా మీ కోసం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మె ల్యే జ్యోతుల నెహ్రూ.రైతుల్ని రాజులుగా తీర్చి దిద్దడమే ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కూటమి ప్రభుత్వం ఆలోచన అని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ తెలియజేశారు. మంగళవా రం జగ్గంపేట మండలం మల్లిసాల గ్రామంలో జరిగిన రైతన్నా మీ కోసం కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ పైడిపాల సూరిబాబు తో కల్సి ఆయన పాల్గొన్నారు. ముందుగా ఇంటిం టికి వెళ్లి రైతన్నా మీకోసం కరపత్రాలను అందజేశారు. ప్రభుత్వం అన్నదాతలకు అందిస్తున్న పెట్టుబడి సాయంతో పాటు వివిధ పథకాల గురించి వారికి వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతు బాగుం టేనే గ్రామాలు బాగుంటాయి, కుటుంబాలు బాగుంటాయనే తలంపుతో రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతులను చైతన్యవంతులను చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. పంచ సూత్రాల తో రైతులకు మేలు జరుగుతుందన్నారు. నీటి భద్రత సూత్రం ద్వారా సాగునీటిని వృధా కాకుండా వినియోగించుకోవడం



ముఖ్యమన్నారు. డిమాండ్ ఆధారిత పంటలు ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. ఇందు లో భాగంగా సరైన సమయానికి సరైన పంట వేయడంతో పాటు సరైన సమయానికి దిగుబడి వచ్చే విధానాలు అవలంబించడం ద్వారా గిట్టుబాటు ధరలు పొందవచ్చున్నారు. అగ్రిటెక్ ద్వారా వ్యవసాయంలో సాంకేతిక సాయాన్ని అందించడం జరుగుతుందన్నారు. డ్రోన్ల ద్వారా మందులు, ఎరువులు పిచికారీ చేయడం వల్ల సమయం, ఖర్చు అదా అవు తుందన్నారు.అందుకే వ్యక్తిగతంగా రైతులకు యంత్రాలు సరఫరా, కిసాన్ డ్రోన్ సేవలు అందిస్తోందన్నారు. రైతుల పంటలకు విలువ పెరగాలంటే ఫుడ్ ప్రాసెసింగ్ జరగాలన్నారు. ఈ క్రమంలో ఆ పరిశ్రమల ఏర్పాటుకు ప్రోత్స హిస్తున్నామన్నారు. రైతులకు పెట్టుబడి సాయంగా అన్నదాత సుఖీభవ – పి. యం. కిసాన్ పథకం కింద రెండు విడతల్లో ఒక్కొక్క రికి రూ. 14 వేల వంతున అందజేశామన్నా రు. గత ప్రభుత్వ హయాంలో రూ.13,500 ఇవ్వడానికి ఎన్నో రోజులు పట్టేదన్నారు. పంటల మార్పిడితో, వైవిధ్యమైన పంటలు వేయడంతో, ప్రకృతి వ్యవసాయంతో, సేంద్రి య సేద్యంతో, అధునాతన టెక్నాలజీతో, శాస్త్రీయతను వినియోగించుకోవడం ద్వారా రైతులను ముందుకు తీసుకువెళ్లాలని ప్రభుత్వం ఆలోచన చేస్తుందన్నారు. రైతులు సైతం వ్యవసాయాన్ని ఒక పరిశ్రమగా భావిం చి పెట్టుబడి, ఉత్పత్తి వ్యయం, లాభనష్టాలు బేరీజు వేసుకునే విధానం రావాలన్నారు. పురుగు మందులు ఎక్కువగా వినియోగించ డం, యూరియా వాడకం ద్వారా దిగుబడులు ఎక్కువగా వస్తాయనే ఆలోచనావిధానాన్ని రైతులు పునరాలోచించి సమీక్ష జరుపుకోవా ల్సిన సమయం వచ్చిందన్నారు. పురుగుమం దులతో, యూరియా అధిక వినియోగంతో మనం పండించే పంట మన పిల్లలు తినే ఆహారం విషతుల్యం అవుతుందని తెలుసుకో వాలన్నారు. క్యాన్సర్ వంటి మహమ్మారి పెరగడానికి కారణం రసాయన ఎరువులు, పురుగుమందులేనని గుర్తించాలన్నారు. మరలా అందరూ ప్రకృతి సేద్యం, సేంద్రీయ సేద్యం వైపు మరలాల్సిన అవసరం ఉంద న్నారు. మంచి ఆహారం, సరైన ఉత్పత్తి, తక్కువ ఖర్చు, సరైన దిగుబడి వైపు ఆలోచిం చాల్సిన అవసరం ఉందన్నారు. వ్యవసాయం గురించి మనకు ఒకరు చెప్పాలా? అనే ధోరణి వదిలేయాలన్నారు. మంచి దిగుబడి, మంచి ఆహారం, మంచి ఆదాయం గురించి ఆలోచిం చాలన్నారు. పాడి పంట రెండూ ఉండాల న్నారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాలు, అందులోనూ మహిళా రైతులకైతే 35శాతం సబ్సిడీ ద్వారా వ్యవసాయ అనుబంధ పరిశ్రమ ల ఏర్పాటుకు అనేక ప్రోత్సాహకాలు అందిస్తు న్నామన్నారు. ఈ కార్యక్రమంలో అడపా భరత్, ఎస్వీఎస్ అప్పలరాజు, కొత్త కొండబా బు, పైడిపాల సూరిబాబు, పిల్లా చంటిబాబు, సర్వసిద్ధి నూక రత్నం లక్ష్మణరావు, పురం శెట్టి శివాజీ, యిడుదల అర్జున్ రావు, కనవరెడ్డి రామకృష్ణ, పల్లికొండ భద్రం, గుమ్మల్ల అనంత లక్ష్మి, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

ప్రజాభూమి

అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లా 6

బుధవారం 26 నవంబర్ 2025

## సిరిగారిపల్లి గ్రామస్తుల దీర్ఘకాల కోరిక నెరవేర్చిన మంత్రి సత్య కుమార్ యాదవ్

### కదిరి-సిరిగారిపల్లి బస్సు సర్వీసు అధికారిక ప్రారంభం



ప్రజాభూమి, ధర్మవరం

సిరిగారిపల్లి గ్రామ ప్రజలు సంవత్సరాల తరబడి ఎదురుచూస్తున్న ప్రజా రవాణా సౌకర్యం నేడు సాకారమైంది. కదిరి-సిరిగారిపల్లి మధ్య బస్సు సర్వీసును మంగళవారం ఉదయం అధికారికంగా ప్రారంభించారు. రవాణా సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న గ్రామ ప్రజలకు ఇది ఎంతో ఆనందాన్ని కలిగించింది. కొద్ది రోజుల క్రితం రాకపోకల సమస్యలను సిరిగారిపల్లి గ్రామ ప్రతినిధులు ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కి తెలియజేయగా, మంత్రి వెంటనే స్పందించి కదిరి ఆర్టీసీ డిపో అధికారులతో చర్చించి అవసరమైన మార్గదర్శకాలు జారీ చేశారు. ఆయన చురుకైన చర్యల ఫలితంగా మంగళవారం నుంచి ఈ కీలక బస్సు సర్వీసు ప్రారంభమైంది. ఈ బస్సు సర్వీసు మొదలవడం వల్ల, విద్యార్థులకు విద్యాసంస్థలకు వెళ్లడం సులభం, ఉద్యోగులకు ప్రతిరోజూ ప్రయాణంలో ఉపశమనం, వృద్ధులకు, మహిళలకు రాకపోకలలో భద్రత, సౌలభ్యం, గ్రామ అభివృద్ధికి ఒక ముఖ్యమైన మైలురాయి అవుతుందని స్థానికులు తెలిపారు. బస్సు మొదటిసారి ఊరిలోకి రాగానే గ్రామ ప్రజలు ఆనందంతో బస్సు డ్రైవర్, కండక్టర్‌లకు శాలువాలు కప్పి ఘన సన్మానం చేశారు. గ్రామ ప్రజల దీర్ఘకాల కలను నెరవేర్చినందుకు మంత్రి సత్య కుమార్ యాదవ్ కి ఈ కార్యక్రమంలో హాజరైన ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి జిల్లా కలెక్టర్‌తో సుదీర్ఘ చర్చలు జరిపిన: ఎంపీ అంబిక



ప్రజా భూమి, అనంతపురం ప్రతినిధి

అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ ని మర్యాదపూర్వకంగా కలిసి, జిల్లాలో ప్రజలకు అత్యవసరంగా పరిష్కారం కావాల్సిన పలు అంశాలపై చర్చించారు. ప్రస్తుతం అరటి ధరలు విషయంలో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, దళార్ల మోసపూరిత చర్యలు గురించి వివరించి, రైతులు పండించిన అరటికి సరైన ధరలు నిర్ణయించేందుకు, దళార్లను నియంత్రించేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ని ఎంపీ అంబిక కోరారు. రోడ్లు అభివృద్ధి ప్రజల కోసం అవసరమైన సదుపాయం కసాపురం దేవస్థానం నుండి గుంతకల్లు-గుత్తి జాతీయ రహదారి వరకు బైపాస్ రోడ్ నిర్మాణం గురించి చర్చించారు. ఈ ప్రాంతానికి మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించాల్సిన అవసరాన్ని ఎంపీ తెలిపారు. జిల్లాలో హాస్టల్‌లు, కాలేజీలు, పాఠశాల భవనాల నిర్మాణాలకు డీఎంఎఫ్ నిధులు కేటాయించాలని అభ్యర్థించారు. మారుమూల గ్రామాలకు రోడ్డు సౌకర్యాలు అత్యవసరం కావడంతో, నరేగా ద్వారా రోడ్లు పనులకు నిధులు కేటాయించాల్సిన అవసరాన్ని వివరించారు. ఇటీవలి పరిణామాల నేపథ్యంలో నగరంలోని శాంతి భద్రతల అంశం పై కూడా కలెక్టర్ తో విస్తృతంగా చర్చించారు. జిల్లా అభివృద్ధి, రైతుల రక్షణ, గ్రామీణ ప్రాంతాల సౌకర్యాలు ప్రజల కోసం, అభివృద్ధి కోసం నిరంతరం పని చేస్తూనే ఉంటానన్నారు.

## వారసత్వ సంపదను కాపాడుకుందాం..!

### - వారసత్వ వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో గుత్తి కోట సంరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు విజయభాస్కర్ పిలుపు



ప్రజాభూమి ప్రతినిధి, గుంతకల్లు (గుత్తి):

మనదేశంలో వారసత్వంగా ఉంటున్న పురాతన, చారిత్రక కట్టడాలు తదితర వాటిని కాపాడుకు నేందుకు ప్రతి ఒక్క రూ కృషి చేయాలని గుత్తి కోట సంరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు విజయభాస్కర్ పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం గుత్తి పట్టణంలోని మాల్టస్ స్మిత్ ఎయిడెడ్ ఉన్నత పాఠశాల ఆవరణలో గుత్తి కోట సంరక్షణ సమితి ఆధ్వర్యంలో వారసత్వ వారోత్సవాల ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాల్టస్ స్మిత్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మనీష్ అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పూర్వ విద్యార్థి, హైస్కూల్ అభివృద్ధి కమిటీ కో- ఆప్టెడ్ సభ్యులు గుత్తి రైల్వే జంక్షన్ అభివృద్ధి కమిటీ సభ్యులు, గుత్తి కోట సంరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు చౌదరి విజయభాస్కర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు వారసత్వ సంపదపై అవగాహన కల్పించారు.దేశంలోని పురాతన కట్టడాల సంరక్షణ బాధ్యతను ప్రతి భారతీయుడు స్వీకరించాలని, గుత్తి కోట సంరక్షణకు, ఈ ప్రాంతంలోని కోటలలో గుప్త నిధుల వేటను అరికట్టే ప్రణాళికలు తయారుచేసి ప్రభుత్వానికి అందజేసి, వారసత్వ సంపదను కాపాడే బాధ్యత ఈ ప్రాంతంలోని యువత చేపట్టాలని పిలునిచ్చారు. ఈ కార్యక్రమం లో హైస్కూల్ పీఈటి పుష్ప రాజ్, విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.

## మౌనగిరి ఆంజనేయ స్వామిని దర్శించుకున్న పరిటాల కుటుంబం



**ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిన అర్చకులు, నిర్వాహకులు**

**8వ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు**

**ఆంజనేయస్వామి కృపాకటాక్షాలు ప్రజలపైఉండాలనిఆకాంక్షించిన ఎమ్మెల్యే సునీత**

ప్రజా భూమి, ధర్మవరం

రాప్తాడు మండలం హంపాపురం సమీపంలో... దక్షిణ భారత దేశంలోనే ఎత్తయిన (39అడుగులు) ఏకశిలా విగ్రహం రూపంలో కొలువై ఉన్న శ్రీ మౌనగిరి హనుమత్ క్షేత్రాన్ని ఎమ్మెల్యే పరిటాల సునీత కుటుంబ సభ్యులు దర్శించుకున్నారు. ఆలయంలో మంగళవారం రోజు 8వ వార్షికోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే పరిటాల సునీత, శ్రీరామ్ కు నిర్వాహకులు అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించారు. పరిటాల శ్రీరామ్ తో కలసి స్వామివారికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం అక్కడ నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించారు. అలాగే స్వామివారి ప్రసాదాన్ని ఎమ్మెల్యే సునీత ఇతర కుటుంబ సభ్యులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద ఏకశిలా ఆంజనేయ స్వామి విగ్రహం రాప్తాడు మండలంలో ఉండడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఇక్కడ ప్రజలపై స్వామివారి కృపాకటాక్షాలు ఎప్పటికీ ఉండాలని ఆమె ఆకాంక్షించారు. ఆలయ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం పై ఆమె నిర్వాహకులను అభినందించారు.



## గంజాయి ముఠాను చాకచక్యంగా పట్టుకున్న త్రీ టౌన్ పోలీసులు



ప్రజా భూమి అనంతపురం ప్రతినిధి

జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు అనంతపురం అర్బన్ డీఎస్పీ శ్రీనివాసులు రావు పర్యవేక్షణలో అనంతపురము త్రీటౌన్ పోలీస్స్టేషన్ ఇన్స్పెక్టర్ రాజేంద్రనాథ్ యాదవ్, సబ్-ఇన్స్పెక్టర్ వెంకటరమణ, వెంకటేశ్వర్లు పోలీసు సిబ్బంది సోమవారం సాయంత్రం 5.00 గంటల సమయంలో అనంతపురము రూరల్ మండలము, రాజీవ్ కాలనీ నుండి నేషనల్ పార్కుకు పోవు దారిలో నాగులకట్ట వద్ద అరెస్టు చేశారు. హాజీ రహమత్ ఏ కురుగుంట బువ్వమ్మ, వయసు 47 సం.లు, 6వ రోడ్డు, ప్రస్తుతం ఎర్రనేల కొట్టాల, ఎట్టి మనోజ్ కుమార్, వయసు 33 సం.లు, బెళుగుప్ప మండల కేంద్రం. షేక్ అస్లాం బాష ఏ బబ్లూ, వయస్సు 27 సం.లు, 6వ రోడ్డు, బందలవాడ రవి కుమార్ ఏ పాషి, వయస్సు 28 సం.లు, 3వ రోడ్, 2వ క్రాస్, ఏలూరు సాలోమన్ ఏ మురళి, వయస్సు 27 సం.లు, టివి టవర్, జ్యోతుల ప్రవీణ్ కుమార్ ఏ లడ్డు, వయస్సు 21 సం.లు, తపోవనం సర్కిల్, సోళ్లెం దినేష్ గౌడ్, వయస్సు 25 సం.లు, కళ్యాణదుర్గం బైపాస్, షేక్ అస్లాం బాష ఏ బబ్లూలు గంజాయి, తదితర మత్తు పదార్థాలకు మరియు జల్సాలు, చెడు అలవాట్లకు లోనయ్యారు. ఇందుకు సరిపడా ఆదాయం లేకపోవడంతో ఎలాగైనా సులువుగా డబ్బు సంపాదించాలని భావించి నెల క్రితం హాజీ రహమత్ ఏ కురుగుంట బువ్వమ్మ తో పరిచయం ఏర్పరుచుకున్నారు. మిగితా నలుగురు నిందితులను కూడా కలుపుకుని ముఠాగా ఏర్పడ్డారు. డబ్బు సులువుగా అక్రమ మార్గం ద్వారా సంపాదించాలని పథకం పన్నుకున్నారు. ఈ ఏడుగురిలో ఎట్టి మనోజ్ కుమార్, షేక్ అస్లాం బాష ఏ బబ్లూ, హాజీ రహమత్ ఏ కురుగుంట బువ్వమ్మలు కలిసి అనంతపురము నుండి విశాఖ జిల్లా తుని పట్టణానికి పోయి అక్కడ రైల్వే స్టేషన్ సమీపంలో ఓ గుర్తు తెలియని వ్యక్తి నుండి ఒక కేజీ గంజాయి 5,000/- రూపాయల ప్రకారం 10 కేజీల గంజాయిని కొని రైలులో అనంతపురమునకు అక్రమంగా తీసుకొచ్చారు. ఇందులో...4 కేజీల గంజాయిని కర్నాటక రాష్ట్రం బాగేపల్లి లో కేజీ 18,000/- రూపాయలకు విక్రయించారు. 1½ కేజి గంజాయిని 100 గ్రాముల చిన్న చిన్న ప్యాకెట్ల్ గా చేసి అనంతపురము టౌన్ పరిసరాలలో గంజాయి త్రాగే వాళ్ళకి ప్యాకెట్ 2,000/- రూపాయల ప్రకారం అమ్మారు. మిగిలిన 4½ కేజీ ల గంజాయిని అమ్ముకొనుటకు పంచుకుంటూ వుండగా పై వారందరినీ అరెస్టు చేయడం జరిగింది. విశాఖ జిల్లా తునిలో కొనుగోలు చేసి అనంతపురంలో విక్రయిస్తున్న ఏడుగురు గంజాయి విక్రేతల ముఠాను చాకచక్యంగా పట్టుకున్న అనంతపురము త్రీటౌన్ ఇన్స్పెక్టర్ రాజేంద్రనాథ్ యాదవ్, సబ్-ఇన్స్పెక్టర్ వెంకటరమణ, వెంకటేశ్వర్లు పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ జగదీష్ అభినందించారు

## సర్దార్ వల్లభాయ్ పటేల్ అడుగుజాడల్లో యువత నడవాలి

### - ఏక్తా పాదయాత్రలో వక్తల ఉద్ఘాటన



ప్రజాభూమి ప్రతినిధి, గుంతకల్లు:

సర్దార్ వల్లభాయ్ పటేల్ సేవలు చిరస్మరణీయమని పలువురు వక్తలు ఉద్ఘాటించారు.భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వ శాఖ, మేరా యువ భారత్ అనంతపురం జిల్లా ఆధ్వర్యంలో మంగళవారం గుంతకల్లు పట్టణంలో ఘనంగా సర్దార్ 150 ఐక్యత ఏక్ భారత్ ఆత్మ నిర్భర్ భారత్ మార్చ్ పాదయాత్ర ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం సోదరుడు,గుంతకల్లు టిడిపి ఇంచార్జి గుమ్మనూరు నారాయణస్వామి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయనతో పాటు గుంతకల్లు వన్ టౌన్ సీఐ మనోహర్, ఆ నలుగురు సేవా సమితి వ్యవస్థాపకులు మంజుల వెంకటేష్, మై భారత్ ప్రోగ్రాం ఇంచార్జి జి. శ్రీనివాసులు, రాష్ట్రపతి అవార్డు గ్రహీతలు జీవన్ కుమార్, జయ మారుతి, ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపకులు సుంకర రమేష్, రాయల్ రంగా తదితరులు పాల్గొని సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే సోదరుడు,గుంతకల్లు టిడిపి ఇంచార్జి నారాయణ స్వామి మాట్లాడుతూ రాజనీతిజ్ఞుడు, భారత తొలి హెూం మంత్రి భారతదేశాన్ని ఉక్కు సంకల్పంతో ఐక్యం చేసిన ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జన్మదిన వారోత్సవాలలో భాగంగా దేశవ్యాప్తంగా సర్దార్ 150 ఐక్యత ర్యాలీ పాదయాత్ర ను నిర్వహించడం జరిగిందన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 సంవత్సరాలు పూర్తయినా కూడా భారతావని ఇంకా గుర్తుంచుకుందంటే అది కేవలం అయన మన భారతదేశానికి చేసిన కృషి, సేవలు అని కొనియాడారు. సర్దార్ పటేల్ 565 సంస్థానాలను ఏకం చేసి భారతదేశం ముక్కలు కాకుండా ఐక్యంగా ఉండేలా కృషి చేశారని పేర్కొన్నారు, ఆయన సూచించిన అడుగుజాడల్లో యువత పయనించి వికసిత్ భారత్ ఆత్మ నిర్భర్ భారత్ కోసం కృషిచేసి 2047 నాటికి ప్రపంచంలోనే అగ్రగామి దేశంగా భారతదేశాన్ని నిలపడంలో ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ప్రపంచంలోనే అత్యధిక యువ జనాభా కలిగిన దేశం భారతదేశం.. కనుక యువత దేశ భవిష్యత్తును తమ భుజస్కందాలపై వేసుకొని దేశభక్తి , మన దేశం మన గర్వం అనే నినాదంతో ప్రజలలో దేశభక్తిని పెంపొందించాలని పిలుపునిచ్చారు. అనంతరం జెండా ఊపి సర్దార్ 150 ఐక్యత ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీలో దాదాపు 1000 మంది యువత పాల్గొని జాతీయ జెండాను చేత పట్టుకుని దేశ భక్తి నినాదాలతో బీరప్ప గుడి సర్కిల్ నుంచి ఆర్.టి.సి బస్టాండు మీదుగా ఎన్ టి ఆర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఎన్ టి ఆర్ సర్కిల్ లో యువత అంతా కలిసి ఐక్యత ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.కె.పి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మయ్య, ఆ నలుగురు సేవా సమితి సభ్యులు కేశవ, చక్రి, ప్రగతి పథం యూత్ అసోసియేషన్ సభ్యులు అంబరీష్ రాయల్, మహేంద్ర, గోపి, అధ్యాపకులు, మై భారత్ వాలంటీర్లు ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు, ఎన్ సి సి కాడేట్స్, యువతీ యువకులు,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## అరటి రైతులను ఆదుకోండి

- కూటమి ప్రభుత్వం వచ్చాక సంక్షోభంలో వ్యవసాయం
- ఏ పంటకూ గిట్టుబాటు ధర లేని దయనీయం
- విత్తనం నుంచి విక్రయం వరకు అన్నింట్లోనూ విఫలం
- ప్రభుత్వం తక్షణం పంటలు కొనుగోలు చేయాలి
- లేనిపక్షంలో కలెక్టరేట్ ఎదుటే నిరసన తెలియజేస్తాం
- కలెక్టర్ ఆనంద్‌తో వైఎస్ఆర్‌సీపీ నేతల స్పష్టీకరణ





ప్రజాభూమి, పుట్లూరు.

జిల్లాలో అరటి రైతులను ఆదుకోవాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు. ప్రభుత్వం స్పందించకపోతే కలెక్టరేట్ ఎదుటే రైతులు ఉత్పత్తి చేసిన పంటలను ఉంచి నిరసన తెలియజేస్తామని స్పష్టం చేశారు. ఈ మేరకు మంగళవారం అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, శింగనమల, కళ్యాణదుర్గం, ఉరవకొండ సమన్వయకర్తలు సాకే శైలజానాథ్, తలారి రంగయ్య, విశ్వేశ్వరరెడ్డి, వైసీపీ రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు నారాయణరెడ్డి, పలువురు రైతులు కలెక్టర్ ఆనంద్‌ను కలెక్టరేట్‌లోని ఆయన చాంబర్‌లో కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలో రైతాంగం పడుతున్న కష్టాలను వివరించారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయినప్పటి నుంచి వ్యవసాయం సంక్షోభంలో కూరుకుపోయిందన్నారు. కూటమి అధికారంలోకి వచ్చాక రెండు ఖరీఫ్ సీజన్లు, ఒక రబీ సీజన్ ముగిసిందని గుర్తు చేశారు. ఏ సీజన్‌లోనూ ప్రభుత్వం రైతులను ఆదుకున్న దాఖలా లేదన్నారు. ప్రస్తుతం అరటి రైతులు గిట్టుబాటు ధర లేక పంటను తోటలను వదిలేస్తున్నారని, పశువులకు మేతగా వేస్తున్నారని చెప్పారు. జిల్లాలో సుమారు 40 వేల ఎకరాల్లో అరటి సాగయితే 8 లక్షల టన్నుల వరకు దిగుబడి వచ్చేదని తెలిపారు. అరటి కోతలు ప్రారంభం అయినా ఎక్కడా గిట్టుబాటు ధర లేదని చెప్పారు. టన్ను రూ.1000 నుంచి రూ.2000 ఉంటే రైతులు బతికేదెలా అని ప్రశ్నించారు. డిసెంబర్‌లో మళ్లీ అరటి కోతలు ప్రారంభం అవుతాయని, తక్షణం ప్రభుత్వమే అరటి పంటను కొనుగోలు చేయాలని కోరారు. జిల్లాను హార్టికల్చర్ హబ్‌గా చేస్తామని ప్రభుత్వం ప్రచారం చేసుకోవడం తప్పితే ఇక్కడి రైతులకు కలిగిన ప్రయోజనం శూన్యమన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో ప్రత్యేకంగా కిసాన్ రైళ్లను నడిపిన విషయాన్ని కలెక్టర్ ఆనంద్ దృష్టికి తీసుకెళ్లారు. రెండు, మూడు రోజుల్లో స్పందించకపోతే అరటి పంటను కలెక్టరేట్ వద్ద ఉంచి నిరసన తెలియజేస్తామని స్పష్టం చేశారు. అదేవిధంగా ఖరీఫ్‌లో సాగు చేసిన మొక్కజొన్న, సజ్జ, పత్తి తదితర పంటలను మద్దతు ధరతో కొనుగోలు చేయాలన్నారు. మొక్కజొన్న కనీస మద్దతు ధర రూ.2100 ఉంటే రూ.1500కు అమ్ముకునే పరిస్థితి వచ్చిందని తెలిపారు. రబీ సీజన్ ప్రారంభమై రెండు నెలలైనా పప్పుశనగ విత్తనం పూర్తి స్థాయిలో పంపిణీ చేయలేని దుస్థితి జిల్లాలో నెలకొందని కలెక్టర్ ఆనంద్ దృష్టికి తీసుకెళ్లారు. జిల్లాకు కేటాయించిన విత్తనంలో సగం కూడా పంపిణీ చేయలేదని తెలిపారు. అదేవిధంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇన్‌పుట్ సబ్సిడీ, ఇన్సూరెన్స్ అందించడంలోనూ విఫలమైందన్నారు. సుమారు రూ.230 కోట్ల వరకు ఇన్‌సబ్సిడీ, ఇన్సూరెన్స్ అందాల్సి ఉందని తెలిపారు. తక్షణం రైతుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. లేనిపక్షంలో రైతాంగం తరఫున వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆందోళనలు చేస్తుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ నేతలు, రైతులు పాల్గొన్నారు.

## మన డబ్బులు - మన లెక్కలు యాప్ ను స్వయం సహాయక సంఘాల మహిళలు సద్వినియోగం చేసుకోండి...!

### - అవగాహన కార్యక్రమంలో గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



ప్రజాభూమి ప్రతినిధి, గుంతకల్లు:

రుణాల మంజూరు, వాటి వియోగానికి సంబంధించి కూటమి ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన యాప్ ను స్వయం సహాయక సంఘాల మహిళలు సద్వినియోగం చేసుకోవాలని.. గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పేర్కొన్నారు. ఈ మేరకు పొదుపు సంఘాల మహిళల కోసం రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా రూపొందించిన మన డబ్బులు - మన లెక్కలు యాప్ కు సంబంధించి మంగళవారం గుంతకల్లు పట్టణంలోని వెలుగు కార్యాలయం ఆవరణలో ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వయం ఉపాధి పొందాలనుకునే మహిళలకు ఇది మంచి అవకాశం అని.. తద్వారా స్వయం సంఘాల ద్వారా రుణాలు పొంది వాటిని తమ అవసరాల కోసం వినియోగించుకుని ఆర్థికంగా నిలదొక్కుకోవాలని పిలుపునిచ్చారు. గుంతకల్లు నియోజకవర్గ పరిధిలోని గుత్తి, గుంతకల్లు, పామిడి మండలాలకు చెందిన స్వయం సహాయక సంఘాలకు సుమారుగా 82కోట్ల 4లక్షల రూపాయలు మంజూరయ్యాయన్నారు. ఈ మొత్తాన్ని స్త్రీనిధి, ఉన్నతి, సీ ఐ ఎఫ్ పథకాల కింద రుణాలు పొందవచ్చని తెలిపారు, ఆయారుణాల సమాచారంతెలుసుకోవడానికి ఈ కొత్త యాప్ ఉపయోగపడుతుందన్నారు. రుణాల వివరాలు ఆ యాప్ ద్వారా తెలుసుకునే వెసులుబాటు ప్రభుత్వం కల్పించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరుడు గుంతకల్లు టిడిపి ఇంచార్జి గుమ్మనూరు నారాయణస్వామి, గుంతకల్లు సింగిల్ విండో అధ్యక్షుడు తలారి మస్తానప్ప, టిడిపి గుంతకల్లు రూరల్ మండల కన్వీనర్ రామన్న చౌదరి, గుంతకల్లు ఎంపీపీ మాధవి, జడ్పిటిసి సభ్యుడు కదిరప్ప, డిడిఓ విజయలక్ష్మి, గుంతకల్లు ఎంపీడీఓ దేవదాసు, గుత్తి, గుంతకల్లు, పామిడి మండలాల వెలుగు ఏపీఎంలు అరుణ, గుణ శ్యామ్, నల్లప్ప, ఆయా మండలాల వెలుగు కమ్యూనిటీ ఆర్గనైజర్లు, యానిమేటర్లు, స్వయం సహాయక సంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మౌనగిరి పుణ్యక్షేత్రాన్ని దర్శించిన: ఎంపీ అంబిక



ప్రజా భూమి, అనంతపురం ప్రతినిధి

అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, కుమారుడు డాక్టర్ విక్షిత్ మంగళవారం రాప్తాడు మండలం అంపాపురం గ్రామ సమీపంలో ఉన్న మౌనగిరి క్షేత్రంలో 39 అడుగుల శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం 8వ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. స్వామివారికి క్షీరాభిషేకం చేసి, ప్రత్యేక పూజల్లో పాల్గొని, తీర్థప్రసాదం స్వీకరించడం ఎంతో ఆధ్యాత్మిక ఆనందాన్ని ఇచ్చిందన్నారు. శ్రీ ఆంజనేయస్వామి వారి కృప వలన సమయానికి వర్షాలు పడి, రైతులకు మంచి పంటలు పండాలని, భక్తులందరి మనోకాంక్షలు నెరవేరాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ఈ మౌనగిరి క్షేత్రాన్ని అభివృద్ధి చేయడంలో నియమంతో సేవ చేస్తున్న శ్రీ ఈశ్వరయ్య స్వామివారికి కమిటీ సభ్యులకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. పశుపక్షాదులకు, వృక్ష సంపదకు అనుకూలంగా నిలుస్తున్న ఈ పవిత్ర స్థలం మరింత అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఆపరేషన్ మొబైల్ షీల్డ్ భారీగా సెల్‌ఫోన్ల రికవరీ

## సుమారు రూ ఒక కోటి ఎనబ య్ ఆరు లక్షల విలువైన ఏడు వందల రెండు రికవరీ మొబైల్ ఫోన్లను బాధితులకు చెంతకు కడప జిల్లా ఎస్పీ నచికేత్ వి శ్వనాథ్ షెల్కే ఐపీఎస్

ప్రజా భూమి, కడప సిటీ :

మంగళవారం నాడు కడప జిల్లా సైబర్ క్రైమ్ పోలీసులు ఆపరేషన్ మొబైల్ షీల్డ్ క్రింద ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, నెట్‌వర్క్ నిఘా,డేటా విశ్లేషణా పద్ధతులు ఉపయోగించి భారీ మొబైల్ ఫోన్ రికవరీ ఆపరేష న్‌లో సఫలమయ్యారు.ఈ రోజు ఏడవ విడతలో భాగంగా రూ.ఒక లక్ష ఎనబయ్ ఆరు వేల విలువైన ఏడు వందల రెండు మొబైల్స్ ను బాధితుల కు తిరిగి సి ఇ ఐ ర్ పోర్టల్ ద్వారా వచ్చిన ఫిర్యాదుల ఆధార ముగా ఫిర్యాదు దారులకు అంద చేయటము జరిగినది. ఇప్పటి వరకు ఏడువిడతల్లో మొ త్తం ఒక కోటి పది లక్షల అరవై వేల విలువైన ఐదువేల మూ డు వందల డేబయ్ రెండు మో బైల్ ఫోన్లు రికవరీ చేయబడ్డా యి.



ఆపరేషన్ మొబైల్ షీల్డ్ విజయవంతమైన ఆపరేషన్‌కు అధునాతన డిజిటల్ ఫోరెన్సిక్ ,జి పి యస్ ట్రాకింగ్,ఐ ఎం ఇ ఐట్రేసింగ్,సైబర్ నిఘా టూల్స్ కారణమని జిల్లా సైబర్ క్రైమ్ టీం తెలిపింది.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా లో మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న బాధితులుఎం ఎంటి యస్ ద్వారా,సెయిర్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయడం వల్ల ఇఎం ఐ ఆధారిత ట్రాకింగ్,డేటా అన లిటిక్స్ పద్ధతుల ద్వారా ఫోన్లు త్వరితగతిన రికవరీ చేశారు. మొబైల్ రికవరీ విషయంలో రాష్ట్ర స్థాయిలో కడప జిల్లా మంచి ప్రగతి సాధించినట్లు తెలిపారు. మొబైల్మిస్‌అయినప్పుడు,దొంగతనం జరిగినప్పుడు తక్షణ కర్తవ్యంగా చేయవలసినవి బ్యాంకు ఖాతాలను తక్షణమే బ్లాక్ చేయించాలి.సిమ్ కార్డ్ నెంబర్‌ను ఆలస్యం చేయకుం డా డిసేబుల్ చేయించుకోవాలి గూగుల్ పే ఫోన్ పే వంటి ఆ ర్థిక యాప్‌లకు/ అప్లికేషన్ల ను బయోమెట్రిక్ సెక్యూరిటీ విని యోగించాలి.సైబర్ క్రైమ్ మో సాలకు గురి అయిన వెంటనే 1930 కు కాల్ చేసి తెలపండి. అని ఎస్ పి అన్నారు.కడప సైబర్ క్రైమ్ టీం ఆధ్వర్యంలో, మొబైల్ ఫోన్ల రికవరీకిడిజిటల్ ఫోరెన్సిక్స్ ఆధారిత సాంకేతిక తను ఉపయోగించడంతో,జి ల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ షెల్కే ఐ పి యస్ సైబర్ క్రైమ్ బృందాన్ని అభినందిస్తూ,ఈ రి వరీ ఆపరేషన్‌లో పనిచేసిన ఇ న్స్పెక్టర్ ఎ.మధు,మల్లేశ్వర రె డ్డి, సిబ్బంది 1941,టి ఖా దర్ బాష, 354 అమర్నాథ్ రెడ్డి, 959–, శ్రీనివాసులు కు ప్రశంశ పత్రాలు అందజేశా రు.

# ఎంపీ అవినాష్ రెడ్డికి రహదారి సమస్య పరిష్కరించినందుకు కృతజ్ఞతలు తెలిపిన చింతలజూటూరు గ్రామ ప్రజలు

ప్రజాభూమి,పులివెందుల

చింతలజూటూరు గ్రామ ప్రజల కోసం ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి చేసిన కృషికి మంగళవారం గ్రామ ప్రజలు జగన్ క్యాంపు కార్యాలయంలో ఎంపీ అవినాష్ రెడ్డి ని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూబెంగళూరు టు విజయవాడ గ్రీన్ ఫీల్డ్ హైవే లో భాగంగా చింతల జూటూరు గ్రామం, గోటూరు గ్రామం మధ్యన ఉన్న క్రాసింగ్ లో గ్రామ ప్రజలు రాకపోకలు సాగించుటకు వీలుగా లేని కన్స్ట్రక్షన్ ను చింతలజుటూరు గ్రామ ప్రజల అభ్యర్థన మేరకు కడప పార్లమెంటు సభ్యు లు వైయస్ అవినాష్ రెడ్డి బ్రిడ్జి నిర్మాణమును పర్యవేక్షించి ఈ అండర్‌పాస్ ద్వారా చింతలజూ టూరు, పెద్దజూటూరు, కుప్పగుట్టపల్లి, సిద్ధం రెడ్డి పల్లి గ్రామాల నుండి గోటూరు, మోపురి భైరవేశ్వర స్వామి దేవాలయం, బలిజపల్లి, కొవ్వూరు, నల్లచె రువుపల్లి గ్రామాలకు, అలాగే పులివెందుల%-% వీర పునాయునిపల్లి ప్రధాన రహదారికి రాకపోకలు జరుగుతున్నాయి. ఈ అండర్‌పాస్ ద్వారా చింతలజూటూరు, పెద్దజూటూరు, కుప్పగుట్టపల్లి, సిద్ధం రెడ్డిపల్లి గ్రామాల ప్రజలు కొండ్రెడ్డిపల్లి సమీపంలోని ఎన్ హెచ్–544 జి ఎంట్ర ఎగ్జిట్ పాయింట్ ద్వారా విజయవాడ వైపు ప్రయాణి స్తారు. చింతలజూటూరు నుండి గోటూరు గ్రామం వరకు 7 మీటర్ల వెడల్పు కలిగిన మట్టి రహదారి మరియు 7.5 మీటర్ల వెడల్పు కలిగిన కల్వర్టులు ఇప్పటికే ఎం.జి.నరేగా నిధులతో నిర్మించబడ్డాయి. ఈ రహదారి యొక్క వాస్తవ వెడల్పు 7 మీటర్లు. కాబట్టి అండర్‌పాస్ కూడా కనీసం 7 మీటర్ల వెడల్పు 5.3 మీటర్ల ఎత్తుతో నిర్మించబడాలి, తద్వారా ప్రస్తుత రహదారి కొలతలకు సరిపోతుం ది వ్యవసాయ యంత్రాలు, గ్రామీణ వాహనాలు సులభంగా రాకపోకలు సులభతరమవుతాయి. అని ఆ బ్రిడ్జి నిర్మాణమును ఆపమని అదేవిధంగా ఎన్ హెచ్ ఏఐ లో మెంబర్ అయినటువంటి అవినాష్ రెడ్డి ఎన్ హెచ్ ఏ ఐ ఢిల్లీ వారికి బ్రిడ్జి యొక్క ఇంపార్టెన్స్ ని వివరించి బ్రిడ్జి యొక్క కొలతలు 4 మీటర్లు వెడల్పు 4.5 మీటర్ల ఎత్తు నుంచి 7 మీటర్ల వెడల్పు 5.3 మీటర్ల ఎత్తు వరకు మార్పు చేసి రీ కన్స్ట్రక్ట్ చేయమని అభ్యర్థించడం జరిగినది. అందుకు అంగీకరించిన ఎన్ హెచ్ ఏ ఐ ఢిల్లీ వారు పాత బ్రిడ్జిని డిమాలిష్ చేసి కొత్త బ్రిడ్జిని 7 మీటర్ల వెడల్పు 5 మీటర్ల ఎత్తుతో పనులు చేపట్టారు. ఈ రహదారి చుట్టుపక్కల పొలాలు ఉన్న రైతులతో పాటు, చాలా గ్రామాలకు ఉపయో గకరమని ఎంపీ అవినాష్ రెడ్డి చొరవ వలనే ఈ రహదారి నిర్మాణ పనులు చేపట్టారని ఆ గ్రామాల ప్రజలు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.



# న్యూమోనియా లేకపోతే బాల్యం బాగుంటుంది

## నిమోనియా పై గోడ పత్రాలు విడుదల - డి ఎం అండ్ హెచ్ ఓ డ్రాక్టర్ కె నాగరాజు

ప్రజాభూమి, కడప సిటీ:

మంగళవారం డి ఎం అండ్ హెచ్ ఓ ఆఫీస్ నందు నిమోని నియా నుండి రక్షణ కల్పించు టకు,అవగాహన కల్పించుటకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికా రి డాక్టర్.నాగరాజు తమ చాం బర్ లో న్యూమోనియాకు సం బంధించి గోడపత్రాలు, కరపత్ర లను ఆవిష్కరించడం జరిగిన ది. ఈసందర్భంగా ఆయనమా ట్లాడుతూ 0నుండి ఐదు సంవ త్సరాలలోపు పిల్లలలో నిమో నియాతో ఎక్కువ మంది బాధ పడుతున్నారు,అందువలన న వంబర్ 12న ప్రపంచ నివోని యా దినోత్సవ సందర్భంను పురస్కరించుకొనిపనేడ్డు.పదకొండు.ఇరవై ఇరవైదు ను%శీ%డి ఇరవై ఎనిమిది.రెండు.ఇరవై ఇరవైయినారు వరకు గ్రామాల లో,వార్డులలోఎం. ఎల్. హెచ్. పి, ఏ.ఎన్.ఎం.లు,ఆశాల ద్వా రా అవగాహన కార్యక్రమాలు నిర్వహించవలెనని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నాగరాజు తెలిపారు. నిమోని యా అనేది ఊపిరితిత్తులలో వచ్చే ఇన్ఫెక్షన్. ఇది ఎక్కువగా 0–5 సంవత్సరాలలోపు పిల్లల లో ఎక్కువ మంది బాధపడు తున్నారు. పోషకాహార లోపం, తక్కువ బరువు తో పుట్టిన వా రికి,వాయు కాలుష్యము వల న,చేతులు సరిగ్గా కడుక్కోక పోవడం కారణాలతో నిమోని యా రావడం జరుగుతుందని, దీని వలన శ్వాస తీసుకోవడం ఇబ్బందిగా ఉంటుందని అన్నా రు మంచి పోషకాహారం, పరిస రాల పరిశుభ్రత,వ్యక్తిగత శుభ్ర త,పిల్లలను చలికాలంలో వె చ్చదనముగా ఉంచడం వలన నిమోనియా నుండి పిల్లలను రక్షించుకోవచ్చు అన్నారు.ప్ర జలలో నిమోనియా పై అవగా హన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ యు మునైజేషన్ ఆఫీసర్ డాక్టర్ ఉమామహేశ్వర కుమార్,ఆర్. బి.ఎస్.కే. కోఆర్డినేటర్ డాక్టర్ ప్రవీణ్,డిస్టిక్ సర్వేలెన్స్ ఆఫీస ర్ డాక్టర్ వెంకట చంద్రారెడ్డి,డె మో భారతి మొదలగు వారు పాల్గొన్నారు.



# రిమ్స్ హాస్పటల్ నందు తొల గించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి

## -సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్

ప్రజా భూమి, కడప సిటీ:

కడప పట్టణలో గల రిమ్స్ గ వర్నమెంట్హాస్పిటల్తొలగించిన శానిటేషన్ సూపర్వైజర్స్ ను విధుల్లోకి తీసుకోవాలని సి ఐ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి సిఐటియు మనోహర్,నగర ప్ర ధాన కార్యదర్శి వెంకటసుబ్బ య్యలు జాయింట్ కలెక్టర్ అతి థి సింగ్ కు వినతి పత్రం అంద జేశారు.గత పది,పదిహేను సంవత్సరాలుగా పనిచేస్తున్న శా నిటేషన్ సూపర్వైజర్స్‌నుతొ లగించడం అన్యాయం అని తె లిపారు. క్వాలిఫికేషన్ పేరుతో తీసేయడం మరి దుర్మార్గమని తెలిపారు. నోటీసు ఇవ్వకుండా రావద్దని మౌఖికంగా చెప్పడం దుర్మార్గమని తెలిపారు.మొన్న సురేష్,నిన్న వెంకటరెడ్డి,ఈ రో జు మధు,సూరీలు మేనేజ్మెంట్ అంటూ రోజుకొకరు రిమ్స్ లో సంచరించడం ,కార్మికుల మీద పెత్తనం చేయడం దారుణమని జెసి గారికి విన్నవించారు.రోజు కొకరిని తీసుకోవడం సరైనది కాదని,రోజుకు ఒకరిని తొలగిం చడం,సర్వీస్ లేని, క్వాలిఫికేష న్ లేని వాళ్లను జాయిన్ చేసు కుంటూ లక్షల రూపాయలు చేతులు మారుతున్నాయని చర్చ జరుగుతుందని ఆరోపించారు. వీటిపైన సమగ్ర విచారణ జరిపించి,పద్మావతి హాస్పి టల్స్ మేనేజ్మెంట్ సర్వీస్ యా జమాన్యంపై కఠినంగా చర్యలు తీసుకోవాలని కోరారు. విధుల నుండి తొలగించిన కార్మికుల ను విధులకు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు, శానిటేషన్ సూపర్వైజర్స్ పా ల్గొన్నారు.

**వెంటనే స్పందించిన జెసి.:**జిజిహెచ్ లో జరుగుతున్న పరిణామాల మీద వెంటనే రిపోర్ట్ ఇవ్వాలని డిప్యూటీ కలెక్టర్ కి జెసి ఆదేశాలు జారీ చేశారు. ఇలాంటి సంఘటన పైన పూర్తి రిపోర్ట్ ఇవ్వాలన్నా రు. సీఐటీయూ వారికి జెసి ధ న్యవాదాలు తెలియజేసారు.

# టిడిపి నుండి వైకాపా పార్టీలో చేరిన మాజీ కౌన్సిలర్

## పార్టీలో చేరిన వారికి కండువాలు వేసిన ఎంపీ

ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పట్టణంలోని శ్రీనివాస థియేటర్ సమీపంలో ఉన్న మాజీ కౌన్సిలర్ కొమెర నాగరాజు, కుటుంబ సభ్యులు మంగళవారం జగన్ క్యాంపు కార్యాలయంలో ఎంపీ అవినాష్ రెడ్డి సమక్షంలో టిడిపి నుండి వైకాపా పార్టీ తీర్థం పుచ్చు కున్నారు. పార్టీలో చేరిన వారికి ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, మున్సిపల్ వైకాపా ఇన్చార్జిలు వైయస్ మనోహర్ రెడ్డి, దుష్యంత్ రెడ్డి లు వైకాపా పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ నాగరాజు మా ట్లాడుతూ నేను మనస్థాపానికి గురై నా సొంత నిర్ణయంతోనే టిడిపిని వదిలి వైకాపా పార్టీలో చేర డం జరిగిందన్నారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయితే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో వైకాపా పార్టీ గెలుపు కోసం కృషి చేస్తా అన్నారు. ఇక నా ఊపిరి ఉన్నంత వర కు వైయస్ కుటుంబాన్ని వదిలే ప్రసక్తే లేదన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, కడియాల లక్ష్మీనారాయణ, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు, కౌన్సిలర్ పార్నపల్లె కిషోర్, కో ఆప్షన్ మెంబర్ దాసరి చంద్రమౌళి తదితర వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# నందలూరు తహసీల్దార్ కార్యాలయంపై ఆకస్మిక తనిఖీ

## -ప్రజా సమస్యల పరిష్కారంపై చమర్తి జగన్ మోహన్ రాజు హెచ్చరిక

ప్రజా భూమి ఒంటిమిట్ట:

నందలూరు మండల తహసీల్దార్ కార్యాల యాన్ని తెదేపా పార్లమెంట్ అధ్యక్షులు, రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు మంగళవారం ఆకస్మికంగా పరిశీలించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించే విషయంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు ప్రజా దర్బార్‌కు వచ్చిన ప్రతి దరఖాస్తును పూర్తిగా పరిశీలించి, అర్జీదారులకు న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు. సర్టిఫికెట్లు, సంబంధిత సేవలను నిర్దిష్ట గడువుల్లో ప్రజలకు అందించాలని సూచించారు అలాగే, గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ కాలంలో ప్రభావశీలులు వందలాది ఎకరాల భూములను అక్రమంగా ఆక్రమించుకున్నట్లు ఆరోపిస్తూ, ఆ భూకబ్జాలను వెంటనే తొలగించి పేదలకి పంపిణీ చేయాలని చమర్తి జగన్ మోహన్ రాజు ఆదేశించారు. రైతుల సమస్యలపై అధికారులు తక్షణ ప్రతిస్పందనతో పని చేయాలని స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు జంగంశెట్టి సుబ్బయ్య, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్, ఒంటిమిట్ట జడ్పీటీసీ మధు కృష్ణారెడ్డి, సర్పంచ్ రాము, పాటూరు గ్రామ అధ్యక్షులు రమేష్, సుబ్బ నరసయ్యతో పాటు పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# తెలంగాణ అథ్లెటిక్స్ లో బంగారు పతకం సాధించిన శివమల్లి

ప్రజాభూమి,పులివెందుల

సింహాద్రిపురం మండలంలోని దిద్దెకుంటకు చెందిన విద్యార్థిని పెద్ద సోమప్ప గారి శివమల్లి తెలంగాణ అథ్లెటిక్స్ ఓపెన్ క్యాటగిరిలో ఛాంపియన్ షిప్‌లో గోల్డ్ మెడల్ సాధించింది. ఇటీవల హైదరా బాదులో జరిగిన తెలంగాణ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ 2025 లో ఓపెన్ క్యాటగిరి ఐదు కిలోమీటర్ల పరు గు పందెంలో గోల్డ్ మెడల్ గెలుచుకుంది. తెలంగాణ అథ్లెటిక్స్ ఓపెన్ క్యాటగిరిఛాంపియన్ షిప్‌లొ పెద్ద సోమప్ప శివమల్లి అసమాన ప్రతిభ చూపారు. ఈ విద్యార్థిని పులివెందులోని నాగార్జున యూనివర్సిటీ డిస్టెన్స్ పరిధిలో శ్రీ చైతన్య డిగ్రీ కళాశాలలో తృతీయ సంవత్సరం చదువుతున్నది. ఐదు కిలోమీటర్ల పరుగు పందెంలో స్వర్ణ పథకాన్ని సాధించి కడప జిల్లా ప్రతిష్టను తెలుగు రాష్ట్రాల వేదికపై చాటి చెప్పిన పెద్ద సోమప్ప శివమల్లికి ఆ కళాశాల కరస్పాండెంట్ నారాయణరెడ్డి, డైరెక్టర్ వెంకటసుబ్బారెడ్డి, ప్రిన్సిపల్ నారాయణ రెడ్డి, తల్లిదండ్రులు విజయ భాస్కర్ రెడ్డి, సావిత్రి తోపాటు ప్రముఖులు అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని మనస్ఫూర్తిగా వారు ఆకాంక్షించారు. అనంతరం పెద్ద సోమప్ప శివమల్లి మాట్లాడుతూ స్వర్ణపతకం సాధించినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు.



# సెంట్రల్, కిచెన్ సెంటర్ పనులు పరిశీలన

## రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గ స్పెషలాఫీసర్ చంద్ర నాయక్

ప్రజా భూమి ఒంటిమిట్ట:

సిద్ధవటం లో నూతనంగా నిర్మాణాలు చేపట్టిన సెంట్రల్ కిచెన్ సెంటర్ ను రాజంపేట నియోజకవర్గ పరిధిలోని ఒంటిమిట్ట, సిద్ధవటం మండలాల స్పెషల్ ఆఫీసర్ చంద్ర నాయక్ పరిశీలించారు ఈ సం దర్భంగా ఆయన మంగళవారం మాట్లాడుతూ సెంట్రల్ కిచెన్ సెంటర్ నూతన భవన నిర్మాణ పనులు వేగవంతంగా చేపట్టాలని కిచెన్ సెంటర్ కి వెళ్లే రహదారి వెడల్పు చేసి వాహనాలు వెళ్లేందుకు అడ్డంకి లేకుండా చూడాలని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి ఫణి రాజకుమారి పంచాయతీరాజ్ ఏఈ నాగరాజు, అగ్రికల్చర్ ఏవో రమేష్ రెడ్డి, ఏఈఓ ప్రభాకర్ రెడ్డి.



# మహిళా భద్రతపై ప్రత్యేక దృష్టి

## మహిళా భద్రత కు ఎమర్జెన్సీ హెల్ప్ లైన్ నెంబర్ల పోస్టర్లను ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్

ప్రజా భూమి, కడప సిటీ :

మంగళవారం నాడు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వై.ఎస్.ఆర్ జిల్లాలో ఎస్పీ మా ట్లాడుతూ మహిళల భద్రత, రక్షణే ధ్యేయం గా జిల్లా పోలీస్ శా పనిచేస్తోందనితెలిపారు జి ల్లాలో మహిళలు,ప్రజలకు అ త్యవసర హెల్ప్ లైన్ నెంబర్లతో కూడినపోస్టర్లనుఆయనస్థానిక పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ శక్తి బృందాలు, ఉమెన్ హెల్ప్ డెస్కులు, సాంకే తిక పరిజ్ఞానం ద్వారా 2025 సంవత్సరంలో మేము అనేక చర్యలు తీసుకున్నామని తెలిపారు.ఈ బృందాల ద్వారా విస్తృత అవగాహన మహిళలు, విద్యార్థినులకు చట్టాలు, ఆత్మరక్షణపై అవగాహన కల్పించడానికి శక్తి బృందాలు మార్చి ఇరవై రేండు2025 నుండి నవంబర్ 24, 2025 వరకు వి స్తృతంగా పనిచేశాయి అన్నార రు.అవగాహన కార్యక్రమాలు జిల్లా వ్యాప్తంగా మొత్తంరేడు వేల ఒక వంద పది అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడ్డా యి,వీటిలో 96,852 మంది పా ల్గొన్నారు.విద్యార్థినులలో ఆ త్మరక్షణ శిక్షణ, మనోధైర్యాన్ని నింపడానికి 157 సెల్ఫ్ డిఫెన్స్ కార్యక్రమాలను నిర్వహించా ము, దీని ద్వారా 13306 మంది విద్యార్థినులు లబ్ధి పొందా రు అన్నారు.ఈ సందర్భముగా ఆయనమహిళా భద్రత మా భాధ్యత, ప్రజలందరూ పోలీ సులకు సహకరించాలని కోరారు.



# శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి నూతన విగ్రహ ప్రతిష్ట మహోత్సవమునకు ముఖ్యఅతిథిగా పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి

ప్రజాభూమి ,వేముల

మండలంలోని వేముల కొత్తపల్లిలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి నూతన విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి కొత్తపల్లి గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలు ఆహ్వానం మేరకు ఎంపీ అవినాష్ రెడ్డి విచ్చేయడంతో ఆలయ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు అర్చకులు గడియారం కిరణ్ కుమార్ శర్మ గారిచే స్వాగతం పలికారు శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లికి పాతకాలపు పూజలు అవాహిత దేవత హోమాలు చండీ రుద్ర, లక్ష్మీనారాయణ హోమాలు నివేదన మంగళహారతి నిర్వచించడం జరిగింది. ఈరోజు ఉదయం 10 గంటల నుండి, కోలాటం మధ్యాహ్నం రెండు గంటల నుండి బృందావనం రెండున్నర గంటల వరకు జరుగును పూజలు అన్నదాన కార్యక్రమాలు మొదలగునవి నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ,నాగేళ్ల సాంబశివరెడ్డి జెడ్పిటిసి కోటం ,వెంకట బయపు రెడ్డి గ్రామ నాయకులు పెద్దలు అందరూ పాల్గొనడం జరిగింది



# ఘనంగా కలిశ, స్థాపన పూజలు అర్చకులు రంగయ్య శాస్త్రి

ప్రజా భూమి ఒంటిమిట్ట:

సిద్ధవటం మండలంలో నూతన విగ్రహాలు ప్రతిష్ట సందర్భంగా పెన్నా నది ఒడ్డున వెలసిన శ్రీ బాల బ్రహ్మేశ్వర ఆలయ ప్రాంగణంలో మంగళవారం నాడు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు ఈ సందర్భంగా ఆలయ అర్చకులు రంగయ్య శాస్త్రి మాట్లాడుతూ నూతన, గణపతి, సుబ్రమణ్యం స్వామి, అయ్యప్ప స్వాముల విగ్రహ ప్రతిష్టా కార్యక్రమాలు బుధవారం ఉదయం ప్రతిష్ట కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అందులో భాగంగా మంగళవారం ,, మహా న్నవ న ము, శాంతి పౌష్టిక హోమము, ధాన్యాదివానము, పుష్టాధి హోమం, చతుర్వేదస్య మంగళహారతి వంటి పూజా కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు ఈ కార్యక్రమంలో రంగయ్య శాస్త్రి శిష్యబంధం, అయ్యప్ప స్వాముల గురు స్వామి సుబ్బరాయుడు, ఆవుల నాగేంద్ర, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు కస్తూర్బా విద్యార్థులు

ప్రజాభూమి, వేముల

మండలంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయం విద్యార్థులు నవంబర్ 21 నుండి24. వ తేదీ వరకు చిత్తూరు జిల్లా చంద్రగిరి మండలంలో జరిగిన హాకీ క్రీడల్లో అండర్ 14 విభాగంలో వేముల మండలంలోని ,కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాల నందు రాష్ట్రస్థా యిలో ఎంపికైన డి శృతి అనే విద్యార్థి అందులో కడప జిల్లా మొదటి ,బహుమతి సాధించింది ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థి నీ అభినందించి అధ్యాపకులు హర్షం వ్యక్తం చేశారు.



# సిద్ధవటం కోట సందర్శించిన అటవీ అధికారులు

## కర్నూలు సిసిఎఫ్ కృష్ణమూర్తి, డి ఎఫ్ ఓ వినోద్ కుమార్, డీఎఫ్ఓ స్వామి,

ప్రజా భూమి ఒంటిమిట్ట:

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వచ్చే పర్యటనను దృష్టిలో ఉంచుకొని అటవీ శాఖ అధికారులు కడప జిల్లా సిద్ధవటం కోటను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భనలో కర్నూలు సీసీఎఫ్ కృష్ణమూర్తి, కడప డీఎఫ్ఓ వినీత్ కుమార్, బద్వేలు ఉప డీఎఫ్ఓ స్వామి వివేకానంద పాల్గొన్నారు. సిద్ధవటం ఫారెస్ట్ రేంజ్ అధికారి కళావతి, డిప్యూటీ రేంజర్ ఓబులేసు, అటవీ సిబ్బంది తదితరులు కూడా ఈ పరిశీలనలో భాగమయ్యారు. పవన్ కళ్యాణ్ పర్యటనకు సంబంధించి భద్రత, ఏర్పాట్లను సమీక్షించేందుకు అధికారులతో ప్రత్యక్ష పరిశీలన నిర్వహించారు రాబోయే నవంబర్ 27న విజయవాడలో జరిగే సమావేశంలో ఈ పర్యటనకు సంబంధించిన అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉన్నట్టు అటవీ శాఖ వర్గాలు తెలిపాయి.



# ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 8

బుధవారం 26 నవంబర్ 2025


## సత్యవేడు కేంద్రంగా రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయండి - సిపిఎం

### -సత్యవేడు నియోజకవర్గ కార్యదర్శి దాసరి జనార్ధన్

ప్రజాభూమి ప్రతినిధి – సత్యవేడు:



జిల్లాల పునర్విభజన చేపట్టిన రాష్ట్ర ప్రభుత్వం ఒక నియోజకవర్గాన్ని ఒకే రెవెన్యూ డివిజన్లో ఉంచాలని ముఖ్యమంత్రి నిర్ణయం మేరకు సత్యవేడు నియోజకవర్గం ప్రస్తుతం రెండు డివిజన్లలో ఉండడం వల్ల ప్రజలు, రాజకీయ నాయకులు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న సమస్యలని అధికారుల దృష్టికి తీసుకెళ్లాలంటే తీవ్రమైన ఇబ్బందులకు ఉండటం వల్ల సత్యవేడు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేసి నియోజకవర్గం మొత్తం ఒకే రెవెన్యూ డివిజన్ పరిదిలోకి తీసుకురావాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, సత్యవేడు నియోజకవర్గ కార్యదర్శి దాసరి జనార్ధన్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు

## పంచమీ తీర్థం నాడు 1.50 లక్షల మందికి అన్నప్రసాదాలు, అల్పాహారం

ప్రజాభూమి ప్రతినిధి – తిరుచానూరు



తిరుపతి జిల్లా తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారి పంచమితీర్థ మహోత్సవం సందర్భంగా టిటిడి అన్నప్రసాద విభాగం ఆధ్వర్యంలో భక్తులకు విస్తృతంగా సేవలు అందించారు. టిటిడి ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో.అనిల్‌కుమార్ సింఘాల్ ఆదేశాలతో జేఈవో వీరబ్రహ్మం పర్యవేక్షణలో 1.50 లక్షల మందికి అన్నప్రసాదాలు, అల్పాహారాన్ని అందించగా తోళ్లప్ప గార్డెన్స్, జిల్లా పరిషత్ హైస్కూల్, అయ్యప్పస్వామి ఆలయం, పూడి వద్ద కలిపి 160 కౌంటర్లలో కదంబం, చక్కెర పొంగలి, దద్ధోజనం, పులిహోర, ఉదయం ఉప్మా, పొంగలి వడ్డించారు. పద్మావతి అన్నప్రసాద కేంద్రం, శ్రీనివాసం, టిటిడి ఎంప్లాయిస్ క్యాంటిన్‌లలో 13 బాయిలర్లతో భోజనాన్ని తయారు చేసి హోల్డింగ్ పాయింట్లు, గ్యాలరీలు, క్యూలైన్లలో పంపిణీ చేశారు. అదనంగా 1.25 లక్షల మందికి బాదం పాలు, లక్ష మందికి బిస్కెట్లు, 30 వేల మందికి మజ్జిగ, 30 వేల మందికి సుండలను అందించగా 900 మంది సేవకులు, 100 ఎన్.ఎస్.ఎస్ విద్యార్థులు, 200 మంది అన్నప్రసాద సిబ్బంది, 500 మంది ఎఫ్.ఎం.ఎస్ సిబ్బంది సేవలందించారు. ఆరోగ్య విభాగం ఆధ్వర్యంలో 1.50 లక్షల తాగునీటి బాటిళ్లు పంపిణీ చేసి ఆలయ పరిసరాల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇచ్చి 300 శాశ్వత, తాత్కాలిక, మొబైల్ మరుగు దొడ్లు ఏర్పాటు చేశారు. బ్రహ్మోత్సవాల్లో రోజుకు 300 మంది, పంచమితీర్థం రోజున 600 మంది పారిశుధ్య సిబ్బంది పని చేయగా అధికారులు అన్ని ఏర్పాట్లను పర్యవేక్షించారు...

## కాటన్ మిల్లు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి - ఎంపీ గురుమూర్తి



ప్రజాభూమి ప్రతినిధి కేవీబీ పురం

తిరుపతి కాటన్ మిల్లు ఉద్యోగ సంఘాల నాయకులు, ఉద్యోగులు ఎంపీ గురుమూర్తిని కలిసి తమ సమస్యలను వివరించారు. మిల్లు మూతపడిన తర్వాత తమకు రావాల్సిన జీతాలు, పీఎఫ్, గ్రాట్యూటీ వంటి బకాయిలు ఇంకా చెల్లించకపోవడం వలన తమ కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. 1997 నుంచి పనిచేస్తున్న ఉద్యోగులకు ఇప్పటివరకు గ్రాట్యూటీ చెల్లించలేదని, 110 మంది శాశ్వత ఉద్యోగులకు గత 10 నెలలుగా జీతాలు చెల్లించకపోవడం తీవ్ర అన్యాయమని ఎంపీకి వివరించారు. అలాగే పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు పూర్తి గ్రాట్యూటీ ఇవ్వలేదని, వారికి కేటాయించిన క్వార్టర్లు శిథిలావస్థలో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ సమస్యలను పరిష్కరించి తమకు న్యాయం చేయాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. గతంలో తమ పక్షాన నిలబడి ఈ సమస్యలను పార్లమెంట్‌లో పలుమార్లు ప్రస్తావించి, కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లినందుకు ఎంపీ గురుమూర్తికి ఉద్యోగులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపీ గురుమూర్తి మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి అప్పటి కేంద్ర జౌళి శాఖా మంత్రి పీయూష్ గోయల్‌ను కలిసి ప్రత్యేకంగా కోరిన విషయాన్ని గుర్తు చేశారు. మిల్లు పునరుద్ధరణకంటే ముందుగా పెండింగ్‌లో ఉన్న జీతభత్యాలు, పీఎఫ్ బకాయిలను వెంటనే చెల్లించాలని కోరగా, ఆ సమయంలో ప్రభుత్వం మొత్తం బకాయిలను చెల్లించి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఉద్యోగుల సమస్యలు ఇంకా పూర్తిగా పరిష్కరించబడకపోవడం బాధాకరమని ఆయన పేర్కొన్నారు. ఈ సమస్యను మరోసారి పార్లమెంట్ వేదికగా బలంగా వినిపించి, ఉద్యోగులకు న్యాయం జరిగేలా కృషి చేస్తామని ఎంపీ గురుమూర్తి వారికి హామీ ఇచ్చారు.

## అశోక్ పిల్లర్ సెంటర్ వద్ద కుక్కల బెడద, చేపల విక్రయ వ్యర్థమయం

ప్రజాభూమి ప్రతినిధి – వాకాడు

తిరుపతి జిల్లా వాకాడు మండలం వాకాడు గ్రామం అశోక్ పిల్లర్ సెంటర్ వద్ద కుక్కలు ప్రజలను భయభ్రాంతులను గురి చేస్తున్నాయి. ప్రతి రోజు గుంపులు గుంపులుగా అశోక్ పిల్లర్ నడిబొడ్డున మాంసపు విక్రయాల దుకాణాల ముందు చేరిపోయి ప్రజలకు ఆటంకాలను కలుగ జేస్తున్నాయి. వాహన దారులు వీటి వలన ఇబ్బందులకు గురై ప్రమాదాలు సంభవిస్తున్నాయని వాకాడు ప్రజలు చెబుతున్నారు. వాకాడు గ్రామ సచివాలయ సిబ్బంది ఈ పరిస్థితిని సత్వరమే పరిష్కారం చేయవలసిందిగా కోరుకుంటున్నారు. అలాగే చేపల విక్రయాల వలన వ్యర్థ పదార్థాలను వదిలివేసి పరిశుభ్రతను లేకుండా చేస్తున్న చేపల వ్యాపారస్తుల పై కూడా తగు చర్యలను తీసుకోవాల్సిందిగా పంచాయతీ అధికారులను చుట్టు పక్కల ఉన్నటువంటి గ్రామ నివాసిస్తులు కోరుకుంటున్నారు. మండల ఎంపీడీవో పై విషయం పై అలసత్వం లేకుండా వెంటనే గ్రామ ప్రజల కోసం సిబ్బంది ద్వారా పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించి ప్రజలకు రోగాలు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని మనసారా కోరుకుంటున్నారు...




# ప్రాచీన లైట్ హౌస్ ' ముక్కుకొండ '

## కొన్నేళ్ల క్రితం ఈ కొండపై వెలిగిన దీపమే సముద్రపు పడవలకు దిక్సూచి

ప్రజాభూమి ప్రతినిధి నగరి





నగరి పుత్తూరు మండలాల నడమ ముక్కు కొండ ఉంది. పడుకున్న మనిషి ముక్కు ఆకారంలో ఉండటంతో ఈ కొండకు ఈ పేరు వచ్చిందని నానుడి. పూర్వం ఈ కొండపై వెలిగే దీపం సముద్రంలో ప్రయాణించే షిప్పులకు మార్గదర్శిగా ఉండేది. సముద్ర మట్టానికి 855 మీటర్ల ఎత్తులో ఉన్న ఈ కొండ వంద కిలోమీటర్ల దూరం వరకు కనబడుతుంది. కార్వేటినగరం రాజుల పాలనా కాలంలో ఈస్టిండియా కంపెనీ వారు అభ్యర్ధన మేరకు ఈ కొండ శిఖరంపై దీపం వెలిగించడానికి అంగీకరించారు. దీని కొరకు కొండశిఖరంపై అఖండాన్ని ఏర్పాటు చేశారు. ఒక టన్ను కొయ్యలు వేసి నిప్పంటించగా అది దూరపు ప్రాంతాలనుంచి చూసేవారికి చిన్న దీపంలా కనిపించేది. ఇలా ముక్కుకొండపై వెలిగే దీపం సముద్రంలో ప్రయాణించే షిప్పులకు దారిచూపే లైట్ హౌస్ గా మారింది బంగాళా ఖాతంలో మద్రాసుకు వచ్చే షిప్పులు ఈ కొండపై వెలుతురు ఆధారంగా పోర్టుకు చేరుకునేవి. ఈ పనిని చేయడానికి కార్వేటినగరం రాజులు జంగమ కులానికి చెందిన చెంచులు అనే వారిని నియమించి వీరికి కొండ క్రింద కొంత భూమిని కేటాయించారు. చెన్నై హార్బరులో లైట్ హౌస్ నిర్మించిన పిదప కొండపై షిప్పులకోసం దీపం వెలిగించడాన్ని ఆపేశారు. ప్రస్తుతం షిప్పులకోసం దీపం వెలిగించక పోయినా ప్రతి చిత్రాపౌర్ణమికి వెలిగిస్తారు. ఈ కొండ కారణంగానే కొండకు ఒక వైపున ఉన్న నగరికి ఆ పేరు వచ్చిందని పూర్వీకులు చెబుతారు. నగరి అన్న పేరులోని 'న' అన్న అక్షరం నాశికను సూచిస్తే, గిరి అన్నపదం కొండను సూచిస్తుందని నగరి అంటే ముక్కు కొండ అని అర్థం వస్తుందని కూడా అంటారు. ఈ కొండపైకి వెళ్లడం సాహసంతో కూడుకున్న పని. కొండ అంచునుంచి శిఖరాన్ని చేరడానికి సుమారు 8 గంటల సమయం పడుతుంది. కొండ శిఖరానికి దారి తెలిసిన వ్యక్తిని గైడ్ తీసుకొనే కొండపైకి వెళ్లాలి. లేకుంటే వెళ్లడం కష్టమే. గైడ్లు కొండపైకి వెళ్లే దారిని గుర్తించడానికి అక్కడక్కడా రాళ్లు పేర్చుకొని వెళ్తారు. వాటి ఆధారంగా వారు శిఖరం పైకి తీసుకెళతారు. వెళ్లే దారి పూర్తిగా రాళ్లతోను, ముళ్లకంపలతోను, బోదలతోను నిండి చిట్టడవిలా ఉంటుంది. కొండ శిఖరంపైన గగన వినాయక స్వామిని విగ్రహం ఉంటుంది. వెళ్లే దారిలో ఆదిశేషు ఆకారంలో ఉన్న బండ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది. కొండపై నుంచిప్రకతి ఆహ్లాదభరితంగా ఉంటుంది. సీతాదేవిని వెతుకుతూ. వచ్చిన హనుమంతుడు. కొండపై ఉన్న గగన వినాయక విగ్రహాన్ని ప్రతిష్టించాడని, పౌర్ణమి రోజున కొండపై దీపం వెలిగిస్తే హనుమంతుడు వచ్చి ఆశీర్వదిస్తాడని స్థానికుల నమ్మకం, దీపం వెలిగే రోజున కొండవైపు చూస్తూ భగవంతుని ప్రార్ధించుకుంటారు. చారిత్రక ప్రసిద్ధిగాంచిన ఈ కొండపైకి ఆంధ్రప్రదేశం టూరిజం వారు ట్రెక్కింగ్ ప్రోగ్రాం ఏర్పాటు చేసి కొండ విశేషాలను వెలుగులోకి తేవాలని స్థానికులు కోరుతున్నారు.

# లేబర్ కోడ్ ల రద్దు.. దేశవ్యాప్తంగా 26న కలెక్టర్ కార్యాలయాల ముందు ధర్నా

### మూడు వ్యవసాయ నల్ల చట్టాల రద్దు కోసం ఆందోళన - శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొనాలి : సిపిఐ మురళి

ప్రజాభూమి ప్రతినిధి – తిరపతి



కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లు రద్దు చేయాలని అలాగే మూడు వ్యవసాయ నల్ల చట్టాలు పూర్తిగా రద్దు చేయాలని కేంద్ర కార్మిక సంఘాలు మరియు కిషాన్ సంయుక్త మోర్చా జాతీయ పిలుపులో భాగంగా ఈ నెల 26వ తేదీన దేశ వ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద జరుగుతున్న ధర్నా కార్యక్రమానికి సిపిఐ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..2020 పార్లమెంటులో ఆమోదించిన నాలుగు లేబర్ కోడ్ లను అమలు పరచకుండా దేశంలో ఎన్నికలు ఉన్నాయని కార్మిక వర్గం తీవ్రంగా వ్యతిరేకిస్తుందని భయపడిన బిజెపి ఎన్నికల అయ్యేంత వరకు ఓపిక పట్టి బీహార్ ఎన్నికల తరువాత 2025 నవంబర్ 21వ తేదీన నేటి నుండి లేబర్ కోడ్ లు అమలులోకి వస్తాయని ఆర్డినెన్స్ విడుదల చేయడం చాలా దుర్మార్ధమని అలాగే మూడు వ్యవసాయ నల్ల చట్టాల రద్దు కోసం ఢిల్లీ సరిహద్దుల్లో రైతాంగం సాగించిన పోరాటానికి తలొగ్గి రైతాంగానికి క్షమాపణ చెప్పి మూడు వ్యవసాయ నల్ల చట్టాలను ఉపసంహరించుకుంటామని నరేంద్ర మోడీ చేసిన వాగ్దానాన్ని విస్మరించి నల్ల చట్టాలను దొంగ దారిన అమలు చేస్తూ రైతాంగాన్ని మోసం చేస్తున్న నరేంద్ర మోడీ అధికార అహంకారాన్ని దించేందుకు సాగిస్తున్న పోరాటానికి సిపిఐ సంపూర్ణ మద్దతు అన్నారు. 26వ తేదీన కలెక్టర్ కార్యాలయాల వద్ద జరిగే ధర్నా కార్యక్రమానికి సిపిఐ శ్రేణులు కార్మిక వర్గాన్ని రైతాంగాన్ని సమీకరించి విజయవంతం చేయాలి అని ఆయన పిలుపునిచ్చారు. బ్రిటిష్ కాలం నుండి పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లు తీసుకురావడం జరిగిందని ఈ లేబర్ కోడ్ లు అమలు వల్ల కార్మిక వర్గం కట్టు బానిసలుగా మారుతారని పెట్టుబడిదారుల ప్రయోజనం కోసం తీసుకువచ్చిన చట్టాలు ఇవి అని ఆయన అన్నారు. రాష్ట్రంలో చంద్రబాబు ప్రభుత్వం అసెంబ్లీలో ఎనిమిది గంటల పని విధానాన్ని రద్దు చేసి 10 గంటలు పైగా పని చేయించుకోవచ్చని మహిళలు రాత్రి పూట పని చేయాలని చేసిన తీర్మానం కార్మిక వర్గానికి తీవ్రమైన ద్రోహం చేస్తుందని కార్మికుల పని గంటలు పెంచాలని ఆలోచన చంద్రబాబుకు రావడం జరిగిందని అయితే 10 గంటల పెంపుతో పాటు కనీస వేతనాలు పెంచాలని వారి సౌకర్యాలు పెంచాలని వారి ఉద్యోగ భద్రత పెంచాలని వారి పై రాజకీయ వేధింపులు ఆపాలని వారికి రక్షణ కల్పించే చట్టాలు చేయాలి అని చంద్రబాబుకు గుర్తు రాకపోవడం కార్మిక వర్గానికి చేస్తున్న తీరని ద్రోహం అని ఆయన అన్నారు. కార్మిక వర్గం కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని లాభసాటిగా ఉన్న ప్రభుత్వ రంగ సంస్థల ప్రవేశికరణ ఆపాలని భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టం తిరిగి పునరుద్ధరించాలని పోరాటాలు చేస్తుంటే వాటిని పెడచెవిన పెట్టి లేబర్ కోడ్ లు తీసుకువచ్చి ఎనిమిది గంటల పని విధానాన్ని తొలగించి కార్మికులు సంఘం పెట్టుకునే హక్కును తొలగించి పెట్టుబడిదారులకు ఊడిగం చేసే విధంగా నరేంద్ర మోడీ ప్రయత్నాలు సాగిస్తున్నారని దీనికి వ్యతిరేకంగా యావత్తు దేశ కార్మిక వర్గం ప్రజానీకం రైతాంగం పెద్ద ఎత్తున పోరాటాలకు పూనుకోవాలని అందుకు భారత కమ్యూనిస్టు పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ ప్రత్యక్ష పోరాటాలలో పాల్గొంటుంది అని ఆయన అన్నారు...

# మండల రిసోర్స్ భవనంలో కుట్టు మిషన్లు ఎవరివి?

- పేదలకు అందవలసిన పథకాలు నిర్వీరం చేస్తున్న అధికారులు
- ఎప్పుడు వచ్చాయో ఎప్పటి నుంచి ఉన్నాయో ఎవరికీ తెలియదు అంటున్న అధికారులు



ప్రజాభూమి ప్రతినిధి – సూళ్లూరుపేట

తిరుపతి జిల్లా సూళ్లూరుపేట మండల రిసోర్స్ భవనంలో ఒక గదిలో పది కుట్టు మిషన్లు నిర్వీరామౌతున్న వైనం పేదలకు అందవలసిన పథకాలు, అధికారుల నిర్లక్ష్యంతో గాలిలో కలిసిపోతున్నాయి. దీనికి నిదర్శనమే మండల రిసోర్స్ భవనంలో తుప్పు పట్టిబోతున్న టైలరింగ్ మిషన్లు, ఈ మిషన్ల విషయమై వెలుగు ఆఫీసులో అడిగిన ఎంపీడీవో ఆఫీస్ అధికారిని అడిగిన అక్కడ మిషన్లు ఉన్న సంగతి మాకు తెలియదులు అని చెప్పారు. పేదవాడి జీవనాధారం కోసం ప్రభుత్వం ఇచ్చే పథకాలను పేదవాడి వరకు అందనీయకుండా నిర్లక్ష్య వైఖరిని వ్యవహరిస్తున్న అధికారులు, రాష్ట్రంలో నాయకులు పేదవారి కోసం ఎన్ని పథకాలు అందిస్తున్న అది పేదవాడి వరకు అందకుండా పోవడం మన దౌర్భాగ్యం, ఇక్కడ తుప్పు పట్టినటువంటి ఒక్కొక్క మిషన్ ఖరీదు 5 వేల నుంచి 8000 అంచనా ఈ ప్రకారం ఈ గదిలో పది కొత్త కుట్టు మిషన్లు కరుకుమాయకుండానే తుప్పు పట్టి శిధిలమవుతున్నాయి. ఎంపీడీవోని ఈ విషయమై అడుగగ నేను ఇక్కడికి రాక మునుపు నుంచే ఈ మిషన్లు ఉన్నాయని వాటికి సంబంధించిన రికార్డులు గాని ఏమి కూడా ఇక్కడ లేవని ఆయన తెలియజేశారు. భవనంలోకి ఎవరికీ తెలియకుండా ఈ ఆఫీసులో ఉన్న కుట్టు మిషన్ మిస్టరీ ఏమిటో ఎవరికి తెలియడం లేదు ఇకనైనా ఈ మిషన్లు ఎక్కడివో ఎవ్వరివో తెలుసుకొని కనీసం బాగున్న మిషన్లు అయినా సరే పేదవారికి ఇస్తే బాగుంటుందని కోరుచున్నారు...

# సత్యవేడు రెవిన్యూ డివిజన్ ఏర్పాటు హామీని నెరవేర్చండి

- క్యాబినెట్ సమావేశంలో ప్రకటించాలని విజ్ఞప్తి
- శ్రీసిటీ ఉన్నందున రెవిన్యూ డిజిజన్ ఆవశ్యకత తప్పనిసరి
- సత్యవేడు టవర్ క్లాక్ సాక్షిగా తమరు హామీ ఇచ్చారు
- ఇప్పటికే ఈ అంశం తమరి పరిశీలనలో ఉంది
- సీఎం నారా చంద్రబాబు నాయుడుకి ఎమ్మెల్యే ఆదిమూలం విజ్ఞప్తి

ప్రజాభూమి ప్రతినిధి నారాయణ వనం



సత్యవేడు రెవిన్యూ డివిజన్ ఏర్పాటు హామీని నెరవేర్చాలని సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి విజ్ఞప్తి చేశారు.మంగళవారం ఎమ్మెల్యే విలేకరులతో మాట్లాడుతూ 2024 ఏప్రిల్ 20న తమరి పుట్టిన రోజున సత్యవేడు టవర్ క్లాక్ సాక్షిగా ఎన్నికల బహిరంగ సభలో సత్యవేడు ను రెవిన్యూ డిజిజన్ ఏర్పాటు చేస్తానని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు.అనంతరం ముఖ్యమంత్రి గా ఆగస్టు 19న శ్రీసిటీ పర్యటనకు విచ్చేసిన సమయంలో సత్యవేడు రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి కి ఎమ్మెల్యే గా తాను వినతి పత్రం సమర్పించి కోరానని ఆదిమూలం స్పష్టం చేశారు.గత నెల జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు కు సత్యవేడు రెవిన్యూ డివిజన్ ఏర్పాటు ఆవశ్యకతను వివరిస్తూ తాను వినతి కూడా అందించానని ఎమ్మెల్యే పేర్కొన్నారు.సత్యవేడు తమిళవాడు సరిహద్దు ప్రాంతంగా ఉండడంతో పాటు దేశానికే తలమానికంగా ఉన్న శ్రీ సిటీలో సుమారు 300 బహుళజాతి కంపెనీలు, సీఎం నారా చంద్రబాబు నాయుడు చేతులు మీదుగా ప్రారంభించిన హీరో, అపోలో, కాప్రికాన్ వంటి బడా కంపెనీలు ఉందన్నారు.ఈ క్రమంలో ఈ ప్రాంతంలో ఎక్కువగా రెవిన్యూ సమస్యలు ఉన్నాయని, వీటన్నింటికీ పరిష్కారం చూపాలంటే సత్యవేడు రెవిన్యూ డిజిజన్ ఆవశ్యకత తప్పనిసరి అని ఎమ్మెల్యే ఆదిమూలం వివరించారు.తన సత్యవేడు రెవిన్యూ డివిజన్ విజ్ఞప్తిని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పరిశీలించి మంగళవారం జరిగే క్యాబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకోవాలని సత్యవేడునియోజకవర్గ ప్రజలకు సత్యవేడురెవిన్యూ డివిజన్ ను ఏర్పాటు చేసి తమరు ఇచ్చిన హామీని నెరవేర్చాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు.

## మార్పు కోసం ముందడుగుతో లింగ వివక్షత రూపు మాపాలి - ఏపిఎమ్ టి. ధనంజయ రెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి నారాయణవనం



ప్రతి మహిళా చైతన్యం మార్పు కోసం ముందడుగుతో మహిళా ఉద్యమంగా లింగ వివక్ష ను రూపుమాపాలని ఏపిఎమ్ టి. ధనంజయ రెడ్డి పిలుపునిచ్చారు. అంతర్జాతీయ స్త్రీ హింసా వ్యతిరేక దినం సందర్భంగా నారాయణవనం మహిళా సమైక్య ఆధ్వర్యంలో మంగళవారం మహిళా సదస్సు జరిగింది.ఈ సదస్సు లో ఏపిఎం మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఎన్ఆర్ ఎల్ఎం నయీ చేతన 4.ఓ జండర్ అదారిత వివక్షత కు వ్యతిరేకంగా నవంబర్ 25 వతేది నుండి డిశంబర్ 23 వ తేదీ వరకు జండర్ జాతీయ ప్రచారం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. నాలుగు వారాల పాటు ఈ కార్యక్రమం థీమ్ వారీగా మొదటి వారంరోజులు ఆమె పనిచేయడం ద్వారా భారత దేశం అభివృద్ధి చెందుతుంది. రెండవ వారం అవకాశాలు సమానత్వానికి మార్గాలు సృష్టిస్తాయి స్త్రీలకు శ్వేక్ష లభిస్తే సమాజం అభివృద్ధి చెందుతుంది. మూడవ వారం భద్రమైన మార్గాలు అభివృద్ధికి శోపానాలు. నాలుగో వారం ఇంటి పని అందరి పని మరియు పని పెంచుకుందాం అభివృద్ధి సాధిద్దాం అనే అంశాలపై కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.జండర్ అసమానతలు, సమస్యలు ఎదుర్కొనే విదంగా మహిళలను చైతన్య పరిచేందుకు నిర్మాణాత్మక వ్యూహాలను సంఘం, గ్రామ సంఘం, మండల మహిళా సమాఖ్య లలో అమలు చేయడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమం లో ఐ సి డి ఎస్ సూపర్ వైజర్ సి. బేబీ రాణి మాట్లాడుతూ బాల్య వివాహాలు నిర్ములన, పౌష్టిక ఆహారం ఆవశ్యకత తెలియజేసారు. కేంద్ర మంత్రి లైవ్ మీటింగ్ అందరూ వీక్షించారు. ఎం ఎస్ కార్యాలయం నుండి బైపాస్ రోడ్ వరకు ర్యాలీ చేపట్టిన నినాదాలు చేస్తూ ప్రజలందరికి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమం లో ఏపిఎం డైరీ సుదర్శన్ రాజు, స్త్రీ నిధి మేనేజర్ ఎస్. అదిల్ బాషా, సి సి నాగేంద్రరావు, అరుణ్ కుమార్, నిమ్మి, రాజేశ్వరి ఎం ఎస్ అధ్యక్షులు పి రామతులసి, అకౌంటెంట్ మల్లిక, అన్ని గ్రామ సంఘుల అధ్యక్షులు పాల్గొన్నారు.

# వెంకటగిరిలో జాబ్ మేళా

## -జాబ్ మేళా ని ప్రారంభించిన వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ

ప్రజాభూమి ప్రతినిధి -వెంకటగిరి:



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ సీడాప్ సంయుక్త ఆధ్వర్యంలో వెంకటగిరిలోని విశ్వోదయ గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ సహాయ సహకారాలతో మంగళవారం జాబ్ మేళా నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సూచనల మేరకు ఆంధ్రప్రదేశ్లో 20 లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పించాలని సదుద్దేశంతో వెంకటగిరి నియోజకవర్గంలో ప్రతి మూడు నెలలకు ఒకసారి జాబ్ మేళా నిర్వహించ బడుతుందని తెలియజేశారు. యువతి యువకులు ఈ జాబ్ మేళాలో వివిధ కంపెనీలకు ఇంటర్వ్యూకు హాజరై ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకొని మీ కుటుంబానికి అదే విధంగా వెంకటగిరి నియోజకవర్గానికి మంచి పేరు తీసుకొని రావాలని గౌరవ ఎమ్మెల్యే గారు తెలియజేశారు. వెంకటగిరి నియోజకవర్గం లో ఉన్న యువతకు ఉపాధి అవకాశాలకి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రతి మూడు నెలలకు ఒకసారి ఇలాంటి జాబ్ మేళాలు నిర్వహించి ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు. అలాగే చిన్న ఉద్యోగం, పెద్ద ఉద్యోగం అని చూడకుండా ప్రతి ఒక్కరు అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఈ మల్టీ నేషనల్ కంపెనీస్లో ఏదైతే అర్హతకు తగ్గ ఉద్యోగం వచ్చిందో దాని ద్వారా కంపెనీలో జాయిన్ అయి క్రమశిక్షణతో ఆత్మవిశ్వాసంతో రాణించి కుటుంబానికి ఆసరాగా ఉంటూ, కుటుంబంతో పాటు వెంకటగిరి నియోజకవర్గానికి మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. అదేవిధంగా జాబ్ మేళాలో సెలెక్ట్ అయిన వారికి ఆఫర్ లెటర్స్ గౌరవ శాసనసభ్యులు వెంకటగిరి నియోజకవర్గం చేతులు మీద ఇప్పించడం జరిగినది. అలాగే సెలెక్ట్ అయిన వారందరినీ అభినందించడం జరిగినది. వెంకటగిరి, విశ్వోదయ గవర్నమెంట్ డిగ్రీ కళాశాల, ప్రిన్సిపాల్ డా ఎం.విజయ శేఖరం మాట్లాడుతూ జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ఈ జాబ్ మేళా ముఖ్య ఉద్దేశమని తెలిపారు. వెంకటగిరి నియోజకవర్గంలో స్థానిక శాసనసభ్యులు వారి సహకారంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ వారి ఆద్వర్యంలో వివిధ కంపెనీల వారితో ఈ జాబ్ మేళా నిర్వహించడం జరుగుతోందని అన్నారు. జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి ఆర్. లోకనాథం మాట్లాడుతూ జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగం కల్పించే దిశగా జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం సాయంత్రం ఐదు గంటల వరకు జరుగుతుందని ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ జాబ్ మేళాకి 297 మంది హాజరవ్వగా, 162 మంది వివిధ కంపెనీలకు సెలెక్ట్ అవడం జరిగినది, అలాగే 21 మంది షార్ట్ లిస్ట్ అవడం జరిగినది. ఈ కార్యక్రమంలో విశ్వోదయ గవర్నమెంట్ డిగ్రీ కళాశాల డా వై మాల్యాద్రి, విశ్వదయ గవర్నమెంట్ డిగ్రీ కళాశాల, ఏ పీ ఎస్ ఎస్ డి సి, సిబ్బంది, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొనడం జరిగినది.

# ముంపు బాధితులను అన్నీ విధాలుగా ఆదుకుంటాం

- కళత్తూరు లో బాధితులకు ఎమ్మెల్యే ఆదిమూలం ఎలక్ట్రానిక్ పరికరాలు పంపిణీ
- కేవిబి పురం లో ప్రభుత్వ కార్యాలయాలు ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ
- పిచ్చాటూరు జడ్పీ హైస్కూల్ లో మినీ ఆడిటోరియం నిర్మిస్తాం



ప్రజాభూమి ప్రతినిధి కేవీబీ పురం

ముంపు గ్రామాల్లో సాధారణ పరిస్థితి నెలకొనే విధంగా బాధిత కుటుంబాలను అన్నీ విధాలుగా ఆదుకుంటామని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం స్పష్టం చేశారు. మంగళవారం ఉదయం పిచ్చాటూరు జడ్పీ హైస్కూల్ కు ఎమ్మెల్యే చేరుకున్నారు. హైస్కూల్ లో మినీ ఆడిటోరియం నిర్మాణానికి నిధులు సమకూర్చాలని నింద్ర మండలం ఎమ్.ఎస్.వి.యం పురం లోని అమ్మయప్పర్ గార్మెంట్స్ యాజమాన్యాన్ని ఎమ్మెల్యే ఆదిమూలం కోరారు. అక్కడే ఉన్న గార్మెంట్స్ ప్రతినిధి శ్రీనివాస్ అందుకు అంగీకారం తెలపడం విశేషం. పేద విద్యార్థులు చదువుకునే ప్రభుత్వ పాఠశాల అభ్యున్నతికి సాయం అందించడానికి ముందుకు వచ్చిన అమ్మయప్పర్ గార్మెంట్స్ యాజమాన్యానికి, ప్రతినిధి శ్రీనివాస్ కు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కేవిబి పురం చేరుకొని ఎంపీడీఓ కార్యాలయం, వ్యవసాయ శాఖ కార్యాలయం, వెలుగు కార్యాలయాలను ఎమ్మెల్యే ఆదిమూలం ఆకస్మిక తనిఖీ చేశారు. కార్యాలయాల్లో ఉద్యోగుల హాజరు పట్టీ తో పాటు రికార్డులను పరిశీలించి ఎమ్మెల్యే ఉద్యోగులకు దశ నిర్దేశం చేశారు. ఏఓ కార్యాలయంలో యూరియా స్టాక్ ను ఆయన పరిశీలించారు. అక్కడ నుండి కెవిబి పురం జడ్పీ హైస్కూల్ కు ఎమ్మెల్యే చేరుకొని మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, అనంతరం విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే భోంచేశారు. తదుపరి బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే చేతులు మీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే ఆదిమూలం చేతుల మీదుగా పంపిణీ చేశారు. చివరగా కళత్తూరు చేరుకొని ముంపు బాధితులను పరామర్శించారు. బాధిత కుటుంబాలకు ఫ్యాన్, దుప్పట్లు, బల్బులు వంటి ఎలక్ట్రానిక్ పరికరాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎవరూ అధైర్య పడొద్దని, ముంపు గ్రామాల్లో సాధారణ పరిస్థితి నెలకొనే విధంగా అన్నీ చర్యలు ప్రభుత్వం చేపడుతుందని ప్రజలకు ఎమ్మెల్యే బరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ, తహశీల్దారు, వ్యవసాయ అధికారి, వెలుగు ఏపీఎం, హెచ్ఎం లు అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# భూసేకరణ, నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

## వైజాగ్ చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్, జాతీయ రహదారులు, క్రిష్ సిటీ, శ్రీ సిటీ పనులను పూర్తి చేయాలి - జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్



ప్రజాభూమి ప్రతినిధి- తిరుపతి కలెక్టరేట్:



వైజాగ్ చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్, జాతీయ రహదారులు, క్రిష్ సిటీ, ఏపీఐఐసీ సంబంధించి దుగ్గరాజపట్నం పనులు, శ్రీ సిటీలోని ఎల్జి కంపెనీకి సంబంధించి అంశాలపై పలు భూ సంబంధిత పెండింగ్ నిర్మాణ పనులను ప్రణాళిక భద్దంగా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జాతీయ రహదారులకు, రైల్వే ప్రాజెక్ట్ పనులు, వైజాగ్ చెన్నై కారిడార్ పైప్ లైన్ పనులు, క్రిష్ సిటీ, ఏపీఐఐసీ సంబంధించి దుగ్గరాజపట్నం పనులు, శ్రీ సిటీలోని ఎల్జి కంపెనీకి సంబంధించి అంశాలు సంబంధించిన పలు భూ సంబంధిత పెండింగ్ అంశాలు, నిర్మాణ పురోగతి పనులపై జిల్లా కలెక్టర్ వర్చువల్ విధానంలో, తిరుపతి, శ్రీ కాళహస్తి, సూళ్ళూరుపేట, ఆర్డిఓలు రాం మోహన్, భాను ప్రకాష్ రెడ్డి, కిరణ్మయి, ఏపిఐ.సిడిసి సిఈ, నాగబూషణం, క్రిస్ సిటీ పి డి ఆంజనేయులు, ఏపిఐఐసి నెల్లూరు జడ్ఎం ఎల్. శివకుమార్, జాతీయ రహదారుల పిడి లు, సంబంధిత మండలాల తహసీల్దార్లు, కాంట్రాక్టర్లు,తదితర సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో వైజాగ్ చెన్నై కారిడార్ పైపు లైను పనులు, జాతీయ రహదారులు, క్రిష్ సిటీ కి సంబంధించి భూ సేకరణకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. దుగ్గరాజపట్నం పనులు, శ్రీ సిటీలోని ఎల్జి కంపెనీకి శ్రీ సిటీ లోని పేస్ -1, పేస్ -2 సంబంధించి అంశాలు సంబంధించిన పలు భూ సంబంధిత పెండింగ్ అంశాలు, నిర్మాణ పురోగతి పనులపై పెండింగ్ భూ సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని ఆర్డీఓ లను ఆదేశించారు. అలాగే అందరూ కలసి సమన్వయంతో పెండింగ్ పనులను నిర్దేశించిన గడువు లోపల పూర్తి చేయాలన్నారు. ఏపీఐఐసీ ప్యాకేజీ 5, నేషనల్ హై వే ప్యాకేజ్ 2,3,4 ఎడిబి రోడ్లు పనులు త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో తిరుపతి ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ విజయ్ భరత్ రెడ్డి, కృష్ణపట్నం పవర్ కార్పోరేషన్ అధికారి హర్షవర్ధన్ రెడ్డి, క్రిస్ సిటీ అధికారి చెన్నకేశవులు, భూసేకరణ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీపద్మావతి అమ్మవారి పంచమి తీర్థం

ప్రజాభూమి ప్రతినిధి - తిరుచానూరు



తిరుపతి జిల్లా శ్రీపద్మావతి అమ్మవారు అవతరించిన పంచమి తిథిని పురస్కరించుకుని కార్తీక బ్రహ్మోత్సవాల్లో చివరి రోజైన మంగళవారం తిరుచానూరులో పంచమితీర్థం, చక్రస్నానం, అద్భుతమైన వైభవంతో అశేష భక్తజన సందోహం మధ్య ఘనంగా జరిగింది. పద్మపుష్కరిణిలో అసంఖ్యాకంగా పవిత్రస్నానం చేసిన భక్తులు ఆధ్యాత్మిక ఉల్లాసాన్ని అనుభవించారు. ఉదయం అమ్మవారు పల్లకీలో నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనం



ఇవ్వగా.. అనంతరం ఆస్థానం నిర్వహించి ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుతో పంచమి తీర్థ మండపానికి వేంచేపు చేశారు. తిరుమల శ్రీవారి ఆలయం నుండి ఉదయం చేరుకున్న సారెను అర్చకులు శాస్త్రోక్తంగా సమర్పించి పూజలు నిర్వహించారు. పంచమితీర్థం సందర్భంగా శ్రీవేంకటేశ్వర స్వామివారు అమ్మవారికి రూ.1.31 కోట్ల విలువైన 1.14 కిలోల బంగారు కమలముల హారం, వజ్రాల అడ్డిగ నగ, సారెను కానుకగా పంపించగా వాటిని ఊరేగింపుతో ఆలయానికి తీసుకురావడంతో భక్తులు ఆనందించారు. పంచమి తీర్థ మండపంలో అమ్మవారికి, చక్రత్తాళ్వార్కు స్నపన తిరుమంజనం విశేషంగా నిర్వహించి పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, చందనంతో అభిషేకం చేయడంలా, కుంకుమ పువ్వు, పండ్ల అలంకరణలు, రోజా పూల వర్ణరంజితాలు భక్తులకు కనులవిందుగా నిలిచాయి. మధ్యాహ్నం 12.10 గంటలకు చక్రస్నానం ఘట్టం ఘనంగా నిర్వహించగా భక్తులు పెద్ద సంఖ్యలో పుణ్యస్నానాలు ఆచరించారు. పంచమి తీర్థ మండపం వద్ద ఒక టన్ను పుష్పాలతో తయారు చేసిన ప్రత్యేక పుష్ప మండపం భక్తులను ప్రత్యేకంగా ఆకర్షించింది. భద్రత, శానిటేషన్, అన్నప్రసాదం, తాగునీటి పంపిణీ వంటి ఏర్పాట్లను సమర్థవంతంగా నిర్వహించినందుకు అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది, పోలీసులు, శ్రీవారి సేవకులను టిటిడి ఛైర్మన్ బీఆర్ నాయుడు అభినందించారు. భక్తులందరికీ అమ్మవారి కరుణాకటాక్షాలు కలగాలని ఆకాంక్షించారు. సాయంత్రం 7.30 నుండి 8.30 వరకు అమ్మవారి ఉత్సవర్లు బంగారు తిరుచ్చి వాహనంలో ఊరేగించగా..రాత్రి 10 నుండి 11 గంటల వరకు శాస్త్రోక్తంగా ధ్వజావరోహణం జరగనుంది. ఈ కార్యక్రమాల్లో పెద్దజీయర్ స్వామి, చిన్నజీయర్ స్వామి, టిటిడి ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో అనిల్కుమార్ సింఘాల్, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, పలువురు బోర్డు సభ్యులు, అధికారులు, అపార సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. నవంబరు 26న పుష్పయాగం నవంబరు 26 బుధవారం సాయంత్రం 5 నుండి 8 గంటల వరకు ఆలయంలో పుష్పయాగం వైభవంగా నిర్వహించనున్నారు...



# అక్రమ ఇసుక రవాణాను అడ్డుకున్న గ్రామస్తులు



ప్రజాభూమి ప్రతినిధి - పెళ్లకూరు

తిరుపతి జిల్లా పెళ్లకూరు మండలంలోని రావులపాడు గ్రామ స్వర్ణముఖి నది నుండి అక్రమ ఇసుక రవాణాను అడ్డుకున్న గ్రామస్తులు ప్రతినిత్యం అక్రమ ఇసుక రవాణా రావులపాడు స్వర్ణముఖి నది నుండి శ్రీకాళహస్తికి అక్రమ ఇసుక రవాణా చేస్తున్న చోద్యం చూస్తున్న అధికారులు ఎవరైతే మాకేంటి లే అనే లెక్కలో చెలరేగిపోతున్న ఇసుక మాఫియా వీళ్ళ అక్రమ రవాణాను చూసి చూసి విసుగెత్తుపోయి అడ్డుకున్న రావులపాడు గ్రామస్తులు...

# మూగజీవుల సంరక్షణ బాధ్యత మున్సిపాలిటీదే

## సుప్రీంకోర్టు ఆదేశాలను శిరసా వహిస్తున్న మున్సిపాలిటీ కమిషనర్

## నగర శివారుల్లో వీధి కుక్కలకు కూడు, గూడు ఏర్పాటు

ప్రజాభూమి ప్రతినిధి - నాయుడుపేట



తిరుపతి జిల్లా నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ వీధి కుక్కల సంరక్షణ గురించి సుప్రీం కోర్టు ఇచ్చిన ఆదేశాలను పాటిస్తూ నాయుడుపేట పట్టణంలోని 300 వీధి కుక్కలను సంరక్షణశాల తరలింపుకు చర్యలు త్వరలో చేపడతాం. నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ షేక్.ఫజులుల్లా, మంగళవారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ..పట్టణ ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్న వీధి కుక్కలకు ప్రాణహాని కలగకుండా సుప్రీం కోర్ట్ ఆదేశాలను అనుసరిస్తూ నాయుడుపేట పశు వైద్యుడుతో సంప్రదించి అక్కడే ఒక్క ఆపరేషన్ థియేటర్ ఏర్పాటు చేసి కుక్కలకు ఫ్యామిలీ ప్లానింగ్ ఆపరేషన్ చేయించి వాటి సంరక్షణ కోసం నగర శివారుల్లో వాటికి షెడ్లు ఏర్పాటు చేసి భోజన వసతి కల్పించి కుక్కల సంరక్షకులను నియమించి వాటి బాగోగులు చూసుకుంటాం అని తెలియజేశారు...

# రైతుకు అండగా కూటమి ప్రభుత్వం

## -ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్

ప్రజాభూమి ప్రతినిధి - నగరి




వడమాలపేట మండలం టీసీ అగ్రహారంలో రైతన్నా మీకోసం కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రామంలోని రైతులతో సమావేశమయ్యారు. ప్రతి ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వం రైతులకు అందజేస్తున్న పథకాల గురించి వివరించారు. రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. వడమాలపేట మండల టిడిపి నాయకులు కార్యకర్తలు అధికారులు తదితర నాయకులు పాల్గొన్నారు

# గుడిమల్లం పరమేశ్వర స్వామి దర్శనానికి విచ్చేసిన గంగవరం విద్యార్థులు



ప్రజాభూమి ప్రతినిధి - ఏర్పేడు

తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం గుడిమల్లం శ్రీఆనంద వల్లి సమేత శ్రీపరశురామేశ్వర స్వామి సేవ లో గంగవరం 9,10వ తరగతి విద్యార్థులు సుమారు 50 మంది విద్యార్థులు విచ్చేసినారు. వీరికి ప్రధానోపాధ్యాయులు ఎన్.ఛంగల్ రెడ్డి ఆధ్వర్యంలో స్వామిఅమ్మవార్లను దర్శించుకున్నారు.ఆలయ ప్రాశస్త్యం గురించి అక్కడ ఉన్న అధికారులను అడిగి విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు...

# ఆరూరులో రైతన్న సేవలో తిరుపతి పార్లమెంటరీ తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి-మఠం శ్రావణి రెడ్డి

## ఆహ్వానం పలికిన నెలమల్లి ముత్తురాజా

ప్రజాభూమి ప్రతినిధి - చిట్టమూరు



చిట్టమూరు మండలంలోని ఆరూరు గ్రామంలో తిరుపతి పార్లమెంటరీ తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి మఠం శ్రావణి రెడ్డి పర్యటించారు తిరుపతి పార్లమెంటరీ తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శిగా, ఆమె "రైతన్న సేవలో మన మంచి ప్రభుత్వం" కార్యక్రమంలో పాల్గొని, ప్రభుత్వం చేపట్టిన పలు అభివృద్ధి పథకాల వివరాలు రైతులకు తెలియజేశారు.అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు, తల్లికి వందనం, మహిళలకు ఉచిత గ్యాస్ వంటి పథకాల ద్వారా ప్రభుత్వం ప్రజల జీవన స్థాయిని మెరుగుపరుస్తోందని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి రైతులకు రెండువిడతల్లో సహాయం అందించడం ద్వారా నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం రైతులకు అండగా నిలిచిందని ఆమె అన్నారు.గూడూరు నియోజకవర్గంలో 22 వేల మంది రైతులకు 14 కోట్ల 83 లక్షల రూపాయలను అన్నదాత సుఖీభవ పథకం ద్వారా పంపిణీ చేసిన సంగతి తాను గర్వంగా ప్రకటించానని చెప్పారు. రైతులు ఈ సందర్భంగా మఠం శ్రావణి రెడ్డి నీ మర్యాదపూర్వకంగా పలకరించి, ఆహ్వానించి కూటమి ప్రభుత్వానికి రుణపడి ఉన్నామని, తిరిగి మళ్లీ నారా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా చేసుకుంటామని చెప్పారు.మన గూడూరు మన సునీల్ ఆవిష్కరించిన కార్యక్రమాల ద్వారా గూడూరు నియోజకవర్గం అభివృద్ధి మార్గంలో సాగుతోందని రైతులు ఆనందం వ్యక్తం చేశారు. రైతు ముఖంలో చిరునవ్వు తెప్పించే ప్రభుత్వం, రైతు పక్షపాతిగా నిలిచిన నాయకత్వం కూటమిదేనని ఈ కార్యక్రమం మరోసారి నిరూపించింది. ఈ కార్యక్రమంలో ఆరూరు గ్రామ పార్టీ అధ్యక్షులు నెల్లమల్లి ముత్తు రాజా, గ్రామ సర్పంచ్ కాకి చెంగమ్మ భర్త ఏడుకొండలు, సచివాలయ సిబ్బంది పంచాయతీ కార్యదర్శి జనార్దన్, అగ్రికల్చర్ ఆఫీసర్ షఫీ, టిడిపి నాయకులు,కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## చినబాబుకు బిజెపి నాయకుల ఘన సన్మానం



ప్రజాభూమి ప్రతినిధి – నగరి
ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ, చిన్న, మధ్యతరగతి, పరిశ్రమల అభివృద్ధి కమిటీ సభ్యులుగా నియమితులైన ఎన్.మురళీమోహన్ చినబాబును నగరి మండలం బిజెపి నాయకులు మంగళవారం తిరుపతిలో ఘనంగా సత్కరించారు. చినబాబు నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో, బిజెపి నగరి మండలం జనరల్ సెక్రెటరీ సౌందర్ పాండి, బిజెపి ఎక్స్ మండల ప్రెసిడెంట్ పొన్నప్పన్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## కొండ్లపూడి నుండి పలువురు టీడీపీలో చేరిక

### కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించిన గిరిధర్ రెడ్డి



ప్రజాభూమి ప్రతినిధి – నెల్లూరు రూరల్
నెల్లూరు జిల్లా నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని కొండ్లపూడి గ్రామానికి చెందిన పలువురు మంగళవారం రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో రాష్ట్ర తెలుగు దేశం పార్టీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. పార్టీలో చేరిన కొండ్లపూడి గ్రామస్తులు బట్రా.తిమోతి, బట్రా మోషే, బట్రా.ఇసాక్, బీరజ్, సుబ్రహ్మణ్యం, ఏడుకొండలు, దశయ్య, తదితరులకు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కూటమి ప్రభుత్వం చేపడుతున్న అనేక ప్రజా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులైన ప్రజలు పార్టీలో చేరడం సంతోషంగా ఉందని వారందరికీ అన్ని విధాల సహాయ సకారాలు అందిస్తామని రాష్ట్ర టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు రూరల్ మండలం ఎమ్మెల్యే కార్యాలయం ఇన్చార్జ్ రెడ్డి సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు...

## మార్కెట్ కమిటీ చైర్మన్ చెంచయ్య నాయుడు, డైరెక్టర్ మహ్మద్ షఫీలకు ఘన సన్మానం




ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్
హిందూస్తాన్ సిమెంట్స్ అధినేత, మాజీ కౌన్సిలర్ జానీ భాషా కుమారులు షేక్.ఇలియాజ్ బాబు, రఫీ, అబ్దుల్ హమీద్‌లు మార్కెట్ కమిటీ చైర్మన్ రంగినేని.



చెంచయ్య నాయుడు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహ్మద్ షఫీ లను వేర్వేరుగా ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మీనార్ టీ సెల్ నాయకులు షాకీర్ అలీ, బషీర్, బషీర్ అహ్మద్, సాజిద్, సి.ఎస్ మస్తాన్, అర్షద్, వెంకటేశ్వర్ చౌదరి, పాండు, సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు...

## టీడీపీ నేతల పర్యటన

### గ్రామాభివృద్ధి పై సమగ్ర సమీక్ష




ప్రజాభూమి ప్రతినిధి – బుచ్చినాయుడు కండ్రిగ
తిరుపతి జిల్లా బి.ఎన్ కండ్రిగ మండలంలోని నెలవాయి గ్రామంలో టీడీపీ నేతల పర్యటన మాజీ గ్రంధాలయ ఛైర్మన్ టి.కన్నయ్య నాయుడు, టీడీపీ యూనిట్ ఇన్‌ఛార్జ్ టి.రాజేంద్ర నాయుడు గ్రామాన్ని సందర్శించి ప్రజల సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. స్థానిక బూత్ కన్వీనర్ ఆర్.జయశంకర్ గ్రామంలో ఎదురవుతున్న ప్రధాన సమస్యలను నేతలకు వివరించారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఎన్.ఎఫ్.ఈ అగ్రి భారతీ ప్రతినిధులు ఆధునిక వ్యవసాయ పద్ధతులు, పంటల నిర్వహణ పై సూచనలు అందించారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధి, ప్రజా సేవలు, వ్యవసాయ సదుపాయాల విస్తరణ పై నేతల మధ్య చర్చలు జరిగాయి. రానున్న రోజుల్లో ప్రజలకు మరింత చేరువై సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని నేతలు హామీ ఇచ్చారు...

## రథం ప్రదక్షిణ కోసం రోడ్డు నిర్మాణానికి స్థల పరిశీలన



నాగలాపురం
ప్రజా భూమి ప్రతినిధి
నాగలాపురం మండలం సురుటుపల్లి శ్రీ పల్లి కొండేశ్వర స్వామి ఆలయంలో సుమారు 35 లక్షల అంచనాతో రథం దాతల సాయంతో తయారు చేయించారు. మహాశివరాత్రి పర్వదినాల్లో రథం ఆలయ ప్రదక్షిణ చేయాలంటే ఆలయం చుట్టూ రోడ్డు నిర్మాణం విస్తరణ పనులు జరగాల్సి ఉంది. ఇందులో భాగంగా ఆలయం వెనుక ఇరుకైన దారి ఉండడంతో అక్కడ నివాసం ఉన్నఅక్కడ నివాసం ఉన్న ఇంటి యజమానిని ఖాళీ చేయించడానికి ఒప్పించారు. ఇంటి యజమాని ఖాళీ చేయించడానికి సమ్మతించి 25 లక్షలకు25 లక్షలకు సురుటుపల్లి దేవస్థానం తో ఒప్పందం కుదుర్చుకున్నారు. ఇంటి యజమాని ఇప్పటికే 10 లక్షలు దేవస్థానము నుండి తీసుకున్నారు. మిగతా చేరవలసిన 15 లక్షల రూపాయలను దాతల నుండి దేవస్థానం వారు సేకరించారు. 15 లక్షలు తీసుకోవడానికి గృహ యజమాని చుటుపల్లి కి రాకుండా ఉన్నారు. చైర్మన్ పద్మనాభ రాజు, ఈవో లత మంగళవారం పలుమార్లు చరవాణి ద్వారా సంప్రదించగా ఆమె స్పందించలేదని వారు తెలిపారు. డిసెంబర్ నెల రెండో తేదీ లోపు ఆమె రాక్డిసెంబర్ నెల రెండో తేదీ లోపు ఆమె రానిపక్షంలో ఆమెకు దేవస్థానం నుండి చట్టారీత్యా నోటీసు పంపి పాలకమండలి సభ్యులు తీర్మానం చేసి తాసిల్దార్ సమక్షంలో ఆ ఇల్లును ఖాళీ చేయించేందుకు చర్యలు తీసుకోనున్నట్లు ఆలయ చైర్మన్ పద్మనాభ రాజు, ఈవో లత తెలిపారు. గృహ యజమాని సమస్య తీరిన మరుక్షణం ఆలయం చుట్టూ మాడవీధులు విస్తరణ పనులు చేపట్టనున్నట్లు చైర్మన్ పద్మనాభ రాజు తెలిపారు. రాబోవు శివరాత్రి లోపు మాడవీధుల నిర్మాణం పూర్తి చేసి రథం మాడవీధులలో పెరిగే విధంగా ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు.

# 23 నెలల పెండింగ్ జీతాలు తక్షణమే చెల్లించాలి

### స్టేట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్మెంట్ కళాశాల ఉద్యోగులకు 23 నెలల పెండింగ్ జీతాలు తక్షణమే చెల్లించాలి - సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి టి సుబ్రమణ్యం డిమాండ్.



ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి– తిరుపతి.
తిరుపతిలో రాష్ట్ర ప్రభుత్వ పర్యాటక శాఖ నిర్వహిస్తున్న స్టేట్ హోటల్ మేనేజ్మెంట్ క్యాటరింగ్ టెక్నాలజీ అప్లైడ్ న్యూట్రిషన్ శిక్షణ కళాశాలలో ఔట్సోర్సింగ్ కింద నియమితులైన నాన్ టీచింగ్ సిబ్బందికి గత 23 నెలలుగా జీతాలు లేక ఆకలి కేకలతో అలమటించిపోతున్నారు. వీరికి తక్షణం పెండింగ్ జీతాలు ఇవ్వాలని ఔట్సోర్సింగ్ ఉద్యోగులు చేస్తున్న నిరసన దీక్షకు సిఐటియు మద్దతు తెలిపింది. గత 11 రోజులుగా ఔట్సోర్సింగ్ ఉద్యోగులు విధులు బహిష్కరించి నల్ల బ్యాడ్జీలతో ప్లకార్డులు పట్టుకొని పెండింగ్ జీతాలు ఇవ్వాలని నిరసన తెలియజేస్తున్నారు. ఈ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి టి సుబ్రహ్మణ్యం, సిఐటియు ఉపాధ్యక్షులు కే వేణుగోపాల్ ఇరువురు మాట్లాడుతూ రెండేళ్లుగా అవుట్సోర్సింగ్ సిబ్బందికి జీతాలు లేక నాన్ టీచింగ్ స్టాఫ్ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వీరు సమస్యల పట్ల కళాశాల ప్రిన్సిపల్ ఏమాత్రం పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారని ఇది సరైన విధానం కాదని ప్రశ్నించారు. ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నారావారిపల్లి విచ్చేసిన సందర్భంగా కార్మికుల పెండింగ్ జీతాలు చెల్లించాలని వినతులు ఇచ్చిన నేటికీ వీరి సమస్య పరిష్కరిష్కరించిన పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. 23 నెలలుగా జీతాలు లేకపోతే వీరి కుటుంబాలు ఏ విధంగా పోషించుకోవాలని ఇంటి బాడుగులు కట్టలేక తినడానికి తిండి లేక పస్తులతో ఆకలికేకలతో అలమటిస్తున్నా పరిష్కరించాల్సినటువంటి అధికారులు చోద్యం చూస్తున్నారు తప్ప వీరి సమస్యను పరిష్కరించడం లేదని విమర్శించారు. ఏపీ పర్యాటక శాఖ ఆధ్వర్యంలో 2012లో హోటల్ మేనేజ్మెంట్ కళాశాల ప్రారంభించారు రాష్ట్రంలో ఉన్న ఏకైక కళాశాల కావడంతో అధిక ప్రాధాన్యత కలిగిందని కళాశాలకు వచ్చేటటువంటి విద్యార్థులకు అప్పట్లో అవసరమైన మేరకు 40 మందిని నాన్ టీచింగ్ సిబ్బందిని అవుట్సోర్సింగ్ ఏజెన్సీ కింద నియమించారు. జీతాలు చెల్లించకపోవడంతో దాదాపు 20 మందికి పైగా ఉద్యోగాలు వదులుకొని వెళ్లిపోయారని అన్నారు. ప్రస్తుతం ఔట్సోర్సింగ్ ఏజెన్సీ కింద నెలకు 10,000 నుండి 15000 చొప్పున బోధనేతర విభాగంలో వేతనాలు పొందుతున్నారని చాలీచాలని జీతాలతో వీరి కష్టనష్టాలతో 13 ఏళ్లుగా నెట్టుకొస్తున్నారని గతంలో సెప్టెంబర్ నెలలో నిరసన తెలియజేసిన సందర్భంగా అధికారులు తక్షణం సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చి నేటికీ పరిష్కారం కాలేదని. గత ఏడాది ఉద్యోగులు సెప్టెంబర్ 17న నిరసన చేర్పడటంతో ఆ సమయంలో ఆంధ్రప్రదేశ్ టూరిజం అథారిటీ డిప్యూటీ సీఈవో ఫోన్ ద్వారా అప్పటిదాకా ఎనిమిది నెలల పెండింగ్ జీతాలను అక్టోబర్ 10వ తేదీ నాటికి చెల్లిస్తామని హామీ ఇచ్చారని అదేవిధంగా దీనిపై విజయవాడలో జరిగిన సమావేశంలో సీఈవో కూడా వారికి పెండింగ్ జీతాలు క్లియరెన్స్ గురించి హామీ ఇచ్చారు. ఇప్పటికీ రెండేళ్లు అవుతున్న పెండింగ్లో ఉన్న జీతాలు సుమారు 33 లక్షలు చెల్లించడంలో రోజు జాప్యం జరుగుతున్నడంతో వెంటనే జీతాలు చెల్లించాలని లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు నరేష్, శ్రీనివాసులు, త్యాగరాజులు, హమీద, వాణి, నాగరాజు, జోష్న, రమాదేవి, ప్రమీల, మున్నా, మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

## బహుజన సమాజెపార్టీ సమాజ్ పార్టీ కరపత్రాలు పంపిణీ



ప్రజాభూమి ప్రతినిధి – గూడూరు టౌన్
తిరుపతి జిల్లా గూడూరు టౌన్ పెద్ద పోస్ట్ ఆఫీస్, అంబేద్కర్ విగ్రహం, వద్ద బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం అంబేద్కర్ విగ్రహం వద్ద బహుజన సమాజె పార్టీ కరపత్రాలు పంపిణీ చేశారు. బీఎస్పీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బందెల గౌతమ్, రిటైర్డ్ జడ్జి గుర్రప్ప, తిరుపతి జిల్లా బీఎస్పీ పార్టీ నాయకులు పేరాల.జయ చంద్ర లాయర్, ఆదేశాలను ప్రకారం గూడూరులో కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర బీఎస్పీ పార్టీ కార్యదర్శి భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ.. కులతత్వ మతతత్వ పెట్టుబడిదారి వర్గాల కూటములకు పత్యా మాయంగా మహాత్మ జ్యోతిరావు పూలే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధానంతో మాని శ్రీకాన్సిరాం నడిపించిన మార్గంలో బహుజనులకు అధికారం సాధించడమే బిఎస్పీ లక్ష్యమని బహుజన సమాజ్ పార్టీ కేంద్రంలో రాష్ట్రంలో అధికారంలోకి రావాలని బహుజన ఉద్యమం బలపడటం కోసం బహుజన రాజ్యం సాధించటం కోసం బహుజన సమాజె పార్టీకీ ఆర్థిక సహాయం అందించవలసిందిగా ప్రజలను స్వచ్ఛంద సంస్థలను భాస్కర్ గౌడ్ కోరడం జరిగింది. గూడూరు ఇన్చార్జి బీఎస్పీ పార్టీ ఎల్వి సుబ్బయ్య మాట్లాడుతూ.. భారతదేశానికి ప్రధాన శత్రువులు బ్రాహ్మిజం కెపటలీజం అని డాక్టర్ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ స్పష్టం చేశారని ఈనాటికే భారతదేశంలో పరిపాలిస్తున్నది కూడా వీళ్లేననీ భారతదేశం ప్రధాన పార్టీలుబీజేపీ కాంగ్రెస్ రెండు పార్టీలు మనవాద పార్టీలు దేశంలోని పెట్టుబడీదారీ వర్గాలకు కార్పొరేట్ కంపెనీలకు ఇచ్చిన నిధులతో డబ్బులతో ఈ పార్టీని నడుస్తున్నాయని ఈ పార్టీలు అధికారంలో రావడానికి కావలసిన ఓట్లను పొందటానికి ఈ నిధుల్ని ఎన్నికల్లో ఉపయోగిస్తున్నాయని జాతీయ స్థాయిలో బిజెపి కాంగ్రెస్ తరవాత దేశంలో మూడో స్థానంలో ఉన్నది బహుజన సమాజ్ పార్టీ అని బీఎస్పీ భారతదేశంలో బహుజనులకు రాజ్యాధికారాన్ని సాధించే లక్ష్యంగా నడుస్తున్నాయి. ఇక పార్టీ అన్ని ఎస్సీ.ఎస్టీ.బీసీ మైనార్టీ లోని ప్రజలు ఇచ్చే విరాళాలతోని బహుజన సమాజ పార్టీ నడుస్తుందని బహుజన రాజాధికారంలోకి రావడానికి బీఎస్పీని బహుజనులే నడుపుతున్నారని ఈ రాష్ట్రంలో ఉన్న పార్టీలో అయినా కూడా బిజెపికి అనుబంధంగా నడుస్తున్నాయని ఈ పార్టీ అధికారంలోకి రావటానికి వాళ్లకు కావాల్సిన నిధులుని ఆయా పార్టీలు నడుపుతున్న సామాజిక వర్గాలకు సమకూరుస్తున్నాయని ఎస్టీ.ఎస్టీ.బీసీ మైనార్టీలు ఓట్లతో ఈ పార్టీలో అధికారం నడుస్తున్నాయనీ అని కానీ ఈ పార్టీలు అధికారంలో వచ్చిన బహుజన జీవితాల్లో మార్పు రాదని దేశంలో రాష్ట్రంలోనూ ఎస్సీ.ఎస్టీ.బీసీ ముస్లిం మైనార్టీ క్రిస్టియన్ లకు ప్రాతి నిత్యం వహించే పార్టీ బీఎస్పీ పార్టీ అని కనుక బహుజన వర్గాల్లోని ఆలోచనపరులు బిఎస్పి కి ఆర్థిక సహాయ సహకారాలు పార్టీకి అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాసిన భాస్కర్ గౌడ్, ఎల్.వి సుబ్బయ్య, మీజూరు సుబ్రహ్మణ్యం, బిస్పీ పార్టీ ఇన్చార్జి గూడూరు పట్టణ బిస్పీ పార్టీ నాయకులు గూడూరు పట్టణ బిస్పీ పార్టీ అధ్యక్షులు జి.వెంకటేశ్వర్ రాజు, ఉప్పుతోటి. వేమయ్య, చాంద్ భాషా కే.పుల్లయ్య, ముచ్చకాల చంద్రశేఖర్, బీసీ యాదవ నాయకులు, గూడూరు రూరల్ ఇన్చార్జి బీఎస్పీ పార్టీ నాయకులు టీ.శేషయ్య గౌడు. మల్లాపు వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు...

## స్విమ్స్ లో హై డిఫినిషన్ టి.డి.సి.ఎస్. చికిత్సలు ప్రారంభం

### శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్), సైకియాట్రీ విభాగం వారి ఆధ్వర్యంలో 25.11.2025వ తేది నుండి హై డిఫినిషన్.



ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి: తురక అమరనాథ్– తిరుపతి.
టి.డి.సి.ఎస్. ద్వారా ఆత్యాధునిక చికిత్సలు ప్రారంభించినట్లు స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డా. రామ్ తెలియజేశారు. స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డా. ఆర్.వి.కుమార్ మాట్లాడుతూ.. . సైకియాట్రీ విభాగం వారి ఆధ్వర్యంలో హై డిఫినిషన్ టి.డి.సి.ఎస్. హై డెఫినిషన్ (ట్రాన్స్కానియల్ డైరెక్ట్ కమినేషన్) ప్రారంభించినట్లు, ఈ అత్యాధునిక పద్ధతిలో మెదడు నాడీకణాలపై తక్కువ మోతాదులో విద్యుత్ ప్రవాహాన్ని అత్యంత ఖచ్చితమైన మానిటరింగ్‌తో అందించే నాన్–ఇన్వేసివ్ బ్రెయిన్ స్టిమ్యులేషన్ టెక్నిక్‌గా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిందని, ఇప్పుడు స్విమ్స్ నందు ఆంధ్రప్రదేశ్‌లోనే మొట్ట మొదటి సారిగా సైకియాట్రీ విభాగంలో ఈ చికిత్సను ప్రవేశ పెట్టినట్లు దీనిని మానసిక పేషంట్లు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. సైకియాట్రీ విభాగాధిపతి డా? గణేష్ కుమార్ మాట్లాడుతూ మానసిక రోగుల కోసం హై డెఫినేషన్, టి.డి.సి ఎస్.ఆత్యాధునిక చికిత్సను ఈ రోజు సైకియాట్రీ విభాగం నందు డా. గణేష్ కుమార్ ప్రారంభించి చికిత్సను అందించినట్లు తెలిపారు. ఈ చికిత్సలో డిప్రెషన్, ఆందోళన రుగ్మతలు, ఓ.డి.సి, స్కిజోఫ్రేనియా భ్రాంతులు మరియు అడిక్షన్ సంబంధిత సమస్యల్లో ఫలితాలను గణనీయంగా మెరుగుపరుస్తోందని, సైకియాట్రీలో ప్రధాన ప్రయోజనాలుగా 1.మెదడులో సమస్యకు సంబంధించిన కచ్చితమైన ప్రాంతాలపై ప్రభావం, 2. ఔషధాల ప్రభావాన్ని పెంచే అనుబంధ చికిత్స, 3.నొప్పి లేకుండా, భద్రంగా, అత్యంత ఖచ్చితంగా 4.దుష్ప్రభావాలు లేవు, 5. రోజువారీ జీవితంలో అంతరాయం లేకుండా చికిత్స వుంటుందని పేర్కొన్నారు. అలాగే డిప్రెషన్ మరియు ఆందోళనలో ఉన్న మానసిక పేషంట్లకు హై డెఫినిషన్ ఐ.టి.డి.సి.ఎస్. ద్వారా ముందుభాగం మెదడులో ఉండే కార్యాచరణ అసమతౌల్యాన్ని పునరుద్ధరిస్తూ, రోగులలో ఉత్సాహం పెరగడం, నిద్ర మెరుగుపడడం, ఆందోళన తగ్గడం, ఆలోచనా స్పష్టత మెరుగుపడడం లాంటి మార్పులు కనిపిస్తున్నాయని తెలిపారు. అదే విధంగా ఓ.సి.డి స్కిజోఫ్రేనియాలో క్లినికల్ ప్రయోజనాలు, ఓ.సి.డి లో రిపిటేటివ్ ఆలోచనల తీవ్రత తగ్గడం, కంపల్సివ్ ప్రవర్తనల నియంత్రణలో సహకారం, శబ్ద భ్రాంతులు ఉన్న రోగుల్లో మెదడు హైపర్–యాక్టివిటీ తగ్గించడం, రోజువారీ పనితీరులో గణనీయమైన మెరుగుదల వుంటుంది. న్యూరాలజీ –ఫిజియోథెరపీ రంగాల్లో కూడా స్విమ్స్ ఆసుపత్రిలో ఐ డెఫిషియన్స్, టి.డి.సి.ఎస్. చికిత్స ద్వారా స్ట్రోక్ తర్వాత రిహాబిలిటేషన్, క్రానిక్ నొప్పి, న్యూరోపాథిక్ నొప్పులు, చదవడంలో లేదా కదలికల్లో లోపాలున్న రోగుల్లో మెదడు రీ–ట్రైనింగ్, భద్రత కలగవచ్చు. మన ఆసుపత్రిలో ఐ. డెఫిషియన్స్ టీడీసీఎస్ అత్యాధునిక మానిటరింగ్ సిస్టమ్‌తో, సైకియాట్రిస్టులు మోనిటరింగ్ చేస్తూ, ప్రత్యేకమైన చికిత్స గదిలో నుంచి చికిత్సను అందించబడుతుందని తెలియజేశారు.

## ఆర్థిక అభివృద్ధిలో మహిళలు కీలక పాత్ర



ప్రజాభూమి ప్రతినిధి – బుచ్చినాయుడు కండ్రిగ
తిరుపతి జిల్లా బి.ఎన్ కండ్రిగ మండలం లోని వెలుగు కార్యాలయం నందు ఏపిఎం మునయ్య ఆధ్వర్యంలో జెండర్ వివక్షకు వ్యతిరేకంగా జాతీయ స్థాయి జెండర్ ప్రచార కార్యక్రమాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మహిళలు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా డిల్లీ నుండి కేంద్ర మంత్రి వర్యులు శివరాజ్ సింగ్ చౌహాన్, వ్యవసాయ మరియు రైతు సంక్షేమ శాఖ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ వారు నయీ చేతన 4.0 కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఆర్థిక అభివృద్ధిలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారని కుటుంబంలో కానీ పని ప్రదేశంలో కానీ ఎలాంటి వివక్షకు గురి ఐనా కఠిన చర్యలు తీసుకొంటామని. ఈ సమాచారం ప్రతి ఒక్కరికీ చేరేలా గత మూడు సంవత్సరాలుగా ప్రతి నెల నవంబర్ 25 నుండి డిసెంబర్ 23 వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. 4.0 నయీ చేతన ద్వారా ఈ సంవత్సరం కూడా ఈ రోజు నుండి డిసెంబర్ 23 వరకు మొదటి వారం ఆర్థిక సహకారులుగా మహిళల పాత్ర పట్ల సమాజంలో పెరిగిన అవగాహన మరియు దృక్పథాలలో మార్పు 2వ వారం మహిళలకు పురుషులకు సమానంగా వనరులు అందుబాటులోకి తేవటం సమాన అవకాశాలుకల్పించటం 3వ వారం మహిళలు మరియు బాలికలు మరింత భద్రంగా మరియు స్వేచ్ఛగా ప్రయాణించే పరిస్థితులు కల్పించడం, 4వ వారం మహిళలు చేస్తున్న చెల్లింపు లేని సంరక్షణ మరియు గృహ పనుల చుట్టూ ఉన్న సామాజిక నియమాలను సవాలు చేసి మహిళలు పని భారం తగ్గించడం పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలియ జేశారు. అనంతరం ప్రతిజ్ఞ చేసి ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఏపియం మునెయ్య మాట్లాడుతూ..డ్రగ్స్ కి వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని ఏ ఒక్క కుటుంబంలో కూడా యువత డ్రగ్స్ కి బానిస కాకూడదని దేశ భవిష్యత్తులో యువత కీలక భూమిక పోషించాలని తెలియ జేసి డ్రగ్స్ కి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సిసి లు వెంకటరత్నం, జీవ, సంఘమిత్రలు పాల్గొన్నారు...

## రైతులు బాధలు పట్టించుకోని అధికారులు

### అధికారులు చెప్పిన పట్టించుకోని రైతు

ప్రజాభూమి ప్రతినిధి – చిట్టమూరు
చిట్టమూరు మండలం తడిమేడు గ్రామం లో మా పొలం ఎదురుగా ఆర్ అండ్ బి రోడ్డు అయినా వివిధ రకాల గవర్నమెంట్ భూమి ఏదైనా సరే అందిన కాడికి తీసేయడమే వీఆర్వో సర్వేయర్ కొలిసి వేసిన సర్వే రాయిని పీకేశారు గ్రామ తలారి సర్వే చేస్తున్నాం.అని ముందుగా తెలియజేశారు, ఆరోజు రండి అని తెలియజేసిన పట్టించుకోలేదు. తాడిమేడు రెవిన్యూ లో సర్వే చేసి వేసిన రాయిని పీకేసిన వారిపై ఏమి చర్యలు లేనందున ఆక్రమిత గవర్నమెంట్ భూమిని వీఆర్వో తెలియచేసిన వరి నాట్లు వేశారు పక్క రైతును ఇబ్బంది పెట్టడం తప్ప వేరే ఉద్దేశం లేదు ఎలాంటి వారైనా ఆక్రమిత గవర్నమెంట్ భూమి ఎవరికి పనికిరాదు అనుకుంటే తప్ప,పక్కవారికి పనికి వస్తుందంటే వదిలి తీరాల్సిందే ఈరోజు పంతం పట్టి నాట్లు వేశారు అదే పక్క రైతు పంతం పట్టి దారి ఏర్పాటు కాక తప్పదు ఇది జగమెరిగిన సత్యం పట్టా భూమి అయితే ఎవరు అడగరు అందరికీ పొలాల్లోకి పోవాలంటే దారి కొంతమందికి ఉండవు ఇది అవకాశం ఉన్నందున దారి కావాలంటున్నాము దానికి మొండికేస్తే జగ మొండికి వేసేవారు ఉన్నారు ఈ క్రింది ఫోటో చూడండి ఎంత ఆక్రమిత పొలం ఉందో సాగునీటి బోరు ఆర్ అండ్ బి స్థలంలో ఉంది దానిని గురించి పట్టించుకోలేదు ఆక్రమిత భూమి సుమారు 9 సెంట్లు ఉందని తెలియజేసిన రెవిన్యూ సిబ్బంది దారి కోసం ఆక్రమిత భూమిలో ఒక్క సెంటు సరిపోతుంది దానికి ఇంత రాద్ధాంతం అవసరం లేదు ఈ విషయం తాసిల్దార్ నరేష్‌ని వివరణ కోరగా పైరు నాటిన గవర్నమెంట్ భూమి అని తెలిస్తే ఖచ్చితంగా తొలగించేస్తామని తెలియజేశారు. బాణం గుర్తు సర్వే రాయి నుంచి ఆక్రమించిన భూమి అని పక్క రైతులు ఆవేదన వ్యక్తం చేసారు.



# గ్రామ కంఠాన్ని కాపాడండి సారూ

- రెండు కోట్ల విలువైన గ్రామకంఠం కబ్జా "అక్రమ నిర్మాణాలు
- స్పందించని మండల రెవెన్యూ అధికారులు
- జిల్లా కలెక్టర్ , ఆర్డీవో కు ఫిర్యాదు చేసిన
- వైకాపా మండల అధ్యక్షుడు ఎద్దల చంద్రశేఖర్ రెడ్డి





ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రపురం

గ్రామ కంఠానికి చెందిన భూమిలో కబ్జాకు పాల్పడి అక్రమ నిర్మాణాలు చేపట్టడంపై గ్రామస్తులు మంగళవారం జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు గ్రామస్తుల ఫిర్యాదు మేరకు రామచంద్రపురం మండలంలోని అనుపల్లి గ్రామ రెవెన్యూ లెక్క దాఖల సర్వే నెంబరు 184/4 నందు సుమారు రెండు ఎకరాల 50 సెంట్లు బొప్పరాజు పల్లి జగనన్న కాలనీ అనుపల్లి క్రికెట్ పోటీలకు ఇతర క్రీడల పోటీలకు పంచాయతీలోని యువత వినియోగించుకుంటుండేవారు అదేవిధంగా ప్రభుత్వ కార్యక్రమాలను సైతం ఇదే స్థలంలో ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులునిర్వహించేవారు రెవెన్యూ రికార్డుల ప్రకారం లో పేరండంగుళ్ళు నందు గ్రామకంఠంగా ,అనాధీనంగా నమోదు కాబడి ఉన్నది గతంలో ఈ స్థలంలో అనేకమంది ఆక్రమణలకు పాల్పడినప్పటికీ ఎప్పటికప్పుడు రెవెన్యూ అధికారులు అడ్డుకునేవారు అయితే గత కొద్ది రోజులుగా తిరుపతికి చెందిన జవాది సురేష్ ,జవాదికుమార్ లు కలసి ఈ స్థలంలో కొంతమేర కబ్జా చేశారు ఈ విషయంపై రెవెన్యూ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ తాసిల్దార్ స్పందించడం లేదని గ్రామస్తులు వాపోయారు దీంతో కబ్జాదారులు యదేచ్చగా రాత్రి యందు జెసిబిలను వినియోగించి చదును చేసి అక్రమంగా రేకుల కట్టడాలను నిర్మించారు గదుల నిర్మాణం చేపట్టడంతో రెవెన్యూ అధికారుల దృష్టికి గ్రామస్తులు తీసుకెళ్లిన కనీస స్పందన లేదన్నారు ఈ నేపథ్యంలో నిర్మాణం గదుల నిర్మాణం కొనసాగించడం పట్ల ఆగ్రహించిన గ్రామస్తులు, యువత జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసి కబ్జాదారుల నుండి భూమిని స్వాధీనం చేసుకొని క్రీడలకు, కార్యాలయం ప్రభుత్వ వివిధ కార్యక్రమాలకు వినియోగించుకోవాలని కోరుతూ అదే విధంగా న్యాయం చేయాలని చేయాలని వారు కోరారు

## జింగిలిపాలెం దళితులకు భూములు పంచాలి - సీపీఎం



ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి రూరల్

తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి మండలంలోని జింగిలిపాలెం దళితులకు భూములు పంచాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అంగేరి.పుల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. మంగళవారం సీపీఎం ఆధ్వర్యంలో దళితులతో కలిసి ప్రభుత్వ భూమిలో ఎర్ర జెండాలు నాటారు. నారాయణపురం రెవెన్యూ, సర్వే నంబర్ 465లో ఉన్న 15 ఎకరాల ప్రభుత్వ భూమిని గత పదిహేనేళ్లుగా దళితులు సాగు చేసుకుంటున్నారని పుల్లయ్య తెలిపారు. సాగు పట్టాలివ్వడంలో అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారని మండిపడ్డారు. ఇదిలా ఉంటే దళితులకు తెలియకుండా రెవెన్యూ అధికారులు కొందరు స్థానికేతరులకు పట్టాలిచ్చినట్లుగా తెలిసిందన్నారు. రెవెన్యూ అధికారులకు స్థానికేతరులపై ఉన్న ప్రేమ సాగుదారుల పై ఎందుకు లేకుండా పోయిందని ప్రశ్నించారు. స్థానికేతరులకు ఇచ్చిన పట్టాలను తక్షణమే రద్దు చేసి స్థానిక దళితులకు భూమి పంచకుంటే భూ పోరాటం తప్పదని హెచ్చరించారు. సీపీఎం ప్రాంతీయ కార్యదర్శి గంధం మణి, పెనగడం గురవయ్య, స్థానికులు ఈశ్వర్, మోహన్ కృష్ణ, శంకరయ్య, హరీష్, వెంకట్రామయ్య, భారతి తదితరులు పాల్గొన్నారు...

## పాపారెడ్డి,నల్లారెడ్డి కుటుంబాలను పరామర్శించిన నేదురుమల్లి





ప్రజాభూమి ప్రతినిధి, వాకాడు

తిరుపతి జిల్లా వాకాడు మండల పరిధిలోని ముట్టెంబాక గ్రామ పంచాయతీ సర్పంచ్ నల్లారెడ్డి అనిల్ కుమార్ రెడ్డి వాకాడు మండలం వైసీపీ ఉపాధ్యక్షుడు నల్లారెడ్డి మధుసూదన్ రెడ్డిల తల్లి లీలావతిమ్మ ఇటీవల మృతి చెందినది.మంగళవారం రాష్ట్ర కమ్యూనిటీ డెవలప్మెంట్ బోర్డ్ ఆఫ్ మాజీ చైర్మన్ వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి ముట్టెంబాక గ్రామంలో ఉన్న మధుసూదన్ రెడ్డి,అనిల్ కుమార్ రెడ్డి లను పరామర్శించి, ఓదార్చారు తాను అండగా ఉన్నానని వారికి భరోసా కల్పించారు,సర్పంచ్ అనిల్ కుమార్ రెడ్డి,అన్న మధుసూదన్ రెడ్డి కుటుంబ సభ్యులతో కొంతసేపు రామ్ కుమార్ రెడ్డి మాట్లాడారు.అదేవిధంగా వాకాడు ఉపసర్పంచ్ పాపారెడ్డి రాజశేఖరరెడ్డి బాబాయ్ అయిన పాపా రెడ్డి నారాయణరెడ్డి అనారోగ్యంతో ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే,నారాయణరెడ్డి కుటుంబ సభ్యులను రామ్ కుమార్ రెడ్డి పరామర్శించి ఓదార్చారు.ఆయన వెంట వైసిపి ఎస్ ఈ సి సభ్యుడు కొడవలూరు దామోదర్ రెడ్డి,కల్లూరు సర్పంచ్,సర్పంచుల సంఘం అధ్యక్షుడు దువ్వూరు విజయభాస్కర్ రెడ్డి,వైసిపి వాకాడు మండలం అధ్యక్షుడు ఏనుగు సుధాకర్ నాయుడు,వైకాపా నాయకులు దేవా రెడ్డి నాగూర్ రెడ్డి,పాపా రెడ్డి శశిధర్ రెడ్డి,లోక కళ్యాణ్ రెడ్డి,చిట్టమూరు మండలం వైసిపి అధ్యక్షుడు శ్రీనివాసులు రెడ్డి,గూడూరు సుధాకర్ రెడ్డి,వాకాటి రవి కుమార్ తదితర వాకాడు, కోట వైకాపా నాయకులు ఉన్నారు.

## ద్విచక్ర వాహనాలపై కేసులు నమోదు

### -తనిఖీలలో 45 వాహనాలపై ఎలక్ట్రానిక్ వాహన తనిఖీ రసీదులు

### -జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్





ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి కలెక్టరేట్:

చంద్రగిరి రోడ్డు నందు జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో 75 ద్విచక్ర వాహనాలపై తనిఖీలు జరిగాయి. మోటార్ వాహన నియమ నిబంధనలను అతిక్రమించి మొబైల్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, లైసెన్స్ లేకుండా వాహనం నడిపినవారిపై ఈసారి ప్రత్యేక దృష్టి సారించారు. తనిఖీలలో 45 వాహనాలపై కెమెరా వినియోగించి ఎలక్ట్రానిక్ వాహన తనిఖీ రసీదులు నమోదు చేశారు. 30 ద్విచక్ర వాహనాలపై ప్రత్యక్షంగా కేసులు నమోదు చేయడం జరిగింది. మొత్తంగా రెండు లక్షల రూపాయల అపరాధ రుసుము విధించబడ్డాయి. తనిఖీల్లో ప్రధానంగా మొబైల్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా ఉండడం జరిగింది. ఈ తనిఖీలలో మోటార్ వాహన అధికారులు శ్రీనివాసరావు, అతికా నాజ్, మోహన్ కుమార్, రమణ నాయక్, ఆంజనేయ ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్ మాట్లాడుతూ వాహనదారులు సురక్షిత ప్రయాణంతో, మోటార్ వాహన నియమనిబంధనలు పాటించాలని, ఈ వాహన తనిఖీలు కెమెరా వినియోగించి ముమ్మురం చేస్తామని తెలియజేశారు.

## సుబ్రహ్మణ్యేశ్వర స్వామి స్కంద షష్టి మహోత్సవం ఆహ్వానం

### ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ కామిరెడ్డి మునిశేఖర్ రెడ్డి

### 105 లీటర్ల ఆవుపాలతో స్వామివారికి అభిషేకం



ప్రజాభూమి ప్రతినిధి - చిట్టమూరు

శ్రీవల్లి దేవసేన సమేత స్వయంభు శ్రీ శ్రీ శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానము తిరుగుడు మల్లాం చిట్టమూరు మండలం, తిరుపతి జిల్లాలో 26 నవంబర్ 2025 బుధవారం స్కంద షష్టి మహోత్సవం జరగనుంది. ఇది స్వస్తిశ్రీ విశ్వావసు నామ సంవత్సరానికి, మార్గశిర శుద్ధ షష్టి స్కంద షష్టి బుధవారానికి అనుగుణంగా ఉంటుంది.ఉదయం 5 గంటలకు సుప్రభాత సేవ ప్రారంభమవుతుంది, 5:30 గంటలకు అరుణోదయ కాల పూజ, 6 గంటలకు విఘ్నేశ్వర పూజ, స్నాపన పుణ్య హవచనం నిర్వహణ. 7:30 గంటలకు 105 లీటర్ల ఆవుపాలతో స్వామి వారికి మహా అభిషేకం.10 గంటలకు శాంతి కళ్యాణం జరుగుతుంది. మధ్యాహ్నం 12 గంటలకు అన్నదానం , సాయంత్రం 6:30 గంటలకు పల్లకి సేవ,7:30 గంటలకు గ్రామోత్సవం కనుల పండుగగా జరుగునుంది.ఈ మహోత్సవ కార్యక్రమం ధర్మకర్తల మండలి ఆధ్వర్యంలో దువ్వూరు హేమలత ,కాపులూరు సుకుమార్ , రామిశెట్టి లలితమ్మ, ఆశ అమరావతి,రామిశెట్టి కృష్ణప్రసాద్,పర్రిరమణయ్య,వల్లూరు శంకర,తిరుమారు మస్తానమ్మ, కావలి శరవణజ్యోతి,బండి అంకమ్మ,మూలం రాజు భానుప్రకాశ శర్మ, ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కామిరెడ్డి మునిశేఖరీ రెడ్డి,కుడారి పెంచల వరప్రసాద్ సహకారంతో నిర్వహణలో జరగనుంది. కావున భక్తులు ఈ శ్రీవల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి మహోత్సవానికి హాజరై, ఆధ్యాత్మిక శాంతి, ఆహ్లాదానికి భాగస్వాములవ్వాలని, వల్లి దేవసేన సమేత సుబ్రమణ్య స్వామిని దర్శించి తీర్థ ప్రసాదాలు సేకరించాలని ధర్మకర్తలు తెలియజేశారు.

## కేశవరంలో రైతన్న సేవలో కరపత్రాలు పంపిణీ



ప్రజాభూమి ప్రతినిధి - కోట

తిరుపతి జిల్లా రైతన్న సేవలో మన మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా..కేశవరం నం దు చిట్టేడు పిఏసిఎస్ చైర్మన్ చాపల శ్రీనివాసులు ఆధ్వర్యంలో ప్రభుత్వం నుండి అందిన అన్నదాత సుఖీభవ రైతులను కలసి రైతన్న సేవలో ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలను ప్రజలకు వారికి వివరించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి రైతులకు. పంట వేసేందుకు అన్నదాత సుఖీభవ కార్యక్రమం ద్వారా ఇప్పటికే రెండు విడతలు నగదును రైతులకు అందజేయడం జరిగింది. రైతుల పక్షపాతి ప్రభుత్వంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని అన్నదాత సుఖీభవ ద్వారా నియోజకవర్గంలో 22 వేల మందికి 14 కోట్ల 83 లక్షలు అందిచామని ఇంత మంచి చేస్తున్న ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబునాయుడు కి కూటమి ప్రభుత్వానికి అందరూ అండగా నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది మరియు టీడీపీ నాయకులు నాగూరు, వేణు పాల్గొన్నారు...

## వ్యవసాయాన్ని లాభసాటిగా చేయడమే ప్రభుత్వ లక్ష్యం

### - సత్యవేడు నియోజకవర్గ టిడిపి ప్రోగ్రాం కోఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి



ప్రజా భూమి ప్రతినిధి నారాయణవనం

రైతు సంక్షేమమే లక్ష్యంగా వ్యవసాయాన్ని లాభసాటిగా చేయడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని సత్యవేడు నియోజకవర్గ టిడిపి ప్రోగ్రాం కోఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల టిడిపి అధ్యక్షులు పి గిరిబాబు అధ్యక్షతన జరిగిన అరణ్యం కండ్రిగ పంచాయతీలో ఏర్పాటుచేసిన రైతన్న మీకోసం కార్యక్రమంలో కూరపాటి శంకర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో వ్యవసాయం జీవనాధారం కాబట్టి వ్యవసాయాన్ని లాభసాటిగా చేయడమే ప్రభుత్వం లక్ష్యమన్నారు. రైతుల జీవితానికి కొత్త దిశ నిచ్చేందుకు వ్యవసాయంలో రైతులకు వ్యవసాయ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేసి రైతులను రారాజులుగా చేయడమే కూటమి ప్రభుత్వం లక్షమన్నారు. ప్రకృతి ఎలా ఉన్నా వ్యవసాయం లాభసాటిగా ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయం అన్నారు. మొక్కుబడి కార్యక్రమాలు కాకుండా ప్రభుత్వం ఉద్దేశించిన లక్ష్యాన్ని ముందుకు తీసుకువెళ్లే మంచి ఉద్దేశంతో అధికారులు రైతులతో కలిసి పని చేయాలన్నారు. అన్నదాత సుఖీభవ మరియు సంక్షేమ పథకాలు అందని రైతులకు చంచం తత్కాల్ అదే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు ప్రజలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం తాగి వాహనాలు నడపడం, బహిరంగ ప్రదేశంలో మద్యం తాగితే కఠిన చర్యలు

### శ్రీసిటీ డీఎస్పీ బీవీ.శ్రీనివాసులు, ఎస్సై అరుణ్ కుమార్ రెడ్డి హెచ్చరిక




ప్రజాభూమి ప్రతినిధి - సత్యవేడు

తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఆదేశాల మేరకు శ్రీసిటీ, డిఎస్పి, బీవీ.శ్రీని వాసులు ఆధ్వర్యంలో శ్రీసిటీ, ఇన్స్పెక్టర్, ఎం. శ్రీనివాసులు, ఎన్ఫోర్స్మెంట్ వర్క్ లో భాగంగా ఎస్సై పి.అరుణ్ కుమార్ రెడ్డి మరియు స్టాఫ్ ఎన్ఫోర్స్మెంట్ వర్క్లో భాగంగా 3 డ్రంక్ అండ్ డ్రైవ్ విత్ ఎఫ్ఐఆర్, 8 డ్రంక్ అండ్ డ్రైవ్ వితౌట్ ఎఫ్ఐఆర్ మరియు 25 ఓపెన్ బూసింగ్ బహిరంగ ప్రదేశంలో మద్యం సేవించుట కేసుల్లో ముద్దాయిలను సత్యవేడు జడ్జి ముందు హాజరు పరిచారు. ఈ కేసులో ముద్దాయిలకు డ్రంక్ అండ్ డ్రైవ్లో పట్టిబడిన వారికి 10,000/- రూపాయలు మరియు ఓపెన్ బూజింగ్ బహిరంగ ప్రదేశంలో మద్యం సేవించడం కేసుల్లో పట్టుబడిన వారికి 1000/- రూపాయలు జరిమానాగా సత్యవేడు జడ్జి విధించడం జరిగింది. మొత్తంగా 1,35,000/- జరిమానా విధించడం జరిగింది...

## మహిళల ఆర్థికాభివృద్ధికి అండగా కూటమి ప్రభుత్వం







ప్రజాభూమి ప్రతినిధి - వెంకటాచలం

తిరుపతి జిల్లా వెంకటాచలం మండలం వెంకటాచలంలో నిర్వహించిన చేతన 4.0 ర్యాలీ సందర్భంగా సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విక్రమ సింహపురి యూనివర్సిటీ ఆధ్వర్యంలో మహిళలకు మగ్గం వర్క్ శిక్షణ శిబిరం ప్రారం భించారు. ఎమ్మెల్యే సోమిరెడ్డి మాట్లాడుతూ.. ప్రపంచ వ్యాప్తంగా మహిళల పై అఘాయిత్యాలు జరుగుతుండటం చూస్తున్నాం. అటువంటి పరిస్థితుల్లో ఆడపడుచులను ఎడ్యుకేట్ చేయడానికి జెండర్ రిసోర్స్ సెంటర్లు దోహదం చేస్తాయి. మహిళలకు సమాజంలో చెప్పుకోలేని పరిస్థితులు ఎదురైతే తమ వేదనను వినిపించే వేదికలుగా నిలుస్తాయి. బాధితులు ఏ ప్రక్రియలో ముందుకు సాగితే న్యాయం దక్కుతుందో అవగాహన లభిస్తుంది. మహిళలకు అన్ని విధాలుగా ప్రభుత్వం అండగా నిలుస్తోంది. పొదుపు లక్ష్మి గ్రూపు సభ్యులకు బ్యాంకు లింకేజీ రుణాలు భారీ స్థాయిలో అందిస్తున్నారు అని అన్నారు. ఒక్క సర్వేపల్లి నియోజకవర్గంలోని 1155 గ్రూపులకు రూ.145.97 కోట్లు రుణాలు అందాయి. స్త్రీ నిధి ద్వారా రూ.22.60 కోట్లు రుణాలు పొందారు. 61042 మంది మహిళలు పొదుపు లక్ష్మి గ్రూపుల్లో సభ్యులుగా ఉండటం గొప్ప విషయం. కుటుంబాలు ఆర్థికాభివృద్ధి సాధించేందుకు ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తోంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మరియు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు...

## దక్షిణ పాలెంలో 'రైతన్న మీకోసం' అన్నదాత సుఖీభవ ఇంటింటి ప్రచారం



ప్రజాభూమి ప్రతినిధి - కోట

తిరుపతి జిల్లా కోట మండలంలోని గుడాలి పంచాయితి దక్షిణ పాలెంలో గూడూరు నియోజకవర్గ శాసనసభ్యులు డా.పాశిం సునీల్ కుమార్ ఆదేశాలు మేరకు 'రైతన్న మీకోసం' అన్నదాత సుఖీభవ ఇంటింటి ప్రచారం చేపట్టారు. తెలుగుదేశం పార్టీ నాయకులు యూనిట్ ఇంచార్జి పల్లెమల్లు వెంకట కృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వము నుండి అందిన అన్నదాత సుఖీభవ రైతులను కలిసి రైతన్న సేవలో ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలను వారికి వివరించారు. ప్రతి రైతును భాగస్వామ్యం చేయడమే లక్ష్యంగా రాష్ట్రంలోని ప్రతి గడపకు చేరుకునే కార్యక్రమం ఇది, టిడిపి ప్రభుత్వం రైతులను అందించిన సంక్షేమం ముఖ్యంగా అన్నదాత సుఖీభవ రెండో విడతల ప్రయోజనాలను గురించి వివరించి వారి అభిప్రాయాలను చేసుకోవడం ఈ "డోర్ టు డోర్" ప్రచారం యొక్క ముఖ్య ఉద్దేశం. రైతన్న మీకోసం" కార్యక్రమంలో డోర్ టు డోర్ ప్రతి ఇంటికి వెళ్లి పథకాల వల్ల ఎంతమంది రైతులకు లబ్ధి చేకూరిందో కూడా అడిగి తెలుసుకొని కూటమి ప్రభుత్వము రైతులకు అండగా ఉంటుందని తెలియజేశారు. రైతుల పక్షపాతి ప్రభుత్వం కూటమి ప్రభుత్వం. రైతులు ఆనందాన్ని వ్యక్తపరుస్తూ సాగు ఖర్చుకు డబ్బులు ఎలా అని ఆలోచిస్తున్నా సమయంలో సరిగ్గా అన్నదాత సుఖీభవ డబ్బులు చేతికందాయని..ఇచ్చిన హామీ ప్రకారం చెప్పిన సమయానికి చెప్పినట్టుగా చంద్రబాబు ఆర్థిక సహాయం చేసి రైతులకు అండగా నిలిచారని అన్నదాతలు వారి చేసిన సహాయం ఎప్పటికీ మర్చిపోమని కూటమి ప్రభుత్వానికి శాసనసభ్యులు డా.పాశిం సునీల్ కుమార్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఇంత మంచి చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి కూటమి ప్రభుత్వానికి అందరూ అండగా నిలవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పలగాటి.భాస్కర్ రెడ్డి, తిరుపతి జిల్లా రైతు విభాగ కార్య నిర్వాహక కార్యదర్శి నెల్లూరు.మోహన్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు కపిరెడ్డి, బూత్ కన్వీనర్ ధనుంజయ, కోట మండలం తెలుగుదేశం పార్టీ యువత అధ్యక్షులు చల్లా.సురేష్, తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు కృష్ణపట్నం.చంద్రశేఖర్, గోపాలయ్య, సుబ్రహ్మణ్యం, పరంధామ రెడ్డి, మొగులగుంట వెంకటేశ్వర్లు, వేణుగోపాల్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ సిద్ధప్పరెడ్డి పోలమ్మ, కోట మండలం తెలుగుదేశం పార్టీ సోషల్ మీడియా కో - కన్వీనర్ మీజూరు.మధు బాబు, కార్యకర్తలు, రైతులు, సచివాలయం సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు...

## క్యూ.ఎన్.ఎక్స్ మరియు పై స్క్వేర్ టెక్నాలజీస్ సంస్థలతో అవగాహన ఒప్పందం



ప్రజాభూమి ప్రతినిధి - గూడూరు టౌన్

తిరుపతి జిల్లా గూడూరు నారాయణ ఇంజనీరింగ్ కళాశాలలు నందు నెల్లూరు,గూడూరు, క్యూ.ఎన్.ఎక్స్ పై స్క్వేర్ టెక్నాలజీస్ సంస్థలతో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి. క్యూ.ఎన్.ఎక్స్ ప్రపంచ వ్యాప్తంగా శాఖలు కలిగిన ఒక ఎం.ఎన్.సి సంస్థ, వీరి ఉత్పత్తులు ముఖ్యంగా రైలు, ఆటోమొబైల్, మెడికల్, రోబోటిక్స్ రంగాలలో, రియల్ టైమ్ ఆపరేటింగ్ సిస్టమ్, హైపర్వైజర్లు మరియు సురక్షిత సిస్టమ్ల డెవలప్మెంట్ టూల్స్ అందించే ప్రపంచ ప్రఖ్యాత ఎంబెడెడ్ సాఫ్ట్వేర్ కంపెనీ. పై స్క్వేర్ టెక్నాలజీస్, మిషిగన్లో ప్రధాన కార్యాలయం కలిగిన గ్లోబల్ టెక్నాలజీ సంస్థ, ఐ.ఎస్.ఇ.టీ వీరి అనుబంధ సంస్థ, ఆటోమోటివ్ మరియు ఐటీ పరిష్కారాలు, ఎంబెడెడ్ ఇంజనీరింగ్, డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్, డేటా అనలిటిక్స్లో నైపుణ్యం కలిగి ఉంది. ఉమ్మడి నెల్లూరు జిల్లాలో ఈ సంస్థలతో ఎం.ఓ.యూ ఒపందం ఏకైక సంస్థ ఎన్.ఇ.సి నెల్లూరు మరియు గూడూరు ఈ ఒప్పందం ద్వారా విద్యా మరియు క్యూ.ఎన్.ఎక్స్ పరిశ్రమల మధ్య సహకారం మరింత బలోపేతం అవుతుంది. పాఠ్య ప్రణాళికలో అత్యాధునిక ఎంబెడెడ్ మరియు ఆటోమోటివ్ టెక్నాలజీలను సమన్వయం చేయడం ద్వారా విద్యార్థులు పరిశ్రమకు అనుగుణమైన ప్రాయోగిక నైపుణ్యాలను పొందగలరు. మ్యానేజ్మెంట్ సెక్రటరీ శ్రీ వినయ్ కుమార్ మరియు పై స్క్వేర్ టెక్నాలజీస్ సి.ఈ.ఓ శ్రీనివాస్ రాజు మాట్లాడుతూ..ఈ ఎం.ఓ.యూ ద్వారా అధ్యాపకుల అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించబడతాయి. అధ్యాపకులు కొత్త సాంకేతిక పరిజ్ఞానంపై శిక్షణ పొందుతారు. అదనంగా విద్యార్థులకు ఇంటర్న్షిప్లు మరియు గ్లోబల్ ప్లేస్మెంట్ అవకాశాలు లభిస్తాయి. దీని ద్వారా ప్రముఖ టెక్నాలజీ కంపెనీలలో కెరీర్ అవకాశాలు పొందగలరు అని తెలిపారు. ఈ సందర్భంగా డైరెక్టర్ డా.దత్తాత్రేయ శర్మ మాట్లాడుతూ..ఈ భాగస్వామ్యం ద్వారా మా కళాశాలల వివిధ కొత్త సాంకేతిక పరిజ్ఞానాలను రైలు, ఏవియేషన్, మెడికల్,ఆటోమోటివ్, రోబోటిక్స్లలో అనుసంధానం చేసుకోవచ్చు. ఇది అధ్యాపకులు మరియు విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది అని అన్నారు. ఎం.ఓ.యూ సంతక కార్యక్రమంలో క్యూ.ఎన్.ఎక్స్ వైస్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్ జైన్, పై స్క్వేర్ సీఈవో రాజు, ప్రిన్సిపాళ్లు డా.రవిప్రసాద్, డా.విశ్వక్ సేన రెడ్డి, విభాగాధిపతులు డా.మురళి మరియు డా.నీరజా పాల్గొన్నారు. ఈ భాగస్వామ్యం నారాయణ ఇంజనీరింగ్ కళాశాలల ఆవిష్కరణ, పరిశ్రమ భాగస్వామ్యం మరియు గ్లోబల్ అవకాశాలు మరింత బలోపేతం చేస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, నారాయణ ఇంజనీరు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు...

## రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన జడ్పీ సీఈవో



ప్రజాభూమి ప్రతినిధి - నెల్లూరు రూరల్

నెల్లూరు జిల్లా నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిని జిల్లా పరిషత్ నూతన సీఈవో ఎల్ శ్రీధర్ రెడ్డి మంగళవారం సాయంత్రం రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డికి జడ్పిసిఓ ఎల్.శ్రీధర్ రెడ్డి మొక్కను అందించి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం రాష్ట్ర టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా జడ్పీసీఈఓ కలవడం జరిగింది...

## సెంట్రల్ యూనివర్సిటీ లో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎంపీ అంబిక





ప్రజాభూమి, అనంతపురం

అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ మంగళవారం బుక్కరాయ సముద్రం మండలంలోని సెంట్రల్ యూనివర్సిటీలో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ S. A. కోరి ని కలిసి విశ్వవిద్యాలయానికి సంబంధించిన అనేక అంశాలపై సమీక్షా సమావేశం నిర్వ హిం చారు. సమావేశానికి ముందు, ఎంపీ గారు విశ్వవిద్యాలయ ప్రాంగణంలో మొక్క ను నాటారు. అనంతరం జరిగిన చర్చలో విశ్వవిద్యాలయ అభివృద్ధి, విద్యార్థుల శ్రేయ స్సు, కొత్త కోర్సుల స్థాపన వంటి వివిధ అంశాలపై సూచనలు చేశారు. నేటి యువతకు అవసర మైన నైపుణ్యాలను పెంపొందించే విధంగా ఆధునిక ప్రాయోగిక కోర్సులను ప్రవేశపెట్టా లని వైస్ ఛాన్సలర్ ని కోరారు. అదేవిధంగా, కృత్రిమ మేధస్సు (AI) టెక్నాలజీ ఆధారిత కోర్సులతో విద్యా ప్రమాణాలు మరింత మెరుగుపర్చవచ్చని అభిప్రాయపడ్డారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల సమన్వయంతో విశ్వవిద్యాలయ అభివృద్ధి కోసం అవసరమైన అన్ని సహాయ సహకారాలు అందుబాటులోకి వస్తాయని ఎంపీ అంబిక తెలిపారు. విశ్వవిద్యాలయం దేశవ్యాప్తంగా మంచి గుర్తింపు పొందేలా కృషి చేయాలని ఆయన ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కోరి గారు యూనివర్సిటీ ప్రస్తుత కార్యకలాపాలను వివరంగా వివరించి, కొన్ని అదనపు వసతులు ఏర్పాటు అవసరాన్ని ప్రస్తావించారు.1. విశ్వవిద్యాలయ కాంపౌండ్ వాల్ మిగిలిన భాగం పూర్తిచేయడం.2. డ్రింకింగ్ వాటర్ సప్లై పనులను వేగవంతంగా పూర్తి చేయడం.3. జంతులూరు నుండి కొర్రపాడు వరకు రోడ్డు నిర్మాణం చేయడం.4. విద్యార్థుల సౌకర్యార్థం 24 ఎకరాల స్థలాన్ని అభివృద్ధి చేయడం మరియు ఏటీఎం సదుపాయం కల్పించడం.ఎంపీ నిధుల ద్వారా బస్ షెల్టర్ ఏర్పాటు చేయడం జరిగింది. ఉద్యానవన పంటలు సంబంధించి రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ కోర్సులను, టెక్స్టైల్స్ అండ్ ఫ్యాషన్ టెక్నాలజీ, Bsc geology, Bsc Cardio technology లాంటి కోర్సులను ప్రవేశ పెట్టడానికి గల అవకాశాలు పరిశీలించి కేంద్ర ప్రభుత్వ అనుమతి కి ప్రయత్నించాలని కోరారు.ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ విద్యార్థులకు శాస్త్రీయ వాతావరణంతో పాటు భద్రత, స్వచ్ఛమైన ఆహారం వంటి సదుపాయాలు సమర్థవంతంగా అందేలా చూడాలని నిర్వాహకులకు సూచించారు. విశ్వవిద్యాలయ అభివృద్ధికి అవసరమైన అంశాలను రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి, తదనుగుణ చర్యలు చేపట్టాలని తెలియజేశారు.ఈ సమావేశంలో యూనివర్సిటీ అధికారులు, అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి బాస్కెట్బాల్ పోటీలకు ధర్మవరం బాల బాలికలు ఎంపిక



ప్రజాభూమి, ధర్మవరం

రాష్ట్ర స్థాయిలో ఈ నెల 26 తేదీ నుండి 28 తేదీ వరకు విజయవాడ నగరంలో జరిగే 69 వ ఆంధ్రప్రదేశ్ స్కూల్ గేమ్స్ అండర్19 ఇంటర్ డిస్టిక్స్ పోటీల్లో పాల్గొనే ఉమ్మడి అనంతపురం బాస్కెట్బాల్ బాల బాలికల జట్ల నందు బాలుర విభాగంలో ధర్మవరం పట్టణానికి చెందిన విజయ్ తరుణ్, సాయికుమార్, బాలికల విభాగంలో యశస్విని, అలేఖ్య మొత్తం 4 మంది బాస్కెట్బాల్ క్రీడాకారులు ఎంపిక కావడం గర్వకారణమని ఉమ్మడి అనంతపురం జిల్లా బాస్కెట్బాల్ అసోసియేషన్ అసోసియేట్ సెక్రటరీ శెట్టిపి జయ చంద్రా రెడ్డి తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ.. అక్టోబర్ నెల నందు అనంతపురం నగరంలోని ఇండోర్ స్టేడియంలో జరిగిన సెలక్షన్స్ నందు వీరు ప్రతిభా చూపి ఉమ్మడి అనంతపురం జిల్లా జట్లకు ఎంపికయ్యారు అని తెలిపారు. వీరి ఎంపిక పట్ల , ఉమ్మడి జిల్లా బాస్కెట్బాల్ అసోసియేషన్ సెక్రెటరీ శెట్టిపి జయ చంద్రారెడ్డితో పాటు ధర్మాంబా బాస్కెట్బాల్ అసోసియేషన్ అధ్యక్షులు మేడాపురం రామిరెడ్డి, కార్యదర్శి వాయల్పాడు హిదయతుల్లా, కోచ్ సంజయ్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రస్థాయిలో స్థాయిలో వీరు రాణించి ధర్మవరం పట్టణమునకు పేరు ప్రతిష్టలు తేవాలని వారు ఆకాంక్షించారు. ఎంపికైన క్రీడాకారులు మంగళవారం రోజున బయలుదేరి విజయవాడకి వెళ్లారు.

## యోగాతో మానసిక ప్రశాంతత

### -హ్యాపీనెస్ కార్యక్రమం ప్రారంభం



ప్రజాభూమి, హిందూపురం టౌన్

క్రమం తప్పకుండా యోగాను అభ్యసనం చేయడం వల్ల మానసిక ప్రశాంతతతో పాటు శారీరక ఉల్లాసం ఉంటుందని ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా ఉపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. హిందూ పురం పట్టణంలోని బాలాజీ డీఎడ్ కళాశాలలో మంగళవారం హ్యాపీనెస్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా, ప్రాణాయామం, సుదర్శన క్రియ, ధ్యానంపై శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ శిక్షణలో పాల్గొని ఆరోగ్యం, ఆనందం, మానసిక ప్రశాంతత, ఒత్తిడి నుండి విముక్తి పొందాలని ఆకాంక్షించారు. ప్రతిరోజు ఉదయం 5.30 గంటల నుండి 8 గంటల వరకు, సాయంత్రం 6 గంటల నుండి 8 గంటల వరకు ఈ యోగా శిక్షణ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఆయన కోరారు.

## పచ్చదనాన్ని పెంపొందించాలి

### -మొక్కలు నాటిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



పచ్చదనాన్ని పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సప్తగిరి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మంజునాథ్, అధికారి గంగిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని సుబ్బిరెడ్డిపల్లిలో కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ -1 ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరంలో భాగంగా వాలంటీర్లు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్, ఏఓ మాట్లాడుతూ, పచ్చని చెట్లు ప్రగతికి మెట్లని పేర్కొన్నారు. ఒక చెట్టు నాటితే ఊరంతా ఒక వనం లాగా మారుతుందని, ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి సంరక్షించాలని సూచించారు. అదే విధంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడంతోపాటు వాటి సంరక్షణను బాధ్యతగా తీసుకోవాలన్నారు. లేదంటే భూమి మీద ఆక్సిజన్ లభించక మానవ మనుగడ కష్టమవుతుందని తెలిపారు. వర్షాలు సకాలంలో కురువక, పంటలు పండక కరువులు వచ్చి కనీసం తాగడానికి కూడా మంచి నీళ్లు లభ్యంగానే పరిస్థితులు నెలకొనే అవకాశం ఉంటుందన్నారు. అనంతరం దేవాలయం ఆవరణ, గ్రామంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు టి.నాగేంద్ర, జి.ప్రకాష్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## గొంగటి పల్లిలో వాల్మీకి విగ్రహ ఏర్పాటుపై ఇరువర్గాల అభ్యంతరాలు

### చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని తహసిల్దార్ ఆదేశం

ప్రజాభూమి, లేపాక్షి:



మండల పరిధిలోని గొంగటి పల్లి గ్రామంలో వాల్మీకి విగ్రహ ఏర్పాటుపై ఇరువర్గాల మధ్యన అభ్యంతరాలు చోటుచేసుకున్నాయి. ఇరు వర్గాల వారు తహసిల్దార్ సౌజన్య లక్ష్మి ని, ఎస్సై నరేంద్రను ఆశ్రయించారు. దీంతో లేపాక్షి తహసిల్దార్ సౌజన్య లక్ష్మి, పోలీసులు, రెవెన్యూ సిబ్బంది, పంచాయితీ అధికారులు గొంగటి పల్లి గ్రామాన్ని సందర్శించారు. పూర్వాపరాలు తహసిల్దార్ సౌజన్య లక్ష్మి సమీక్షించారు. ఇరువర్గాల వాదనలను విన్నారు. అనంతరం పంచాయతీ చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని తాసిల్దార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సమస్య పరిష్కారమయ్యే వరకు ఇరువర్గాల వారు విగ్రహ ప్రతిష్ట చర్చ తీసుకురాకూడదని ప్రజలను ఆదేశించారు.

## ఇల్లు లేని వారిని పారదర్శకంగా గుర్తించండి

### -స్థలం ఉన్నవారికి నివాస యోగ్యత పత్రాలు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణంలోని 38 వార్డుల్లోనూ ఇల్లు లేని కుటుంబాలను పారదర్శకంగా గుర్తించాలని మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య సూచించారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో ఇంటింటా సర్వే నిర్వహణపై గ్రామ, వార్డు కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పట్టణంలోని ప్రతి వార్డులను ఇప్పటివరకు ఇంటి పట్టాలు పొందిన వారిని, ఇల్లు లేని వారిని గుర్తించాలని తెలిపారు. ప్రభుత్వ స్థలం ఉన్న వారికి త్వరలోనే ఇంటి పట్టాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. అలాంటి వారికి గృహ నిర్మాణ పథకం ద్వారా గృహ నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని, అందుకు గ్రామ కార్యదర్శిలు ఇంటింటా సర్వేని పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. ప్రతి వార్డులో కూడా ఇప్పటికే పలు పథకాల కింద ఇల్లు పొంది ఉన్నారని, వారు ఏ దశలో ఉన్నారో గుర్తించాలని తెలిపారు. అదే విధంగా ఇప్పటివరకు నివాస స్థలాల లేనివారిని గుర్తించి నిజమైన లబ్ధిదారులు ఎంపికకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ మైనుద్దీన్ గ్రామ, సచివాలయాల కార్యదర్శులు పాల్గొన్నారు.

## తపాలా సూపరింటెండెంట్ కు వ్యతిరేకంగా రిలే నిరాహార దీక్షలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం ప్రధాన తపాలా కార్యాలయ సూపరిండెండెంట్ విజయకుమార్ కు వ్యతిరేకంగా మంగళవారం రిలే నిరాహార దీక్షలను ప్రారంభించారు. స్థానిక ప్రధాన తపాలా కార్యాలయం ఎదుట ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంఘాల ఆధ్వర్యంలో ఆల్ ఇండియా పోస్టల్ ఎస్సీ, ఎస్టీ, ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్, దళిత సంఘాల నాయకులు రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఈఎఫ్, బహుజన చైతన్య వేదిక, వై.హెచ్.పి.ఎస్., వివిధ రాజకీయ పార్టీల ఎస్సీ, ఎస్టీ విభాగాల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, తపాలా సూపరింటెండెంట్ వైఖరి కారణంగా ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ ఉద్యోగులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా కదిరి, బుక్కపట్నం ప్రాంతాల్లో పనిచేస్తున్న దళిత ఉద్యోగుల చిన్న తప్పులకు కూడా సూపరింటెండెంట్ చర్యలకు ఉపక్రమించడం తగదన్నారు. ఆయన తీసుకుంటున్న ఏకపక్ష నిర్ణయాలతో ఉద్యోగులు అనేక గురవుతున్నట్లు వాపోయారు. సూపరింటెండెంట్ మన వైఖరి మార్చుకోకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ తాలూకా అధ్యక్షులు కే.సతీష్ కుమార్, ఎరుకల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కేబీ శంకరయ్య, ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షులు రామకృష్ణ, బహుజన చైతన్య వేదిక కార్యనిర్వాహక అధ్యక్షులు నాగార్జున, బహుజన్ ఆనంద్, లైఫ్ వరల్డ్ ఉదయ్ టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ అధ్యక్షులు ఉమర్ ఫారుక్ ఖాన్, ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ, ఎంప్లాయిస్ అసోసియేషన్ మాజీ రాష్ట్ర అధ్యక్షులు నాగేంద్ర కుమార్ హిందూపురం ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ అధ్యక్షులు లక్ష్మీరాం నాయక్, కార్యదర్శి తిరుపాల్, హిందూపురం ఏఐజీడిఎస్ యూ కార్యదర్శి రామాంజి నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## ఇంటింటా చెత్త సేకరణకు ఎలక్ట్రానిక్ ఆటోలు

### -మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్

ప్రజాభూమి, హిందూపురం టౌన్

పట్టణ వ్యాప్తంగా ఇంటింటా చెత్త సేకరణ కోసం ఇకపై ఎలక్ట్రానిక్ వాహనాలు వినియోగిస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయానికి వచ్చిన మూడు ఎలాక్ట్రానిక్ వాహనాలను ఎమ్మెల్యే బాలకృష్ణ పీఏ వీరయ్య, కమిషనర్ మల్లికార్జునతో కలిసి చైర్మన్ రమేష్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా వాటి పనితీరు గురించి కంపెనీ నిర్వాహకులతో అడిగి తెలుసుకున్నారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ, పట్టణంలో ఇంటింటా చెత్త సేకరణ లేక పోవడంతో చాలా మంది ఇళ్లల్లో ఉన్న చెత్తను రోడ్లపై వేయడంతో అపరిశుభ్రం నెలకొందన్నారు. ఈ విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ దృష్టికి తీసుకెళ్లిన వెంటనే స్పందించి, స్వచ్ఛంధ్ర కార్పోరేషన్ చైర్మన్ కు పట్టణ పరిశీలన నిమిత్తం పంపడం జరిగిందన్నారు. ఆయన పరిశీలన చేసి, ఇంటింటా చెత్త సేకరణ కోసం 9 ఎలక్ట్రానిక్ ఆటోలను పంపుతామని ఇటీవల హామీ ఇచ్చారన్నారు. ఈ మేరకు ఇందులో మూడు వాహనాలు రావడం జరిగిందని, మిగిలిన మరో ఆరు వాహనాలు త్వరలో వస్తాయన్నారు. ఒక అటో విలువ .11 లక్షలు ఉంటుందన్నారు. ఈ నిధులను ను 15వ ఆర్థిక సంఘ నిధుల నుంచి చెల్లిస్తామన్నారు. ఎమ్మెల్యే బాలకృష్ణ సహకారంతో పట్టణంలో 43 సచివాలయాలకు 43 వాహనాలను తెప్పించడానికి ప్రయత్నం చేస్తామన్నారు. దీంతో పురపాలక సంఘానికి భారం తగ్గడంతో పాటు ప్రతి ఇంటి నుంచి సేకరించిన చెత్తను నేరుగా డంపింగ్ యార్డుకు తరలించి, చెత్తను శుద్ధి చేసి దాని ద్వారా సంపద సృష్టిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎంఈ ఇంజనీర్ దస్తగిరి, డిఈలు లోకేశ్వర్ రెడ్డి, మదన్ కుమార్, ఏఈలు రాజేంద్ర, శంకర్, కౌన్సిలర్ నాగేంద్రమ్మ, టిడిపి నాయకులు దుర్గా నవీన్, నజీర్ అహ్మద్, భార్గవ్, అమీన్ తదితరులు పాల్గొన్నారు.

## కొండూరు పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుల దినోత్సవం

ప్రజాభూమి ,లేపాక్షి:

మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు శేషగిరి బాబు, పిడి శివకుమార్ల ఆధ్వర్యంలో వ్యాయామ ఉపాధ్యాయుల దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా భారతదేశ వ్యాయామ విద్యా పితామహుడు హ్యారీ క్రోబక్ జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ, 1920లో వైఎంసిఏ కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ను మద్రాసులో స్థాపించారు. దేశవ్యాప్తంగా క్రీడల అభివృద్ధి కోసం క్రోబక్ విశేష కృషి చేశారు. ఆరోగ్యవంతమైన శరీరంలో ఆరోగ్యవంతమైన ఆత్మ, మనస్సు ఉంటుందని పేర్కొన్నారు. ఆ సూత్రానికి అనుగుణంగానే క్రీడల అభివృద్ధి కోసం కృషి చేశారన్నారు. క్రీడలతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు హితేంద్ర, శ్రీనివాస రావు, ఆనంద రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# మొక్కజొన్న పంటకు గిట్టుబాటు ధర కల్పించాలి

### -కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

### -రైతు సమస్యల పరిష్కారంలో ప్రభుత్వాల నిర్లక్ష్యం



ప్రజాభూమి, హిందూపురం టౌన్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మొక్కజొన్న పంటకు గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు జిల్లా వ్యాప్తంగా విరివిగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని రైతు సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఎస్.కే.ఎం రైతు సంఘాల సమన్వయ సమితి పిలుపు మేరకు మంగళవారం పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ లో రైతు సంఘాల అధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ప్రభుత్వం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి, గిట్టుబాటు ధర కల్పించాలని నినాదాలు చేశారు. అనంతరం రైతు సంఘాల నాయకులు మాట్లాడుతూ, రైతులు ఎన్నో కష్టనష్టాలకోర్చుకొని వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి పంటలు సాగు చేసి పంటలు కాపాడుకుంటే చేతి కొచ్చే సమయానికి సరైన గిట్టుబాటు ధర లేకపోవడంతో రైతుల తీవ్ర నష్టాలు పడుతున్నారని వాపోయారు. గత ఏడాది క్వింటాలు మొక్కజొన్న రూ.2600 ఉండేదని, అదే ఈ ఏడాది కేవలం రూ.1500 ఉండడంతో పెట్టుబడి కూడా గిట్టుబాటు కావాడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మొక్కజొన్నతో పాటు అన్ని రకాల పంటలకు ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఢిల్లీ రైతు ఉద్యమ ప్రభావంతో గిట్టుబాటు ధరలు కల్పిస్తామని హామీ ఇచ్చిందని, అయితే ఇప్పటికి రైతులు ఉద్యమం విరమించి 5 సంవత్సరాలైనప్పటికీ కూడా గిట్టుబాటు ధరలు కల్పించ లేదన్నారు. గిట్టు బాటు ధరలు లేక, పంటకు వెచ్చించిన పెట్టుబడి సైతం రాక రోజు రోజుకు రైతుల ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మరోవైపు ఈ ప్రాంతంలో కూడా మొక్కజొన్న, పట్టుగూళ్ల రైతులు నష్టపోతున్నారని తెలిపారు. అదే విధంగా కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను హరించి, నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొని వచ్చిందని, ఈ లేబర్ కోడ్ ల వల్ల కార్మికులకు పని గంటలు పెరుగుతాయని, పర్మనెంట్ ఉద్యోగాలు భవిష్యత్ లేకుండా పోతాయని తెలిపారు. వెంటనే లేబర్ కోడ్లను రద్దు చేయాలన్నారు. కార్మికులు, రైతులు చేపట్టిన ఈ దేశవ్యాప్త నిరసన దినాన్ని అందరూ కలిసి విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘాల నాయకులు చలపతి, పట్టుగూళ్ల సంఘం ఉపాధ్యక్షులు చంద్రశేఖర్, శివారెడ్డి, రామలింగప్ప, రైతు సంఘం నాయకులు రంగనాయకులు, సంజీవ రాయప్ప, సంజీవరెడ్డి, రామకృష్ణారెడ్డి, కీర్తి, వెంకట్రామప్ప, సిఐటియూ నాయకులు రాము, రవీంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

Printed by Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at and published at DOOR NO. 19-4-378, S T V NAGAR, NEAR OLD TVS SHOW ROOM, OPPOSITE TIRUPATHI (URBAN) editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .PRGINo. "APTEL/25/A2316,Phone No. Cell : 9502116677

# ప్రపంచంలోనే అత్యున్నతమైన రాజ్యాంగం మనది

## ఎంపీ పుట్టా మహేష్ కుమార్

ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు

బుధవారం నవంబర్ 26 భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ప్రజలకు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసిన ఎంపీ.. దేశ చరిత్రలోనే ఈరోజు ఎంతో గొప్ప రోజని, 1949 నవంబర్ 26న రాజ్యాంగ సభచే ఆమోదించబడి 1950 జనవరి 26 నుంచి అమల్లోకి వచ్చిన భారత రాజ్యాంగం ప్రపంచ ప్రజాస్వామ్య చరిత్రలోనే ఒక మైలురాయిగా మారిందనటంలో సందేహం లేదన్నారు. రాజ్యాంగం మనకు ప్రాథమిక హక్కులను ఇస్తుంది, మన బాధ్యతలను వివరిస్తుంది మరియు న్యాయం, సమానత్వం, స్వేచ్ఛ, సోదరభావం యొక్క విలువలను తెలియచేస్తుందన్నారు ఏలూరు ఎంపీ. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ ప్రతిని రూపొందించిన రాజ్యాంగ కమిటీకి అధ్యక్షుడిగా వ్యవహరించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారిని గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. ఒక దళిత కుటుంబంలో పుట్టి ఎంతో కష్టపడి చదువుకుని అట్టడుగు స్థాయి నుంచి అత్యున్నత స్థాయికి ఎదిగి ఎన్నో ఉన్నత పదవులను అధిరోహించిన గొప్ప వ్యక్తి అంబేద్కర్. మేధస్సుతోపాటు మానవత్వం కూడా కలిసిన గొప్ప వ్యక్తిత్వం ఉన్న వ్యక్తి అంబేద్కర్ అంటూ ఎంపీ ప్రస్తుతించారు. బడుగు వర్గాల కోసం ముఖ్యంగా దళితుల జీవితాన్ని మార్చేందుకు అంబేద్కర్ తన జీవితాన్ని ధారపోశారని, అంటరానితనానికి వ్యతిరేకంగా దళితుల హక్కుల కోసం తన జీవితాన్ని




అంకితం చేశారన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే నేడు మనందరం సమాన హక్కులు, స్వేచ్ఛ అనుభవిస్తున్నామన్నారు. ఎన్నో గొప్ప చదువులు చదువుకున్నప్పటికీ తన ప్రతిభను తన తెలివితేటలను భారత దేశ అభివృద్ధికి, సమానత్వం కోసం ధారబోసిన వ్యక్తి అంబేద్కర్ అని, అందుకే ఆయన ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ చెప్పారు. అంబేద్కర్ సహా అనేకమంది పెద్దలు ప్రపంచంలోని అనేక దేశాల రాజ్యాంగాలను లోతుగా అధ్యయనం చేసి మన రాజ్యాంగాన్ని రూపొందించారన్న ఎంపీ, దేశంలోని రాజ్యాంగ వ్యవస్థలు సక్రమంగా పనిచేయడానికి పొరుగు దేశాల్లో మాదిరి మనదేశంలో అంతర్గత తిరుగుబాట్లు, రాజ్యాంగ వ్యవస్థలు పతనం వంటివి జరగకపోవడానికి ప్రధాన కారణం భారత రాజ్యాంగంలోని విశిష్ట లక్షణాలే అన్నారు. ఇటువంటి పవిత్రమైన రోజున రాజ్యాంగ నిర్మాతలకు ఘనంగా నివాళులు అర్పిద్దామని, ఈ రోజు మాత్రమే కాదు, ప్రతిరోజూ మన చర్యలు, చట్టం పట్ల గౌరవం ద్వారా మన రాజ్యాంగాన్ని గౌరవిద్దాం అని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పిలుపునిచ్చారు.

# ఏలూరు సి ఆర్ రెడ్డి మహిళా కాలేజీలో 'శక్తి యాప్'పై అవగాహన

## ఏలూరు జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ ఎన్ సూర్య చంద్రరావు

ప్రజాభూమి ప్రతినిధి ఏలూరు జిల్లా

ఏలూరు సి ఆర్ రెడ్డి మహిళా కాలేజీ లో ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాల మేరకు, ఏలూరులోని సి ఆర్ రెడ్డి కాలేజీ విద్యార్థినీలకు 'శక్తి యాప్' మరియు భవిష్యత్తు పై అవగాహన కార్యక్రమం పోలీస్ శాఖ అధికారులు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏలూరు జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) ఎన్. సూర్య చంద్రరావు విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు. భవిష్యత్తు మార్గదర్శకం విద్యార్థులు తమ చదువుల సమయంలో నిబద్ధత, కష్టపడి చదవడం ద్వారా మాత్రమే మంచి ఫలితాలు సాధించి మెరుగైన భవిష్యత్తును పొందగలరని అదనపు ఎస్పీ అడ్మిన్ సూచించారు. చదువుతో పాటు క్రమశిక్షణ, లక్ష్యంపై దృష్టి పెట్టడం అత్యంత ముఖ్యమన్నారు. మహిళలు, బాలికల భద్రత కోసం రూపొందించిన 'శక్తి యాప్' అనేది అత్యవసర పరిస్థితుల్లో తక్షణ పోలీస్ సహాయం అందించే మొబైల్ అప్లికేషన్ అని వివరించారు. ప్రతి విద్యార్థి యొక్క తల్లి దండ్రులు యొక్క ఫోన్లలో ఈ యాప్‌ను తప్పనిసరిగా ఉంచుకోవాలని సూచించారు. ప్రమాదం లేదా వేధింపుల సమయంలో తక్షణ సహాయం కోసం డయల్ 112 (తక్షణ సేవలు), మహిళా హెల్ప్‌లైన్ 181 (న్యాయ సలహాలు), మరియు శక్తి యాప్ నంబర్ 7993485111 వినియోగించుకోవాలని కోరారు. ఆధునిక కాలంలో ప్రతి ఒక్కరి చేతిలో ఇమిడిపోయి సెల్ ఫోన్లు ద్వారా డిజిటల్ ట్రాన్సాక్షన్ కి అలవాటు పడిన నేపథ్యంలో సైబర్ నేరగాళ్లు విద్యావంతులు అని గాని సమాచార లోపం వలన గాని అవకాశాలను అందిపుచ్చుకొని సైబర్ నేరాలకు పాల్పడుతున్నట్లు, విద్యార్థినిలు తగిన




జాగ్రత్తలను తీసుకుంటూ సోషల్ మీడియాని వినియోగించాలని అపరచత వ్యక్తులతో సంభాషణ గాని లేదా మీ యొక్క ఫోన్ నెంబర్లను గాని ఇవ్వడం మంచిది కాదని ముందుగా స్నేహంగా మాట్లాడి తర్వాత మీ యొక్క సమాచారాన్ని సేకరించి మీపై బ్లాక్మెయిలింగ్ కి పాల్పడతారని డబ్బులు ఇవ్వాలని బెదిరిస్తారని అలా బెదిరించిన యెడల వెంటనే 1930 కి సమాచారం అందించగల మీకు సైబర్ సెల్ సిబ్బంది సహాయ సహకారాలను అందిస్తారని ప్రతి ఒక్కరు గమనించాలని అదన పరిస్థితి అడ్మిన్ సూర్యచంద్రరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏలూరు త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ కోటేశ్వరరావు, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎం సుబ్బారావు, మహిళా పోలీస్ స్టేషన్ మహిళా ఎస్సై నాగ మణి, సి ఆర్ రెడ్డి మహిళా కళాశాల ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు, శక్తి టీమ్ సభ్యులు పాల్గొన్నారు.

## బిజెపి పెట్టిన నాలుగు లేబర్ కోడ్స్ ను ఉపసంహరించుకోవాలి




ప్రజా భూమి ప్రతినిధి -జీలుగుమిల్లి

బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్స్ ను ఉప సమూహరించుకోవాలి అంటూ సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక తాసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. జీలుగుమిల్లి సిఐటియు మండల కమిటీ ప్రజాసంఘాలు ఆధ్వర్యంలో కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన 28 కార్మిక చట్టాలను మార్పు చేస్తూ ఇచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ ను విరమించుకోవాలని జీలుగుమిల్లి మండలం ఎమ్మార్వో ఆఫీస్ దగ్గర నిరసన కార్యక్రమంలో కార్మికులు డిమాండ్ చేశారు. ఎస్ కే మబ్బు లు అధ్యక్షతన సిఐటియు మండల కన్వీనర్ చిట్టి బొమ్మ కొండలరావు మాట్లాడుతూ బ్రిటిష్ కాలం నుండి కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులు చట్టాలను 28 రకాల సౌకర్యాలను కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడులుగా ప్రవేశపెట్టిన నోట్ పై రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మికుల హక్కులకు భంగం కలిగిస్తూ కార్పొరేట్లకు లాభాలు కట్టబెట్టడం కోసం రాష్ట్రంలో తెలుగుదేశం కూటమి ప్రభుత్వం కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్మికులపై పనిగంటలు ఎనిమిది గంటల నుండి 10 గంటలకు భారం పెంచుతూ కార్మికుల బానిసలుగా చేస్తున్నారని కార్మికులు వ్యతిరేకించాలని కార్మికులకు పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్స్ విరమించుకోవాలని లేనిపక్షంలో కార్మికుల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి సిరి బత్తుల సీతారామయ్య భవన నిర్మాణ కార్మికుల ఎస్కే మబ్బులు, పోలుకొండ నాగబాబు,కాసుల శ్రీనివాసరావు, మహిళా సంఘం నాయకులు దాసరి వెంకటలక్ష్మి, కేచల రమణ, శాంంద్ర సీత రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి మహోత్సవాలు ప్రారంభం

ప్రజా భూమి ప్రతినిధి-జీలుగుమిల్లి

స్వస్తిశ్రీ చంద్రమాన శ్రీ విశ్వావసు నామ సంవత్సర మార్గశిర శుద్ధ చష్టి 26వ తారీకు నుండి ఈనెల 30వ తేదీ వరకు మండలంలో ఐదు రోజులు కళ్యాణ మహోత్సవాలు జరుగుతున్నాయి. ములగలంపల్లి గ్రామంలో 51 శ్రీ వల్లి దేవసేన సమేత సృష్టి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది. జీలుగుమిల్లి మండలంలోని



జీలుగుమిల్లి గ్రామంలో వేంచేస్తున్న వల్లి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయానికి విద్యుత్ దీపాలంకరణ చేశారు. ములుగులంపల్లి గ్రామంలో ఈనెల 27వ తేదీన భారీ అన్న సమారాధన నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ పేర్కొంది. ఈ ఐదు రోజులు పాటు వివిధ సంస్కృత కార్యక్రమాలు నిర్వహింపజేస్తున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది.

## శ్రీనివాసపురం గ్రామంలో అభివృద్ధి శూన్యం అంటున్న ప్రజలు

ప్రజాభూమి ప్రతినిధి-జంగారెడ్డిగూడెం

శ్రీనివాసపురం గ్రామంలో రోడ్డు చూస్తే బాగోలేదు రోడ్డుకు ఇళ్ళకి మధ్యన ఉన్న దారిని సైతం తవ్వేసి అటు ఇటు వెళ్లడానికి వీలు లేకుండా చేశారని గ్రామస్తులు వ్యాపోతున్నారు అసలు ఆ ఊరిలో సర్పంచ్ గాని సచివాలయ సెక్రెటరీ గానీ ఊరిని పట్టించుకోరని ప్రజలు చెప్తున్నారు మెయిన్ రోడ్డుకు ఆనుకొని డ్రైన్



తవ్వారు కనీసం దానిమీద అటు ఇటు వెళ్ళటానికి బైకులకు ప్రజలు గానీ వెళ్లడానికి లేకుండా చేశారు ప్రజలు స్థానికులు తీవ్ర అంతరాయం కలుగుతుందని హర్షం వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా సచివాలయం వారు స్పందించి పరిష్కారం చూపాలని కోరుకుంటున్నాను అసలు ఆ రోడ్డును ఎందుకు తవ్వారు డ్రైన్ కోసం తవ్వారు లేక దేనికోసం తవ్వారో తెలియక ప్రజలు అయోమయంలో ఉన్నారు ఆ డ్రైన్ తవ్వి చాలా కాలం అవుతున్న పట్టించుకోవటం లేదని కనీసం మరమతులైన చేయాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు

## తెలుగుదేశం పార్టీ పోలవరం మండల అధ్యక్షులుగా మంగిన వెంకటరమణ (కొండ)

**పోలవరం నియోజకవర్గం లో ఐదు మండలాల టిడిపి అధ్యక్షులను ప్రకటించిన జిల్లా అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు..**



ప్రజా భూమి ప్రతినిధి - పోలవరం

పోలవరం మండలం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులుగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, పోలవరం పంచాయతీ మాజీ ఉపసర్పంచ్ మంగిన వెంకటరమణ (కొండ) నియమితులయ్యారు. పోలవరం నియోజకవర్గంలో 5 మండలాల మండల పార్టీ అధ్యక్షులను టిడిపి జిల్లా అధ్యక్షులు గన్ని విరాంజనేయులు అధికారికంగా ప్రకటించారు. టిడిపి పోలవరం మండల అధ్యక్షులుగా మంగిన వెంకటరమణ ను (కొండ) ప్రకటించారు. మండల అధ్యక్షునిగా మంగిన వెంకటరమణను నియమించడం పట్ల మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆనందోత్సవాలు వ్యక్తం చేశారు. పార్టీ నూతన మండల అధ్యక్షులు మంగిన కొండ కు తెలుగుదేశం పార్టీ నాయకులు, అభిమానులు శుభాకాంక్షలు తెలిపారు. తనపై నమ్మకంతో మం డల అధ్యక్షునిగా నియమించిన పార్టీ అధిష్టానానికి, జిల్లా పార్టీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు ఎంపీ నియోజకవర్గ కన్వీనర్ బొరగం శ్రీనివాస్ కి, సహకరించిన తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు మంగిన కొండ కృతజ్ఞతలు తెలిపారు. మండల నాయకులు, కార్యకర్తలు, సీనియర్ నాయకులతో కలిసి పార్టీ అభివృద్ధి కి ,బలోపేతనికి తమ వంతు కృషి చేస్తానని మంగిన కొండ అన్నారు..

## న్యాయ విజ్ఞాన సదస్సు



ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

అంతర్జాతీయ మహిళా హింస నిర్మూలన దినోత్సవం సందర్భంగా పాలకొల్లు మున్సిపల్ ఆఫీస్ ప్రాంగణంలో మున్సిపల్ కమిషనర్ అధ్యక్షతన మండల్ లీగల్ సర్వీస్ అథారిటీ వారి ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా మండల లీగల్ సర్వీస్ అథారిటీ మరియు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వి ఎస్ ఎన్ లక్ష్మీ లావణ్య మరియు నరసాపురం ఆర్డీవో దాసి రాజు ముఖ్య వక్తలు పెన్మత్స రాజశ్యామల ,లక్ష్మీ నిహారిక మహిళా హింస నిరోధక చట్టాలను గూర్చి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాలకొల్లు అడ్వకేట్స్ బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ వీరా జయ రామాంజనేయులు (వీరాజీ) జనరల్ సెక్రెటరీ చక్రవర్తి గణేష్ అడ్వకేట్స్ కర్ని.యోహాన్ కండిబోయిన. శ్రీనాథ్ ,ఆశాజ్యోతి ,పిట్ట రాజ్ కుమార్ ,కొనిజేటి జ్యోతి న్యాయవాదులు మున్సిపల్ సిబ్బంది మరియు పట్టణ పేదరిక నిర్మూలన కార్యకర్తలు (మెప్మా) పాల్గొన్నారు.

## అభయ ఆంజనేయ స్వామి సన్నిధిలో అన్నదానం



ప్రజాభూమి ప్రతినిధి-పెదపాడు

ఏలూరు జిల్లా, పెదపాడు మండలం, అప్పనవీడు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి వారి దేవస్థానంలో, 350 మంది భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఏలూరు వాస్తవ్యులు కాలే శ్రీనివాస కుమార్ శివ జ్యోతి దంపతుల ధన సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు దేవస్థానం ఈవో పి.తారికేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ పాలకమండలి చైర్మన్ వేమూరి శ్రీనివాసరావు, ధర్మకర్త మండలి సభ్యులు, ఆలయ సిబ్బంది, సేవా బృంద సభ్యులు పాల్గొని సేవలు అందించారు.

## పాఠశాలకు కుర్చీలు బహుకరణ



ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

పాలకొల్లు మండలం కాపవరం గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నెం2 కు ప్రముఖ పారిశ్రామికవేత్త గాదె సుబ్బారావు స్కూలుకు అవసరమైన కుర్చీలను బహుకరించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రుల ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఈ స్కూలును నేను దత్తత తీసుకున్నానని తెలియజేశారు. పాఠశాలకు ఏ అవసరం వచ్చిన నేనున్నాను అని తెలియజేశారు. పాఠశాలలో మౌలిక వసతులు కల్పించడంలోను నా సహకారం ఉంటుంది. విద్యార్థిని విద్యార్థులకు ఉపాధ్యాయులు క్రమశిక్షణతో కూడిన విద్యను అందించి వారి భవిష్యత్తుకు పునాదులు వేసి, వారిని మంచి పౌరులుగా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులను కోరారు. నేటి ఆధునిక దేవాలయాలే పాఠశాలని , ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చదివి స్కూలుకు, గ్రామానికి, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు పేరు ప్రఖ్యాతులు వచ్చే విధంగా చదువుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వి. బేబీ సరోజ, సహోపాధ్యాయిని వి. పద్మావతి , స్కూల్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# సేంద్రీయ వ్యవసాయంతో భావితరాలకు శ్రీరామరక్ష

- అన్నదాతల అభివృద్ధికై కూటమి ప్రభుత్వం కృషి.
- కొత్తపేట మండలం బిళ్లకుర్రు శివారు కముజువారిపాలెంలో రైతన్నా మీ కోసం కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.

ప్రజా భూమి ప్రతినిధి-కొత్తపేట

కొత్తపేట - మంగళవారం కొత్తపేట మండలం బిళ్ళకుర్రు శివారు కముజువారిపాలెంలో జరిగిన రైతన్నా మీ కోసం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా ఇంటింటికి వెళ్లి రైతన్నా మీకోసం కరపత్రాలను అందజేశారు. ప్రభుత్వం అన్నదాతలకు అందిస్తున్న పెట్టుబడి సాయంతో పాటు వివిధ పథకాల గురించి వారికి వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అన్నదాతలకు అండగా నిలిచేందుకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తుందన్నారు. కర్షకులను చైతన్యవంతులను చేసేందుకు రైతన్నా మీకోసం కార్యక్రమాన్ని ప్రారంభించిందని అన్నారు. నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వం నుంచి మద్దతు అనే పంచ సూత్రాల ద్వారా అన్నదాతలకు అండగా నిలుస్తుందన్నారు. పురుగు మందులతో, యూరియా అధిక వినియోగంతో మనం పండించే పంట మన పిల్లలు తినే ఆహారం విషతుల్యం అవుతుందని తెలుసుకోవాలన్నారు. క్యాన్సర్ వంటి మహమ్మారి పెరగడానికి కారణం రసాయన ఎరువులు, పురుగుమందులేనని గుర్తించాలన్నారు. మరలా అందరూ ప్రకృతి సేద్యం, సేంద్రీయ సేద్యం వైపు మరలాల్సిన అవసరం ఉందన్నారు. సరైన పంట వేయడంతో పాటు సరైన సమయానికి దిగుబడి వచ్చే విధానాలు అవలంబించడం ద్వారా గిట్టుబాటు ధరలు పొందవచ్చన్నారు. అగ్రిటెక్ ద్వారా వ్యవసాయంలో సాంకేతిక సాయాన్ని అందించడం జరుగుతుందన్నారు. డ్రోన్ల ద్వారా మందులు, ఎరువులు పిచికారీ చేయడం వల్ల సమయం, ఖర్చు అదా అవుతుందన్నారు. రైతులకు



పెట్టుబడి సాయంగా అన్నదాత సుఖీభవ - పి.యం. కిసాన్ పథకం కింద రెండు విడతల్లో ఒక్కొక్కరికి రూ. 14 వేల వంతున అందజేశామన్నారు. గత ప్రభుత్వ హయాంలో రూ.13,500 మాత్రమే ఇచ్చి రైతులను మోసం చేశారన్నారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాలు, మహిళా రైతులకైతే 35శాతం సబ్సిడీ ద్వారా వ్యవసాయ అనుబంధ పరిశ్రమల ఏర్పాటుకు అనేక ప్రోత్సాహకాలు అందిస్తున్నామన్నారు. కొబ్బరిలోనే 20 వరకూ పరిశ్రమలు పెట్టుకోవచ్చన్నారు. అరటికి సంబంధించి 10 వరకూ పరిశ్రమలు పెట్టుకోవచ్చన్నారు. డైరీలు పెట్టుకోవచ్చని సూచించారు. రైతు కుటుంబానికి సంధించిన మహిళలకు, పిల్లలకు సబ్సిడీ మీద రుణాలు ఇచ్చి పరిశ్రమలను ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. వీటిపై అవగాహన కోసం వారం పదిరోజుల్లో రావులపాలెం లో ఒక ఆఫీసు తెరుస్తామని తెలిపారు. నాలుగు మండలాల వారు అక్కడకు వెళ్లి ఆ విషయాలు తెల్సుకోవచ్చన్నారు. ప్రకృతి వ్యవసాయం మీద దృష్టి పెట్టాలన్నారు. ఒక బస్తా యూరియా బదులు ద్రవ జీవామృతం వాడితే మంచిదన్నారు. ఎరువుల ఖర్చు, పెట్టుబడి ఖర్చు తగ్గిస్తే తగిన ఆదాయం లభిస్తుందని ఆ దిశగా రైతులు ఆలోచించాలని సూచించారు.

ప్రజాభూమి

జనరల్ 14

బుధవారం 26, నవంబర్ 2025

# తెలుగుదేశం గూటికి చేరిన వైసీపీ నాయకులు



ప్రజాభూమి ప్రతినిధి - రామచంద్రపురం

రామచంద్రపురం నియోజవర్గం కె.గంగవరం మండలం నుండి వైఎస్ఆర్సిపి కి చెందిన పలువురు రామచంద్రపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంత్రి సుభాష్ సమక్షంలో టిడిపిలో చేరారు . వీరిని రాష్ట్ర మంత్రి , నియోజకవర్గం ఎమ్మెల్యే వాశంశెట్టి సుభాష్ సాదరంగా ఆహ్వానించి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి పలువురు వైఎస్ఆర్సిపి నాయకులు మంగళవారం రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం ఆధ్వర్యంలో తెలుగు దేశం పార్టీలో చేరారు. అనంతరం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమం పట్ల ప్రజలు ఆనందంగా ఉన్నారన్నారు. గత వైసీపీ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో దివాళ తీసింది అని, ఆ నష్టాలను పూరించి రాష్ట్రాన్ని సీఎం చంద్రబాబు నాయుడు గాడిలో పెట్టారని అన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో రాజీ పడకుండా ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. పార్టీలో చేరిన వారంతా క్రమశిక్షణ, ఐకమత్యంతో మిగిలిన నాయకులను కలుపుకొని ముందుకు సాగాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత రాయ్, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉండవిల్లి శివ, గరికపాటి సూర్యనారాయణ, మాజీ మున్సిపల్ చైర్మన్ మేడిశెట్టి సూర్యనారాయణ, పలువురు కూటమిపార్టీనాయకులు తదితరులు ఉన్నారు.

**వైసీపీ ఇన్చార్జి వైఖరి తోనే రాజీనామా**

రామచంద్రపురం నియోజవర్గం వైసీపీ ఇన్చార్జి పిల్లి సూర్యప్రకాష్ అవలంబిస్తున్న వైఖరి, ఒంటెద్దు పోకడలను సహించలేక పార్టీకు రాజీనామా చేసి మంత్రి సుభాష్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరినట్లు కె గంగవరం మండల, రామచంద్రపురం నాయకులు వెల్లడించారు. వైసీపీలో కష్టపడి పనిచేసే కార్యకర్తలకు సరైన గుర్తింపు, గౌరవం లేదన్నారు. ముఖ్య

### పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన మంత్రి సుభాష్

మంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్ పనితీరు తమను ఆకట్టుకున్నాయని ఇకనుంచి మంత్రి సుభాష్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం ఆధ్వర్యంలో తెలుగు దేశం పార్టీ కోసం పని చేస్తామని ఈ సందర్భంగా వారు ప్రకటించారు. తెలుగుదేశం పార్టీలో చేరిన వారిలో కుడుపూరు గ్రామ సర్పంచ్ పిల్లి రాంబాబు, గుడిగండ్ల గ్రామ సర్పంచ్ పిల్లి దొరబాబు, తాళ్లపూడి, పేకేరు ఎంపీటీసీ కోట రామకృష్ణ, కూళ్ల ఎంపీటీసీ పిల్లి దుర్గాప్రసాద్, గంగవరం మండలం వైఎస్ఆర్సిపి యువజన సంఘం అధ్యక్షులు జుత్తుక శ్రీనివాస నాగేంద్రప్రసాద్, పేకేరు నుంచి చిట్టూరి శ్రీనివాస్, రామచంద్రపురం 20 వార్డు నాయకుడు సూరంపూడి సుబ్రహ్మణ్యం తదితరులు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.

# పవన్ పర్యటనకు పటిష్టమైన భద్రతా చర్యలు

ఎస్పీ రాహుల్ మీనా



ప్రజా భూమి ప్రతినిధి - అమలాపురం

నేడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో పర్యటించనున్న ఉప ముఖ్యమంత్రి పవన్ పర్యటనకు పటిష్టమైన భద్రత ఏర్పాట్లు జిల్లా ఎస్పీ రాహుల్ మీనా చేశారు. మలికిపురం మండలం కేసనపల్లిలో చేపట్టాల్సిన భద్రత ఏర్పాట్లను ఎస్పీ స్వయంగా పరిశీలించారు. ఉపముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలను, బహిరంగ సభ జరిగే ప్రదేశాలలో భద్రతాపరమైన ఏర్పాట్లలో లోటుపాట్లు లేకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. పవన్ పర్యటనలో భాగంగా ఎటువంటి ట్రాఫిక్ అంతరాయాలు కలగకుండా ముందు జాగ్రత్త చర్యగా కాన్వాయ్ ట్రైల్ రన్ నిర్వహించారు. విధులలో అలసత్వం ప్రదర్శించరాదని భద్రత విషయంలో పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని ఇటువంటి లోటుపాట్లు జరగకుండా చూసుకోవాలని కింద స్థాయి సిబ్బందిని ఆదేశించారు. ఎస్పీ వెంట అదనపు ఎస్పి ఏవిఆర్పివి ప్రసాద్, డీఎస్పీలు సిఐలు ఇతర పోలీసు సిబ్బంది ఉన్నారు.

# అన్నదాత సుఖీభవ ద్వారా రైతన్నకి ఎంతో ప్రయోజనం

ఓమ్మంగిలో అన్నదాత సుఖీభవ : ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ



ప్రజాభూమి ప్రతినిధి - ప్రత్తిపాడు

ప్రతిపాడు మండలం ఒమ్మంగి గ్రామంలో నిర్వహించిన అన్నదాత సుఖీభవ డోర్ టు డోర్ ప్రచార కార్యక్రమంలో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ మంగళవారం పాల్గొన్నారు. ప్రత్తిపాడు నియోజక వర్గానికి చెందిన కూటమి నాయకులతో కలిసి గ్రామంలోని లబ్ధిదారుల ఇళ్లను సందర్శిస్తూ కర పత్రాలు పంచుతూ,పథక లక్ష్యాలు, ప్రయోజనాలు గురించి రైతులకు వివరించారు. కూటమి ప్రభుత్వం సుఖీభవ పథకం ద్వారా ఏటా రూ. 20,000 ఆర్థిక సహాయం అందిస్తోంది అని. ఇది రైతుల పై భారం తగ్గించి, సమయానికి విత్తనాలు వేయడానికి, పంటలను సాగు చేసేందుకు ఉపయోగపడుతోంది. అన్నారు.అన్నదాత సుఖీభవ ద్వారా లబ్ధి పొందిన రైతులు పథకం ఎంతో ఉపయుక్తంగా ఉందని ఈ సందర్భంగా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# దేశ ప్రగతికి పునాది.. విదేశీ వద్దు.. స్వదేశీ ముద్దు

బిజెపి విస్తృత ప్రచారం



ప్రజాభూమిప్రతినిధి - కాట్రేనికోన

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాట్రేనికోన మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు మట్ట శివకుమార్ ఆధ్వర్యంలో విస్తృత ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఒక్కరు స్వదేశీ వస్తువులనే వాడాలని, విదేశీ వస్తువులపై మోజు తగ్గించుకోవాలని బిజెపి జిల్లా ట్రెజరర్ గ్రంధి సూర్యనారాయణ గుప్త ( నానాజీ) పేర్కొన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి ఈ విషయాన్ని తెలియపరచవలసిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు.మంగళవారం కాట్రేనికోన మండలం పరిధిలోని వేట్లపాలెం,మొండి పోర తదితర ప్రాంతాల్లో విస్తృతంగా ఇంటింటికి ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మట్ట శివకుమార్ జిల్లా కార్యవర్గ సభ్యులు మట్ట సూరిబాబు, గుత్తిల భైరవమూర్తి పాల్గొన్నారు.

# రహదారుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుంది

- జగ్గంపేట మండలంలో 2 కోట్ల 68 లక్షల రూపాయలతో రహదారుల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు
- మల్లిశాల, తిరుమలయపాలెం, కాట్రావులపల్లి- సీతానగరం రహదారి పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



ప్రజాభూమి ప్రతినిధి - జగ్గంపేట

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో రహదారుల అభివృద్ధిపై ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లుజగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ వ్యాఖ్యానించారు. మంగళవారం ఆయన జగ్గంపేట మండలం మల్లిశాల నుండి తిరుమలయపాలెం వెళ్లే ఆర్ అండ్ బి రోడ్డుకు 68 లక్షలతో బీటీ రోడ్డు వేయడానికి శంకుస్థాపన చేశారు.కాట్రావులపల్లి నుండి సీతానగరం వెళ్లే రహదారి కి రెండు కోట్ల రూపాయలతో బీటీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కూటమి అధికారంలోకి వచ్చాక గుంతలు లేని రహదారులే లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా రహదారుల మరమ్మత్తు పనులు నిర్వహించామన్నారు. నూతన రహదారుల నిర్మాణం చేపడుతున్నామన్నారు. గ్రామ స్థాయి మొదలుకుని రాష్ట్ర స్థాయి వరకూ ప్రతీ రహదారి అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. వైకాపా పాలనలో గుంతల రహదారులు వల్ల ఎందరో ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఐదేళ్ల పాటు రోడ్ల అభివృద్ధి, మరమ్మత్తులపై దృష్టి పెట్టక పోవడంతో ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవడంతో పాటు, రోడ్లు కూడా దారుణంగా దెబ్బతిన్నాయని, వాటన్నిటిని తిరిగి బాగు చెయ్యడంపై దృష్టి సారించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడపా భరత్, ఎస్వీఎస్ అప్పలరాజు, పోతుల మోహనరావు, కొత్త కొండబాబు, ఉంగరాల రాము, పిల్లా చంటిబాబు, పైడిపాల సూరిబాబు, ఏలేశ్వరం మండలం టిడిపి అధ్యక్షులు జ్యోతుల పెద్దబాబు, ముసిరెడ్డి నాగేశ్వరరావు, పురంశెట్టి శివాజీ, సర్వసిద్ధి నూక రత్నం లక్ష్మణరావు, ముంద్రు ఎర్రబాబు, ఉప్పలపాటి వెంకటేశ్వరరావు, కమ్మిల వెంకటేశ్వరరావు, సుంకర సీతారామయ్య కంటే రామారావు, బిక్కిన బాబి, పోలినాటి ధర్మానందకుమారి శాస్త్రి, ఆర్ అండ్ బి ఈ ఈ రాఘవరావు, ఆర్ అండ్ బి జె ఈ తదితరులు పాల్గొన్నారు.

# పశుసంవర్ధక శాఖ ద్వారా పాలు, గుడ్లు మనిషికి ఎంతో దోహదపడతాయి

రాష్ట్ర పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ డాక్టర్ ఎం. రజనీకుమారి



ప్రజా భూమి ప్రతినిధి - కాకినాడ

రైతులు కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఐదు సూత్రాలపై అవగాహన చేసుకోవాలని రాష్ట్ర ప్రస్తుతశాఖ డైరెక్టర్ డాక్టర్ ఎం. రజనీకుమారి అన్నారు. మంగళవారం యు కొత్తపల్లి మండలం శీలంవారిపాలెం, కాకినాడ రూరల్ మండలం తమ్మవరం రైతు సేవా కేంద్రం నందు రాష్ట్రీయ గోకుల్ మిషన్ కింద ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్సా శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా పశుసంవర్ధక శాఖ, విజయవాడ, అదనపు సంచాలకులు డాక్టర్ ఎన్. రజిని కుమారి మాట్లాడుతూ రాష్ట్ర స్థూల విలువ జోడింపు (జి వి ఏ) నకు పశుసంవర్ధక శాఖ ద్వారా పాలు, గ్రుడ్లు, మాంసం ఎంతో దోహద పడతాయని. వీటిని పెంపొదించండతోనే పాడిరైతులకు, రాష్ట్రానికి అభివృద్ధి జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డా.కె. కృష్ణమూర్తి సంయుక్త సంచాలకులు వారు పాల్గోని రైతన్న మీకోసం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఉచిత టీకాలు కార్యక్రమం ప్రారంభించారు. మేకలకు మసూచి టీకా, పశువులలో దొమ్మ టీకా వేయడం జరిగింది.ఈ కార్యక్రమలలో డా. అంబేద్కర్, ఉప సంచాలకులు, కాకినాడ, డా.రాంప్రసాద్, ఉప సంచాలకులు, విజయవాడ, డా.రమేష్ చంద్ర సహాయ సంచాలకులు పిఠాపురం , డా.కె. ప్రత్యూష, నాగులాపల్ల పశువైద్యులు, డా.ప్రసాద్, డా.నవీన్, కాకినాడ పశువైద్యులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 65-పశువులకు గర్భం ఎదగని, చూలు కట్టని వాటికి ఉచితంగా మందులు పంపిని చేసారు. సుమారు 50 మేకలకు మసూచి టీకాలు, 30 పాడి పశువులకు దొమ్మా టీకాలు వేయడమై నది

# మెంతా తుఫాన్ బాధితులకు సహాయం.. ముందుకు వచ్చిన స్వచ్ఛంద సేవా సంస్థ



ప్రజాభూమి ప్రతినిధి - కాట్రేనికోన

చొరవ చూపిన కాట్రేనికోన సర్పంచ్ గంటి సుధాకర్

కాట్రేనికోన సర్పంచ్ గంటి వెంకట సుధాకర్, గుంటూరుకు చెందిన డి బి ఆర్ సి (దళిత్ బహుజన రిసోర్స్ సెంటర్)క్రిస్టియన్ ఏయిడ్ స్వచ్ఛందసేవాసంస్థల సౌజన్యంతో కాట్రేనికోన గ్రామంలో కూలిపనులు లేక అల్లాడుతున్న నీరుపేద ప్రజలకు మంగళవారం ఆర్థిక సాయం అందించారు. తుఫాన్ దెబ్బకు కూలి పనులు లేకపోవడంతో ఎస్సీ,ఎస్టీ, బీసీ మైనారిటీ వర్గాలకు చెందిన ప్రజలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈక్రమంలో కాట్రేనికోన సర్పంచ్ గంటి వెంకట సుధాకర్ స్వచ్ఛంద సేవా సంస్థల దృష్టికితీసుకెళ్లారు. అయా సంస్థల ప్రతినిధులు కు జరిగిన విపత్తును వివరంగా తెలియచేసారు. సర్పంచ్ సేవా సంస్థల సిబ్బందినీ వెంటపెట్టుకుని పరిస్థితిని చూపించారు. గ్రామప్రజలందరికీ ఆర్థిక సాయం చేసేలా వారిని కోరారు.దీంతో గ్రామంలో జరిగిన విపత్తును పరిశీలించిన స్వచ్ఛంద సేవా సంస్థలు సోమవారం నుండి డిబిటి పద్ధతిలో తుఫాన్ బాధితులకు సాయం అందించడం మొదలుపెట్టారు.కాట్రేనికోన పంచాయతీ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో డి బి ఆర్ సి ఎక్జిక్యూటివ్ సెక్రటరీ అల్లాడి దేవకుమార్ మాట్లాడుతూ సర్పంచ్ సుధాకర్ చొరవతోనే అధికమందికి బాధిత ఎస్సీ,ఎస్టీ, బీసీ వర్గాలకు చెందిన పేదవారికి ఆర్థిక సాయం అందిస్తున్నామని మీడియాకు తెలిపారు. డిబీఆర్సి ధ స్టార్ట్ నెట్వర్క్,క్రిస్టియన్ ఏయిడ్ సహకారం తో డా.బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో మొత్తం 2500 మంది పేద ప్రజలకు ఒక్కొక్కరికి రూ.4,500 చెప్పిన అందజేస్తున్నామన్నారు. వీటితో పాటు రగ్గు, నిత్యావసర వస్తువులు, వంటపాత్రలతో కూడిన ఒక్కోటి 6 వేల విలువ చేసే 300 కిట్లను ప్రజలకు అందించామన్నారు. కాట్రేనికోన పంచాయతీ వద్ద లబ్ధిదారులకు కిట్లు అందించారు. ఈసందర్భంగా సర్పంచ్ చొరవను, సేవా గుణాన్ని సంస్థల సిబ్బంది అభినందించారు. భవిష్యత్తులో ఏదైనా సహాయం చేసే అవకాశం ఉంటే కాట్రెనికోన పంచాయతికి మొదటి ప్రాధాన్యమిస్తామన్నారు. ఇంతటి సాయన్ని తుఫాన్ బాధితులకు అందించిన సంస్థసభ్యుల సర్పంచ్ సుధాకర్ ధన్యవాదములు తెలిపారు.ఈకార్యక్రమంలో సీహెచ్ శామ్యూల్ అనిల్ కుమార్, డా.ప్రవీణ్ కుమార్, డా.హెన్నా, ఎం . హేమలత, కె.వెంకటేశ్వరరావు స్థానికులు పాల్గొన్నారు.

# పంచ సూత్ర ప్రణాళికతో వ్యవసాయం లాభసాటి : ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంతరాయ్







ప్రజాభూమి ప్రతినిధి - కాజులూరు

వ్యవసాయ రంగాన్ని లాభసాటిగా మార్చేందుకు పంచసూత్ర ప్రణాళిక దోహద పడుతుందని ద్రాక్షారామం వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్ పేర్కొన్నారు. ఈమేరకు మంగళవారం కాజులూరు మండలం పెనుమళ్ళ సొసైటీలో చైర్ పర్సన్ కోల్లు వేంకటేశ్వర రావు అధ్యక్షతన రైతన్న సేవలో మన మంచి ప్రభుత్వం అనే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా అక్కల రిశ్వంత్ రాయ్ విచ్చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రైతన్న మీకోసం కార్యక్రమం ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతులకు భరోసా ఇవ్వగల పంచ సూత్ర ప్రణాళికను రైతులకు అవగాహన కల్పించాలన్నారు. దీంతో ఇక్కడ పంచసూత్ర ప్రణాళికలో భాగంగా నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు సాగు, అగ్రిటెక్ , ఫుడ్ ప్రాసెసింగ్ , సాగుకు ప్రభుత్వాల మద్దతు గురించి రైతులకు వివరంగా తెలియచేశారు. రైతన్న మీకోసం వారోత్సవాల అమలుకు ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసిందని దీని ప్రకారం ప్రాథమిక రంగాన్ని పునర్ వ్యవస్థీకరించడానికి రైతులను వ్యవసాయ సంరక్షకులుగా మార్చడం ద్వారా వారి జీవనోపాధి , ఆర్థిక ప్రమాణాలను పెంచడానికి సీఎం చంద్రబాబు నాయుడు నిర్దేశించిన పంచ సూత్రాలపై క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందని పేర్కొన్నారు. అలాగే సోమవారం నుంచి రైతు సేవా కేంద్రం యూనిట్గా ప్రతి రైతు ఇంటికి ఈపంచ సూత్రాల ఉద్దేశాన్ని తీసుకువెళ్లాలని రైతు సేవా కేంద్రంలోని వివిధ శాఖల సిబ్బందితో ఒక బృందాన్ని ఏర్పాటు చేసి ప్రతి రైతుంసేవ కేంద్రం కింద ప్రతి మూడు ఇళ్లను ఒక క్లస్టర్ గా ఏర్పాటు చేసి, ప్రతి బృందం రోజుకు 30 క్లస్టర్లు కవర్ చేయాలని, రైతు సంక్షేమ చర్యలపై సీఎం లేఖను కరపత్రాలుగా పంపిణీ చేసి రైతులకు ఏపీ ఎయిమ్స్ యాప్ ద్వారా పంచ సూత్రాల గురించి వివరించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా మార్కెట్ యార్డ్ చైర్మన్, కూటమి పెద్దలు , అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సీఎం కరపత్రాలను రైతు ఇళ్లకు వెళ్లి వారికి అవగాహన కల్పించి అందజేశారు. ఈ కార్యక్రమంలో పెనుమళ్ళ జగన్నాదగిరి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల చైర్మన్లు కొల్లు వెంకటేశ్వరరావు, కొండమూరి సత్యనారాయణ, డైరెక్టర్లు కోన సుబ్రహ్మణ్యం, భోక్కా అప్పన్న,పెనుమళ్ల, దుగ్గుదురు నీటి సంఘం అధ్యక్షులు, పేపకాయల నారాయణరావు, లోకాని కృష్ణచైతన్య, రామచంద్రాపురం నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు, మండల వ్యవసాయ అధికారి వి.అశోక్, ఎంపిటిసి సభ్యులు, కూటమి నాయకులు, అంద్రంగి, ఐతపూడి, తను మళ్ళ, తదితర గ్రామాల రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తిరుమల సొసైటీకి తొలిసారిగా విచ్చేసిన ఏఎంసి చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్ ని పెనుమళ్ళ సొసైటీ చైర్ పర్సన్ కొల్లు వెంకటేశ్వరరావు సాలువ కప్పి వెంకటేశ్వర స్వామి చిత్రపటాన్ని అందజేసి చేసి ఘనంగా సత్కరించారు. అదేవిదంగా సొసైటీ అధ్యక్షులు కొల్లు వెంకటేశ్వరరావుని ఏఎంసి చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్ శాలువాకప్పి శ్రీ మాణిక్యంబ సమేత భీమేశ్వరస్వామి చిత్రపటాన్ని అందజేసే ఘనంగా సత్కరించారు.

# వైద్య,ఆరోగ్య చేనేత,జౌళి శాఖల అధికారులతో కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ సమీక్ష



ప్రజాభూమి ప్రతినిధి - కాకినాడ

డిసెంబర్ 1 నుండి పార్లమెంట్ శీతాకాల సమావేశాలు జరగనున్న నేపథ్యంలో జిల్లాలో పలు కీలక శాఖల అభివృద్ధికి సంబంధించి నిధులు మంజూరు, కొత్త ప్రాజెక్టుల కోసం పార్లమెంట్లో జిల్లా వాణిని బలంగా వినిపించేందుకు కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్శ్రీనివాస్ సమాయత్తమవుతున్నారు. ఇందుకోసం కాకినాడ క్యాంపు కార్యాలయంలో జిల్లాలో పలు శాఖల అధికారులతో వరుస సమీక్ష సమావేశాలు నిర్వహించి, అధికారుల నుండి సమాచారాన్ని సేకరిస్తున్నారు. మంగళవారం క్యాంపు కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, చేనేత, జౌళిశాఖల ఉన్నతాధికారులతో విడివిడిగా సమీక్ష సమావేశాలు నిర్వహించారు. తొలుత జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారులతో సమీక్ష నిర్వహించి జిల్లాలో ఆసుపత్రులు అభివృద్ధి, మౌలిక సౌకర్యాల కల్పన, కొత్త ఆసుపత్రుల నిర్మాణం, కోసం ప్రతిపాదన సిద్ధం చేయాలని ఆదేశించారు, అనంతరం చేనేత, జౌళి శాఖ అధికారులతో సమీక్షించి జిల్లాలో చేనేత రంగాన్ని మరింత అభివృద్ధి చేయడంతో పాటు కార్మికుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇచ్చేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. జిల్లాలో ఉన్న 23 వీవర్స్ సొసైటీలను మరింత బలోపేతం చేయడంతో పాటు, చేనేత రంగంపై ఆధారపడి జీవిస్తున్న సుమారు 4000 మంది కార్మికుల అభ్యున్నతికి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను చర్చించి, కేంద్రం నుండి మరిన్ని నిధులు సాధించేందుకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి నరసింహా నాయక్, జిల్లా చేనేత జౌళి శాఖ ఏడి బి. తవిట నాయుడు,డిఓ రవికుమార్, ఏవో లు రాంబాబు, చేతన్, రాష్ట్ర పద్మశాలి డెవలప్మెంట్ అండ్ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ సూరిశెట్టి జయకృష్ణ పాల్గొన్నారు.

# ముళ్లకంపల సమస్యపై వెంటనే స్పందించిన పంచాయతి కార్యదర్శి సుధీర్ బాబు

ప్రజాభూమి ఎఫెక్ట్..

వడ్డికండ్రిగకు వెళ్లే మార్గం శుభ్రపరిచిన పంచాయతీ

సర్పంచ్ భర్త మహేష్

వడ్డికండ్రిగ వార్డు మెంబర్ విద్యాసాగర్ చోవతో తీరిన సమస్య

కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు




ప్రజాభూమి Prajabhoomi Telugu Daily www.prajabhoomi.com

PRAJABHOOMI-20-11-2025-AP-TIRUPATHI Page 10 20 Nov 2025 https://epaper.prajabhoomi.com/clip/11026

ముళ్ళకంపలతో మూసుకుపోయిన వడ్డికండ్రిగకకు వెళ్లే మార్గం

- ముళ్ళకంపల తగిలి స్కూల్ బస్సులు అద్దాలు పగిలిపోతున్న వైనం
- అద్దాలే పగిలిపోతుంటే పొరపాటున విద్యార్థులు చేతులు బయట ఉంటే పరిస్థితి ఏంటి
- తీవ్రంగా ఇబ్బంది పడుతున్న విద్యార్థులు ఆందోళనలో విద్యార్థులు తల్లిదండ్రులు

ప్రజాభూమిప్రతినిధి – దొరవారిసత్రం

వడ్డికండ్రిగ గ్రామానికి వెళ్లే పంచాయతీ సిమెంట్ రహదారి ముళ్ళకంపలతో పూర్తిగా మూసుకు పోయి, రోజూ విద్యార్థులు, గ్రామస్తులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. బస్సు అద్దాలు పగిలేంతగా పెరిగిన ముళ్లకంపలు ప్రజలను తీవ్రంగా ఇబ్బంది పెట్టాయి.

ఈ మేరకు ఈ నెల 20 తేదీ ప్రజాభూమిలో వెలువడింది వచ్చిన వార్తకు వెంటనే స్పందించిన పంచాయతి కార్యదర్శి సుధీర్ బాబు మార్గాన్ని పూర్తిగా సర్పంచ్ భర్త అందలమాల మహేష్ ద్వారా శుభ్రం చేయించారు. వడ్డికండ్రిగ సమస్యపై వచ్చిన ప్రజాభూమి వార్తను, వడ్డికండ్రిగ వార్డు మెంబరు వల్లిపి విద్యాసాగర్ పిర్యాదుతో కదిలిన పంచాయతి కార్యదర్శి సుధీర్ బాబు, సర్పంచ్ భర్త అందలమాల మహేష్, ఆద్వర్యంలో ముళ్ళకంపలను జెసిబి ద్వారా తొలిగించి, రహదారిని పూర్తిగా శుభ్రపరిచి, బస్సులు, వాహనాలు సురక్షితంగా వెళ్లేలా చర్యలు తీసుకున్నారు.రహదారి మార్గం పూర్తిగా క్లియర్...పంచాయతీ బృందం గంటల పాటు పని చేసి రహదారి ఇరువైపులా అల్లుకుపోయిన ముళ్లతోపలను తొలగించింది. విద్యార్థులు స్కూల్‌కు వెళ్లే బస్సులు ఇక భద్రంగా తిరగగలుగుతున్నాయి.

బురద, చెట్ల వల్ల ఇబ్బంది పడ్డ మార్గం పూర్తిగా సాఫీగా మారింది. సమస్యను వెంటనే గుర్తించి స్పందించిన వారందరికీ గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. పంచాయతి బృందం చర్యలతో గ్రామంలోని ఆందోళన తగ్గి ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న రైతన్నా మీకోసం నేను ఉన్నాను అంటున్న చంద్రబాబు

### రైతన్న మీకోసం కార్యక్రమంలో పాల్గొన్న బిటెక్ రవి, టీడీపీ అధ్యక్షుడు రెడ్డెప్పగారి శ్రీనివాసులు రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల

రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న రైతన్నను ఆదుకోవడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నైజం అని పులివెందుల నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్సీ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి ( బీటెక్ రవి)కడపజిల్లా టీడీపీ అధ్యక్షుడు రెడ్డెప్ప గారి శ్రీనివాసులు రెడ్డిలు అన్నారు. మంగళ వారం రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న రైతన్న మీకోసం ఇంటింటికి కార్యక్రమంలో భాగంగా సింహాద్రి పురం మండలంలోని హిమకుంట్ల గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీటెక్ రవి, శ్రీనివాసరెడ్డిలు హాజరై రైతులను ప్రత్యక్షంగా కలిసి వారి సమస్యలు, అవసరాలు, సూచనలు తెలుసుకొని,ప్రభుత్వం రైతులసంక్షేమం కోసం చేపట్టిన చర్యలను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. అన్నదాతలకు పెట్టుబడి సాయం అందించడంతో పాటు, పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుంద న్నారు. అలాగే ప్రతి రైతు ఇంటి వద్దకు వెళ్లి సమస్యను తెలుసుకొని పరిష్కరించేందుకు కృషి చేసేందుకు ప్రభుత్వం రైతన్న మీకోసం కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా వ్యవసాయ అధికారులకు రైతులు సమస్యలు తెలియజేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, తుంగభద్ర ప్రాజెక్టు హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగి రెడ్డి , సింహాద్రి పురం మాజీ జడ్పీటీసీ పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి , పులి వెందుల మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్నాథ్ యాదవ్ , సింహాద్రిపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ రామసురా రెడ్డి ,సింహాద్రిపురం సింగిల్ విండో సోసిటీ చైర్మన్ పీజీ గోపాల్ రెడ్డి, ,పుప్పాల శ్రీధర్ రెడ్డి , రైతులు,తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా, టీడీపీ లు రైతు దుష్మన్

### - చంద్రన్న..పంచ సూత్రాలు ఎందుకన్నా?

### - గిట్టుబాటు ధర కల్పించన్నా



ప్రజాభూమి ,వేముల

రాష్ట్రంలోని వైకాపా, టీడీపీలు రైతు దుష్మన్ పార్టీలని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్.తులసి రెడ్డి ధ్వజమెత్తారు. రైతుల విషయంలో ఆ రెండు పార్టీలవి మాటలే తప్ప చేతలు లేవని, వైకాపా ప్రభుత్వం అరచేతిలో వైకుంఠం చూపిస్తే, చంద్రబాబు ప్రభుత్వం కైలాసం చూపిస్తోందని ఎద్దేవా చేశారు. ప్రస్తుతం కూటమి నిర్వహిస్తున్న రైతన్న మీ కోసం ప్రచార కార్యక్రమం తప్ప మరేమీ కాదన్నారు. గిట్టుబాటు ధర కల్పించమని రైతులు వేడుకుంటుంటే, పంచ సూత్రాలు బోధిస్తామని ప్రభుత్వం చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఏ పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు దిక్కుతోచని స్థితిలో లబోదిబో అంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని మండిపడ్డారు. ప్రభుత్వం జోక్యం చేసుకుని రైతు పండించిన పంట లను కొని ఆదుకోవాల్సిన అవసరం ఉందని, కానీ దురదృష్టవశాత్తు ఆ పని చేయడం లేదని విమర్శించారు. ఎరువుల ధరల నియంత్రణ, యూరియా కొరత నివారించడంలో పూర్తి వైఫల్యం, పంట నష్ట పరిహారం అరకొర, సున్నావడ్డీ, పావలావడ్డీ పథకాన్ని నీరుగార్చారన్నారు. ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేస్తామన్నారు..ఇప్పటికీ అతిగతి లేదన్నారు. రైతుల విషయంలో మాటలు కట్టిపెట్టి వీరిని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అమర్నాథరెడ్డి, ఉత్తన్న, రవీంద్రనాథ్ రెడ్డి, నాగరాజు, రమణ తదితరులు పాల్గొన్నారు.



## రాజ్యాంగాన్ని సంరక్షించాల్సిన బాధ్యత మనదే

### కానీ మనం నిజంగా ఆ బాధ్యతను నిర్వర్తిస్తున్నామా ?

### నేడు జాతీయ న్యాయ దినోత్సవం

ప్రజా భూమి తొండూరు :

ప్రతి సంవత్సరం నవంబర్ 26న జాతీయ న్యాయ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటాం. సభలు, సెమినార్లు, నినాదాలు,అన్నీ రాజ్యాంగ మహత్యాన్ని గానించేలా ఉంటాయి.కానీ ఈ రోజు నిజంగా మన దేశానికి ఒక అద్దం పట్టాలి,రాజ్యాంగం చెప్పిన న్యాయం, సమానత్వం, స్వేచ్ఛ,నిజంగా ప్రజల జీవితాల్లో ప్రతిబింబిస్తున్నాయా?కాగితం మీద ఉన్న రాజ్యాంగం బలమైనదే... కానీ నేలమీద?భారత రాజ్యాంగం ప్రపంచంలో అత్యంత విస్తారమైన, ప్రజాస్వామ్య విలువలతో నిండిన దస్త్రం.కానీ బలమైన రాజ్యాంగం ఉన్నంత మాత్రాన సమాజం న్యాయవంతం కాదన్న చేదు నిజం మన ముందుంది.హక్కులు ఉన్నా, వాటిని అమలు చేయించుకోవడం ప్రజలకే కష్టమైన పరిస్థితి.బలహీనులు న్యాయస్థానాల వరకూ వెళ్లే ధైర్యం, సామర్థ్యం లేక న్యాయం కాగితంపైనే మిగిలిపోతుంది. చట్టాలు ఉన్నా అవినీతి, వివక్ష, అధికార దుర్వినియోగం ఇంకా ముగియలేదు.ఇక్కడే ప్రశ్న మొదలవుతుంది—రాజ్యాంగం బలహీనమా? లేక దాని అమలులో మన వ్యవస్థలే బలహీనమా?న్యాయవ్యవస్థ స్థాయికి గౌరవం ఉన్నప్పటికీ... లోపాలు తిరస్కరించలేనివిభారత న్యాయ వ్యవస్థ ప్రజాస్వామ్యానికి రక్షకుడే.అయితే విమర్శనాత్మకంగా చూస్తే.. 5 కోట్లకు పైగా పెండింగ్ కేసులు, విచారణలలో సంవత్సరాల ఆలస్యం, పేదలకు న్యాయం ఇంకా అందని స్వప్నం. విచారణల్లో అసమానత్వం, పోలీసు, విచారణ వ్యవస్థల్లో లోపాలు.న్యాయ దినోత్సవం రోజున ఇవి ప్రశ్నించకపోతే పండుగ జరుపుకునే అర్థమేముంది?ప్రజాస్వామ్యం కేవలం ఓటు వేయడం కాదు - ప్రశ్నించడం కూడా...మన రాజ్యాంగం మనకు ఇచ్చిన గొప్ప వరం: ప్రశ్నించే హక్కు.కానీ ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజలు ప్రశ్నించే ధైర్యం కోల్పోతున్నారు.భయం, నిరుత్సాహం, నమ్మకాభావం ప్రజాస్వామ్యానికి ముప్పులు.అధికార దుర్వినియోగం జరిగితే ప్రశ్నించాలి.* చట్ట సవరణలు ప్రజల హక్కులకు వ్యతిరేకంగా ఉంటే వ్యతిరేకించాలి. అన్యాయం జరిగితే ఆత్మవిశ్వాసంతో నిలబడాలి.ఇవి మనం చేయకపోతే, చట్టాలు ఉన్నా న్యాయం చనిపోతుంది. సామాన్యుడికి న్యాయం అందకపోతే... న్యాయ దినోత్సవం ఎందుకు? వేలాది పౌరులు న్యాయస్థానాల ముందు సంవత్సరాల తరబడి తిరుగుతూనే ఉంటారు.హక్కులు కాపాడడానికి వెళ్లినవారే అప్పుల బారిన పడి కుంగిపోతారు.విచారణలో ఆలస్యం న్యాయం కాదన్న నిజం మనం చూడలేదా?అలాంటి వాస్తవాల్లో‘రాజ్యాంగాన్ని సంరక్షించాల్సిన బాధ్యత మనదే’ అని చెప్పడం సులువే,కాని ఆ బాధ్యతను మనం ఎంత సీరియస్‌గా తీసుకుంటున్నాం? విమర్శించడమే రాజ్యాంగానికి నిజమైన గౌరవం,జాతీయ న్యాయ దినోత్సవం రోజున పూలు పెట్టడం, ప్రసంగాలు వినడం కంటే,మన వ్యవస్థల్లో ఉన్న లోపాలను ధైర్యంగా విమర్శించడం,వాటిని సరిచేయడానికి ఒత్తిడి చేయడంరాజ్యాంగానికి ఇచ్చే అసలైన గౌరవం.న్యాయం పుస్తకాలలో కాదు, ప్రజల జీవితాల్లో ఉండాలి భారత రాజ్యాంగం మన గర్వకారణం. కానీ అది జీవించి ఉండేదిమన ఆచరణలో, మన ధైర్యంలో, మన ప్రశ్నల్లో, మన నైతికతలో మాత్రమే.ఈ జాతీయ న్యాయ దినోత్సవం సందర్భంలోమనమందరం ఒకసారి మన మనసులో ప్రశ్నించాలి,రాజ్యాంగం మన కోసం పని చేస్తున్నదా?లేక మనమే రాజ్యాంగాన్ని పని చేయనీయడంలేదా?

అభ్యుదయ వేదిక కడప జిల్లా ఉపాధ్యక్షుడు కుప్పం వాసుదేవా ఆచారి.

## పులివెందుల మండలంలో రైతన్నా మీకోసం వారోత్సవాలు



ప్రజాభూమి,పులివెందుల

మండలంలోని ఈ కొత్తపల్లి,యర్రబల్లె తండాలలో రైతన్నా మీకోసం వారోత్సవాలు మండల వ్యవసాయ అధికారి వి చెన్నారెడ్డి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా చేపడుతున్న రైతన్నా మీకోసం వారోత్సవా లు కార్యక్రమంలో భాగంగా ఈ కొత్తపల్లి,యర్రబల్లె తండాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి వి. చెన్నారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం అనేక కార్య క్రమాలు అమలు చేస్తూ ఉంది అని తెలిపారు. అన్నదాత సుఖీభవ, సబ్సిడీపై మేలై న విత్తనాలు, ప్రకృతి వ్యవసాయ పద్ధతులు,మెరుగైన మార్కెటిం గ్ కొరకు ఈనాం పద్ధతి, వ్యవసాయ యాంత్రీకరణ పద్ధతి ద్వారా వ్యవసాయ పనిముట్లు, వ్యవసాయ పంటలకు కనీస మద్దతు ధరలు పెంపు వంటి కార్యక్రమాలు అమలు చేస్తూ ఉంది.ఈ కార్యక్ర మాలను రైతు సోదరులు సద్వినియోగం చేసుకోవా లని కోరారు. అన్నదాత సుఖీభవ పథకంలో భాగం గా రైతు సోదరులు అర్హులై ఉండి లబ్ధి పొందని రైతులు ఎవరైనా ఉంటే సంబంధిత వ్యవసాయ అసిస్టెంట్ ను కలిసి నమోదు చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి భార్గవ్ రెడ్డి, శ్రీలత, ఇంతియాజ్ పాల్గొన్నారు.



## ప్రమాద బాధితుడిని పరామర్శించిన టిడిపి నేతలు

ప్రజాభూమి, లేపాక్షి:

మండల పరిధిలోని గలిబి పల్లి గ్రామంలో మంగళవారం రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ జబీ ఉల్లాను టిడిపి నియోజకవర్గ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, మండల కన్వీనర్ అభిలాష్, మాజీ ఎంపీపీ ఆనంద్ కుమార్, నాయకులు శివ శంకర్ తదితరులు పరామర్శించారు. సత్యసాయి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ముఖ్యమంత్రి కార్యక్రమంలో పాల్గొనేందుకు గలిబిపల్లికి చెందిన టిడిపి నాయకులు జబీవుల్లా ద్విచక్ర వాహనంపై పుట్టపర్తి వెళ్లారు. తిరుగు ప్రయాణంలో చిలమత్తూరు మండలంలో ద్విచక్ర వాహనం ప్రమాదానికి గురైంది. ప్రమాదంలో జబీ ఉల్లా తీవ్ర గాయాలకు గురై ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న టిడిపి నేతలు అతని స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. తెలుగుదేశం పార్టీ మీకు అండగా ఉంటుందని వారు భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ అస్వర్థ రెడ్డి, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ ఆనంద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గలిబి పల్లిలో రైతన్న మీకోసం కార్యక్రమం



ప్రజాభూమి, లేపాక్షి :

మండల పరిధిలోని గలిబి పల్లి గ్రామంలో టిడిపి మండల కన్వీనర్ అభిలాష్ అధ్యక్షతన రైతన్న మీకోసం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి శ్రీలత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను రైతులకు వివరించారు. ఏ ఏ పథకాలను ఏ విధంగా సద్వినియోగం చేసుకోవాలో వివరించారు. రైతులు వేసిన ప్రతి పంటకు ఈ కేవైసీ చేయించుకోవాలని సూచించారు. ఈ కేవైసీ చేయించుకున్న రైతులకు మాత్రమే ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయని పేర్కొన్నారు. ఇంత వరకు రైతులకు అందిన పథకాలపై ఆరా తీశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ ఆనంద్ కుమార్, హిందూపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ అశ్వర్థ రెడ్డి, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ ఆనంద్ కుమార్, టిడిపి నాయకులు శివశంకర్, నరసింహారెడ్డి, డిష్ మంజునాథ్, రైతు సేవ కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## వైకాపా అభివృద్ధికి కృషి చేయండి

### జిల్లా వైకాపా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్

ప్రజాభూమి,లేపాక్షి:



లేపాక్షి మండలంలో తెలుగు దేశం పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని ఎంపీపీ నాగర త్నమ్మ, వైకాపా నేత నారాయణ స్వామి, జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డిలకు జిల్లా వైకాపా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ సూచించారు. ఎంపీపీ నూతన గృహప్రవేశానికి ఉషశ్రీ చరణ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉషశ్రీ ఎంపీపీ కుటుంబ సభ్యులను సాధారంగా పలకరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, మండలంలో గత ఎన్నికల్లో వైకాపా అత్యధిక ఓట్లు సాధించిందన్నారు. రాబోయే ఎన్నికల్లో మరోసారి ఆధిక్యతను చాటాలన్నారు. వైకాపా నేతలు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారికి సూచించారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ నందిని , ఎంపీటీసీలు, జీకే ప్రభాకర్ , కొండూరు శ్వేత, కంచిసముద్రం ఆదినారాయణ, మాజీ సర్పంచ్ నాయనపల్లి తిప్పన్న, నాయకులు,ఎర్రబల్లి మంజునాథ్ రెడ్డి , శెట్టిపల్లి జగన్మోహన్ రెడ్డి , కనిశెట్టి పల్లి నరసింహారెడ్డి,నాగేపల్లి శంకర్ రెడ్డి, సిరివరం బాలు, గోపాల్ రెడ్డి, కోడిపల్లి లక్ష్మి నారాయణ రెడ్డి, ఎర్రపారెడ్డి, నరసింహ రెడ్డి, వడ్డిపల్లి శీనా,స్థానిక నాయకులు, క్రిష్టప్ప, మోహన్, తిప్పన్న, ఎస్ నరేష్, వెంకటేష్ , నాగరాజు, అంజి, రాము, అనిల్ కుమార్,అశోక్,శ్రీనివాసులు మంజు.తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో సరోగసి కమిటీ సమావేశం

ప్రజాభూమి, కడప సిటీ :



మంగళవారం కడప జిల్లా వైద్య,ఆరోగ్య అధికారి డాక్టర్ కె. నాగరాజు అధ్యక్షతన జిల్లా సరోగసీ కమిటీ సమావేశం నిర్వహించారు. సరోగసి కమిటీ సభ్యులు డాక్టర్ ఉమా మహేశ్వర్ కుమార్ డిఐఓ,జిల్లా పిసి,పిపిఎన్‌డిటి నోడల్ ఆఫీసర్ డాక్టర్ లక్ష్మీ షుశీల గైనకాలజిస్ట్, జిజిహెచ్ డాక్టర్ వంశీధర్ పీ డియాట్రిషియన్,జిజిహెచ్ డా క్టర్ ప్రమోద గైనకాలజిస్ట్, డె మో బృందం పాల్గొన్నారు. ఈ సమావేశంలోఎ.ఆర్.టి.చట్టం, సరోగసీ చట్టం నియమాలు, నియంత్రణ గురించి చర్చించారు.

# నిడదవోలు చరిత్ర చాటేలా డైమండ్ జూబ్లీ ఉత్సవాలు

- నిడదవోలు మున్సిపాలిటీ ఏర్పడి 60 ఏళ్లు పూర్తయిన సందర్భంగా నవంబర్ 26 నుండి 28 వరకు వేడుకల నిర్వహణ
- వేడుకలకు హాజరుకానున్న తూర్పుగోదావరి జిల్లా ఇంచార్జి మంత్రి నిమ్మల రామానాయుడు, మున్సిపల్ శాఖ మంత్రి పి.నారాయణ, స్థానిక ప్రజాప్రతినిధులు
- రూ. 131 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు
- నిడదవోలు అభివృద్ధిలో భాగస్వాములైన వారిని, నిడదవోలు ఖ్యాతిని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లిన పలువురికి ఘన సన్మానం
- మున్సిపాలిటీ ఏర్పడ్డప్పటినుండి నేటి వరకు పురపాలక సంఘంలో విధులు నిర్వర్తించిన ఛైర్మన్, కౌన్సిలర్లకు ఘన సత్కారం



ప్రజాభూమి ప్రతినిధి – నిడదవోలు

నిడదవోలు చరిత్ర చాటేలా డైమండ్ జూబ్లీ ఉత్సవాలు జరుగనున్నాయి. నిడదవోలు మున్సిపాలిటీ ఏర్పడి నవంబర్ 30 వ తేదీకి 60 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా పురపాలక సంఘం ఆధ్వర్యంలో, వివిధ సేవా సంఘాల సహకారంతో నవంబర్ 23 నుండి 28 వరకు వేడుకలు నిర్వహించనున్నారు. అదేవిధంగా నిడదవోలు నియోజకవర్గంలో గోదావరి జలాలు రప్పించే ప్రాజెక్టు, మాలకోడు చెరువు ఆధునికీకరణ, ప్రధాన రహదారులు తదితర రూ.131 కోట్ల అభివృద్ధి పనులకు సంబంధించిన శిలాఫలకాలు ఆవిష్కరించనున్నారు. ఈ సందర్భంగా నిడదవోలు అభివృద్ధిలో భాగస్వాములైన వారిని, నిడదవోలు ఖ్యాతిని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లిన పలువురిని ఘనంగా సన్మానించనున్నారు. మున్సిపాలిటీ ఏర్పడ్డప్పటినుండి నేటి వరకు పురపాలక సంఘంలో విధులు నిర్వర్తించిన ఛైర్మన్లు, కౌన్సిలర్లను ఘనంగా సత్కరించనున్నారు. డైమండ్ జూబ్లీ వేడుకల్లో భాగంగా ఐ లవ్ నిడదవోలు సెంటర్ దగ్గర ప్రతిరోజు సాయంత్రం 5 నుండి 10 వరకు ఫుడ్ ఫెస్టివల్, ఫ్లవర్ షో, విద్యార్థులకు డ్యాన్స్, క్విజ్, డ్రాయింగ్ కాంపిటీషన్స్, జానపద కళల ప్రదర్శన తదితర వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. సాంస్కృతిక శాఖ సంచాలకులు రేగుళ్ల మల్లిఖార్జున రావు గారు రచించిన నిడదవోలు చరిత్రకు సంబంధించిన పుస్తకం అతిథుల చేతుల మీదుగా ఆవిష్కరించనున్నారు. ఈ సందర్భంగా నిడదవోలు పట్టణంలో ప్రధాన కూడళ్లు, చారిత్రాత్మకమైన ల్యాండ్ మార్క్‌లు, టెంపుల్స్, బ్రిడ్జిలు, ఫ్లై ఓవర్లు, వీధులను అందంగా అలంకరించి ముఖ్య అతిథులకు ఘన స్వాగతం పలకనున్నారు. ప్రధానంగా నిడదవోలు పట్టణంలో 5 ప్రవేశ ద్వారాలు ఏర్పాటు చేసి కడియం నర్సరీల నుండి తెప్పించిన పూలతో ఫ్లవర్ షోలు ఏర్పాటు చేయడంతోపాటు పర్యావరణం, ఉద్యానవనంపై అవగాహన కల్పించి ప్రోత్సహించనున్నారు. నవంబర్ 26న మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ, నవంబర్ 27న జిల్లా ఇన్‌చార్జి మంత్రి నిమ్మల రామానాయుడు వేడుకలకు హాజరుకానున్నారు. ఈ సందర్భంగా వారికి దాదాపు 150 మంది కళాకారులతో ఘనస్వాగతం పలకనున్నారు. నవంబర్ 26న మంత్రి కందుల దుర్గేష్ చేతుల మీదుగా పలు ప్రారంభోత్సవాలతో పాటు ప్రజలను ఉద్దేశించి ప్రసంగం ఉండనుంది. నిడదవోలు ప్రస్థానాన్ని, ప్రాశస్త్యాన్ని, గత వైభవాన్ని, కూటమి ప్రభుత్వం వచ్చినానంతరం నిడదవోలులో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై మాట్లాడనున్నారు. భవిష్యత్తులో నిడదవోలును ఏ రకంగా తీర్చిదిద్దాలో రూపొందించుకున్న సమగ్రమైన ప్రణాళికను వెల్లడించనున్నారు. నిడదవోలు డైమండ్ జూబ్లీ వేడుకల్లో భాగంగా ఇప్పటికే 16 నవంబర్ న 5కే రన్ అండ్ వాక్ నిర్వహించాం. అద్భుతమైన స్పందన వచ్చింది. దాదాపు 4000 మంది 5కే రన్ అండ్ వాక్‌లో పాల్గొన్నారు. అనంతరం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో స్థానికంగా చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు నిడదవోలు చరిత్ర గురించి వ్యాసరచన, ఉపన్యాస, డ్రాయింగ్, చెస్, క్యారమ్స్, ముగ్గుల, పాటల, డాన్స్ పోటీలు నిర్వహించారు. 24 నవంబర్ న బాయ్స్ హైస్కూల్ లో కబడ్డీ పోటీలు నిర్వహించారు. నిడదవోలు డైమండ్ జూబ్లీ వేడుకల్లో ప్రజలు భారీ ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని స్థానిక పురపాలక సంఘం పిలుపునిచ్చింది.

## రైతే దేశానికి రారాజు రైతన్న కోసం అండగా కూటమి ప్రభుత్వం

### ప్రకృతి వ్యవసాయం అలవాటు చేసుకోవాలి : డా చప్పిడి



ప్రజాభూమి ప్రతినిధి – రామచంద్రపురం

రైతు దేశానికి రారాజు అని కూటమి ప్రభుత్వం రైతులకు ఎపుడు అండగా ఉంటుందనిప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం అలవాటు చేసుకోవాలనిరాష్ట్ర శెట్టి బలిజ వెల్ఫేర్, డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ డా చప్పిడి వెంకటేశ్వర రావు అన్నారు రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా ఈరోజు కరప మండలం కొరి పెల్ల జెడ్. భావారం గ్రామాల్లో వ్యవసాయాధికారి సత్య మరియు సిబ్బంది తో కలిసి ఇంటింటి కి వెళ్లి రైతులకు ప్రభుత్వం చేపట్టిన కారక్రమాలు వివరించటం జరిగింది ఈ సందర్భంగా రైతులు కూటమి ప్రభుత్వ పని తీరు పై హర్షం వ్యక్తం చేశారు.డా చప్పిడి మాట్లాడుతూ ఆవు మూత్రం పేడ,పుల్లటిమజ్జిగ, శనగపిండి మొదలైన వస్తువుల తో ప్రకృతి ఎరువులు వాడ వచ్చని ఇలా చేయటం వలన ఆరోగ్యం బావుంటుంది అని వ్యవసాయ అధికారులను సంప్రదించాలని కోరారు. కార్యక్రమం లో కరప మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు దేవు వెంకన్న మహిళా అధ్యక్షులు కోన వెంకట లక్ష్మి గుబ్బల భాస్కర్ రావు వ్యవసాయ సిబ్బంది సతీష్ అంబేద్కర్ జనసేన టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు

## లింగ సమానత్వంపై అవగాహన సదస్సు



ప్రజాభూమి ప్రతినిధి – కాట్రేనికోన

పిల్లల విషయంలో సమానత్వం చూపాలని, ఆడ మగ విచక్షణ చూపరాదని ఎంపీడీవో ఎస్ వెంకటాచలం మహిళలకు సూచించారు. మంగళవారం ఐకెపి వెలుగు కార్యాలయం జెండర్ సమానత్వం పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. పుట్టినప్పటి నుండి పెద్ద అయ్యే వరకూ అన్ని విషయాల్లోనూ పిల్లలను సమానంగా చూడాలని ఏ విధమైన వివక్ష చూపవాదని తెలియజేశారు అనంతరం గోడ పత్రిక ను ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో భాగంగా స్త్రీ సమానత్వం, మహిళల రక్షణపై ఐసిడిఎస్ సూపర్‌వైజర్స్ తులసి, రమణి మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమము లో వెలుగు ఏ పి ఓ శ్రీనివాస్ రాజు, సిబ్బంది మహిళలు హాజరు కావటం జరిగింది

### మర్రివీడులో మండల వ్యవసాయ శాఖ అధికారి

## ఉద్యాన వన శాఖాధికారి ఆధ్వర్యంలో రైతన్న మీకోసం



ప్రజాభూమి ప్రతినిధి – ఏలేశ్వరం

ఏలేశ్వరం మండలం మర్రివీడు గ్రామంలో మండల వ్యవసాయ అధికారి ఏ వి.రాజేష్, మండల ఉద్యానవన శాఖ అధికారి కె.దివ్య శ్రీ ఆధ్వర్యంలో రైతన్నా మీకోసం వారోత్సవాలు మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల అధ్యక్షులు గొల్లపల్లి నరసింహమూర్తి హాజరైయ్యారు. గ్రామ నాయకులతో కలిసి గ్రామ రైతుల ఇంటి వద్దకు వెళ్లి ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు రైతులను రాబోయే ఐదు సంవత్సరాలలో రైతునే రాజుగా చేయడానికి సంకల్పం చేసుకున్నారని దానిలో భాగంగా ఐదు ప్రధాన అంశాలను గూర్చి ఈ రైతన్న మీకోసం కార్యక్రమం ద్వారా రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్,ఫుడ్ ప్రోసెసింగ్,ప్రభుత్వం నుంచి మద్దతు వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. వ్యవసాయ అనుబంధ రంగాల ద్వారా రైతులకు సబ్సిడీపై విత్తనాలు, యంత్ర పరికరాలు, డ్రోన్స్, సూక్ష్మ నీటి పారుదలకు సంబంధించి డ్రిప్, స్ప్రింకర్ పైపులను అందజేయడం జరుగుతుందన్నారు. అలాగే రైతుల కోసం ఏపీ ఎయిమ్స్ రైతు యాప్ ను రైతులకు అందుబాటులో ఉంచడం జరిగిందని రైతులు ఈ యాప్ నందు రిజిస్ట్రేషన్ అవ్వడం ద్వారా ప్రస్తుత వాతావరణ పరిస్థితి, మార్కెట్ కి సంబంధించిన ధరలు,ముందస్తు చీడపీడల పరిస్థితి, పంటనమోదు వివరాలు, పంట నష్టం వివరాలు రియల్ టైంలో తెలుసుకోవచ్చన్నారు. ఇతర వ్యవసాయ ఆధారిత వీడియోలు వీక్షించవచ్చని తెలిపారు.ప్రకృతి వ్యవసాయం వైపు రైతులు దృష్టి పెట్టాలని తద్వారా తమ పంటలకు నాణ్యమైన దిగుబడితో పాటుగా ఇంటర్నేషనల్ స్థాయి గుర్తింపు రావడంతో ఆర్థికంగా మరింత బలపడవచ్చని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలోఎంపిడిఓ రవికుమార్ వర్మ పంచాయతీ కార్యదర్శి వెంకటరమణ నిఖిల్ టిడిపి నాయకులు నీలి సత్యనారాయణ,బుచ్చి అప్పలరాజు,సిరిపురపు శ్రీను, గ్రామ కూటమి నాయకులు, వ్యవసాయ, ఉద్యానవన శాఖ సిబ్బంది, అధిక సంఖ్యలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పెనుమల్లలో అక్రమ ఉప్పునీటి ఆక్వా చెరువులు తొలగించాలి

### జిల్లా గ్రీవెన్స్‌లో కలెక్టర్‌కు ఫిర్యాదు

ప్రజాభూమిప్రతినిధి – కాట్రేనికోన

మండలంలోని పెనుమల్ల గ్రామంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఉప్పునీటి ఆక్వా రొయ్యలు సాగు చేస్తున్న వారిపై చర్య తీసుకుని కొబ్బరి తోటలను కాపాడాలని స్థానిక రైతులు కొండేటి సత్యనారాయణ, ధనలక్ష్మి, రేలంగి వరలక్ష్మి, జాను శ్యామలాదేవి తదితరులు కోనసీమ జిల్లా కలెక్టర్ గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేశారు. కొబ్బరి తోటలు, నివాస గృహాలను ఆనుకుని ప్రభుత్వ శాఖల అనుమతులు లేకుండా 10 నుంచి 15 ఎకరాలలో అక్రమ ఉప్పునీటి ఆక్వా సాగు చేయడం వలన తాము తీవ్రంగా నష్టపోతున్నామని, ఉప్పు నీరు కాలుష్యంతో అనారోగ్యం బారిన పడుతున్నామని వారు వాపోయారు. ఒక్కో రైతుకు10 నుండి40 కొబ్బరిచెట్లు ఉప్పునీటి ప్రభావంతో చనిపోయాయని, తాగునీరు అసౌకర్యంతో తీవ్ర ఇక్కట్లు పడుతున్నామన్నారు. పక్కనే ఉన్న దేవస్థానంకు చెందిన భూములు కూడా పండక పోవడంతో ఆదాయం లేక గుడిలో దీపం పెట్టే పరిస్థితి కూడా లేదన్నారు. ఉప్పు నీటి ఆక్వా చెరువులు వల్ల భూగర్భ జలాలు ఉప్పుగా మారిపోయాయని ఆందోళన చెందారు. స్థానిక రైతులు వంగా మల్లికార్జునరావు, కొండేటి సత్యనారాయణ, మురుకూరి ప్రసాద్, కట్ట వేణుగోపాల్ తదితరులు 15 ఎకరాల వరకు కొబ్బరి తోటలను ఆనుకుని ఉప్పునీటి చెరువులను అక్రమంగా తవ్వేసారని, వారిపై వెంటనే చర్య తీసుకోవాలని ఆ ఫిర్యాదులో బాధిత రైతులు కోరారు. జిల్లా గ్రీవెన్స్‌లో పలు ఫిర్యాదు చేసినా స్థానిక రెవెన్యూ మత్స్యశాఖ అధికారులు మొక్కుబడిగా విచారణ చేసి ఏ చర్య తీసుకోవడం లేదని రైతుల ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు, ప్రభుత్వ జీవోలు ప్రకారం వెంటనే అక్రమ ఉప్పునీటి చెరువులను తొలగించాలని వారు ఆ ఫిర్యాదులో కలెక్టర్ ను కోరారు.

## కూటమి ప్రభుత్వంలో గ్రామాల్లో సమగ్రాభివృద్ధి

### ఎమ్మెల్యే బండారు సత్యానందరావు



ప్రజా భూమి ప్రతినిధి – కొత్తపేట

కొత్తపేట – కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక పల్లెల్లో అభివృద్ధి పనులు పరుగులు పెడుతున్నాయని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. మంగళవారం కొత్తపేట మండలం ఏనుగు మహల్ వద్ద ఎంపీ హరీష్‌మాధుర్, రాష్ట్ర బీసీ కోపరేటివ్ ఫైనాన్స్ కార్పోరేషన్ ఛైర్మన్ రెడ్డి అనంతకుమారి, కొత్తపేట జనసేన ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్, ఆకుల రామకృష్ణలతో కల్సి పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన, ప్రారంభోత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. ముందుగా మాజీ జెడ్పీటీసీ సభ్యులు ధరణాల రామకృష్ణ ఏర్పాటు చేసిన తెలుగుదేశం జెండా స్థూపాన్ని ప్రారంభించారు. రూ.3కోట్లతో నిర్మించనున్న విద్యుత్ సబ్ స్టేషన్‌కు భూమిపూజ చేశారు. అనంతరం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకము నిధులు రూ.23.94 లక్షలతో నిర్మించిన అగ్రికల్చర్ ప్రొడక్ట్స్ స్టోరేజ్ భవనం, మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం రూ.17.50 లక్షలు, హెల్త్ డిపార్ట్మెంట్ నిధులు 4.30 లక్షలతో నిర్మించిన భారత నిర్మాణ సేవాకేంద్రం(హెల్త్ క్లినిక్), రూ. 7 లక్షలతో నిర్మించిన బండారు సత్యానందరావు స్నానాలరేవు,రూ. 9.80 లక్షలతో నిర్మించిన సి.సి.రోడ్డు, రూ.10 లక్షలతో నిర్మించిన డ్రెయిన్, రూ.13 లక్షల తో బి.సి. కాలనీలో నిర్మించిన డ్రెయిన్ యస్. సి.పేటలో రూ.4లక్షలతో నిర్మించిన గ్రావెల్ రోడ్డు, రూ.4 లక్షలతో సచివాలయం నుండి ఏటిగట్టు వరకు నిర్మించిన గ్రావెల్ రోడ్డు , ఏనుగుమహల్ వద్ద రూ.7లక్షలతో నిర్మించిన స్నానాలరేవు, రూ. 15లక్షలతో నిర్మించిన అక్షరచిల్డ్రన్‌పార్క్‌ను ఆయన ప్రారంభించారు.

## కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి సంస్థాగత నిర్మాణ కార్యక్రమం

### ఏఐసిసి పరిశీలకులు ఆల్ ఇండియా కిసాన్ కాంగ్రెస్ వైస్ ఛైర్మన్ అఖిలేష్ శుక్లా



ప్రజాభూమి ప్రతినిధి – రామచంద్రపురం

ఏఐసిసి నూతన ఆలోచనలకు అనుగుణంగా ప్రజాస్వామ్య బద్ధంగా దేశ వ్యాప్తంగా వున్న అన్ని జిల్లాలకు జిల్లాకాంగ్రెస్ పార్టీ అధ్యక్షున్ని ఎం పిక చేసే ప్రక్రియ మొదలు పెట్టినట్లు ఏఐసిసి పరిశీలకులు ఆల్ ఇండియా కిసాన్ కాంగ్రెస్ వైస్ ఛైర్మన్ అఖిలేష్ శుక్లా తెలిపారు . ఈ మేరకు మంగళవారం రామచంద్రపురంలో నియోజకవర్గ ఇంచార్జీ కోట శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుచ్చిరాజు కల్యాణ మండపంవద్ద జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో జరిగిన డిసిసి అధ్యక్ష ఎన్నిక ప్రక్రియ కన్నా మరింత ప్రజాస్వామ్యబద్ధంగా ప్రతి కార్యకర్త అభిప్రాయాన్ని లోతుగా తెలుసుకునే ప్రక్రియలో భాగంగా పూర్తిగా ఏఐసీసీ పర్యవేక్షణలో డిసిసి అధ్యక్షులను నియమించాలని పార్టీ అధిష్టానం పిలుపుమేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన తెలి పారు. విలేకరుల సమావేశం అనంతరం జరిగిన సంస్థాగత నిర్మా ణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాజకీయలలో కోనసీమ జిల్లా కు ఒక ప్రత్యేకత వుందని అన్నారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలహీనం కాదని ఇక్కడకు వచ్చిన కార్యకర్తలను చూస్తే అది అర్థం అవుతుంది అని అన్నారు. కార్యకర్తలు అందరితో వన్ టు వన్ మాట్లాడి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తగిన సూచనలు, సలహాలను అభిప్రా యాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కామన ప్రభాకరరావు, పి సి సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లిపూడి రాంబాబు, పి సి సి అబ్జర్వేర్ అరిగెల అరుణ కుమారి, చైతన్య రెడ్డి, కొత్తూరి శ్రీనివాస్ , అమలాపురం పార్ల మెంట్ ఇంచార్జీ జంగా గౌతం, జిల్లా శెట్టి బలిజ సంఘం అధ్యక్షులు పెంకే విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## 30న అబ్దుల్ కలాం స్కూల్ నవోదయ మోడల్ పరీక్ష



ప్రజాభూమిప్రతినిధి – వి.ఆర్.పురం

చింతూరు డివిజన్ పరిధి నవోదయ మోడల్ పరీక్ష ను విఆర్ పురం అబ్దుల్ కలాం స్కూల్ లో ఈనెల 30వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటలకు నిర్వహించబడునని, స్కూల్ కరస్పాండెంట్ యం. డి. సాదత్ ఒక ప్రకటనలో తెలిపారు. చింతూరు డివిజన్ పరిధిలో నవోదయ మోడల్ పరీక్ష నిర్వహించబడుననీ, డిసెంబర్ 13 న జరిగే నవోదయ ప్రవేశ పరీక్ష వ్రాయు విద్యార్థులకు పరీక్ష విధానం అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ఈ పరీక్ష నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. పరీక్ష వ్రాయడానికి ఆశక్తి కలవారు 29-11-2025 శనివారం ఉదయం 10 గం:ల లోపు తమ పేర్లను అబ్దుల్ కలాం స్కూల్, వి.ఆర్.పురం నందు నేరుగా కాని, ఫోన్ ద్వారా( 7095313079) కానీ నమోదు చేసుకోవాలని, సకాలంలో పేర్లు నమోదు చేసుకున్న వారికి మాత్రమే పరీక్ష నిర్వహించ బడుతుందని తెలిపారు.

## భవన నిర్మాణాలకు అనుమతి తప్పనిసరి

### – కమిషనర్ రాహుల్ మీనా



ప్రజా భూమి ప్రతినిధి – రాజమహేంద్రవరం

నగరంలో జరిగే నిర్మాణాలకు నగరపాలక సంస్థ నుంచి అనుమతి తప్పనిసరి అని కమిషనర్ రాహుల్ మీనా స్పష్టం చేశారు. మంగళవారం ఉదయం సీతంపేట, గాదాలమ్మ నగర్ పరిసర ప్రాంతాలలో ఆయన పర్యటించారు. స్థానికంగా నిర్మిస్తున్న నూతన భవనాలకు సంబంధించిన పట్టణ ప్రణాళిక విభాగం అనుమతులను తనిఖీ చేశారు. వివిధ భవనాలకు సంబంధించి అసెస్మెంట్ డిమాండ్లతో భవనాల కొలతలను పరిశీలించారు. బహుళ అంతస్తు భవనాలు నిర్దేశిత ప్లాన్ ప్రకారం నిర్మిస్తేనే ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ జారీ చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా కమిషనర్ స్పష్టం చేశారు. అనంతరం టౌన్ ప్లానింగ్ సిబ్బందితో మాట్లాడుతూ.. ప్లాన్‌కి విరుద్ధంగా నిర్మాణం జరిగే వాటికి నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. ఆయన వెంట డిప్యూటీ సిటీ ప్లానర్లు నాయుడు, పి.శ్రీనివాస్, ఇతర టౌన్ ప్లానింగ్ సిబ్బంది ఉన్నారు.

## ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీకి సన్నద్ధం



ప్రజాభూమి ప్రతినిధి – కొత్తపేట

ఆలమూరు – డా బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా , కొత్తపేట నియోజక వర్గం, ఆలమూరు మండలంలోని 18 గ్రామ పంచాయతీలలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజిఎన్ఆర్ఈజీఎస్) కింద నిర్వహించిన పనులపై పారదర్శకతను పెంచేందుకు 18వ విడత సామాజిక తనిఖీ నిర్వహణకు అధికారులు సన్నద్ధమవుతున్నారు. ఈ తనిఖీకి సంబంధించిన సమన్వయ సమావేశం మంగళవారం ఆలమూరు మండల ప్రజాపరిషత్ కార్యాలయం నందు జరిగింది. మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎంపీడీఓ ఎ రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో గత ఆర్థిక సంవత్సరం (01.04.2024 నుండి 31.03.2025) వరకు 18 గ్రామ పంచాయతీల్లో జరిగిన పనుల రికార్డుల పరిశీలన. సామాజిక తనిఖీ బృందాలకు (ఎస్ఆర్పి లు) పూర్తి సహకారం అందించడం, పత్రాలన్నీ సిద్ధం చేసి, తనిఖీ ప్రక్రియను నిర్ణీత సమయంలో పూర్తి చేయడంపై ప్రధానంగా చర్చించారు. ఈ సమావేశంలో సోషల్ ఆడిట్ ఎస్ఆర్పిలు, 18 పంచాయితీల కార్యదర్శులు, యానిమల్ హస్బెండరీ సిబ్బంది, ఇంజనీరింగ్ అసిస్టెంట్స్, ఉపాధి హామీ పథకం సిబ్బంది పాల్గొన్నారు. తనిఖీని పారదర్శకంగా, ఎటువంటి లోటుపాట్లు లేకుండా విజయవంతం చేయాలని ఎంపీడీఓ ఎ రాజు సంబంధిత సిబ్బందికి ఆదేశించారు.

## ఘనంగా సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణం



ప్రజాభూమి ప్రతినిధి – తాళ్లపూడి

సుబ్రహ్మణ్యేశ్వర షష్ఠి సంధర్బంగా తాళ్లపూడి మండలం ప్రక్కిలంకలో గల శ్రీ అన్నపూర్ణ సహిత విశ్వేశ్వర స్వామి ఆలయం ప్రాంగణం లో వేడుకలు చేపట్టారు. శ్రీ వల్లి, దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కల్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మహిళా భక్తులు సైతం హాజరయ్యారు. యండపల్లి సాయి, పానంగిపల్లి పవన్ దంపతులు కల్యాణం పీటలపై కూర్చున్నారు. ఎం డోమెంట్ నామా సూర్య ప్రకాష్ పాల్గొన్నారు.

ప్రజాభూమి



బుధవారం 26, నవంబర్ 2025

# క్రీడలు మానసిక ఆరోగ్యంతో పాటు చదువు పట్ల ఏకాగ్రత దోహదపడతాయి

**- క్రీడాకారులకు బహుమతి ప్రదానోత్సవం**



**ప్రజా భూమి ప్రతినిధి - రాజమహేంద్రవరం** క్రీడలు మానసిక ఆరోగ్యంతో పాటు చదువు పట్ల ఏకాగ్రత దోహదపడతాయని డైరెక్టర్ స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ పేరం రవీంద్ర నాథ్ పేర్కొన్నారు. గత మూడు రోజులుగా తూర్పుగోదావరి జిల్లా విద్యాశాఖ వారి ఆధ్వర్యంలో డీఈవో కె.వాసుదేవరావు అధ్యక్షతన జరుగుతున్నటువంటి స్కూల్ గేమ్స్ ఆంధ్ర ప్రదేశ్ అండర్14,17,19 బాలురు కరాటే అంతర జిల్లాల పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు మంగళవారం బహుమతి ప్రధా నం జరిగింది. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ పేరం రవీంద్ర నాథ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయనతోపాటు రోటరీ క్లబ్ ఆఫ్ రాజ వారు వారిలో రొటేరియన్ వెంకన్న బాబు, ప్రెసిడెంట్,రఘునాథ్, సెక్రటరీ,తీగల రాజా, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్.కె డేవిడ్ ఇబ్రహీం, ట్రెజరర్, ప్రసాద్, జాయింట్ సెక్రటరీ వి. నాగరాజు, పాల్గొన్నారు .ఈ సందర్భంగా పేరం రవీంద్ర మాట్లాడుతూ విద్యార్థులందరూ విద్య తో పాటు క్రీడల్లో కూడా ఉత్తీర్ణులు కావాలన్నారు. క్రీడల ద్వారా మానసిక ఆరోగ్యంతో పాటు చదువు పట్ల ఏకాగ్రత తోడ్పడుతుందన్నారు. క్రీడాకారులు ఉద్దేశించి మీరు కష్టపడి ఆడండి మీ వెనక మేము ఉంటామని హామీ ఇచ్చారు. విన్నర్స్ కు మేనేజింగ్ డైరెక్టర్ అక్షిత, శ్రీ ఆగ్రో ఫుడ్ ప్రైవేట్ లిమిటెడ్ వారు ఈ పోటీలకు మెడల్స్ ఇవ్వడం జరిగినది. అలాగే రోటరీ క్లబ్ రాజమహేంద్రవరం ఐకాన్స్ వారు ఈ టోర్నమెంట్ కి ఇచ్చినటువంటి టి షర్ట్ ల ను టెక్నికల్ ఆఫీసర్స్ కి, వ్యాయామ ఉపాధ్యాయులకి ఇవ్వడం జరిగింది వీటిని రోటరీ క్లబ్ ఆఫ్ రాజమహేంద్రవరం ఐకాన్స్ వారు స్పాన్సర్ చేయడం జరిగిందని తూర్పుగోదావరి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ ప్రసాదరావు తెలిపారు. ఆ తర్వాత వివిధ విభాగాల్లో గెలుపొందిన క్రీడాకారులకు మెడల్స్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి స్కూల్ గేమ్స్ తూర్పుగోదావరి జిల్లా సెక్రటరీ (అడ్మిన్) భువనేశ్వరి అలాగే వ్యాయామ ఉపాధ్యాయ సంఘం ప్రెసిడెంట్ నాగరాజు, సెక్రటరీ ఎస్ వీరబాబు, ట్రెజరర్ జయకుమార్, గౌరవ ప్రెసిడెంట్ సిహెచ్ రాజశేఖర్, ఇతర వ్యాయామ ఉపాధ్యాయులు అలాగే ఈ మీట్ కి అబ్జర్వర్ లు గా వచ్చినటువంటి శ్రీనివాస్, రేణుక కూడా పాల్గొన్నారు. తదనంతరం మంగళవారం సాయంత్రం బాలికల అంతర్ జిల్లాల కరాటే పోటీలు ప్రారంభమైనవి.

# రాష్ట్రంలోని పత్తి రైతులకు పూర్తి భరోసా

- సీసీఐ నిబంధనల సడలింపులపై కేంద్రంతో చర్చలు వేగవంతం
- పేరేచెర్ల, సత్తెనపల్లి సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాలను పరిశీలించి, రైతుల సమస్యలు తెలుసుకున్న మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

**ప్రజాభూమి ప్రతినిధి-గుంటూరు**



రాష్ట్రంలోని పత్తి రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు గారు హామీ ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా పత్తి రైతులకు ఎదురవుతున్న ఇబ్బందులను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు వ్యవసాయ శాఖ మంత్రి మంగళవారం పేరేచెర్ల, సత్తెనపల్లి లోని సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాలను స్వయంగా సందర్శించి, రైతుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. పత్తి తేమశాతం నమోదుతో పాటు, కొనుగోలు విధానం, యాప్ సమస్యలపై వివరంగా పరిశీలించారు. రైతులతో ముఖా ముఖిగా మాట్లాడి వారి సమస్యలను తెలుసు కొని కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి పరిష్కారం చేస్తామని రైతులకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దు. ప్రతి కిలో పత్తి కొనుగోలు అయ్యేలా ప్రభుత్వం పూర్తి బాధ్యత తీసుకుంటుంది అని స్పష్టం చేశారు. ఈ సంవత్సరం పత్తి రైతులకు పలు కష్టాలు వర్షాలు, దిగుబడి తగ్గడం, సీసీఐ కఠిన నిబంధనలు రూపంలో వచ్చాయని తెలిపారు. ఈ సంవత్సరం రాష్ట్రంలో 5 లక్షల 40 వేల ఎకరాల్లో పత్తి సాగు జరిగింది. దాదాపు 8 లక్షల క్వింటాళ్ల ఉత్పత్తి వచ్చే అవకాశం ఉన్నప్పటికీ అకస్మాత్తుగా కురిసిన వర్షాల వల్ల పత్తి నాణ్యత దెబ్బతింది. దిగుబడి తగ్గిన రైతులకు పైగా సీసీఐ అనేక కఠిన నిబంధనలు పెట్టడం వల్ల తీవ్ర ఇబ్బందులు పెరిగాయి. ముఖ్యంగా కొత్తగా అమలు చేస్తున్న గ్రేడింగ్ విధానం రైతులకు పెద్ద భారమవుతోంది. పంటే నష్టపోయింది దానిపై ఇంకా నిబంధనలు పెట్టడం సరైంది కాదు. రైతులకు అన్యాయం జరగకుండా అన్ని నియమాలను పునఃసమీక్షించాలని కొద్ది రోజుల క్రితమే కేంద్రాన్ని కోరామని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.

**కేంద్ర ప్రభుత్వంతో చర్చలు, డిసెంబర్ 1 నుండి అదనపు కొనుగోలు కేంద్రాలు**

కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుకి మంత్రి అచ్చెన్నాయుడు ఫోన్ లో రైతులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి పూర్తిగా వివరించారు. కేంద్ర టెక్స్టైల్స్ మంత్రి, సీసీఐ చైర్మన్, ఎండీతో నేరుగా మాట్లాడి పత్తి కొనుగోలు నిబంధనల సడలింపులు చేయాలని కోరినట్టు వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా కేంద్రమంత్రి స్థాయిలో మాట్లాడి, ఒకసారి ప్రభుత్వం ఎంఎస్పీ ప్రకటించిన తర్వాత రైతుకు కొత్త నిబంధనలు పెట్టే అవకాశం ఉండకూడదు అంటూ స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినట్టు తెలిపారు. ప్రస్తుతం ఉన్న మిల్లులతో పాటు అదనంగా మరిన్ని మిల్లులు తక్షణం ఓపెన్ చేయండి అని సీసీఐ ఎండీకి కేంద్ర మంత్రి రామ్మోహన్ కోరడంతో కొనుగోలు వేగవంతానికి కేంద్రం అనుమతి ఇచ్చిందని, ప్రతిస్పందనగా సీసీఐ ఎండీ నుంచి డిసెంబర్ 1 నుంచి అన్ని మిల్లులు పూర్తిగా ఓపెన్ చేస్తాం అన్న హామీ ఇచ్చటినట్లు తెలిపారు. పేరేచెర్ల సెంటర్‌లో ఒక మిల్ అదనంగా, సత్తెనపల్లిలో అన్ని మిల్లులు పూర్తిగా ఓపెన్ కానున్నాయని వెల్లడించారు. ఈ సంవత్సరం తడిసిన పత్తి కారణంగా తేమ శాతం పెరగడంతో, 12% నుండి 18% వరకు తేమ ఉన్న పత్తిని కూడా సీసీఐ కొనుగోలు చేసేలా చర్యలు తీసుకుంటామని, రైతులు ఆందోళన పడాల్సిన అవసరం లేదు, ప్రతి రైతుకి న్యాయం జరుగుతుందనే పూర్తి హామీ ఇచ్చారు. పత్తి విక్రయం కోసం ఎవరూ ఇబ్బంది పడకుండా అన్ని శాఖలతో సమన్వయం చేస్తున్నారు. రైతులు కూడా నాణ్యమైన పంటలు పండించాలి, డిమాండ్ ఉన్న పంటల వైపు ముందుగా ప్రణాళికతో వెళ్లాలి అని సూచించారు.

**రైతుల అభివృద్ధే లక్ష్యం... జగన్ పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నాడు**

బడ్జెట్ లో మద్ధతు ధరల కోసం 300 కోట్లు కేటాయించామని, కానీ కూటమి ప్రభుత్వం ఏర్పడిన 16 నెలల్లో 1000 కోట్ల మద్దతు ధరల కోసం ఖర్చు చేసామని విషయాన్ని పులివెందుల ఎమ్మెల్యే జగన్ గుర్తుపెట్టుకోవాలని అన్నారు. ఇప్పటికైనా జగన్ పోలిటికల్ డ్రామాలు ఆపాలని హితవు పలికారు. జగన్ చేసే పిచ్చి పనులకు, మాట్లాడే పిచ్చి మాటలను రాష్ట్ర ప్రజలు నమ్మరని, ఆయన దుకాణం సర్దే టైం దగ్గర పడిందని ఎద్దేవా చేశారు. గతంలో రైతులకు మద్ధతుగా కోకో, మామిడి,పొగాకు,ఉల్లి, టమోటా, పంటలకు మద్ధతు ధరను అందించి రైతన్నలను ఆదుకున్నామన్న విషయాన్ని జగన్ పదే పదే గుర్తుపెట్టుకోవాలని సూచించారు. కూటమి ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తోంది. అరటి, మొక్కజొన్న, పత్తి రైతులందరికీ ప్రభుత్వం అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాలలో నరసరావుపేట ఎంపీ శ్రీ కృష్ణదేవరాయలు, తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్, సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ, మాజీ ఎమ్మెల్యే కొమ్మలపాటి శ్రీధర్, మక్కిన మల్లికార్జున రావు , మార్కెటింగ్ డైరెక్టర్ విజయ సునీత, మార్కెట్ కమిటీ అధ్యక్షులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు.

## వైద్యం ఒకరికి.... ప్రిస్క్రిప్షన్‌లో మరొక పేరు

**ప్రజా భూమి ప్రతినిధి - రాజమహేంద్రవరం రూరల్**



ప్రభుత్వ ఆసుపత్రిలో దామిశెట్టి రత్నకుమారి పేరుకు బదులుగా వేరొకరి పేరుతో వైద్య పరీక్షలు, ఎక్సరే మరియు మందులు వ్రాసారని బాధిత మహిళ భర్త నాగరాజు ఆరోపించారు. మండల కేంద్రం కడియం ప్రభుత్వాసుపత్రిలో వైద్య పరీక్షలు నిమిత్తం ఆసుపత్రికి దామిశెట్టి రత్నకుమారి వెళ్లారని ఆమె భర్త నాగరాజు తెలిపారు. అయితే సిబ్బంది నిర్లక్ష్యంతో తమ భార్య మెడికల్ ప్రిస్క్రిప్షన్ నమోదు చేయమంటే మరొకరి పేరుతో చేయించారని ఆయన ఆరోపించారు. ఎక్స్ రే మరియు రక్త పరీక్ష వివరాలు, మందులు కూడా వేరొకరి పేరు రాశారని, అదే విషయమే సిబ్బందిని నిలదీయగా వైద్యులు మరియు సిబ్బంది నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఒకరికి బదులు వేరొకరికి వైద్యం జరిగితే బాధ్యులు ఎవరని ఆయన నిలదీశాడు. నిర్లక్ష్యానికి కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలంటూ మండల తాసిల్దార్ కు ఫిర్యాదు చేసినట్టు నాగరాజు తెలిపారు. తాసిల్దార్ వివరణ అడగగా నాగరాజు ఇచ్చిన ఫిర్యాదు సంబంధిత ఆరోగ్య శాఖ అధికారులకు వాస్తవాలు తెలపాలని సిఫార్సు చేసినట్టు ఆయన తెలిపారు. ఇదే విషయమై ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ మాధురిని వివరణ అడగగా. రత్నకుమారి అక్టోబర్ నెలలో ఆసుపత్రి నందు జాయిన్ అయిన సమయములో ఆధార్ లింక్డ్ ఫోన్ నెంబర్ తో ఓపీ జనరేట్ చేసి వైద్యం చేయడం జరిగినదన్నారు. మంగళవారం ఓపి జనరేషన్ సమయంలో పేషెంట్స్ ఇచ్చిన మొబైల్ నెంబర్ వేరొకరి ఆధార్ లింకు చేయడం కారణంగా వేరే వారి పేరు మీదగా ఓపీ జనరేట్ చెయ్యడం జరిగిందన్నారు. అయితే సెక్యూరిటీ గార్డ్ నిరక్ష రాస్యత కారణంగా ఓపీ కౌంటర్ నందు కనుకోమని వారికి చెప్పారని ఆమె తెలిపారు. రత్నకుమారి పేరును ఓపీ కౌంటర్ నందు సరిచేసుకోకపోవగా ఓపీ తప్పు గా ఇచ్చియున్నారనీ అభియోగం చేస్తున్నారన్నారు. . ఓపీకి సంబంధించిన వివరాలు ఏ.బి.హెచ్.ఎ మరియు ఆరోగ్యశ్రీ అధికారులకు సమర్పించామని ఆమె తెలిపారు.

## ప్రవాసాంధ్రుల సంక్షేమమే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ధ్యేయం

**రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్**

**మయన్మార్ బాధితులకు అండగా నిలిచిన ఏపీ ప్రభుత్వం**

**ఢిల్లీ నుండి 43 మంది క్షేమంగా స్వస్థలాలకు పయనం**

**ప్రజాభూమి ప్రతినిధి-న్యూఢిల్లీ/అమరావతి**

మయన్మార్ సైబర్ క్రైమ్ ముఠాల చెర నుండి విముక్తి పొంది, స్వదేశానికి తిరిగివచ్చిన భారతీయులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భరోసా కల్పించిందని, మయన్మార్ నుండి 370 మంది భారతీయులతో కూడిన మూడు ప్రత్యేక విమానాలు ఢిల్లీ చేరుకోగా, అందులో ఆంధ్రపదేశ్‌లోని విజయవాడ, విశాఖపట్నం ప్రాంతాలకు చెందిన 43 మంది బాధితులను స్వస్థలాలకు చేర్చామని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహ పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత, సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. వీరితో పాటు భద్రత నిమిత్తం 8 మంది ఏపీ పోలీస్ సిబ్బంది కూడా వచ్చారని అన్నారు. ఏపీ నాన్ రెసిడెంట్ తెలుగు సొసైటీ (%ూూాచీ=ూ%) సూచనల మేరకు ఏపీ భవన్ బృందం సహాయక చర్యలు చేపట్టిందని తెలియజేశారు. ఢిల్లీ విమానాశ్రయంలో భారత ప్రభుత్వ అధికారుల నుండి 43 మంది తెలుగు వారిని ఏపీ భవన్ బృందం బాధ్యతగా వారిని ఏపీ భవన్‌కు తరలించి, అలసిన బాధితులకు తక్షణమే వసతి , బోజన ఏర్పాట్లు చేసి వారికి అవసరమైన ఆర్థిక సహాయాన్ని ఏపీ భవన్ అధికారులు అందజేశారు. బాధితులను సురక్షితంగా వారి ఇళ్లకు చేర్చడానికి నార్తర్న్ రైల్వే అధికారులతో ప్రత్యేకంగా సంప్రదింపులు జరిపారు. ఎమర్జెన్సీ కోటాద్వారా టిక్కెట్లను ఖరారు చేయించి, నేడు వారందరినీ రైళ్లలో వారి గమ్యస్థానాలకు సాగనంపారు.

## ఏపీ లాజిస్టిక్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్

**ఐదు అంశాలను అనుసంధానించనున్న ఏపీ-లింక్**

**ఏపీ-లింక్ ద్వారా లాజిస్టిక్స్ రంగంలో పెద్ద ఎత్తున పెట్టుబడులు వచ్చేలా చూడాలి: సీఎం చంద్రబాబు**

**ప్రజాభూమి ప్రతినిధి-అమరావతి**

ఏపీ లాజిస్టిక్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ఏర్పాటు చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. మంగళవారం సచివాలయంలో జరిగిన సమీక్షలో ముఖ్యమంత్రి నిర్ణయించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో పనిచేసే హోల్డింగ్ కంపెనీ తరహాలో ఏపీ-లింక్ వ్యవహరించనుంది. మొత్తంగా ఐదు రంగాలను ఈ కార్పొరేషన్ అనుసంధానించనుంది. పోర్టులు, ఎయిర్ పోర్టులు, రోడ్లు, అంతర్గత జలరవాణా, గిడ్డంగులు.. వీటిని అనుసంధానిస్తూ లాజిస్టిక్స్ వ్యయం తగ్గించడంతో పాటు... లాజిస్టిక్స్ రంగంలో పెద్ద ఎత్తున పెట్టుబడులు వచ్చేలా ఏపీ లింక్ బాధ్యత తీసుకోనుంది. ఇక రాష్ట్రంలోని లాజిస్టిక్స్ మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల అమలు, సమన్వయం, పర్యవేక్షణకు ఏపీ లింక్ నోడల్ ఏజెన్సీగా వ్యవహరించనుంది. ఈ కార్పొరేషనుకు ఓ ఎండీ, వివిధ అనుబంధ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు, సలహా కమిటీ, క్షేత్రస్థాయిలో ప్రాజెక్టులను అమలు చేయడానికి జిల్లా స్థాయి సెల్స్ ఏర్పాటు చేయనున్నారు. ఈ వివరాలను ఐ అండ్ ఐ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ముఖ్యమంత్రికి వివరించారు. ఏపీ లింక్ ద్వారా లాజిస్టిక్స్ రంగంలో పెద్ద ఎత్తున పెట్టుబడులు వచ్చేలా చూడాలని... అలాగే క్షేత్ర స్థాయిలో వివిధ రంగాలకు అవసరమైన లాజిస్టిక్స్ అందించే విషయంలో సమన్వయం చేసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

## మంత్రి నారా లోకేష్ సహకారంతో 30 మంది మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ

**స్త్రీ శక్తి సంక్షేమం పేరుతో మహిళలకు ఉచితంగా శిక్షణ, కుట్టు మిషన్లు అందిస్తున్న మంత్రి నారా లోకేష్**

**శిక్షణ పొందిన "74"వ బ్యాచ్ మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు, సర్టిఫికేట్స్ పంపిణీ**

**కుట్టుమిషన్లు, సర్టిఫికేట్స్ పంపిణీ చేసిన నియోజకవర్గ తెలుగు మహిళలు**

**ప్రజాభూమి ప్రతినిధి-మంగళగిరి**

మానవవనరులు, ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఆర్టీజీఎస్ శాఖల మంత్రి నారా లోకేశ్ ఆర్థిక సహకారంతో నిర్వహిస్తున్న స్త్రీశక్తి కార్యక్రమం ద్వారా దుగ్గిరాల మండలంలో కుట్టు మిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న 30 మంది మహిళలకు మంగళవారం ఉచితంగా కుట్టుమిషన్లు, సర్టిఫికేట్స్ పంపిణీ చేశారు. 74వ బ్యాచ్‌లో 60 రోజుల పాటు శిక్షణ పొందిన మహిళలకు టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో నియోజకవర్గ తెలుగు మహిళలు కుట్టుమిషన్లు అందజేశారు. లబ్ధిదారులు మంత్రి నారా లోకేష్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి ఆకుల జయసత్య మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే మంత్రి నారా లోకేష్ లక్ష్యమని అన్నారు. అందులో భాగంగానే మంత్రి నారా లోకేష్ నియోజకవర్గ వ్యాప్తంగా శిక్షణ ఇచ్చి కుట్టుమిషన్లు అందజేస్తున్నారని చెప్పారు. మహిళలు ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులేస్తేనే వారి కుటుంబంతో పాటు సమాజం ఆర్థికంగా అభివృద్ధి చెందుతుందని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు, ఆంధ్రప్రదేశ్ స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ ఆరుద్ర భూలక్ష్మీ, దుగ్గిరాల ఎంపీపీ షేక్ జబీన్, దుగ్గిరాల మండల టీడీపీ అధ్యక్షురాలు కేసంనేని శ్రీ అనిత, రాష్ట్ర తెలుగు మహిళా కార్యదర్శి వింజమూరి ఆశాబాల, మంగళగిరి నియోజకవర్గ తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి మంచికలపూడి వైష్ణవి, దుగ్గిరాల మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు యార్లగడ్డ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# అమెరికాలో కొత్త చట్టాలు... భారత్ యువత కాళ్లకు సంకెళ్లు...!

అమెరికా అధ్యక్షుడు ట్రంప్సరికొత్త నిర్ణయాలు.. రోజుకో మలుపు తిరుగుతున్న కొత్త చట్టాలు.. వివిధ దేశాల యువతపై అభ్యంతరాల నేపథ్యంలో భారత యువత అయోమయంలో పడిందనే చెప్పాలి. దూరపు కొండలు ఎంతో నునుపు.. అన్న చందాన తయారైంది అగ్రరాజ్యమైన అమెరికాలో ఉన్నత విద్యా.. పార్ట్ టైం ఉద్యోగం. తెల్లదొరల దేశం భారత్‌పై విషం చిమ్ముతున్నట్లు కనిపిస్తోంది. ప్రపంచ దేశాలన్నీ అమెరికా చెప్పుచేతల్లోనే ఉండాలన్న ఏకైక ఆకాంక్షతో ఆదేశ నూతన అధ్యక్షుడు డొనాల్డ్ జె. ట్రంప్ తాజా నిర్ణయాలు ఇతర దేశాల వారికి మరణ శాసనంగా మారుతున్నాయడంలో ఎటువంటి సందేహం లేదు. అమెరికా అంటే.. అందరికీ అదో ఉత్సాహం. కొద్దోగొప్పో ఆస్తులున్నవారి కుటుంబ సభ్యుల పిల్లలు గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్న తరువాత పీజీ కోర్సులు చేయడానికి అమెరికాతో పాటు విదేశాలకు పంపించడం పరిపాటైపోయింది. మే 2024 నాటికి, దేశం వెలుపల నివసిస్తున్న భారతీయ సంతతికి చెందిన వారు దాదాపు 35.42 మిలియన్ల మంది ఉన్నారు. వీరిలో 15.85 మిలియన్ల మంది నాన్-రెసిడెంట్ ఇండియన్లు (ఎన్.ఆర్.ఐలు), మరో 19.57 మిలియన్ల మంది భారత సంతతికి చెందినవారు ఉన్నారు. ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాలలో భారతీయులు ఉన్నారు , యునైటెడ్ కింగ్‌డమ్, కెనడా, యునైటెడ్ స్టేట్స్, జర్మని, జపాన్, టోక్యో, మలేషియా, దక్షిణాఫ్రికా, యూఏఈ, సౌదీ అరేబియా, సింగపూర్, మారిషస్, మయన్మార్ వంటి ప్రదేశాలలో గణనీయ సంఖ్యలో ఉన్నారు. వీరంతా ఉన్నత విద్యాభ్యాసం కోసం పెద్ద సంఖ్యలో మన దేశం నుండి వెళ్తున్నవారే. దశాబ్ధాల కాలం నుండి జరుగుతున్న ఈ సాంప్రదాయానికి అమెరికా నూతన అధ్యక్షుడిగా రెండవ సారి పదవీ బాధ్యతలు చేపట్టిన ట్రంప్ విద్యార్థులపై కొరడా ఝుళిపించడం ప్రారంభమైంది. ఉన్నత విద్యాభ్యాసం కోసం వచ్చిన విద్యార్థులు అమెరికాలో చదువుకోవాలే తప్ప.. ఎటువంటి పార్ట్‌టైమ్ ఉద్యోగాలు చేయడానికి వీలులేదని శాసనం చేయడంతో కథ అడ్డం తిరిగినట్లు అయ్యింది.

నిన్నమొన్నటి వరకూ అమెరికాలో ఎంతో ఉత్సాహంగా.. ఉల్లాసంగా ఆడుతూ..పాడుతూ.. మాతృదేశాన్ని.. పుట్టినగడ్డను కూడా మర్చిపోయి.. సమయం దొరికనప్పుడు మాత్రమే అమ్మానాన్నలతో మాట్లాడే ఎంతో మంది విద్యార్థుల నెత్తిన ట్రంప్ నిర్ణయం పిడుగు పడినట్లు అయ్యింది. దీంతో అక్కడ ఉన్నత చదువులు కొనసాగించలేక కొంతమంది.. పార్ట్‌టైమ్ ఉద్యోగాలతో ఇప్పటి వరకూ నెట్టుకు వస్తున్న వారి పరిస్థితి పెనం మీద నుండి పొయ్యిలో పడినట్లైంది. విదేశీ విద్యాభ్యాసం అంటే తలకు మించిన భారం అన్న విషయం అందరికీ తెలిసిన విషయమే అయినా.. అప్పోసొప్పో చేసి మరి వారి పిల్లల్ని విదేశాలకు పంపేందుకు ఎంతో మంది తల్లితండ్రులు పడుతున్న పాట్లు లెక్కకు మించినన్ని ఉన్నాయి. కానీ పిల్లల భవిష్యత్తు కోసమే తాము ఈ నిర్ణయం తీసుకున్నామంటూ.. బావురుమంటున్న వారి సంఖ్య కూడా ఎక్కువగానే ఉందనే చెప్పాలి. తాజా పరిస్థితుల నేపథ్యంలో అమెరికాలో గోప్యంగా ఉద్యోగం చేస్తూ... పార్ట్‌టైమ్ పనులు చేస్తున్న వారి గుర్తించి తిరిగి స్వదేశానికి పంపిచేవారి సంఖ్య కూడా దాదాపు 1800 మందికి పైగా ఉన్నట్లు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. వర్క్ వీసాతో అమెరికాలో ఉద్యోగం చేస్తున్న వారికంటే.. పీజీ చదువుల కోసం వెళ్ళి అక్కడ విద్యాభ్యాసంతోపాటు స్థానిక ఖర్చులను భరించడానికి పార్ట్‌టైమ్ పనులు చేసేవారి చేతులకు అమెరికా బేడీలు వేసే పరిస్థితి ఏర్పడింది.

దీంతో దిక్కుతోచని పరిస్థితుల్లో అగ్రరాజ్యం నుండి మాతృదేశానికి కట్టుదిట్టమై న భద్రత మధ్య తిరిగి చేరుకోవాల్సిన దుస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో ఉన్నత విద్యాభ్యాసం పూర్తి చేసుకున్న వారికి అక్కడి కంపెనీలు ఉద్యోగ అవకాశం కల్పించేంత వరకూ వారు స్వదేశంలో ఉండాల్సిందే. లేదంటే.. వారి స్వదేశానికి తిరిగి వెళ్లిపోవాల్సిందే. ఒకవేళ అలా ఉంటే.. వారిని అక్రమ వలసదారులుగా గుర్తించి.. అమెరికా దేశ చట్టా ప్రకారం వారికి శిక్షించేందు ట్రంప్ సర్కార్ నిర్ణయించింది.

**స్వదేశానికి తిరిగొస్తున్న వారి ప్రభావంతో నిరుద్యోగ సమస్య..?!**

ఈ నేపథ్యంలో అమెరికా నుండి స్వదేశానికి తిరిగి వస్తున్న యువతతో.. మన దేశంలో నిరుద్యోగ సమస్య తలెత్తే ప్రమాదం పొంచి ఉందనే భయాందోళనలు కలుగుతున్నాయి. ఇప్పటికే భారత్‌లో విద్యావంతుల సంఖ్య నానాటికీ పెరుగుతూనే ఉంది. జూన్ 2024 నాటికి భారతదేశంలోని నిరుద్యోగుల రేటు 9.2 శాతం ఉన్నట్లు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. ఇది మే 2024లో 7 నుండి గణనీయమైన పెరుగుదలను నమోదు చేసుకుంది. దీంతో భారతదేశం జీ-20 దేశాల నిరుద్యోగుల రేటులో మూడవ స్థానంలో ఉంది. భారతదేశంలో గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో నిరుద్యోగ రేటు పెరుగుతూ వస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగిత రేటు 2024 మే నెలలో 6.3 శాతం నుండి జూన్ నాటికి 9.3 శాతానికి పెరిగింది. పట్టణ ప్రాంతాలలోని నిరుద్యోగుల రేటు మే నెలలో 8.6 శాతం నుండి జూన్ నాటికి 8.9 శాతానికి పెరిగింది. కార్మిక భాగస్వామ్య రేటు (లేబర్ పార్టనర్‌షిప్ రేట్) మే నెలలో 40.8 శాతం ఉండగా, జూన్ నాటికి 41.4 శాతానికి పెరిగింది. 2024 జూన్‌లో ఉపాధి రేటు 38 నుండి 37.6 శాతానికి తగ్గుముఖం పట్టింది. నిరుద్యోగ సమస్యను అధిగమించడానికే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వయం ఉపాధికి అస్కారం కల్పిస్తూ.. రుణసదుపాయాలను ఏర్పాటు చేసింది. అలాగే విద్యావంతులైన వారికి మరిన్ని మెరుగైన అకాశాలు కల్పించేందుకు పారిశ్రామిక ఉద్యమానికి నాంది పలికింది. వికసిత్ భారత్, మేక్ ఇన్ ఇండియా వంటి పథకాలతో కేంద్రం నిరుద్యోగులైన నైపుణ్యం కలిగిన యువతీ యువకులు పెద్దమొత్తంలో రుణసదుపాయాలు కల్పిస్తూ.. ఉపాధిని ప్రోత్సహిస్తోంది.

తద్వారా నిరుద్యోగ సమస్యను నిర్మూలించవచ్చుననే సంకల్పానికి మార్గం సులభతరమైంది. తాజా పరిస్థితులతో భారత్‌లో మరోసారి నిరుద్యోగ సమస్య పెరిగే అవకాశం, ప్రమాదం కూడా ఉందనే ఆందోళన ఉప్పుడు ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ఒకవైపు ఎన్నో ఆశలు పెట్టుకొని.. ఎంతో వ్యయప్రయాసలతో అమెరికా వెళ్లిన యువతకు.. ఆదేశ అధ్యక్షుడు ట్రంప్ ఆకస్మిక నిర్ణయం విస్మయం కలిగించడంతోపాటు.. భయాందోళలను కూడా రేకెత్తించాయి. దీంతో ఇప్పటికే వేలాది మంది యువతీ యువకులు పార్ట్‌టైమ్ ఉద్యోగాలకు గుడ్‌బై చెప్పి.. బుద్ధిగా చదువుకోవడానికి నిర్ణయించుకున్నారు. అయితే.. కుటుంబ అవసరాలకో.. లేక.. ఆర్థిక పరిస్థితిను మెరుగుపరుచుకోవడానికి అగ్రరాజ్యానికి అప్పులు చేసుకొని వెళ్లి.. పార్ట్‌టైమ్ ఉద్యోగాలు చేస్తున్న వారే ఇప్పుడు తీవ్రమైన ఇబ్బందుల్లో పడ్డారు. వారే మాతృదేశానికి తిరిగి వచ్చేస్తున్నారు.. ఇలా వచ్చిన వారికి ఉపాధి అవకాశాల మాటేంటి..? అనేది మన ముందున్న ప్రశ్న.

**స్టార్టప్ నెలకొల్పడానికి ప్రభుత్వం చేయూత ఇస్తే చాలు...!**

అమెరికా నుండి తిరిగి స్వదేశానికి వచ్చేస్తున్న వారి వివరాలు ఎలాగూ ప్రభుత్వం చేతిలో ఉంటాయి కాబట్టి.. అలాంటి వారికి తక్షణమే కేంద్ర ప్రభుత్వం లేదా ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు చేయూతనిచ్చి వారిని అక్కున చేర్చుకోవాల్సిన అవసరం ఎంతో ఉంది. ఒకవైపు అమెరికా అధికారుల వేధింపులతో తీవ్ర ఇబ్బందులు పడి.. భయాందోళన మధ్య తిరిగి వచ్చిన వారి నైపుణ్యాన్ని పరిశీలించి.. పరిగణలోకి తీసుకొని వారితో స్టార్టప్ కంపెనీలు నెలకొల్పడానికి ముందుకు రావడం ఎంతో అవసరం. అలా చేయడం వల్ల కేవలం ఒకరిద్దరు మాత్రమే కాకుండా స్టార్టప్ కంపెనీల ద్వారా వందలాది మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించడానికి ఆస్కారం ఉంటుంది.